రివ్యూలు గత వారంలోపు పబ్లిష్డ్
ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక
వార్త
epaper.vaartha.com WWW.VAARTHA.COM
విశాఖపట్నం : fb.com/vaartha Digital
Published from Visakhapatnam,Vijayawada, Hyderabad, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem, Srikakulam
12-3-2025 బుధవారం సంపుటి: 31 సంచిక: 39 పేజీలు: 16 వెల: 6.50

పాకిస్థాన్‌లో ఎక్స్‌ప్రెస్ రైలు హైజాక్

5లో

పునర్విభజనవల్ల పెరగనున్న సీట్లు: రాజ్‌నాథ్

కేజ్రీవాల్, మరో ఇద్దరిపై కేసు

18 లోగా నివేదిక ఇవ్వాలని ఢిల్లీ కోర్టు ఆదేశం

న్యూఢిల్లీ, మార్చి 11: ఆప్ అధినేత మాజీ సీఎం అరవింద్‌కేజ్రీవాల్‌కు ఢిల్లీలోని రౌస్ అవెన్యూకోర్టునుంచి షాక్‌లాంటి ఉత్తర్వులు వచ్చాయి. అరవింద్‌కేజ్రీవాల్‌మరో ఇద్దరిపై కేసులునమోదుచేసి దర్యాప్తుచేయాలని ఈనెల 18వ తేదీనాటికి తమకు నివేదిక ఇవ్వాలని ఆదేశించింది. 2019నాటి ఈ కేసులో దిగువకోర్టు తొలుత ఈపిటిషన్‌ను తిరస్కరించింది. మద్యంపాలసీ కుంభ కోణంలో నిందితుడిగా ఆరోపణలు ఎదుర్కొం టున్న మాజీ సీఎం తన సొంత నియోజ కవర్గంలో నిధులు దుర్వినియోగంజరిగిందని ఆరోపిస్తూ పిటిషన్ దాఖలుచేసారు. ప్రజల నుంచి పన్నులరూపంలో వసూలుచేసిన ప్రభుత్వ నిధులను ఢిల్లీవీధుల్లో భారీ హోర్డింగ్‌లు ఏర్పాటుకు మాత్రమే వినియోగించడంపై >>2

ఖర్గే వ్యాఖ్యలతో ఎగువసభలో దుమారం

ఛైర్మన్‌కు క్షమాపణలు

న్యూఢిల్లీ, మార్చి 11: విద్యాశాఖపనితీరుపై చర్చ సందర్భంగా రాజ్యసభలో విపక్ష నేత మల్లిఖార్జున ఖర్గేచేసిన వ్యాఖ్య లతో సభ దద్దరిల్లింది. కాంగ్రెస్ అధ్యక్షుడు అభ్యంతరకర వ్యాఖ్యలుచేసారని బిజెపి మండిపడింది. దీనిపై స్పష్టత ఇచ్చిన ఖర్గే క్షమాపణలు చెప్పారు. తానుచేసిన వ్యాఖ్యలు డిప్యూటి ఛైర్మన్‌ను ఉద్దేశించినవి కావని కేవలం ప్రభుత్వంపైనే విమర్శలుచేసానని చెప్పారు. రాజ్యసభలో ప్రశ్నోత్తరాల సమ యం అనంతరం విద్యాశాఖ పనితీరుపై చర్చను ప్రారంభించారు. కాంగ్రెస్ సభ్యుడు దిగ్విజ య్‌సింగ్‌ను డిప్యూటి ఛైర్మన్ హరివంశ్ సూచించారు. ఇదే సమ యంలో తమిళనాడు ప్రభుత్వంపై >>2

దేశంలో 30 వేల మంది

పైలట్లు అవసరం

కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు

విజయవాడ మార్చి 11 ప్రభాతవార్త ప్రతినిధి: భారత్‌లో పౌర విమానయాన రంగం వేగం గా విస్తరిస్తోందని కేంద్ర పౌర విమాన యాన శాఖ మంత్రి రామ్మోహన్ నాయుడు అన్నారు. ప్రయాణికుల సంఖ్య ఏటికేడు పెరుగుతుండడంతో అందుకు అనుగుణంగా విమానాలను సైతం ఆయా సంస్థలు సిద్ధం చేసుకుంటున్నాయి. ఈక్రమంలో రాబోయే రోజుల్లో పైలట్లు కూడా పెద్ద సంఖ్యలో అవసరమవుతారని. రాబోయే 15-20 ఏళ్లలో సుమారు 30 వేల మంది పైలట్లు అవసరం పడతారని పేర్కొన్నారు. 200 శిక్షణ విమానాల కొనుగోలుకు ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఈ మేరకు ఆయన మాట్లాడారు. దేశీయంగా 800కు పైగా విమానాలు సేవలం >>2

వంశీ కస్టడీ పిటిషన్

తిరస్కృతి

విజయవాడ మార్చి 11 ప్రభాతవార్త ప్రతినిధి: కిడ్నాప్, దాడికేసులో వైకాపా నేత వల్ల భనేని వంశీని మరోసారి కస్టడీకి ఇవ్వాలని పోలీసులు దాఖలు చేసిన పిటిషన్‌ను విజ యవాడలోని ఎస్సీ, ఎస్టీ ప్రత్యేక కోర్టు కొట్టివేసింది. ఈ మేరకు న్యాయాధికారి హిమబిందు సోమవారం ఉత్తర్వులు ఇచ్చా రు. కేసును మరింత లోతుగా విచా రిం చాల్సి ఉందనీ, తొలి విడత కస్టడీలో నిం దితుడు నోరు విప్పలేదని మరో 10 రోజు లు కస్టడీకి ఇవ్వాలని పోలీసులు గతవా రం పిటిషన్ వేసిన సంగతి తెలిసిందే. దీనిపై ఇరుపక్షాల వాదనలు పూర్తయిన నేపథ్యంలో ఆదేశాలు వెలువడ్డాయి. వంశీ బెయిల్ పిటిషన్‌పై సోమవారం వాదనలు ప్రారంభం కావాల్సి ఉంది. తమ అభ్యంతరాలను తెలిపేందుకు సత్య >>2

ఢిల్లీలో వాయుకాలుష్య దృశ్యం

కాలుష్య దేశాల్లో మనం '5'

13 నగరాలు భారత్‌లోనే..

న్యూఢిల్లీ, మార్చి 11: ప్రపంచంలో వాయుకాలుష్యం అత్యధికంగా ఉన్న టాప్ 20 నగరాల జాబితాలో ఏకంగా 13 నగరాలు భారత దేశంనుంచే ఉ న్నాయి. స్విస్ ఎయిర్‌క్వాలిటీ టెక్నాలజీ కంపెనీ ఐక్యూ ఎయిర్‌కాలుష్యంపై రూపొందించిన ది వరల్‌నడ ఎయిర్‌క్వాలిటీ రిపోర్టు 2024 నివేదిక విడుదలచేసింది. ఇందులోప్రపంచంలోఐదో అత్యంత కలుషిత దేశంగా భారత్‌నిలిచింది. ఈ జాబితాలో అస్సాంలోని బైర్నిహాట్ అగ్ర స్థానంలో ఉంది. తర్వాతస్థానాల్లో దేశరాజధాని ఢిల్లీ, పంజాబ్‌లోని ముల్లన్‌పూర్, ఫరీదాబాద్‌లోని ఘజియాబాద్, న్యూఢిల్లీ, గురుగ్రామ్, >>2

ప్రధాని మోడీకి మారిషస్ అత్యున్నత పురస్కారం అందిస్తున్న ఆదేశ ప్రధాని నవీన్‌చంద్రరామ్ గులాం

ప్రధాని మోడీకి మారిషస్ అత్యున్నత పురస్కారం

ప్రకటించిన ప్రధాని నవీన్‌రామ్ గులాం

పోర్ట్‌లూయిస్, మార్చి 11: మారిషస్ ద్వీపకల్పదేశంలో పర్యటిస్తున్న ప్రధానిమోడీకి ఆదేశ అత్యున్నత గౌరవం లభించింది. 'గ్రాండ్‌క మాండర్ ఆఫ్‌ది ఆర్డర్ ఆఫ్‌ది స్టార్ అండ్‌కీ ఆఫ్‌ది ఇండియన్ ఓషన్' తో ప్రధాని మోడీని సత్కరించింది. మారిషస్ ప్రధాని నవీన్‌చంద్ర రామ్ గులాం మంగళవారం ప్రధాని మోడీకి ఈ పురస్కారాన్ని ప్రకటించారు. ప్రధాని మోడీకి ఇది 21వ అంతర్జాతీయ అవార్డు. మారిషస్ అత్యున్నతపురస్కారాన్ని అందుకున్న తొలిభారతీయుడు కూడా ప్రధానిమోడీయే. రెండురోజులపర్యటనకోసం మారిషస్ వెళ్లినప్రధాని పోర్టులూయిస్‌లో భారతీయ సంతతి కార్యక్ర మంలో పాల్గొన్నారు. ఇదే వేదికపై రామ్‌గులాం ఈ ప్రకటనచేసారు. మారిషస్ దేశ 57వ జాతీయ దినోత్సవానికి >>2

రూ.40వేల కోట్లతో అమరావతి అభివృద్ధి

సిఆర్‌డిఎ గ్రీన్ సిగ్నల్‌తో త్వరలోనే పనులు ఆరంభం

అంచనాలకు అనుగుణంగా కార్యాచరణ

22 పనులకు టెండర్లు ఓపెన్

ప్రపంచబ్యాంక్, హడ్కో, వివిధ బ్యాంకుల నుంచి రుణాలు: సిఎం చంద్రబాబు



మంగళవారం సీఆర్డీఏ అధికారుల సమావేశంలో పాల్గొన్న సిఎం చంద్రబాబు, మంత్రి నారాయణ

విజయవాడ,మార్చి11,ప్రభాతవార్తప్రతినిధి: రాష్ట్రానికి అంతర్జాతీయ స్థాయి ప్రమాణాలతో రాజధాని అమరావతిని నిర్మించేందుకు ఒక మహాయజ్ఞం మాదిరిగా పనులు ముందుకు సాగాలని ఏపీ సీఎం చంద్రబాబునాయుడు స్పష్టం చేసారు. రాజధాని నిర్మాణానికి సంబంధించి భవన నిర్మాణాలు, రహదారుల నిర్మాణం విషయంలో మన అంచనాలకు అనుగుణంగా కార్యచరణ ఉండాలన్నారు. ఏ దిశలో అయితే మనం నిర్ణయాలు తీసుకున్నామో అందుకు అనుగుణంగా టెండర్లు ఆహ్వానం, అవి ఆమోదం పొందగానే నిర్దిష్ట వ్యవధిలో వాటిని పూర్తి చేయడం ముఖ్యమన్నారు. రాజధాని అమరావతిలో 40వేల కోట్ల నిర్మాణ పనులకు సీఆర్‌డీఏ గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. సీఎం చంద్రబాబు అధ్యక్షతన జరిగిన సీఆర్‌డీఏ సమావేశంలో ఆ మేరకు నిర్ణయం తీసుకున్నారు. ఈ సందర్భంగా చంద్రబాబు మాట్లాడుతూ అమరావతిలో వచ్చిన డబ్బుతో అక్కడ అభివృద్ధి పనులు చేస్తాం. ఎక్కడ అభివృద్ధి పనులు చేపట్టినా కనీస సౌకర్యాలు కల్పించాలి. పక్కా ప్రణాళికతోనే అమరావతి నగరం అభివృద్ధి జరుగుతుంది. రాజధాని అమరావతి నిర్మాణానికి వరల్డ్ బ్యాంక్, ఏషియన్ డెవలప్‌మెంట్ బ్యాంకు కలిసి రూ.13వేల 400 కోట్ల రుణాలను ఇచ్చేందుకు ముందుకు వచ్చాయి. హడ్కో నుంచి మరో రూ.11వేల కోట్ల రుణ సమీకరణకు ప్రభుత్వం పూర్తి స్థాయిలో అన్ని ఏర్పాట్లు చేసింది. దానికి సంబంధించి అనుమతి లేఖ కూడా రాష్ట్రానికి వచ్చింది. రాష్ట్రం నుంచి అంగీకారం >>2

జిల్లాలకు ఇన్‌ఛార్జిలుగా

ఐఎఎస్ అధికారులు

విజయవాడ మార్చి 11 ప్రభాతవార్త ప్రతినిధి: సీనియర్ ఐఏఎస్ అధికారుల్ని జిల్లాలకు ఇన్‌చార్జులుగా నియమించాలని ప్రభుత్వం నిర్ణయించింది. రాష్ట్ర ప్రభుత్వం ప్రాధన్యాత కార్యక్రమాల్ని సమర్థంగా అమలు చేసేందుకు పరిపాలనను బలోపేతం చేసేందుకు వివిధ శాఖల మధ్య సమన్వయంతో సమస్యల సత్వర పరిష్కారానికి ప్రజలకు మెరుగైన సేవలందించేందుకు అధికారులను నియమిస్తోంది. వీరు జోనల్ ఇన్‌చార్జులుగా వ్యవహరించబడతారు. వీరు జిల్లా ఇన్‌చార్జులుగా ప్రభుత్వ కార్యక్రమాల అమల్లో జిల్లా కలెక్టర్ ఇతర జిల్లా అధికారులకు సహాయకారిగా ఉండాలి. ప్రభుత్వ ప్రధాన కార్యక్రమాల్లో పాల్గొనాలి. 15రోజుల కోసారి జిల్లాలఅధికారులతో సమీక్ష సమావేశాలు నిర్వహించాలి. గ్రామాల్లో పర్యటించాలి. నెలకు కనీసం రెండుసార్లు గ్రామాల్లో రాత్రి బస చేయాలి. ప్రజల నుంచి వచ్చిన ఫిర్యాదుల పరిష్కారంపై సమీక్షించాలి. తగు >>2

ప్రజల భద్రతకే లిఫ్టులు, ఎస్కలేటర్ల బిల్లు

15 రాష్ట్రాల్లో ఇప్పటికే లిఫ్టుల చట్టం: మంత్రి రవికుమార్

విజయవాడ,మార్చి11,ప్రభాతవార్తప్రతినిధి: ఆంధ్రప్రదేశ్ లిఫ్టులు మరియు ఎస్కలేటర్ల బిల్లు 2025తో వృద్ధులు, మహిళలు, దివ్యాంగులతో పాటు ప్రజలకు మరింత భద్రత కలుగుతుందని ఇంధన శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ స్పష్టం చేశారు. శాసనసభలో మంగళవారం లిఫ్టులు, ఎస్కలేటర్ల బిల్లు 2025 ను ప్రవేశ పెట్టిన తరువాత ఆయన మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ లో జరుగుతున్న పట్టణీకరణతో పాటు వేగంగా నిర్మాణమవుతున్న బహుళ అంతస్తుల భవనాలు, ఆస్పత్రులు, వ్యాపార సముదాయాలు, హోటళ్లు, షాపింగ్ మాల్స్ ను దృష్టిలో ఉంచుకుని ఆంధ్రప్రదేశ్ లిఫ్టులు మరియు ఎస్కలేటర్లు బిల్లు 2025ను రూపొందించినట్లు వివరించారు. లిఫ్టులు, ఎస్కలేటర్ల వినియోగంతో ప్రమాదాలు పెరిగిపోతున్నాయని మంత్రి గొట్టిపాటి ఆందోళన వ్యక్తం చేశారు. అగ్ని ప్రమాదాలు జరిగినప్పుడు ప్రజల భద్రత చాలా ముఖ్యమని పేర్కొన్నారు. కొత్త బిల్లు చట్టరూపం దాల్చితే లిఫ్టులు, ఎస్కలేటర్ల ప్రమాదాలను చాలా వరకు కట్టడి చేయవచ్చని ఆయన అభిప్రాయం వ్యక్తం చేశారు. ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ లో భాగంగా కేంద్ర ప్రభుత్వం లిఫ్టులు మరియు ఎస్కలేటర్ల బిల్లును 2024లోనే తీసుకొచ్చిందని మంత్రి గొట్టిపాటి ఈ సందర్భంగా గుర్తు చేశారు. పూర్తిస్థాయి అధ్యయనం తరువాతే లిఫ్టులు మరియు ఎస్కలేటర్ల చట్టాన్నిదేశంలోని 15 రాష్ట్రాల్లో ఇప్పటికే అమలు చేస్తున్నారని మంత్రి గొట్టిపాటి రవికుమార్ తెలిపారు. తమిళనాడు, కర్ణాటక, కేరళ, ఉత్తర ప్రదేశ్, బీహార్ వంటి రాష్ట్రాల్లో అమల్లో ఉన్న చట్టాన్నిపూర్తి స్థాయిలో అధ్యయనం చేసిన తరువాతే ఆంధ్రప్రదేశ్ లిఫ్టులు మరియు ఎస్కలేటర్ల బిల్లు 2025ను రూపొందించి చట్ట సభల్లో ప్రవేశ పెట్టామని ఆయన వివరించారు. విస్తృత ప్రజా ప్రయోజనాలతో పాటు అతి ముఖ్యమైన పౌరుల భద్రత దృష్ట్యా బిల్లును చట్ట రూపంలోకి తీసుకొచ్చి అమలు చేయడానికి ప్రభుత్వం నిర్ణయించిందని ఈ సందర్భంగా మంత్రి గొట్టిపాటి స్పష్టం చేశారు. అదే విధంగా సీసీ కెమెరాల వినియోగం, డేటాను భద్ర పరచడం వంటి వాటికి సంబంధించిన అంశాలన్నింటినీ బిల్లులో పొందుపరిచామని తెలిపారు. బిల్లుకు సంబంధించి గౌరవ సభ్యులు సూచించిన అంశాలను కూడా పరిగణనలోకి తీసుకుంటామని ఈ సందర్భంగా ఇంధన శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ తెలిపారు. తతప్రకాశం జిల్లాలో రెండు ఆల్ట్రా మెగా >>2

రాష్ట్రంలో ఇటీవల ప్రయోగాత్మకంగా విజయవాడ నుంచి శ్రీశైలంకు నడిపిన సీప్లేన్(ఫైల్)

ఇక నీటి విమానాశ్రయాలు

దేశవ్యాప్తంగా 18, రాష్ట్రంలో 8

సమగ్ర ప్రాజెక్టు నివేదికకు చంద్రబాబు ఆదేశం

రాజంపేట అర్బన్, మార్చి11 ప్రభాతవార్త : రాష్ట్రంలో పర్యాటక రంగాన్ని కొత్త పుంతలు తొక్కించే విధంగా ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు యోచిస్తున్నారు. పర్యాటక రంగంలో కొత్త విధానాలను రాష్ట్రంలో అమలు చేసేందుకు కేంద్ర ప్రభుత్వ విధానాలను అందిపుచ్చుకునే దిశగా ఆయన అడుగులు వేస్తున్నారు. అందులో భాగంగానే రాష్ట్రంలో నీటి విమా నాశ్రయాలు (వాటర్ ఏరో డ్రమ్స్) ఏర్పాటు చేసి దిశగా కసరత్తు చేస్తున్నారు. ఈ మేరకు రాష్ట్రంలో 8 నీటి విమానాశ్రయాలు ఏర్పాటు చేసేందుకు అవసరమైన ప్రాజెక్టు నివేదిక (డిపిఆర్) సిద్ధం చేసేందుకు రాష్ట్ర డెవలప్మెంట్ కార్పొ రేషన్ (ఏపీఎడిసిఎల్) మంగళవారం టెండర్లు ఆహ్వానించింది. ఇటీవలే విజయవాడ నుంచి కృష్ణా జలాల్లో శ్రీశైలం ప్రాజెక్టు వరకు సీ ప్లేన్ విజయవంతంగా నడిపిన విషయం తెలిసింది. దేశంలో నీటి విమానాశ్రయాలు ఏర్పాటు చేసేందుకు కేంద్ర ప్రభుత్వం గత ఎడాది నిర్ణయం తీసుకోంది. ఈ ఆర్థిక సంవత్సరంలో వీటిని అమలు చేసేదిశగా కేంద్రం అడుగులు వేస్తోంది. ఈ విషయాన్ని కేంద్ర విమానాయన శాఖ సహాయమంత్రి కె.రామ్మోహన్ నాయుడు అధికారికంగా కూడా ప్రకటించారు. అందులో భాగంగా దేశంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం తో పాటు అండమాన్ అండ్ నికోబార్ ,లక్షద్వీప్, గోవా, అస్సాం, హిమాచల్ ప్రదేశ్ రాష్ట్రాలలో 18 వాటర్ ఏరో డ్రమ్స్ ఏర్పాటు చేయాలని నిర్ణయించారు. ఇప్పటికే గుజరాత్ రాష్ట్రంలోనూ అన్నమాన్ నికోబార్లో సిప్లేన్లు నడుస్తున్నాయి. వీటిని అధ్యయనం చేసిన తర్వాతే రాష్ట్రంలో కూడా నడపాలని నిర్ణయం తీసుకున్నారు. అందులో భాగంగా ఎయిర్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఇండియా(ఏఏఐ) వాటర్ ఏరోడ్రమ్స్ కు ప్రాథమికంగా విజయవాడ ప్రకాశం బ్యారేజీని గుర్తించింది. అలాగే ప్రస్తుతం అరకు లంబసింగి, రుషికొండ, కాకినాడ, కోనసీమ ,శ్రీశైలం, తిరుపతి కేంద్రాలను నిర్ణయించి వాటర్ ఏరో డ్రమ్స్ ఏర్పాటుకు సమగ్ర ప్రాజెక్టు నివేదిక సిద్ధం చేసేందుకు ఏపీఎడిసిఎల్ టెండర్లు పిలిచింది. ప్రయోగాత్మకంగా చేపడుతున్న నీటి విమానాశ్రయాల విధానం రీజినల్ >>2

సంఘటన స్థలాన్ని పరిశీలిస్తున్న జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్

ఘోర ప్రమాదం బస్సు-స్కూటర్ ఢీ ఐదుగురు దుర్మరణం

ఆదోని, మార్చి11 ప్రభాతవార్త : బస్సు స్కూటర్ ఢీ కొని ఘోర రోడ్డు ప్రమాదంలో అక్కడికక్కడే నలుగురు మృతి మరొకరు ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందిన సంఘటన మంగళవారం చోటుచేసుకుంది. పాండవగల్లు గ్రామం జలమంచి క్రాస్ దగ్గర కర్ణాటక ఆర్టీసీ కెఎ 37 ఎఫ్ 0711 నంబర్ గల బస్సు కుప్పగల్ గ్రామానికి చెందిన ఈరన్న (25)ఆదిలక్ష్మి (20) దంపతులు ద్విచక్ర వాహనంపై వస్తుండగా. మరో ద్విచక్ర వాహనంపై ద్విచక్ర వాహనంపై కర్ణాటక రాష్ట్రం మన్వికి చెందిన మహేంద్ర (40) నాగరత్న (35) దంపతులు కుమారుడు దేవరాజు(22) వాహనంపై >>2

మహిళల జోలికి వస్తే ఊరుకోం

రౌడీరాజకీయాలను కఠినంగా అణచివేస్తాం: హోంమంత్రి అనిత

విజయవాడ,మార్చి11,ప్రభాతవార్తప్రతినిధి: రాష్ట్రంలో మహిళల జోలి వస్తే ఎంత మాత్రం సహించమని ఏపీ అంగరంగిక శాఖా మంత్రి వంగలపూడి అనిత స్పష్టం చేసారు. రౌడీ రాజకీయాలను, అరాచకాలను అణివేస్తామన్నారు . ప్రభుత్వంపై అనవసరపు బురద జల్లేందుకు సామాజిక మాధ్యమాలో అనుచిత కథనాలను ప్రసారం చేస్తే సహించమన్నారు. హోంమంత్రి అనిత హోంశాఖకు సంబంధించిరూ.8570 కోట్ల బడ్జెట్ ను శాసనసభ ఆమోదించింది. ఈ బడ్జెట్‌పై ఆమోదానికి ముందు జరిగిన చర్చలో మాచర్ల ఎంఎల్‌ఏ బ్రహ్మారెడ్డి, సర్వేపల్లి ఎంఎల్‌ఏ సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి తదితరులు గత ప్రభుత్వంలో చోటు చేసుకున్న అనుచిత పరిస్థితులను వివరించారు. బ్రహారెడ్డి ఉద్వేగంతో మాట్లాడుతూ తమ నాయకుడు చంద్రబాబు కక్షసాధింపుకు అంగీకరించడంలేదన్నారు. గతంలో జరిగిన దుశ్చర్యలకు బదులు చెబితే ఎటువంటి పరిస్థితులుంటాయో ఆలోచించాలన్నారు. తనపై హిజ్రాలతో దాడి చేయించిన విషయాన్ని ఈ సందర్భంగా సోమిరెడ్డి సభలో ఛాయాచిత్రాలతో ప్రదర్శించారు. గత ప్రభుత్వంలో మహిళాధ్యక్షురాలిగా ఒక బుక్ లెట్ తో డీజీపీ ఆఫీస్ వెళ్లే కేసు పెట్టారు: హోంమంత్రి అనినా పైన మొత్తం గత ప్రభుత్వం 23 కేసులు పెట్టిందిగత వైసీపీ పాలనలో ప్రతి 8 నిమిషాలకి ఒక అఘా యిత్యం టీడీపీ, నాయకులే టార్గెట్‌గా గత పోలీస్ యంత్రాంగం పని చేసిందిచిన్నారులు, మహిళలకు రక్షణగా రూ.17కోట్లతో ప్రత్యేక రక్షణ విభాగం మహిళలపై అఘాయిత్యాల >>2

పోసానికి ఆయా కోర్టుల్లో బెయిలు మంజూరు

విజయవాడ,మార్చి11,ప్రభాతవార్తప్రతినిధి: పోసాని కృష్ణమురళికి ఆయా కోర్టులో బెయిల్ మంజూరైంది. రాష్ట్రముఖ్య మంత్రి, డిప్యూటీ సీఎంలను పోసాని వారు విపక్షంలో ఉండగా అనుచిత పదజాలంతో దూషించారని వివిధ ప్రాంతాల్లో కేసులు నమోదయ్యాయి. ఈ క్రమంలో ఆయనను పీటీ వారెంట్‌పై కోర్టులు చుట్టూ తిప్పుతున్నారు. ఈ నేపథ్యంలో ఆదోని, విజయవాడ కోర్టుల్లో పోసానికి మంగళవారం బెయిల్ మంజూరయింది. ఇప్పటికే పోసానికి రాజంపేట, నరసరావుపేటలో బెయిల్ >>2

12-3pg2exHMNWJQE.qxd:12-3pg2exHMNWJQE.qxd 1/1/02 7:22 AM Page 1

మంగళవారం శాసనసభలో మాట్లాడుతున్న సిఎం చంద్రబాబునాయుడు

శాంతి భద్రతల సమస్యలు సృష్టిస్తే ఉపేక్షించం

ఈగల్ వ్యవస్థతో గంజాయి, డ్రగ్స్ పై ఉక్కుపాదం మోపాం

నా రాజకీయ జీవితంలో హత్యా రాజకీయాలకు తావులేదు

ఇప్పుడు ప్రజా సమస్యలపై చర్చిస్తున్నాం: సిఎం చంద్రబాబు

విజయవాడ,మార్చి11,ప్రభాతవార్తప్రతినిధి: శాంతి భద్రతల సమస్యలు సృష్టిస్తే ఎట్టిపరిస్థితుల్లోనూ ఉపేక్షించబోమని సీఎం అన్నారు. ఈ విషయంలో డ్రోన్ల ద్వారా పెట్రోలింగ్ చేయిస్తున్నామని, నిందితులకు రెండుమూడు నెలల్లోనే శిక్షలు పడేలా కార్యాచరణ చేశామన్నారు. మహిళలపై అఘాయిత్యానికి పాల్పడే ప్రయత్నం చేస్తే వారికి అదే చివరి రోజు అవుతుందని హెచ్చరించారు. సైబర్ సెక్యూరిటీ విషయంలో కట్టుదిట్టమైన చర్యలను ప్రభుత్వం చేపట్టిందని సీఎం స్పష్టం చేశారు. 26 జిల్లాల్లో సైబర్ పోలీసుస్టేషన్లు ఏర్పాటు చేసి భద్రత కల్పించే ప్రయత్నం చేస్తున్నట్లు తెలిపారు. గంజాయి, డ్రగ్స్‌పై ప్రభుత్వం నిరంతరం యుద్ధం చేస్తుందని సీఎం అన్నారు. గత ప్రభుత్వం ఒక్కసారి కూడా దీనిపై సమీక్ష చేయలేదని అందుకే పరిస్థితులు విచ్చలవిడిగా మారిపోయాయని అభిప్రాయపడ్డారు. గంజాయి, డ్రగ్స్‌పై ఉక్కుపాదం మోపామని అందుకోసం ఈగల్ అనే ప్రత్యేక వ్యవస్థ తీసుకొచ్చామని తెలిపారు. గంజాయి పండించి ప్రజల జీవితాలతో చెలగాటమాడొద్దని సూచించారు. సరిహద్దుల నుంచి గంజాయి రాకుండా ప్రత్యేక ఏర్పాట్లు చేస్తున్నామని అన్నారు. గంజాయి పండించే వారికి ప్రత్యామ్నాయ ఉపాధి కల్పించి గంజాయిని అంతం చేస్తామని సీఎం చంద్రబాబు అన్నారు. ఎవరైనా తప్పుచేస్తే అస్సలు వదిలిపెట్టము వారి తాటతీస్తాము. అప్రమత్తంగా లేకుంటే పోలీసులపైనా చర్యలుంటాయి. నేరస్థులు ఎలా ట్రాప్‌లో పెడతారో వివేకా హత్యే ఒక ఉదాహరణ. ఆనాడు వివేకా కుమార్తె సునీత పోస్టుమార్టం అడగకపోయి ఉంటే అంత్యక్రియలు చేసేవారు. భూ కబ్జాలకు పాల్పడితే సహించబోను. ల్యాండ్ గ్రాబింగ్ బిల్లు తెచ్చి ఉక్కుపాదంతో అణచివేస్తాము. దాన్ని రాష్ట్రం నుంచి పూర్తిగా నిర్మూలించేంత వరకు విశ్రమించేది లేదు గత పాలకుల నిర్లక్ష్యం వల్ల రాష్ట్రంలో డ్రగ్స్ , గంజాయి వాడకం విపరీతంగా పెరిగింది. బాధ్యతకలిగిన ప్రతిపక్షంగా దీనిపై తెలుగుదేశం పార్టీ ఆందోళన చేస్తే తిరిగి మా కార్యలయంపైనే దాడులు చేశారు. ఏ రాజకీయ పార్టీకైనా పార్టీ కార్యాలయమంటే దేవాలయం. గతంలో ఎక్కడా పార్టీ ఆఫీస్ లపై దాడులు జరిగిన ఘటనలు నా 45 ఏళ్ల రాజకీయ జీవితంలో నేను చూడలేదు. సోషల్ మీడియా ముసుగులో రోత పుట్టించే రాతలు రాశారు. మహిళలపై వ్యక్తిగత దూషణలు చేశారు. ల్యాండ్ గ్రాబింగ్ నిషేధం కింద కొత్త చట్టం తీసుకొస్తున్నాము. గత పాలకులు చేసిన భూ మాఫియా అంతా ఇంతా కాదు. 22 ఏ ఉపయోగించి భూ దందాలు చేశారు. సంచలనం కలిగించిన వివేకానంద హత్య ఉదంతం తలుచుకుంటే ఆందోళన కలుగుతుంది. ఆ కేసుకు సంబంధించి 6 మంది సాక్ష్యయులు చనిపోవడంపై ఆలోచించాల్సిన అవసరం ఉంది.ప్రేమ పేరుతో అమ్మాయిలను ట్రాప్ చేసేవారి తాట తీస్తాం. గత టీడీపీ ప్రభుత్వంలో గుంటూరు జిల్లా దాచేపల్లిలో చిన్నారిపై అత్యాచారం జరిగింది. 18 టాస్క్ ఫోర్స్ లు నియమించి ప్రభుత్వ యంత్రాంగాన్ని అక్కడ మోహరించాను. ప్రభుత్వం శిక్షిస్తుందనే భయంతో నిందితుడు ఉరేసుకుని చనిపోయాడు. ఆడబిడ్డల జోలికొస్తే చూస్తూ ఊరుకోమని ఆనాడు విజయవాడలో ర్యాలీ నిర్వహించాం. మహిళల రక్షణ కోసమే శక్తి యాప్ తెచ్చాం. ఆడబిడ్డలపై అత్యాచారాలకు ఒడిగడితే అదే వారికి చివరిరోజు. అత్యవసర పరిస్థితులు లేక ఆపదలో చిక్కుకున్నప్పుడు మహిళలు శక్తి యాప్ లో ఫిర్యాదు చేస్తేచాలు...నిమిషాల వ్యవధిలో పోలీసులు వచ్చిరక్షిస్తారు. గత ప్రభుత్వంలో దిశా యాప్ అని ప్రచారం చేశారు. ఏమైంది..దిక్కుమాలిన యాప్‌గా మిగిలింది. మహిళల రక్షణ కోసం ప్రభుత్వం తీసుకుంటున్నచర్యలపై ప్రజల్లో చైతన్యం తీసుకురావాల్సిన బాధ్యత పోలీసులదే. మహిళల భద్రత విషయంలో అప్రమత్తంగా లేకపోతే పోలీసులపైనా చర్యలు తీసుకుంటామని సీఎం చంద్రబాబు స్పష్టం చేశారు.

అత్యున్నత పురస్కారం

>> ప్రధాని మోడీ గౌరవ అతిథిగా హాజరవుతునానరు. ఈనేపథ్యంలో కవాతులో గౌరవ వందనం స్వీకరించారు. హిందూమహాసముద్రంలో ఉన్న మారిషస్‌తో భారత్‌కు లోతైన మైత్రీ బంధం ఉంది. ఆఫ్రికా ఖండానికి వెళ్లేందుకు మారిషస్‌ను గేట్‌వేగా భావిస్తారు. చరిత్ర, భౌగోళికం, సంస్కృతిద్వారా రెండుదేశాలు కనెక్ట్ అయ్యాయని మోడీ ఈసందర్భంగా పేర్కొన్నారు. భారతనౌకాదళం, మారిషస్‌లమధ్యసాంకేతిక ఒప్పందం జరుగనున్నది. వాణిజ్యం, సీమాంతర ఆర్థికనేరాలు, చిన్న మధ్యతరహా పరిశ్రమల అభివృద్ధి వంటి అంశాలపై రెండుదేశాలు ఒప్పందాలుచేసుకుంటున్నాయి.

ఎగువసభలో దుమారం

>> కేంద్ర విద్యామంత్రి ధర్మేంద్ర ప్రధాన్ వ్యాఖ్యలకుగాను ఆయన క్షమాపణ చెప్పాలని డిఎంకె ఎంపిలు డిమాండ్‌చేసారు. ఈ గందరగోళం మధ్య జోక్యంచేసుకున్న ఖర్గే ఉదయం తాను మాట్లాడేటప్పుడు విద్యాశాఖ మంత్రి సభలో లేరని అన్నారు. కేంద్ర ప్రభుత్వం నిరంకుశంగా వ్యవహరిస్తోందని, ప్రభుత్వాన్ని ఇరుకునపెట్టేందుకు విపక్షాలు సిద్ధంగా ఉన్నాయన్న అర్థం వచ్చేలా ఒక హిందీపదం వాడారు.

దీనిపై అధికారపక్షం తీవ్ర అభ్యంతరం వ్యక్తంచేసింది. ప్రతిపక్ష నేత వాడిన పదజాలం ఖండించదగినదని దుయ్యబట్టింది. చైర్‌ను ఉద్దేశిస్తూ అటువంటి వ్యాఖ్యలు క్షమించరానిదని రాజ్యసభ పక్షనేత జెపినడ్డా మండిపడ్డారు. స్పందించిన ఖర్గే ఆపదజాలం వాడినందుకు క్షమాపణలు చెపుతున్నానని అయితే అవి చైర్‌ను ఉద్దేశించి చేసినవి కాదని ప్రభుత్వ విధానాలగురించి అలా మాట్లాడానని క్లారిటీ ఇచ్చారు. తన వ్యాఖ్యలు బాధపెట్టి ఉంటే క్షమించాలంటూ చైర్‌కు కాంగ్రెస్ అధ్యక్షుడు విజ్ఞప్తిచేసారు.

కేజ్రీవాల్, మరో ఇద్దరిపై కేసు

>> విమర్శలు వెల్లువెత్తాయి. గులాబ్‌సింగ్, నితికా శర్మలపైనా కేజ్రీవాల్‌తోపాటు కేసులు నమోదుచేసి దర్యాప్తుప్రగతినివేదిక తమకు అందచేయాలని ఆదేశించారు. ఆప్ తన పబ్లిసిటీకోసం పదేళ్లుగా ప్రభుత్వ నిధులనున దుర్వినియోగంచేస్తోందని బిజెపి ఆరోపిస్తూ వస్తోంది. గత ఏడాది జనవరిలో కూడా డిఎపి కూడా ఆప్‌ను 163.62 కోట్ల నిధులను వడ్డీతో కలిపి రీయింబర్స్‌చేయాలనికోరింది. ప్రభుత్వ నిధులను రాజకీయ ప్రకటనలకోసం వినియోగించడం నిబంధనలకు విరుద్ధమని తేల్చింది. ఒకపథకానికి 50 కోట్లుకేటాయిస్తే ఆప్‌ప్రభుత్వం 80 కోట్లు ఖర్చుచేసిందన్నారు.

దేశానికే మెంటార్‌స్కీంలో కేవలం 1.9 కోట్లు కేటాయిస్తే 27.9 కోట్లు ఖర్చుచేసిందని పబ్లిసిటీ హంగామాకోసం భారీగా నిధులు ఖర్చుచేసిందని బిజెపి ఆరోపించింది. అలాగే వరదబ్బులు నియంత్రణ పథకంకోసం 77 లక్షలు పబ్లిసిటీ నిధులుకేటాయిస్తే 28 కోట్లు వ్యయంచేసారని ఆరోపించారు. అయితే ఆమ్ ఆద్మీపార్టీ ఈఆరోపణలన్నింటినీ కొట్టివేసింది.

కాలుష్య దేశాల్లో

>> గంగానగర్, గ్రేటర్‌నోయిడా, భివాండి, ముజఫర్‌నగర్, హనుమాన్‌గఢ్, నోయిడాలు ఉన్నాయి.ఇక ప్రపంచంలోనే అత్యంత కాలుష్యపూరిత రాజధానిగా ఢిల్లీ తొలిస్థానంలో కొనసాగుతోంది. 2023లో ఈసంస్థ విడుదలచేసిన జాబితాలో ప్రపంచంలోని మూడో అత్యంత కలుషిత వాతావరణ దేశంగా భారత్ నిలిచింది. ఇపుడు ఐదో అత్యంత కలుషిత దేశంగా ఇండియా నిలిచింది. ఈ కాలుష్యం వల్ల ప్రజల ఆయుష్షు సుమారు 5.2 సంవత్సరాలు తగ్గినట్లు నివేదికలు అంచనావేసాయి. 2009 నుంచి 2019వరకూ భారత్‌లోప్రతిఏటా కాలుష్య సంబంధిత వ్యాధులవల్ల సుమారు 1.5 మిలియన్లమంది అంటే 15 లక్షలమంది ప్రాణాలు పోతున్నట్లు గత ఏడాది విడుదలయిన లాన్సెట్ ప్లానెటరీ హెల్త్ అధ్యయనం వెల్లడించింది. ఈ నివేదికలపై ప్రపంచ ఆరోగ్యసంస్థ మాజీ ప్రధాన శాస్త్రవేత్త ఆరోగ్యమంత్రిత్వశాఖ సలహాదారు సౌమ్య స్వామినాథన్ స్పందించారు. కాలుష్యనివారణకు తగిన చర్యలు తీసుకోవాల్సిన వసరం ఉందన్నారు. గ్రామీణ ప్రాంతాల్లోనిఇళ్లల్లోవంటచెరకు ఉపయోగించడం వల్ల అక్కడిప్రజలు అధికంగా కాలుష్యకారక వ్యాధులకు గురవుతున్నారని అన్నారు. వాటినినివారించడానికి బయోమాస్‌ను ఎల్పీజీ సిలిండర్లతోభర్తీచేయడం వంటి అంశాలను ప్రజల్లో విస్తృత ప్రచారంచేయాలన్నారు. భారత ప్రభుత్వం ఇప్పటికే సంక్షేమపథకాన్ని అమలుచేస్తోందని,దీన్ని పూర్తిగా నియంత్రించాలంటే అదనపు గ్యాస్ సిలిండర్లపై రాయితీలు ఇవ్వాలని సూచించారు. ప్రజల ఆరోగ్యం మెరుగుపడటమే కాకుండాకాలుష్యస్థాయి తగ్గే అవకాశం ఉందన్నారు. నగరాల్లోప్రజారవాణాను విస్తరించడం, కొన్నిరకాల వాహనాలపైజరిమానాలు, ఆపై నిషేధించడం, పరిశ్రమలు నిర్మాణ సంస్థలు తగిన నిబంధనలు పాటించడం వంటి చర్యలతో కాలుష్యాన్ని అరికట్టవచ్చన్నారు.

రూ.40వేల కోట్లతో అమరావతి అభివృద్ధి

>> తెలుపుతూ ముంబైలోని హడ్కో కార్యాలయానికి లేఖ పంపారు. జర్మనీకి చెందిన ఆర్థిక సంస్థ నుంచి మరో రూ.5వేల కోట్లు రుణాలు తీసుకోవడంతో పాటు రూ.1500 కోట్లు కేంద్ర ప్రభుత్వం నుంచి గ్రాంట్‌గా తీసుకోనున్నారు. మొత్తం రూ.31వేల కోట్ల నిధులు ప్రభుత్వం వద్ద అమరావతి నిర్మాణానికి సంబంధించి సిద్ధంగా ఉన్నాయి.రాజధాని అమరావతి స్వయంచోదక ప్రాజెక్టు అని గతంలోనే సీఎం చంద్రబాబు పేర్కొన్నారు.ఈ మొత్తం 59 పనుల్లో సీఆర్డీఏకు చెందిన 22 పనుల విలువ దాదాపు రూ.22,607.11 కోట్ల అని, ఏడిసి కి చెందిన 37 పనుల విలువ దాదాపు రూ.15,095.04 కోట్లని ఆయన తెలిపారు. సీఆర్డీఏకు చెందినవి 24 పనులుకాగా ప్రస్తుతానికి 22 పనులకు సంబందించిన టెండర్లను మాత్రమే ఓపెన్ చేయడం జరిగిందని, మిగిలిన 2 పనులకు సంబందించిన టెండర్లను ఈ నెల 17 వ తేదీన ఓపెన్ చేయడం జరుగుతుందన్నారు. ఇవి కాక ఎన్టీఆర్ విగ్రహం, ఐకానిక్ బ్రిడ్జి, జాతీయ రహదారికి అనుసందానం చేసే రహదారులు, కరకట్ట రహదారి నిర్మాణం తదితర పనులకు సంబందించి దాదాపు రూ.16,871.52 కోట్ల విలువైన మరో 19 పనులకు ఈ నెలాఖరు లోపు టెండర్లు పిలిచి పనులను చేపట్టడం జరుగుతుందన్నారు. అమరావతి అభివృద్ధి పనులకు సంబందించి 2014-19 మధ్యకాలంలో దాదాపు రూ.43 వేల కోట్ల విలువైన టెండర్లను పిలిచి, రూ.9 వేల కోట్ల వరకూ వెచ్చించడం జరిగిందన్నారు. 2014-19 మధ్య కాలంలో పలు సంస్థలకు భూములు కేటాయించడం జరిగిందని, ఈ అంశంపై నిన్న జరిగిన మంత్రుల బృందం సమావేశంలో తీసుకున్న నిర్ణయం మేరకు 31 సంస్థలకు కేటాయించిన భూములకు నేడు జరిగిన సీఆర్డీఏ సమావేశంలో ఆమోదం తెల్పడం జరిగిందన్నారు. రెండు సంస్థలకు స్థలం మార్పుకు, మరో 11 సంస్థలకు స్థలం మార్పుతో పాటు కాల పరిధిని కూడా పొడిగించడం జరిగిందన్నారు. అమరావతి క్యాపిటల్ సిటీ అభివృద్ధికి దాదాపు రూ.64 వేల కోట్లు ఖర్చువుతుందని, అందుకు రాష్ట్ర ప్రజల నుండి వసూలు చేసే పన్నుల నుండి ఏమాత్రము ఖర్చు పెట్టే ప్రసక్తే లేదని రాష్ట్ర ముఖ్యమంత్రి చెప్పిన విధంగా జరుగుతుందన్నారు. రైతుల నుండి సేకరించిన భూముల్లో దాదాపు 6,203 ఎకరాలు సీఆర్డీఏకు మిగిలిందని, అందులో దాదాపు 1900 ఎకరాలను పలు సంస్థలకు కేటాయించడం జరుగుచున్నదన్నారు. ఇవి అన్నీ పోగా ఇంకా సీఆర్డీఏ వద్ద అభివృద్ధి చేయబడిన స్థలం దాదాపు 4,000 ఎకరాలు ఉంటుందన్నారు. ఆ భూమి తనకా పెట్టడం ద్వారా మరియు వేలం పాట వేసి అమ్మడం ద్వారా వచ్చే ఆదాయంతో క్యాపిటల్ సిటీని నిర్మించడం జరుగుతుందన్నారు. ఇప్పటికే ప్రపంచ బ్యాంకు నుండి రూ.15 వేల కోట్లు మేర ఋణాన్ని తీసుకోవడం జరిగిందని, ప్రస్తుతం హడ్కో ద్వారా రూ.11 వేల కోట్లు, వివిధ బ్యాంకుల ద్వారా రూ.5 వేల కోట్ల మేర రుణాన్ని తీసుకోనున్నట్లు మంత్రి తెలిపారు. ఈ విధంగా దాదాపు రూ.31 వేల కోట్ల ను సమీకరించడం జరిగిందని, ఆ నిధులతో పనులను ప్రారంభిస్తున్నామన్నారు. ఈ అభివృద్ధి పనుల వల్ల భూమి రేట్లు కూడా పెరుగుతాయని, అప్పుడు ఆ భూములను వేలం ద్వారా అమ్మి వచ్చిన సొమ్ముతో అసలు, వడ్డీలను కూడా తీర్చేయడం జరుగుతుందన్నారు. వివిధ బ్యాంకుల నుండి సమీకరిస్తు రుణాల నుండే వెచ్చించేందుకు బడ్జెట్‌లో రూ.6 వేల కోట్లను అమరావతి అభివృద్ధి పనులకు చూపడం జరిగిం దన్నారు. అమరావతి రాజధాని ప్రాంతంలో అన్ని రకాల భూములు కలుపుకుని దాదాపు 53,500 ఎకరాలు ఉందని,అందులో 30 శాతం వరకూ గ్రీన్ అండ్ బ్లూని అభివృద్ధి పర్చడం జరుగుతుందని రాజధాని నగరంతన నిర్మాణానికి కావాల్సిన నిధుల్ని తానే సమకూర్చుకుంటోంది అని వెల్లడించారు. ఎక్సటర్నల్ ఎయిడెడ్ రుణాలను ఆ సంస్థే తీర్చుకునేలా కార్యాచరణ చేశారని అన్నారు. నగరం అభివృద్ధి చెందిన తర్వాత తనకు తానే రుణాలు తీర్చుకునేందుకు అనుగుణంగా ప్రణాళికలు ఉన్నాయని తెలిపారు. రాజధాని నిర్మాణానికి రూ.లక్ష కోట్లు కావాలని జగన్ ప్రజల్ని మభ్యపెట్టారని మంత్రి మండిపడ్డారు. పోలవరం, అమరావతి లాంటి ప్రధాన ప్రాజెక్టులు పూర్తి అయితే ఇప్పుడు జిల్లాల అభివృద్ధిపై దృష్టి పెట్టేందుకు అస్కారం ఉండేదని వ్యాఖ్యానించారు. రాజధానిలో నిర్మాణాలు చేపట్టేందుకు ఆసక్తి ఉన్న వారందరికీ స్థలాలు కేటాయిస్తున్నామని స్పష్టం చేసారు. భూములు తీసుకున్న అనంతరం ప్రాజెక్టు ఎన్నిరోజుల్లో పూర్తి కావాలన్న అంశంపై షరతు విధిస్తున్నామని వివరించారు. భూమి తీసుకుని ఆయా సంస్థలు కాలయాపన చేసి తర్వాత వ్యాపారం చేసుకుంటామంటే అనుమతించేది లేదని తెలిపారు.లాండ్ పూలింగ్ స్కీమ్ కింద రైతులకు ఇచ్చిన ఫ్లాట్స్‌లో రోడ్లు, ఇతర పనులను మూడేళ్లలో పూర్తి చేస్తామని తెలిపారు. ఇక రెండేళ్లలో పెద్ద రోడ్లను పూర్తి చేస్తామని.. సెక్రటేరియట్, అసెంబ్లీ వంటి ఐకానిక్ టవర్స్‌ను కూడా మూడేళ్లలో పూర్తి చేస్తామని చెప్పారు. వీటిన్నింటికి సంబంధించి టెండర్ల ప్రక్రియ ఇప్పటికే పూర్తి అయిన నేపథ్యంలో రూ.40 వేల కోట్ల పనులకు సంబంధించి అనుమతించే పత్రాలను ఆయా కంపెనీలకు అందజేయడం, సీఆర్డీఏ ఒప్పందాలకు సీఆర్డీఏ సమావేశం కీలకంగా నిర్ణయం తీసుకున్నామన్నారు. ఈ భేటీలో మంత్రులు నారాయణ, పయ్యావుల కేశవ్, సీఎస్ విజయానంద్, సీఆర్‌డీఏ కమిషనర్ కూనపరెడ్డి కన్నబాబు, ఏడీసీ, సీఎండీలు పాల్గొన్నారు.

మహిళల జోలికి వస్తే ఊరుకోం

>> విచారణలో ప్రత్యేక దృష్టిమహిళా దినోత్సవంనాడు శక్తి యాప్ ను సీఎం చేతులమీదుగా ఆవిష్కరశక్తి యాప్ పై అవగాహన కలిగించడంలో ప్రతి ఒక్కరూ చొరవ చూపాలి112కు ఫోన్ చేస్తే అర్ధరాత్రులు సైతం ఆడపిల్లలకి పోలీసుల అండ మహిళల కోసం ప్రత్యేక నైట్ షెల్టర్లను అందుబాటులోకి తెచ్చాంఅనకాపల్లిలోని నా నియోజకవర్గంలో శక్తి టీమ్స్ సేవలు ప్రారంభించాం పులుల్లా పని చేస్తున్న మహిళా కానిస్టేబుళ్లుఅమ్మాయిలపై దాడులకు సంబంధించి సమాచారం వస్తే 15 నిమిషాలలో పోలీసులు వచ్చేస్తారు. పట్టణాల్లో అయితే 5 నుంచి 10 నిమిషాల్లో వచ్చి కాపాడుతారు. కొత్త జిల్లాలకు ఎస్పీ కార్యాలయాలు లేవు.పోలీస్ స్టేషన్లు, కార్యాలయ భవనాలకు రూ.50కోట్ల పైన బడ్జెట్ లో కేటాయించాం. చిత్తూరు. రాజమండ్రి, ప్రకాశం, శ్రీకాకుళం జిల్లాలలో రిజర్వ్ బెటాలియన్ల ఏర్పాటుప్రతి పోలీస్ స్టేషన్ కి 2 డ్రోన్ల ద్వారా రద్దీ ప్రాంతాలలో పటిష్ట నిఘాడ్రోన్ ద్వారా ట్రాఫిక్ నియంత్రణ దిశగా అడుగులుగత ఐదేళ్లలో ఒక్క వాహనం కొనలేదు..కొన్నవాటికి కూడా బిల్లులు ఇవ్వలేదు..ఓ బ్యాంకు బ్లాక్ లిస్ట్ లో పెట్టిందిరూ.300 కోట్లతో 2812 పోలీస్ వాహనాల ఏర్పాటుకు కేటాయింపులుపోలీసులకు 150 లీటర్ల నుంచి 300 లీటర్ల ఇంధనం ఇచ్చేందుకు బడ్జెట్ లో కేటాయించాం. పోలీస్ ద్విచక్ర వాహనాలకు పెట్రోల్ 25 లీటర్ల నుంచి 50 లీటర్లకు పెంపు ఇన్వెస్టిగేషన్ ఛార్జీల కింద వైసీపీ ప్రభుత్వం ఐదేళ్లూ పైసా కేటాయించలేదు. ఎస్ఎల్ఎస్సీ, ఏఎస్ఎల్ఎస్సీ, జీపీఎఫ్, ఏపీ జీఎల్ఐ, మెడికల్ రీఎంబర్స్ మెంట్ దశలవారీగా చెల్లిస్తాంపోలీస్ సంక్షేమంలో భాగంగా గత రెండేళ్లు నిలిచిపోయిన జీపీఏని పునరుద్ధరించాం. రూ.20కోట్లు పోలీస్ వెల్ఫేర్ కోసం కేటాయించాం. ఫోరెన్సిక్ ల్యాబ్ కోసం రూ.152 కోట్లు కేంద్రమిచ్చినా కావాలనే కక్షకట్టి నిర్మాణం ఆపారు. కేవలం అమరావతిలో ఏర్పాటు చేస్తున్నారనే అక్కసే కారణం. 21 రోజుల్లో ఉరితీసే దిశ చట్టం తీసుకురావడం విడ్డూరం. ఫోరెన్సిక్ వ్యవస్థ లేదు, పామ్ , ఫింగర్ ప్రింట్ గుర్తించే వ్యవస్థ, సీసీ కెమెరా, డ్రోన్‌లు లేకుండా ఉరి శిక్ష వేస్తారా?అన్ని సదుపాయాలిస్తే పోలీసులు 90 రోజుల్లో శిక్ష అమలు చేయగలరు. విజయనగరం జిల్లాలో మూడేళ్ల చిన్నారిపై అత్యాచారం జరిగితే ఫోక్సో కోర్టు ద్వారా 3 నెలల్లో శిక్ష విధించాం. బెయిల్ రాకముందే నిన్ననే నిందితుడికి 25 సంవత్సరాల శిక్ష పడేలా చేశాం. ఏ అఘాయిత్యం జరిగినా 24గంటల్లో పట్టుకుంటున్నాం. రూ.24 కోట్లు ఫోరెన్సిక్ ల్యాబోరేటరీ పూర్తి కోసం కేంద్ర హోంశాఖ నిధులిచ్చింది. ఏపీ పునర్విభజన కింద చేయాల్సిన గ్రేహౌండ్స్, అప్పాలను ఏర్పాటు చేస్తాం. 201718లో కేంద్రప్రభుత్వం రూ.295 కోట్లు మంజూరు చేసింది. యూసీ సర్టిఫికెట్లు సమర్పించకపోవడం వల్ల రావల్సిన రూ.9కోట్లు కూడా రాలేదు. విజయనగరం జిల్లా రెల్లి గ్రామంలో 500 ఎకరాల విస్తీర్ణంలో గ్రేహౌండ్స్ ను ఏర్పాటు చేస్తాం. ఆంధ్రప్రదేశ్ పోలీస్ అకాడమీ (అప్పా) లేని రాష్ట్రం మనదేఏలూరు జిల్లా నిగుండపల్లిలో 165 ఎకరాలలో అప్పాను ఏర్పాటు చేస్తాంపోలీసులకు పర్సనల్ ట్రావెల్ అలవెన్స్‌ను రూ.100 కోట్ల నుంచి రూ.125 కోట్లకు పెంచాంగతంలో ఒక్కసారి కూడా అడిషనల్ సరెండర్ లీవ్స్ ఇవ్వలేదుసరెండర్ లీవ్స్ కింద రూ.10 కోట్లు కేటాయించాంపోలీసు కుటుంబాల ఆరోగ్య భద్రత కోసం గతంలోని రూ.2 లక్షల నుంచి ఇపుడు రూ.15 లక్షలు హైబ్రిడ్ మోడల్ మొత్తం కుటుంబానికి తీసుకువస్తున్నాంహోంశాఖలో 18 మంది విభాగాధిపతులు, 15వేల మంది హోంగార్డులు, 75,600 మంది సిబ్బంది ఉన్నారుడైరెక్టర్ ప్రాసిక్యూషన్ కూడా హోంశాఖ నియంత్రణలో భాగం24 జిల్లాల పోలీస్ యూనిట్లు, 2 పోలీస్ కమిషనరేట్లు, 114 పోలీస్ సబ్‌డివిజన్లు, 216 పోలీస్ సర్కిళ్లు, 1026 పోలీస్ స్టేషన్లు హోంశాఖలో భాగంమహిళల మీద జరిగే నేరాలు 10.76 శాతం తగ్గాయఎస్సీ, ఎస్టీలపై దాడులు 10.56 శాతం తగ్గుదగత ప్రభుత్వంలో ఎస్సీ,ఎస్టీలే లక్ష్యంగా దాడులుతోటచంద్రయ్యను రాక్షసంగా చంపినందుకు సీఐడీ ద్వారా వేగంగా విచారవైఎస్ వివేకానందరెడ్డి హత్య గురించి కూడా చెప్పాలిసీబీఐ విచారణ వేగంగా పూర్తి చేయించి వివేకా కుమార్తెకు న్యాయం చేస్తాంవీఆర్ జీతాల గురించి ముఖ్యమంత్రి సూచనలతో ముందుకెళతాంజీతాలివ్వకుండా వీఆర్ లో పెట్టి గత ప్రభుత్వం అన్ని పనులు చేయించుకుందిన్యాయ సలహా తీసుకుని సూపర్‌న్యూమరీ ప్రమోషన్లు పూర్తి చేస్తాంశాంతిభద్రతలు, మహిళల భద్రతకు చిత్తశుద్ధిగా ముందుకెళుతున్నామన్నారు.

మారిషస్ అధ్యక్షుడికి గంగాజలాన్ని అందజేసిన ప్రధాని నరేంద్రమోడీ

పోర్టులూయిస్, మార్చి 11: ప్రధానమంత్రి నరేంద్రమోడీ మారిషస్ పర్యటనకు వెళ్లిన విషయం తెలిసిందే. తన పర్యటనలో భాగంగా మారిషస్ అధ్యక్షుడు ధరమ్ గోకేల్‌తో ప్రధాని భేటీ అయ్యారు. ఈ సందర్భంగా గోకుల్‌కు అపురూప కానుక ఇచ్చారు. మహాకుంభమేళా నుంచి తీసుకెళ్లిన పవిత్ర గంగాజలాన్ని బహుమతిగా అందజేశారు. గంగాజలంతోపాటు ఇతర బహుమతులు కూడా ఇచ్చారు. అంతకుముందు మారిషస్ ప్రధాని డాక్టర్ నవీన్‌చంద్ర రామ్‌గులామ్‌తో మోడీ భేటీ అయ్యారు. కాగా, రెండు రోజుల పర్యటనలో భాగంగా మంగళవారం ప్రధాని మోడీ మారిషస్ చేరుకున్న విషయం తెలిసిందే. బుధవారం జరిగే మారిషస్ 57వ జాతీయ దినోత్సవానికి ప్రధాని గౌరవ అతిథిగా హాజరుకానున్నారు. ఈ నేపథ్యంలో కవాతు ఏర్పాటు చేస్తున్నారు. దాంట్లో భారతీయ సైనిక దళాలు పాల్గొంటున్నాయి. భారతీయ నౌకాదళ యుద్ధ విమానంతోపాటు వైమానిక దళానికి చెందిన ఆకాశ గంగా స్కైడైవింగ్ బృందం పాల్గొననుంది. హిందూ మహాసముద్రంలో ఉన్న మారిషస్‌తో భారత్‌కు గాఢమైన బంధం ఉన్నది. ఆఫ్రికా ఖండానికి వెళ్లేందుకు మారిషస్‌ను గేట్‌వేగా భావిస్తారు. హిస్టరీ, జియోగ్రఫీ, కల్చర్ ద్వారా రెండు దేశాలు కనెక్ట్ అయినట్లు మోడీ తెలిపారు. భారతీయ నేవీ, మారిషస్ అధికారుల మధ్య సాంకేతిక ఒప్పందం జరగనున్నది. వాణిజ్యం, సీమాంతర ఆర్థిక నేరాలు, చిన్న, మధ్య తరహా పరిశ్రముల అభివృద్ధి వంటి అంశాలపై రెండు దేశాలు ఒప్పందాలు కుదుర్చుకోనున్నాయి.

మంగళవారం పంజాబ్‌లోని భటిండాలో ఎఐఐఎంఎస్ స్నాతకోత్సవంలో పాల్గొన్న రాష్ట్రపతి ముర్ము

జిల్లాలకు ఇన్‌ఛార్జిలుగా ఐఎఎస్ అధికారులు

>> చర్యలు చేపట్టాలి. నెలవారీ పురోగతి నివేదికను జోనల్ ఇన్‌చార్జి ప్రభుత్వ ప్రధాన కార్యదర్శికి సమర్పించడం వంటి బాధ్యతలను జిల్లా ఇన్‌చార్జులుగా నియమించిన అధికారుల బాధ్యతలు. ప్రభుత్వ ప్రాధాన్య కార్యక్రమాలకు వ్యూహాత్మక మార్గదర్శకత్వం అందించాలి. నెలవారీ సమీక్షలు నిర్వహించాలి ప్రభుత్వ ప్రాధాన్య కార్యక్రమాల్లో పాల్గొనాలి. నెలకోసారి గ్రామాలను సందర్శించి అక్కడ రాత్రి బస చేయాలి. పారిశ్రామికవేత్తలు, రైతులు లబ్దిదారులు, ప్రజాప్రతినిధులు, పన్ను చెల్లింపు దారులతో చర్చలునిర్వహించాలి. జిల్లా కలెక్టర్లు కీలక అధికారులకు పరిపాలనా సంబంధిత శిక్షణ అందించాలి.ప్రజా ఫిర్యాదుల పరిష్కార స్థితిని సమీక్షించాలి .ప్రభుత్వ కార్యక్రమాల అమల్లో అవాంతరాలను గుర్తించి జాప్యానికి కారణాలను విశ్లేషించాలి. ముఖ్యమైన ప్రాజెక్టులకు నిదుల కేటాయింపు వ్యయాన్ని సమీక్షించాలి. జిల్లా పురోగతి , సమస్యలు, సిఫారసులను ముఖ్య కార్యదర్శికి నివేదించాలి. ఇవన్నీ కూడా జోనల్ ఇన్‌చార్జులు యొక్క బాధ్యతలు ప్రభుత్వం సూచించింది.

లిఫ్ట్‌లు, ఎస్కలేటర్ల బిల్లు

>> సోలార్ విద్యుత్ ప్లాంట్లను ఏర్పాటు చేస్తున్నామని విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ ప్రకటించారు. శాసనసభలో గౌరవ సభ్యులు అడిగిన ప్రశ్నలకు మంత్రి గొట్టిపాటి మంగళవారం సమాధానం చెప్పారు. దీనికి సంబంధించి ఆయన సభలో మాట్లాడుతూ రాష్ట్రంలో పునరుత్పాదక విద్యుత్ ప్లాంట్ల ఏర్పాటుకు రాయలసీమ తరువాత ప్రకాశం జిల్లానే అత్యంత అనువైన ప్రాంతమని పేర్కొన్నారు. ప్రకాశం జిల్లా దొనకొండ, చంద్రశేఖరపురం ప్రాంతాల్లో మెగా సోలార్ విద్యుత్ ప్లాంట్ల నిర్మాణానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందని స్పష్టం చేశారు. ఒక్కో ప్లాంట్ నిర్మాణానికి సుమారు 5,500 ఎకరాల భూమి అవసరమని తెలిపారు. ప్లాంట్ల నిర్మాణానికి భూ కేటాయింపులకు సంబంధించి ఇప్పటికే ప్రకాశం జిల్లా కలెక్టర్ నుంచి నివేదిక కోరామన్నారు. కలెక్టర్ నివేదిక తరువాత సోలార్ ప్లాంట్ల నిర్మాణాన్ని చేపడుతామని మంత్రి చెప్పారు. ఒక్కో సోలార్ విద్యుత్ ప్లాంట్ ద్వారా సుమారు 1,000 మెగావాట్ల విద్యుత్ ఉత్పత్

12-03Pg3exHMNWJQECKLP.qxdO/P:12-03Pg3exHMNWJQECKLP.qxd 1/1/02 7:53 AM Page 1

రైల్వే గ్యాంగ్‌మెన్ క్యాడర్‌లో ఉన్నత శ్రేణి గ్రేడ్ ఖాళీల భర్తీ

గుంతకల్లు రైల్వే,మార్చి 11,ప్రభాతవార్త రైల్వే భద్రతా కేటగిరిలో అత్యంత కీలకమైన ట్రాక్ మెయింటైనర్ కేటగిరీలో పనిచేస్తున్న సిబ్బందికి ఉన్నత శ్రేణి గ్రేడ్‌లను కల్పించేందుకు రైల్వే శాఖ చర్యలు చేపట్టింది. దీంతో తెలుగు రాష్ట్రాల దక్షిణ మధ్య రైల్వే జోన్ పరిధిలోని వివిధ డివిజన్‌లలో అర్హులైన మొత్తం 1,971మంది రైల్వే ట్రాక్‌మెన్‌లకు (గ్యాంగ్ మెన్‌లకు) ఉన్నత శ్రేణి ట్రాక్ మెన్‌లుగా ప్రయోజనం పొందనున్నారు. రైల్వే జోన్ పరిధిలోని సికింద్రాబాద్, హైదరాబాద్, విజయవాడ, గుంతకల్లు, గుంటూరు, నాందేడ్ డివిజన్‌లలో ట్రాక్ మెయింటెనర్-4 వేతన లెవెల్-1లో పనిచేస్తున్న వారికి, ట్రాక్ మెయింటెనర్-3 వేతన లెవెల్-2 గ్రేడ్‌లో సీనియారిటీ(నాన్-సెలెక్షన్) ప్రాతిపదికన, ట్రాక్ మెయింటెనర్-3, లెవెల్-2లో పనిచేస్తున్న వారికి ట్రాక్ మెయింటేనర్-2 వేతన లెవెల్-4 గ్రేడ్ సీనియారిటీ, స్యూటిబ్యూలిటీ ఆధారంగా ట్రాక్ మెయింటెనర్-2లో లెవెల్-4లో పనిచేస్తున్న వారికి ట్రాక్ మెయింటెనర్-1 వేతన లెవెల్-5లో సీనియారిటీ ప్రాతిపదికన, మౌఖిక పరీక్ష ద్వారా ఉన్నత శ్రేణి గ్రేడ్‌లలో భర్తీ చేసేందుకు జోనల్ అధికారులు చర్యలు చేపట్టారు.

సచివాలయంలో అధికారులతో సమావేశమైన ఏపి సిఎస్ కె.విజయానంద్

సులభతర వాణిజ్యం అంశాల్లో రాష్ట్రాన్ని ఉత్తమంగా నిలపాలి

సిఎస్ కె.విజయానంద్

సచివాలయం,మార్చి 11,ప్రభాతవార్త : రాష్ట్రంలో సులభతర వాణిజ్యం, కంప్లెయన్స్ రిడక్షన్ అంశాల్లో ఆంధ్ర ప్రదేశ్‌ను ఉత్తమ రాష్ట్రంగా తీరిదిద్దేందుకు అవసరమైన చర్యలు తీసుకుంటున్నట్లు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్ వెల్లడించారు. మంగళవారం రాష్ట్ర సచివాలయ ంలో సులభతర వాణిజ్య విధానం మరియు కంప్లెయిన్స్ రిడక్షన్ అంశాలకు సంబంధించి సిఎస్ మరియు కేంద్ర కెబినేట్ సెక్రటేరియట్ కు చెందిన రాష్ట్రానికి నోడలు అధికారిగా ఉన్న సెక్రటరీ కోఆర్డినేషన్ వందన గుప్తాని ఆధ్వర్యంలో సంబంధిత శాఖల కార్యదర్శులతో సమీక్షా సమావేశం జరిగింది. ఈ సందర ్భంగా సీఎస్ మాట్లాడుతూ ఇటీవల కాలంలో రాష్ట్రంలో సులభతర వాణిజా ్యనికి సంబంధించి వివిధ శాఖల్లో పెద ్దఎత్తున సంస్కరణలు ప్రవేశపెట్టడం జరిగిందని తెలిపారు. కేంద్ర కేబినెట్ సెక్రటేరియట్ సెక్రటరీ కోఆర్డినేషన్ మరియు రాష్ట్రానికి నోడలు అధికారిగా ఉన్న వందన గుప్తాని పవన్ పాయింట్ ప్రజెం టేషన్ ద్వారా సులభతర వాణిజ్యం మరియు కంప్లెయన్స్ రిడక్షన్ అంశాలకు సంబంధించిన అంశాలను వివరిస్తూ కేబినెట్ కార్యదర్శి నేతృత్వంలో 18మంది కేంద్ర ప్రభుత్వ కార్యదర్శులతో ప్రత్యేక టాస్క్‌ఫోర్సు కమిటీ జాతీయస్థాయిలో పనిచేస్తుందని తెలిపారు. అలాగే రాష్ట్రాల్లో చీఫ్ సెక్రటరీ నేతృత్వంలో ఉన్నతస్థాయి కమిటీ పనిచేస్తుందని అన్నారు. ఏపిలో సుమారు 23రంగాల్లో మొదటి దశలో పలు కీలక అంశాల్లో ఇప్పటికే చేపట్టిన సంస్కరణలు తీసుకోవాల్సిన చర్యలు తదితర అంశాలపై వివరించారు. రాష్ట్ర పరిశ్రమల శాఖ కార్యదర్శి డాక్టర్ ఎన్.యవరాజ్ మాట్లాడతూ వికసిత్ ఏపి 2047లోభాగంగా ఏడాదికి 15శాతం వృద్ధి రేటుసాధన లక్ష్యంగాప్రభుత్వం తగిన ప్రణాళికలు సిద్ధం చేసి అమలుచేస్తుందని తెలిపారు. 5ఏళ్ళలో 20లక్షల ఉద్యోగావకాశాలు కల్పించాలనే లక్ష్యంతో పెద్దఎత్తున కృషి చేస్తున్నట్లు చెప్పారు. మున్సిపల్ పరిపాలన శాఖ ముఖ్య కార్యదర్శి ఎస్.సురేశ్‌కుమార్ మాట్లాడుతూ పలు సంస్కరణలు తీసుకురావడంలో ఏపి దేశంలో ముందంజలో ఉందని పేర్కొన్నారు. రాష్ట్రంలో 123 పట్టణ స్థానిక సంస్థలుండగా వాటి పరిధిలో 21 అర్బన్ డెవలప్‌మెంట్ ఆథార్టీల ద్వారా భవన నిర్మాణ అనుమతులను జారీ చేయడం జరుగుతోందని అన్నారు. కార్మికశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి వాణీ ప్రసాద్ మాట్లాడుతూ వివిధ లైసెన్సులు ట్రేడ్ లైసెన్సులను ఆన్‌లైన్ విధానంలోనే జారీ చేస్తున్నట్లు చెప్పారు. సమావేశంలో ప్రత్యేక ప్రధాన కార్యదర్శులు ఆర ్పి సిసోడియా, ఎంటి కృష్ణబాబు, జి.సాయిప్రసాద్, ముఖ్యకార్యదర్శులు కుమార్ విశ్వజిత్, కాంతిలాల్ దండే, కార్యదర్శులు ప్రతిభా దేవి, చీఫ్ కమీషనర్ స్టేట్ టాక్సెస్ బాబు, ఏ. సౌరవ్ గౌర్, ఎండి ఎపిఐఐసి అభిషిక్త్ కిషోర్, కేంద్ర కెబినేట్ సెక్రటేరియట్ డైరెక్టర్ శ్వాతి మహంతి, డిపిఐఐటి డిప్యూటీ సెక్రటరీ యశ్వీ ముడ్ తదితర అధికారులు పాల్గొన్నారు.

తిరుపతిలో పోలీసుకమిషనరేట్‌కు అడుగులుపడేనా?

తిరుపతి,మార్చి 11ప్రభాతవార్తప్రతినిధి: ప్రపంచ పుణ్యక్షేత్రంగా, యాత్రాస్థలంగా విరాజిల్లుతున్న తిరుపతి నగరం ప్రాధాన్యతను దృష్టిలో ఉంచుకుని ,కలియుగప్రత్యక్షదైవం శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయ భద్రత ఇటు లక్షమంది ప్రజల రక్షణకు తిరుపతిని పోలీసుకమిషనరేట్ చేయాలనే ప్రతిపాదనలు ఆచరణకు నోచుకోవడం లేదు. పైగా ఈ ఏడాది రాష్ట్రప్రభుత్వం బడ్జెట్‌లోనూ దీనికి సంబంధించి నిధులు కేటాయింపు విషయంకూడా ప్రస్తావన లేదు. తిరుపతి, తిరుమలకు ప్రతిరోజూ ప్రముఖుల సందర్శనతో బాటు ఆరులక్షలకుపైగా చేరిన తిరుపతి నగరజనాభాతో యాత్రికుల రక్షణ దిశగా పోలీసుశాఖ నూతన మార్పులు తీసుకోవాల్సి ఉంది. పుష్కరకాలం క్రిందట చిత్తూరుజిల్లా పోలీసువిభాగాన్ని వేరుచేసి తిరుపతి అర్బన్ పోలీసుజిల్లాగా ఏర్పాటుచేశారు. ఐపిఎస్ అధికారి ఎస్‌పిగా ఒకరు, ఆయనకు చేదోడువాదోడుగా ముగ్గురు అదనపు ఎస్పీల క్రింద తిరుపతి, తిరుమలతోబాటు శ్రీకాళహస్తి, రేణిగుంట, చంద్రగిరి ప్రాంతాలను అర్బన్ పోలీసు జిల్లాక్రిందకు తీసుకువచ్చారు. మొత్తం ఎనిమిది సబ్‌డివిజన్లతో తిరుపతి తూర్పు, తిరుపతి పడమర, తిరుపతి నేరవిభాగం, ట్రాఫిక్, దిశ, రేణిగుంట, శ్రీకాళహస్తి, తిరుమలతో బాటు 20వరకు సర్కిళ్ళతో ప్రతి పోలీసుస్టేషన్‌కు ముగ్గురు, నలుగురు ఎస్‌ఐలతో 2,500మంది వరకు పోలీసు సిబ్బంది విధులు నిర్వహిస్తున్నారు. ప్రత్యేకంగా తిరుమలను ఒక అదనపు ఎస్పీ క్రిందకుతీసుకువచ్చి పాలన

ప్రతిపాదనలు ఆచరణలోకి ఎన్నడో..

సాగిస్తున్నారు. చిత్తూరు పోలీసుజిల్లాకు సంబంధించి ఐపిఎస్ అధికారి ఎస్పీతోబాటు ఇద్దరు అదనపు ఎస్పీలు, ఐదుమంది డిఎస్పీలు చిత్తూరు. చిత్తూరు ట్రాఫిక్, పలమనేరు, పుత్తూరు, మదనపల్లి సబ్‌డివిజన్‌లు 25వరకు సర్కిళ్ళు, 70మంది వరకు ఎస్‌ఐలు, 3వేలమంది వరకు పోలీసు సిబ్బంది ప్రత్యేకంగా శాంతి భద్రతల పరిరక్షణతోబాటు నేరాల నియంత్రణ, ప్రముఖుల భద్రత ,పుణ్యక్షేత్రాల రక్షణకు నిరంతరం విధులు నిర్వహిుస్తున్నారు. ఆ రెండు పోలీసు జిల్లాలు ప్రస్తుతం అనంతపురం రేంజి క్రింద పాలనసాగిస్తున్నాయి. డిఐజి స్థాయి అధికారి పోలీసువిభాగాన్ని పర్యవేక్షిస్తుంటారు. తిరుపతిలో పోలీసు కమిషనరేట్ ఏర్పాటు ప్రతిపాదనలు కూడా ప్రభుత్వానికి చేరాయి. 2009-10లో తిరుపతి అర్బన్ పోలీసు జిల్లాగా రూపాంతరం చెందింది. తిరుపతి పార్లమెంట్ పరిధిలోని ఏడు అసెంబ్లీ నియోజకవర్గాలను కలుపుకుని చిత్తూరుజిల్లాలో కార్వేటినగరం వరకు పోలీసుకమిషనరేట్ పరిధిలోకి తీసుకువచ్చే అవకాశం ఉంది.

-పెరగనున్న సర్కిళ్ళు, మారనున్న కేడర్‌లు: తిరుపతి కమిషనరేట్ అయితే ఐజి హోదా ఐపిఎస్ అధికారిని కమిషనర్‌గా నియమించి పోలీసుశాఖ పాలన సాగించే అవకాశాలు ఉన్నాయి. ప్రస్తుతం జరుగుతున్న అసెంబ్లీ సమావేశాల్లో తిరుపతి కమిషనరేట్ దిశగా జిల్లాకు చెందిన ప్రజాప్రతినిధులు కూడా చర్చ చేయాలనేది అభిప్రాయం వ్యక్తమవుతోంది. కమిషనరేట్ పరిధిగా విస్తరిస్తే తిరుపతి నగరంలోని శాంతిభద్రతలు, నేరవిభాగం, ట్రాఫిక్ విభాగాలకు ఒక్కో ఐపిఎస్ స్థాయి అధికారి ఎస్‌పిగా నియమితులవుతారు. నగరంలోకూడా ప్రజలకు సేవలందించే దిశగా ఉన్న పోలీసుస్టేషన్ల పరిధిని కుదించి మరిన్ని పోలీసుస్టేషన్లు ఏర్పాటుకు అవకాశం వుంది. ఇక చిత్తూరుపోలీసుజిల్లాకు చెందిన పాకాల సర్కిల్, పూతలపట్టుసర్కిల్ కార్యాలయాలు కమిషనరేట్ పరిధికి చేరే అవకాశం ఉంది.

తిరుపతిలో ఓ హోటల్ గదిలో ఊడిన సీలింగ్.. తప్పిన ప్రమాదం

తిరుపతి,మార్చి 11ప్రభాతవార్తప్రతినిధి: యాత్రా స్థలం తిరుపతిలో యాత్రికుల వసతిఅవసరాల కోసం నడుస్తున్న స్టార్‌హోటళ్ళలో రైల్వే ఓవర్‌బ్రిడ్జిన మీపంలోని ఓ స్టార్ హోటల్ గది సీలింగ్ విరిగిపడింది. ఉన్నపళంగా మంగళ వారం ఉదయం 6గంటల సమయంలో ఈ సంఘటన జరిగింది. ఆ హటల్‌లోని మూడవ అంతస్థులోని 314గదిలో ఓ న్యాయమూర్తి కుటుంబం బసచేసింది. గదిలోని యాత్రికులు ఉదయం సిద్ధమై హోటల్‌లోని రెస్టారెంట్‌కు వెళ్ళేందుకు ఉండగా ఒక్కసారిగా ఆ గదిలోని సీలింగ్ ఊడిపడింది. పెద్ద శబ్దం రావడంతో గదిలో ఉన్న యాత్రికులు భయంతో పరుగులు తీశారు. హోటల్ సెక్యూరిటీ సిబ్బంది ,అగ్నిమాపక శాఖ సిబ్బంది, తిరుపతి పోలీసులు హోటల్‌కు చేరుకున్నారు. హోటల్‌లోని అన్ని గదుల్లో ఉన్న యాత్రికులను సురక్షితంగా బయటకు పంపారు. కాగా హోటల్ గది సీలింగ్ పడిపోవడానికి కారణాలను ఆరా తీస్తున్నారు. భద్రత కారణాలతో తాత్కాలికంగా ఆ హోటల్‌ను మూసివేయించారు. తిరుపతి పోలీసులు హోటల్ వద్ద భద్రత ఉంచారు. కాగా న్యాయమూర్తి కుటుంబం ఆ గదిలో బసచేయడంతోనే జరిగిన సంఘటనపై హోటల్ యాజమాన్యం కూడా నోరుమెదపలేదు.

ముఖ్యమంత్రిని కలిసిన నంద్యాల ప్రజాప్రతినిధులు

విజయవాడ,మార్చి11,ప్రభాతవార్తప్రతినిధి: నంద్యాల జిల్లాలో వరి, జొన్న పంటలకు మద్దతు ధర కల్పించాలని కోరుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడును మంత్రులు ఎన్ ఎండీ ఫరూఖ్, బీసీ జనార్ధన్ రెడ్డికలిసారు. నంద్యాల జిల్లాలో ప్రస్తుతం క్వింటా జొన్నలు ధర రూ. 2400 వరి మద్దతు ధరను రూ. 3400 కు పెంచి రైతులను ఆదుకోవాలని కోరిన ప్రజాప్రతినిధులు నంద్యాల జిల్లాలో ప్రస్తుతం క్వింటా వరి ధర రూ. 1800 మద్దతు ధరను రూ. 1800 కు పెంచి రైతులను ఆదుకోవాలని ప్రజాప్రతినిధులు కోరారు. తప్పకుండా నంద్యాల జిల్లా రైతులను ఆదుకుంటామని సీఎం చంద్రబాబు తెలిపారు. అంతకు ముందు వీరంతా వ్యవసాయశాఖా మంత్రి అచ్చెన్ననాయుడిని కలిసారు.

అర్హులైన వైద్యులు ప్రొఫెసర్లుగా చేరేలా చర్యలు తీసుకోవాలి

అమరావతి, మార్చి11,ప్రభాతవార్తప్రతినిధి: ప్రభుత్వ వైద్య కళాశాలల్లో 33 శాతం ప్రొఫెసర్ పోస్టులు ఖాళీగా ఉన్నప్పటికీ, తాజా ప్రమోషన్ల ప్రక్రియలో అర్హులైన అభ్యర్థుల్లో 32 శాతం మంది ప్రొఫెసర్లుగా పదోన్నతులు పొందడానికి నిరాకరించారు. ఈ వ్యవహారాన్ని వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ సీరియస్‌గా తీసుకున్నారు. అర్హులైన వైద్యులు ప్రొఫెసర్లుగా బాధ్యతల్ని చేపట్టేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. 12 క్లినికల్, నాన్ క్లినికల్ విభాగాల్లో వివిధ ప్రభుత్వ వైద్య కళాశాలల్లో ఖాళీలను గుర్తించి ప్రొఫెసర్లుగా పదోన్నతి కల్పించేందుకు అర్హులైన 28 మంది అసోసియేట్ ప్రొఫెసర్లను కౌన్సెలింగ్ కు పిలిచారు. పదోన్నతికి సంబంధించి అభ్యర్థులు కౌన్సిలింగ్ లో సంసిద్ధతను వ్యక్తం చేయాల్సి ఉండగా, అర్హులైన 28 మందిలో 19 మంది మాత్రమే ప్రమోషన్ పొందేందుకు అంగీకరించారు. మిగతా 9 మంది తమకు కేటాయించిన కాలేజీలు నచ్చకపోవడంతో

వైద్య, ఆరోగ్య మంత్రి సత్యకుమార్ యాదవ్

ప్రమోషన్ తీసుకునేందుకు వారు నిరాకరించారు. అంటే అర్హులైన అభ్యర్థుల్లో 32 శాతం మంది ప్రొఫెసర్లుగా పదోన్నతిని తిరస్కరించారు. మిగిలిన 9 మందికి కూడా ఖాళీల ఆధారంగా పదోన్నతి కల్పించినప్పటికీ వారు ప్రొఫెసర్లుగా చేరలేదు. ప్రభుత్వ వైద్య కళాశాలల్లో (జీఎంసీ) 841 ప్రొఫెసర్ పోస్టులుండగా, 33 శాతం పోస్టులు ఖాళీగా ఉండడంపై వైద్య, ఆరోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ ఆందోళన వ్యక్తం చేశారు. అర్హులైన అసోసియేట్ ప్రొఫెసర్లు పదోన్నతులు స్వీకరించేలా చర్యలు తీసుకోవాలని వైద్య, రోగ్యశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శిని మంత్రి ఆదేశించారు. తా జా గా ప్రొఫెసర్లుగా పదోన్నతి పొందిన వారిలో జనరల్ సర్జరీ, సైకియాట్రీ విభాగంలో నలుగురు చొప్పున, జనరల్ మెడిసిన్, పీడియాట్రిక్స్, అనస్థీషియాలో ముగ్గురు చొప్పున ఉన్నారు. ఆర్థోపెడిక్స్, పల్మనరీ మెడిసిన్, రేడియాలజీ, కమ్యూనిటీ మెడిసిన్లో ఇద్దరు చొప్పున, ఈఎన్టీ, అనాటమీ, ఫార్మకాలజీలో ఒక్కొక్కరు చొప్పున పదోన్నతులు పొందారు. మూడేళ్ల బోధనానుభవం, ప్రసిద్ధ జర్నల్స్ లో 2 ప్రచురణలున్న అసోసియేట్ ప్రొఫెసర్లు.

ఎమ్మెల్యేలకు క్రీడా పోటీలు, సాంస్కృతిక కార్యక్రమాలు

క్రీడాపోటీలకు సిద్ధం చేసిన బహుమతులను పరిశీలిస్తున్న స్పీకరు అయ్యన్నపాత్రుడు

విజయవాడ,మార్చి11,ప్రభాతవార్తప్రతినిధి: ఎమ్మెల్యేలకు క్రీడా పోటీలు, సాంస్కృతిక కార్యక్రమాలకు సర్వం సిద్ధమయింది. ఈ పోటీలకు బహుమతులు , క్రీడా సామాగ్రిని సిద్ధం చేసారు. వీటిని తన ఛాంబర్‌లో స్పీకర్ అయ్యన్నపాత్రుడు, రాష్ట్ర రవాణా, యువజన, క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి పరిశీలించారు. బడ్జెట్ సమావేశాల సందర్భంగా శాసనసభ్యులకు మార్చి 18, 19, 20 తేదీల్లో మూడు రోజుల పాటు క్రీడా పోటీలు, సాంస్కృతిక కార్యక్రమాల నిర్వహణ ఏర్పాట్లపై క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి, ఎమ్మెల్సీ అనూరాధ, మంత్రులు, ఎమ్మెల్యేలతో గౌరవ స్పీకర్ అయ్యన్న పాత్రుడు గారు అసెంబ్లీలో సమావేశం నిర్వహించారు. 18వ తేదీ మంగళవారం మధ్యాహ్నం మూడు గంటలకు ఇందిరా గాంధీ మునిసిపల్ స్టేడియంలో ఈ కార్యక్రమం అట్టహాసంగా ప్రారంభం కానుంది. విజేతలకు ప్రైజులు, మెమెంటోలు అందజేయడం, క్రీడల్లో పాల్గొనే వారికి గాను ప్రత్యేక డ్రెస్సు శాప్ చైర్మన్ రవి నాయుడుకు పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమాలు రాజకీయ నాయకులకు రిలీఫ్ కలిగించేలా నిర్వహించాలని, ఇంకా వివిధ సాంస్క ృతిక కార్యక్రమాలపై సమావేశంలో చర్చించారు. శాసనసభ్యులు, మండలి సభ్యులు అందరూ ఉత్సాహంగా పాల్గొనాలని కోరారు.

ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం,మార్చి 11,ప్రభాతవార్త : వర్సిటీలోని ఫార్మసీ కళాశాల ఆధ్వర్యంలో "రీసెంట్ అడ్వాన్స్‌మెంట్ ఇన్ సాఫ్ట్‌వేర్ బేస్డ్ అప్రోచెస్ ఇన్ ఫార్మాస్యూటికల్ రీసెర్చ్"అనే అంశంపై జరుగుతున్న సదస్సు మంగళవారం

మంగళవారం తిరుపతిలో అధికార లాంఛనాలతో గరిమెళ్ల అంత్యక్రియల దృశ్యం

ప్రభుత్వ లాంఛనాలతో గరిమెళ్ల అంత్యక్రియలు

- వేలాది అభిమానుల అశ్రుతర్పణం

తిరుమల,మార్చి 11ప్రభాతవార్తప్రతినిధి: టిటిడి ఆస్థానవిద్వాంసుడు, ప్రముఖ సంగీత విద్వాం సుడు గరిమెళ్ల బాలకృష్ణప్రసాద్(76) అంత్య క్రియలు ప్రభుత్వ లాంఛనాలతో మంగళవారం ఉదయం తిరుపతిలో నిర్వహించారు. గరిమెళ్ళ 9వతేదీ ఆదివారం సాయంత్రం తిరుపతి భవానీనగర్‌లోని ఆయన స్వగృహంలో గుండెపోటుతో తుదిశ్వాస విడిచిన విషయం తెలిసిందే. ఆధ్యాత్మికభావంతో 1978నుండి 2006వరకు టిటిడిలో తనదైన శైలిలో ఆస్థాన విద్వాంసుడుగా అలరారారు. ఆయన ఇద్దరు కుమారులు అమెరికా నుండి మంగళవారం ఉదయం తిరుపతికి చేరుకుని అంత్యక్రియలు పూర్తిచేశారు. తిరుపతిలోని హరిశ్చంద్ర శ్మశానవాటికలో ఆయనకు అంతిమసంస్కారాలు జరిపించారు. సంప్రదాయ సంగీత ప్రపంచానికి గరిమెళ్ళ సుపరిచితులే.

వెయ్యికిపైగా అన్నమాచార్య సంకీర్తనలకు స్వరకల్పనచేసిన ఘనత గరిమెళ్ల సొంతం చేసుకున్నాడు. వినరోభాగ్యము విష్ణు కథ...జగడపు చనువుల జాజర...పిడికెట తలంబ్రాల పెండ్లి కూతురు వంటి సుప్రసిద్ధి కీర్తనలకు ఆయన స్వరాలు సమకూర్చాడు.

తిరుమల సమాచారం

మలయప్పగా మూడోరోజు తెప్పపై అభయం

తిరుమల,మార్చి 11ప్రభాత వార్తప్రతినిధి: ఫాల్గుణ మాసం పౌర్ణమికి ముగిసేలా జరిగే సాల కట్ల తెప్పోత్సవాలు మంగళవారం మూడోరోజు మలయప్పస్వామి శ్రీదేవిభూదేవిసమేతుడై తెప్పపై విహరించాడు. ఆలయం నుండి ఊరేగింపుగా పుష్కరిణి వద్దకు చేరుకున్న ఉత్సవ మూర్తులను ఇక్కడ మంగళ వాయిద్యాల నడుమ తెప్పపై కొలువుదీర్చారు. పెద్దజీయంగారు, చిన్నజీయం గారు, టిటిడి అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్యచౌదరి, ఆలయ డిప్యూటీ ఇఒ లోకనాథం, విజిలెన్స్ వింగ్ విఎస్ఒ ఎన్టీవిరామ్‌కుమార్, ఇఇలు సుబ్రమణ్యం, సుధాకర్, డిఇ చంద్రశేఖర్, ఆలయ ఏవిఎస్ఒ రాజశేఖర్ కర్పూర హారతులిచ్చి తెప్పను కదిలించారు. పుష్కరిణిలో నిరీక్షిస్తున్న భక్తులు, టిటిడి ఉద్యోగులు, గృహస్థభక్తులు గోవిందనామస్మరణలు చేయగా దేవదేవుడు అధిరోహించిన తెప్ప పుష్కరిణిలో పవిత్రమైన తీర్థంలో కదిలింది. అన్నమయ్య ప్రాజెక్టు కళాకారులు సంకీర్తనలు ఆలపించగా భక్తులు స్వరం కలిపారు.

కొండంతా కూల్.. కూల్ ఆలయం ముందు తెల్లని పెయింట్

తిరుమల,మార్చి 11ప్రభాత వార్తప్రతినిధి: మార్చి మొదటి వారంలోనే సూర్యుని ప్రతాపం తీవ్రంగా ఉండటం, మండే ఎండలకు తిరుమలకొండపై భక్తులు పాదరక్షలు లేకుండా నడవలేకపోతున్నారు. ఆలయం పరిసరాల్లో, మాఢవీధుల్లో భక్తులకు చల్లదనాన్నిచ్చేలా కూల్ పెయింట్ వేస్తున్నారు. చలువపందిళ్ళు ఏర్పాటు చేశారు. రానున్న మూడునెలలు వేసవితీవ్రవను దృష్టిలో ఉంచుకుని తిరుమలకు వచ్చే భక్తుల రద్దీకూడా ఎక్కువగానే ఉంటుంది. భక్తులకు ఎండనుండి ఉపశమనం కలిగించేలా కూల్‌పెయింట్ వేస్తున్నారు. పాదరక్షలు లేకున్నా చల్లదనం ఉంటుంది.

విదేశీ కానుకలను నొక్కేసిన టిటిడి ఉద్యోగి

- చెన్నై ఆలయంలో పరకామణి ఉద్యోగి కృష్ణకుమార్ సస్పెన్షన్

తిరుమల,మార్చి 11ప్రభాతవార్తప్రతినిధి: భక్తితో, నిజాయితీగా సేవచేయాల్సిన ఓ ఉద్యోగి తనచేతావాటం చూపించి భక్తులు స్వామివారికి కానుకలుగా సమర్పించిన విదేశీకరెన్సీని నేక్కొశాడు. ఇలా సుమారు 8లక్షలు రూపాయలు విలువైన విదేశీ కరెన్సీని పరకామణి నుండి చోరీచేయడంతో గుర్తించిన టిటిడి విజిలెన్స్ వింగ్ అధికారులు అతనిపై నివేదిక సమర్పించారు. మంగళవారం అతనిని ఉద్యోగం నుండి సస్పెన్షన్ చేస్తూ టిటిడి ఇఒ శ్యామలరావు ఆదేశాలిచ్చారు. టిటిడి చెన్నైలోని శ్రీవారి ఆలయంలో సీనియర్ అసిస్టెంట్‌గా కృష్ణకుమార్ పనిచేస్తున్నాడు. అక్కడ స్వామివారికి భక్తులు సమర్పించిన విదేశీ కరెన్సీని చోరీ చేశాడు. పరకామణిలో వచ్చిన కరెన్సీని ఆయన నొక్కేయడంతో సమాచారం అందిన టిటిడి ఉన్నతాధికారులు విచారణ చేశారు. విచారణలో సీనియత్ అసిస్టెంట్ కృష్ణకుమార్ అవకతవలకు అవినీతికి పాల్పడ టంతో అతనిని సస్పెన్షన్ చేశారు. ఇప్పటికే తిరుమల పరకామణిలోనూ ఓ ఉద్యోగి ఇలాగే చేతివాటం చూపించి దేవుని సొమ్మును స్వాహీచేసిన మోసగాడు ఉన్నాడు. స్వామివారి సేవలో ఉంటూ దేవునికే గండికొట్టిన ఉద్యోగులను శాశ్వతంగా తొలగించాలని భక్తులు ఆగ్రహం చెందుతున్నారు.

14న మొగలిచెర్ల దత్తమందిరంలో రుద్రహోమం

తిరుపతి,మార్చి 11ప్రభాతవార్తప్రతినిధి: ఫాల్గుణమాసం పౌర్ణమి సందర్భంగా ఈనెల 14వతేదీ శుక్రవారం నెల్లూరు జిల్లా లింగసముద్రంమండలం మొగలిచెర్లగ్రామంలో దత్తాత్రేయ స్వామి మందిరంలో రుద్రహోమం నిర్వహిస్తున్నారు.

పౌర్ణమి సందర్భంగా లోకక్షేమం కాంక్షిస్తూ మందిరంలో ఈ హోమం నిర్వహించడం జరుగుతుందని ఆలయ వ్యవస్థాపక ధర్మకర్త పవని నాగేంద్రప్రసాద్ తెలిపారు. అలయప్రాంగణంలో జరిగే ఈ హోమంలో పాల్గొనదలచిన భక్తులు ప్రత్యక్షంగాగానీ, పరోక్షంగాగానీ 9908 973699, 9182882632, 630 2616897 నంబర్లకు సంప్రదించాలని ఆలయ వ్యవస్థాపక ధర్మకర్త కోరారు.

నకిలీ మెయిల్‌తో భక్తులకు బురిడీ

- దర్శనాల మోసగాడు అరెస్టు

తిరుమల,మార్చి 11ప్రభాత వార్తప్రతినిధి: టిటిడి అధికారుల మెయిల్ ఐడిలతో నకిలీవి సృష్టించి భక్తులను మోసగిస్తున్న దర్శనాల మోసగాడిని తిరుమల 2టౌన్ పోలీసులు అరెస్టుచేశారు. అతని వద్ద నుండి సెల్‌ఫోన్, 5బ్యాంకు అకౌంట్‌లను సీజ్ చేశారు. తిరుమల 2టౌన్ సిఐ రాముడు తెలిపిన వివరాలు.... సత్యసాయిజిల్లా కొత్తచెరువు పట్టణానికి చెందిన బోయ పవన్‌కల్యాణ్‌అనే పవన్(24) తనకున్న తెలివితో సులభంగా డబ్బుసంపాదించాలని పథకం పన్నాడు. ఇందుకు సులభంగా టిటిడి అధికారుల పేరుతో ఉన్న మెయిల్ ఐడిలకు ఇంచుమించు కొంత తేడాతో మెయిల్ ఐడిలను సృష్టించాడు. ఆ మెయిల్ ఐడిలకు టిటిడి మెయిల్ ఐడిలను అనుసంధానం చేశాడు. ఇలా ఎవరైనా దర్శనాల కోసం టిటిడి మెయిల్ పంపితే పవన్ మెయిల్‌కు కూడా సమాచారం అందుతుంది. దాన్ని గమనించి తిరుమల జెఇఒ కార్యాలయం నుండి మాట్లాడు తున్నామని, మీకు దర్శనాల కావాలని అప్లయి చేశారని నమ్మిస్తాడు. ఇందుకు కొంత డబ్బు పంపాలని కోరితే నమ్మిన భక్తులు నగదు లావాదేవీలు జరిపారు. ఇలా 90వేల వరకు నగదును తీసుకున్నాడు.

భక్తుల నుండి అందిన సమాచారంతో టిటిడి విజిలెన్స్ వింగ్ విఎస్ఒ ఎన్టీవిరామ్‌కుమార్ తమ సిబ్బందితో నకిలీ మెయిల్ ఐడిలను క్రియేట్ చేసి భక్తులను మోసంచేసిన పవన్‌ను అదుపులోకి తీసుకున్నారు. తదుపరి 2టౌన్ పోలీసులకు అప్పగించారు.

సిఐ రాముడు అతనిని విచారణ చేసి నేరం చేసినట్లు తేల్చారు. దీంతో భక్తులు ఎవరూ కూడా టిటిడి అధికారిక వెబ్‌సైట్లు, టోల్‌ఫ్రీనంబర్ 18004254141కు సమాచారం అందించాలని, వాటితోనే దర్శనాలు బుక్‌చేసుకోవాలని కోరారు. అరెస్టుచేసిన పవన్‌ను రిమాండ్‌కు తరలించారు.

అట్టహాసంగా ప్రారంభమైన యుజిసి సెమినార్

అట్టహాసంగా ప్రారంభమైంది. సదస్సుకు ముఖ్యఅతిథిగా వర్సిటీ ఇన్‌చార్జ్ వైస్‌చాన్సలర్ ప్రొఫెసర్ కె.గంగాధరరావు మాట్లాడుతూ ఫార్మసీ రంగంలో ఆర్టిఫిషియల్ ఇంటెలిజన్స్ యొక్క ప్రాముఖ్యతను మరియు ఆవశ్యకతను వివరించారు. విశిష్ట అతిథి డాక్టర్ సుశీల్ శర్మ (డీన్ ఫర్ ఎగ్జామినేషన్ ఆలిండియా ఇనిస్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ మంగళగిరి) మాట్లాడుతూ ఫార్మసీ, వైద్యరంగంలో ఆర్టిఫిషియల్ ఇంటెలిజన్స్ యొక్క ప్రాముఖ్యతను వివరించారు. సదస్సు సమన్వయకర్త డాక్టర్ కె.విజయ్‌కిషోర్ మాట్లాడుతూ ఈ సదస్సుకు సుమారు 500కు పైగా రిజిస్ట్రేషన్లు వివిధ యూనివర్సిటీలు, కళాశాలల నుండి వచ్చాయన్నారు. సదస్సుకు గౌరవాతిథులుగా విశ్వవిద్యాలయ రెక్టార్ ప్రొఫెసర్ కె.రత్నషీలామణి, ఫార్మసీ కళాశాల ప్రిన్సిప

12-3Pg6exHMNWJQE.qxdo/p:12-3Pg6exHMNWJQE.qxd 1/1/02 6:57 AM Page 1

ఎపిలో కొబ్బరి సాగుకు మద్దతు అవసరం

- లోక్‌సభలో ఎంపి దగ్గుబాటి పురందేశ్వరి

రాజమహేంద్రవరంలో ప్రత్యేక కొబ్బరి అభివృద్ధి మండలి కార్యాలయం ఏర్పాటుకి వినతి

విజయవాడ,మార్చి11,ప్రభాతవార్తప్రతినిధి: కొబ్బరిని ఉత్పత్తి చేసే కీలక రాష్ట్రంగా ఆంధ్రప్రదేశ్ ఉన్న నేపథ్యంలో, తూర్పు గోదావరి జిల్లాలో ఒక ప్రత్యేక కొబ్బరి అభివృద్ధి మండలి కార్యాలయం ఏర్పాటు చేయడం అత్యంత అవసరమని ఎంపీ దగ్గుబాటి పురందేశ్వరి అన్నారు. రాజమండ్రిలో ఈ కార్యాలయాన్ని నెలకొల్పితే రైతులకు ప్రత్యక్ష సహాయం అందుబాటులోకి వస్తుంది కనుక వెంటనే చర్యలు తీసుకోవాలని ఆమె విజ్ఞప్తి చేసారు. లోక్ సభలో రూల్ 377 కింద స్పీకర్ ప్రత్యేక అనుమతితో ఆమె కొబ్బరి రైతుల సమస్యలను ప్రస్తావించారు. కొబ్బరి ఉత్పత్తి పెంపునకు తోడ్పడడంతో పాటు, గ్రామీణ ప్రజల జీవనోపాధిని ఈ చర్య బలోపేతం చేస్తుందన్నారు. అదేవిధంగా ఎగుమతులను పెంచి రాష్ట్రంలోని వ్యవసాయ అవకాశాలను విస్తరించడానికి కూడా దోహదపడుతుందని పేర్కొన్నారు. ఈ అంశాలను పరిగణనలోకి తీసుకొని రాజమండ్రిలో కొబ్బరి అభివృద్ధి మండలి కార్యాలయం ఏర్పాటుకు వెంటనే చర్యలు తీసుకోవాలని కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు. ప్రపంచంలో మూడవ అతిపెద్ద కొబ్బరి ఉత్పత్తిదారు భారత్ కాగా, ఆంధ్రప్రదేశ్ నాలుగవ అతిపెద్ద కొబ్బరి సాగు రాష్ట్రంగా ఉందన్నారు. ఏపీలో 1.23 లక్షల హెక్టార్లలో కొబ్బరి తోటలు విస్తరించి ఉన్నాయన్నారు. ముఖ్యంగా కృష్ణా, తూర్పు గోదావరి, పశ్చిమ గోదావరి జిల్లాల్లో విస్తృతంగా కొబ్బరి సాగు జరుగుతోందని తెలిపారు. కేరళలో కొబ్బరి ఉత్పత్తి ఇప్పటికే సంతృప్త స్థాయికి చేరిన నేపథ్యంలో, ఆంధ్రప్రదేశ్ లోని సారవంతమైన నేల, అనుకూలమైన వాతావరణ పరిస్థితులు కొబ్బరి సాగు విస్తరణకు అద్భుత అవకాశాలను అందిస్తున్నాయని పురందేశ్వరి సభకు వివరించారు. ఇది గ్రామీణ ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేయడంతో పాటు ఉద్యోగ అవకాశాలను పెంచుతుందన్నారు. 1981లో స్థాపించబడిన కొబ్బరి అభివృద్ధి మండలి రైతులకు సాంకేతిక పద్ధతులు, తెగుళ్ల నివారణ, నాణ్యమైన మొక్కల పెంపకం, ఎరువుల వినియోగంలో సూచనలు వంటి కీలక మార్గదర్శకాలను అందిస్తోంది. అయితే, కొబ్బరి అభివృద్ధి మండలి ప్రధాన కార్యాలయం కేరళలో ఉండటం, ఆంధ్రప్రదేశ్‌కు సమీప ప్రాంతాల్లో ప్రాంతీయ కార్యాలయాలు లేకపోవడంతో, రైతులు సకాల సహాయం పొందడంలో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆమె ఆందోళన వ్యక్తం చేసారు. ఇటీవల తెల్ల నల్లిబూజుల వ్యాప్తితో పాటు, బడ్ రాట్, ఆకు కుళ్లు (లీఫ్ రాట్), తొడిమ రక్తస్రావం (స్టెమ్ బ్లీడింగ్), తాటిపాక వంటి వ్యాధులు కొబ్బరిపై దాడి చేయడంతో రైతులు అనేక ఇబ్బందులను ఎదుర్కొంటున్నారని లీశి అన్నారు. వీటి నివారణకు అవసరమైన సహాయం, కొబ్బరి చెట్లు ఎక్కే కార్మికులకు బీమా సేవలు, సబ్సిడీలను పొందే అవకాశాలు భౌగోళిక దూరం వల్ల రైతులకు అందుబాటులో లేకుండా పోతున్నాయన్నారు.

క్వాంటమ్ కంప్యూటింగ్ రంగ నిపుణులు, వివిధ శాఖల అధికారులతో సమీక్షలో చంద్రబాబు

రాష్ట్రంలో క్వాంటమ్ కంప్యూటింగ్ హబ్ : సిఎం చంద్రబాబు

విజయవాడ మార్చి 11 ప్రభాతవార్త ప్రతినిధి: నేషనల్ క్వాంటమ్ మిషన్‌కు అనుగుణంగా ఏపీలో అంతర్జాతీయ స్థాయిలో క్వాంటమ్ కంప్యూటింగ్ హబ్ క్వాంటమ్ వ్యాలీని రూపొందించేందుకు టాస్క్‌ఫోర్స్ ఏర్పాటుచేసి ప్రణాళిక రూపొందిస్తున్నట్లు సీఎం చంద్రబాబు "ఎక్స్" వేదికగా వెల్లడించారు. పారిశ్రామిక దిగ్గజాలు, క్వాంటమ్ కంప్యూటింగ్ రంగ నిపుణులు, వివిధ శాఖల అధికారులతో సమీక్ష నిర్వహించినట్లు తెలిపారు. ఐఐటీ మద్రాస్ టీసీఎస్, ఐబీఎం సహకారంతో క్వాంటమ్ కంప్యూటింగ్ పరిశోదనకు ఏపీ జాతీయ కేంద్రంగా మారడానికి ప్రతిభావంతులను, పెట్టుబడులను ఆకర్షించడానికి ఈ హబ్ సహాయపడుతుంది. టాటా సన్స్ ఛైర్మన్ నటరాజన్ చంద్రశేఖర్ ఎల్‌అండ్‌టీ ఛైర్మన్ ఎండీ సుబ్రమణ్యన్ సైన్స్ అండ్ టెక్నాలజీ విభాగం కార్యదర్శి ప్రొఫెసర్ అభయ్ కరండికరల్ డీఎస్‌టీ క్వాంటమ్ టెక్నాలజీ సెంటర్ హెడ్ డాక్టర్ జేబీవీ రెడ్డి ఐఐటీ తిరుపతి డైరెక్టర్ ప్రొఫెసర్ సత్యనారాయణ కలిదిండి, ఐఐటీ మద్రాస్ డైరెక్టర్ ప్రొఫెసర్ కామకోటి ఐబీఎం రీసెర్చ్ ఇండియాడైరెక్టర్ డాక్టర్ అమిత్ సింఘీ ఐబీఎం క్వాంటమ్ ఇండియా లీడర్ వెంకట్ సుబ్రమణియన్‌లతో కీలక సమావేశం నిర్వహించాం అని చంద్రబాబు పేర్కొన్నారు. రాష్ట్రంలో వర్క్ ఫ్రం హోంను ప్రోత్సహించాలని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు,రాష్ట్రంలో వర్క్ ఫ్రం హోంతో పాటు నైబర్‌హుడ్ వర్కింగ్, కో-వర్కింగ్ విధానాలపై ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని "ఎక్స్"వేదికలోనే సీఎం తెలిపారు. వర్క్ ఫ్రం హోం విధానంపై గ్రామ, వార్డు సచివాలయ సిబ్బంది సర్వే చేస్తున్నారు. ఇప్పటికే 82.06 లక్షల మందిని సర్వే చేశారు. మొత్తం 2.68 కోట్ల మంది నుంచి అభిప్రాయాలు సేకరించాలని భావిస్తున్నాం.

వర్క్ ఫ్రం హోం విధానంలో పరిచేసేందుకు అవకాశాలు కల్పించాలని 20.43 లక్షల మంది కోరారు. ఆయా గ్రామాల్లో వర్క్ ఫ్రం హోం సెంటర్ల ఏర్పాటుకు అవకాశమున్న భవనాలపై సర్వే చేస్తున్నాం అని తెలిపారు. మనమిత్ర ద్వారా ప్రభుత్వ సేవలు వాట్సప్ ద్వారా అందుతాయన్న సమాచారం ప్రజలకు చేరాలన్నారు. రాత్రిగస్తీని డ్రోన్‌ల ద్వారా పర్యవేక్షించే పరిస్థితి రావాలని పారిశుద్ధ్య పనుల్లోనూ వాటి వినియోగాన్ని పెంచాలని అధికారులకు సీఎం సూచించారు.

చిన్నారులపై అఘాయిత్యాలకి పాల్పడితే కఠిన శిక్షలు

డిజీపీ హరీష్ కుమార్ గుప్తా

విజయవాడ,మార్చి11,ప్రభాతవార్తప్రతినిధి: మహిళలు, చిన్న పిల్లలపై అఘాయిత్యాలకి పాల్పడిన కేసులలో దర్యాప్తు వేగవంతం చేసి న్యాయస్థానాల ద్వారా కఠిన శిక్షలు విధించడం జరుగుతుందని రాష్ట్ర డీజీపీ హరీష్ కుమార్ గుప్తా ఐపిఎస్ తెలిపారు. మహిళలు, చిన్నారులపై జరిగే దాడులను ఉక్కుపాదంతో అణచివేస్తామని ఈ సందర్భంగా హెచ్చరించారు. విజయనగరం జిల్లా పరిధిలో చిన్నారులపై జరిగిన ఆఘాయిత్యాల కేసుల్లో నిందితులకు 3 నెలల నుండి 6 నెలల లోపే శిక్షలు ఖరారు చేయడంలో విజయం సాదించిన విజయనగరం పోలీసులను ఈ సందర్భంగా డీజీపీ అభినందించారు. మహిళలు, పిల్లలపై నేరాలకు పాల్పడే వారు శిక్షల నుండి తప్పించుకోలేరని అన్నారు. మహిళలు, చిన్నారులపై నేరాలను నివారించడానికి ఐజీ ర్యాంకు అధికారి నేతృత్వంలో "వుమెన్ అండ్ చైల్డ్ సేఫ్టీ వింగ్" ను ఏర్పాటు చేసినట్లు ఈ సందర్భంగా తెలిపారు. రాష్ట్రంలో మహిళలు, చిన్నారుల భద్రతకుశక్తి" యాప్ ను అందుబాటులోకి తేవడం జరిగిందన్నారు. ఈ శక్తి యాప్ కు పలు అదునాతన ఫీచర్ లను జోడించడం జరిగిందన్నారు.

ఆపదలో ఉన్న మహిళలు టోల్ ఫ్రీ నంబర్స్ 181, 112, 1098,1093 కు కాల్ చేసినా లేదా మొబైల్లో ఉన్న శక్తి యాప్ లో గల"ళీవీళీ మీట నొక్కినా లేదా ఫోనును అటూ, ఇటూ గట్టిగా ఉపినా కంట్రోల్ రూమ్ కి సమాచారం వెళ్లి నిమిషాల వ్యవధిలోనే శక్తి టీమ్స్ సంఘటనా స్థలానికి చేరుకుని రక్షణగా నిలుస్తాయని తెలిపారు.

బహిరంగ ప్రదేశాల్లో మహిళలు, పిల్లలపై వేదింపులు అరికట్టడం,

నేరాలను నిరోధించడమే లక్ష్యంగా శక్తి టీమ్స్ పనిచేస్తాయి అని అన్నారు. ఆంధ్రప్రదేశ్ పోలీసులు బాధితులకు తక్షణ న్యాయం అందించేందుకు కేసుల విచారణ, వేగవంతంపై ప్రత్యేక దృష్టి సారించడం జరిగిందన్నారు.

వృద్ధుల సంక్షేమానికి కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉంది

- మంత్రి డోలా వీరాంజనేయస్వామి

విజయవాడ, మార్చి11, ప్రభాత వార్తప్రతినిధి: వయోవృద్ధుల సంక్షేమానికి కూటమి ప్రభుత్వం కటుబడి ఉందని మంత్రి డోలా బాల వీరాంజనేయస్వామి పేర్కొన్నారు. శాసన సభలో వయోవృద్ధుల సంక్షేమంపై ఎమ్మెల్యేలు అడిగిన ప్రశ్నలకు ఆయన సమాధానమిచ్చారు. వృద్ధాప్య పింఛన్లు, వృద్ధాశ్రమాలు, ఆరోగ్య సంరక్షణ, రవాణా సౌకర్యాలు, పరికరాలు ఉపకరణాల పంపిణీకి చర్యలు తీసుకుంటున్నట్లు వెల్లడించారు. ప్రస్తుతం రాష్ట్రంలో ప్రభుత్వం రెండు వృద్ధాశ్రమాలు నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. ఎన్జీవోఎస్ ఆధ్వర్యంలో 25, పలు ప్రైవేట్ సంస్థల ఆధ్వర్యంలో మరో 119 వృద్ధాశ్రమాలు ఉన్నట్లు తెలియజేశారు. 2024- 25 ఆర్థిక సంవత్సరానికి కేంద్ర ప్రభుత్వం రాష్ట్రానికి కొత్తగా 12 వృద్ధాశ్రమాలు మంజూరు చేసినట్లు పేర్కొన్నారు. గత ప్రభుత్వ వృద్ధుల సంక్షామాన్ని పూర్తి నిర్లక్ష్యం చేసిందన్నారు. సీఎం చంద్రబాబు నేతృత్వంలో కూటమి ప్రభుత్వం ఏర్పడిన వెంటనే పెన్షన్ మొత్తాన్ని రూ.నాలుగువేలకు పెంచిందన్నారు. గత ఏడాది ఏప్రిల్ నెల నుంచి అమలు చేస్తూ ప్రభుత్వం అధికారంలోకి రాగానే లబ్దిదారులకు రూ.7వేలు అందించిన ఘనత తమ ప్రభుత్వానిదన్నారు. ఎన్ని ఇబ్బందులున్నా సంక్షేమ కార్యక్రమాలను ఆపెదే లేదని సీఎం చంద్రబాబు స్పష్టం చేసారు. విద్యార్థుల సంక్షేమ వసతి గృహాలను ప్రభుత్వం నిర్వీర్యం చేసిందన్నారు. వారికి కనీస సౌకర్యాలు కల్పించలేదన్నారు.

సివిల్ ప్రొసీజర్ కోడ్‌లో సవరణలపై పరిశీలన: మంత్రి ఫరూక్

విజయవాడ మార్చి 11 ప్రభాతవార్త ప్రతినిధి: అద్దెకు ఇంటిని తీసుకునేవారు, యజమాని ఇద్దరూ కలసి ఒప్పంద పత్రాలను న్యాయ స్తానంలో సమర్పించే విధానం అమల్లోకి తెచ్చేందుకు సివిల్ ప్రొసీజర్ కోడ్‌లో సవరణలు తేవడానికి ప్రయత్నిస్తామని రాష్ట్ర న్యాయ, మైనార్టీ శాఖల మంత్రి ఫరూక్ వెల్లడించారు. శాసనసభలో సోమవారం బడ్జెట్ కేటా యింపులపై జరిగిన చర్చలో భాజపా శాసనసభాపక్ష నేత విష్ణుకుమార్‌రాజు అడిగిన ప్రశ్నకు మంత్రి సమాధానమిచ్చారు. అద్దెకు తీసుకునే వారు ఇచ్చేవారు షరతులు నిర్ధారించుకుని దానికి అనుగుణంగా న్యాయస్థానంలో సమర్పిస్తే అక్కడ అడ్వాన్స్ డిక్రీని రెండు , మూడు రోజుల్లో ఇస్తారు. దీనికి అనుగుణంగా కాకుండా షరతులు ఉల్లంఘిస్తే ఇరువర్గాలు పోలీసులను ఆశ్రయించి న్యాయం పొందడానికి వీలుంటుంది. ఈ విధానం ప్రస్తుతానికి సివిల్ ప్రొసీజర్ కోడ్‌లో లేదు. దీనిని అమలుచేయాలి అని విష్ణుకుమార్ రాజు కోరారు. దీనిపై మంత్రి స్పందిస్తూ సభ్యుడు చేసిన సూచనను పరిగణలోనికి తీసుకుంటామని వెల్లడించారు. కర్నూలులో హైకోర్టు బెంచ్‌ను ఏర్పాటుచేస్తామని మంత్రి తెలిపారు. ఛాంపియన్స్ ట్రోఫిలో మూడోసారి విజేతగా నిలిచిన భారత క్రికెట్ జట్టుకు రాష్ట్ర ప్రభుత్వం అభినందనలు తెలిపింది. శాసనసభ సోమవారం కొలువుదీరిన వెంటనే సభాపతి అయ్యన్నపాత్రుడు దీనిపై ప్రత్యేక ప్రకటన చేశారు.

రాజధాని నిర్మాణం 2028 నాటికి పూర్తి

పురపాలక శాఖ మంత్రి నారాయణ

విజయవాడ,మార్చి11,ప్రభాతవార్తప్రతినిధి: రాజధాని అమరావతి నిర్మాణం 2028 నాటికి పూర్తి చేస్తామని పురపాలక శాఖ మంత్రి నారాయణ వెల్లడించారు.రాజధాని నిర్మాణానికి అయ్యే ఖర్చు 64,721.48 కోట్లని అసెంబ్లీలో మంత్రి నారాయణ స్పష్టంచేశారు. క్వశ్చన్ అవర్ లో ఎమ్మెల్యే సుజనా చౌదరి అడిగిన ప్రశ్నలకు మంత్రి నారాయణ సమాధానం చెప్పారు. అమరావతి గవర్నమెంట్ కాంప్లెక్స్(ఏజీసీ)లో ఇళ్లు, భవన నిర్మాణాలు, ట్రంక్ ఇన్ ఫ్రాస్ట్రక్చర్, ఎల్పీఎస్ మోళిక సదుపాయాల అభివృద్ధి కోసం 64,721.48 కోట్లు ఖర్చవుతుందన్నారు. ఈ నిధులను వివిధ రూపాల్లో సేకరించి అమరావతి నిర్మాణం చేపడుతున్నట్లు మంత్రి నారాయణ వివరించారు, కేంద్ర ప్రభుత్వం నుంచి గ్రాంటులను పొందడం ద్వారా నిధుల సేకరించనున్నట్లు తెలిపారు. రైతులకు అభివృద్ధి చేసిన ప్లాట్లను దశల వారీగా మూడేళ్లలో అప్పగించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని స్పష్టంచేశారు. 201924 మధ్య విధానపరమైన అనిశ్చితుల కారణంగా ఈ ప్రక్రియలో జాప్యం జరిగిందన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు మీద నమ్మకంతో 58 రోజుల్లోనే 34 వేల ఎకరాలు రైతులు ప్రభుత్వానికి ఇచ్చారని గుర్తుచేశారు. ప్రపంచంలోని టాప్5లో ఒకటిగా ఉండాలని సీఎం చంద్రబాబు రాజధానిని డిజైన్ చేశారని నారాయణ స్పష్టంచేశారు. భూములు అమ్మడం ద్వారా, అలాగే జాతీయ, అంతర్జాతీయ మార్కెట్ లో తక్కువ వడ్డీకి లోన్ తీసుకోవడం ద్వారా మిగిలిన నిధులు సమీకరిస్తామని మంత్రి స్పష్టం చేశారు. అమరావతిలో 106 ప్రభుత్వ, ప్రభుత్వేతర రంగ సంస్థలు తమ కార్యాలయాలు ఏర్పాటుచేసేందుకు సిద్ధంగా ఉన్నాయన్నారు. అమరావతిలో మెయిన్ రోడ్లు 165 అడుగులు, 185 అడుగులతో రెండేళ్లలో పూర్తి చేస్తామని, ఎల్పీఎస్ రోడ్లు మూడేళ్లలో పూర్తి చేస్తామని వెల్లడించారు. సగానికి పైగా నిర్మాణం జరిగిన అధికారుల భవనాలు ఏడాదిన్నరలో, మిగతావి రెండేళ్లు, అసెంబ్లీ, సెక్రటేరియట్, హైకోర్టు నిర్మాణాన్ని మూడేళ్లలో పూర్తి చేస్తామని తేల్చిచెప్పారు. 201419 మధ్యలో అమరావతిలో 131 సంస్థలకు 1277 ఎకరాలు కేటాయించామన్నారు. గత ఐదేళ్లలో జరిగిన పరిణామాలతో కొన్ని సంస్థలు వెనక్కి వెళ్లిపోయాయని ఆక్షేపించారు. అమరావతి నిర్మాణానికి 30 వేల ఎకరాలు కావాలని జగన్ ఇదే అసెంబ్లీ సాక్షిగా చెప్పారన్నారు.

రాజధాని నిర్మాణానికి అయ్యే ఖర్చు 64,721.48 కోట్లని అసెంబ్లీలో వెల్లడి

రైతులకు సత్వర న్యాయం జరగాలి

అమరావతి నిర్మాణం పై అసెంబ్లీలో ఎమ్మెల్యే సుజనా చౌదరి

విజయవాడ,మార్చి11,ప్రభాతవార్తప్రతినిధి: రాజధాని అమరావతి కోసం భూములు ఇచ్చిన రైతులకు పూర్తిస్థాయిలో న్యాయం చేకూర్చి వారిని ఆదుకోవాల్సిన బాధ్యత కూటమి ప్రభుత్వంపై ఉందని విజయవాడ పశ్చిమ నియోజకవర్గ శాసనసభ్యులు యలమంచిలి సత్యనారాయణ (సుజనా చౌదరి) అన్నారు. శాసనసభ ప్రశ్నోత్తరాల సమయంలో మంగళవారం ఎమ్మెల్యే సుజనా చౌదరి మాట్లాడారు. 2014 నుంచి 2019 వరకు అమరావతి నిర్మాణం పరుగులు పెట్టిందన్నారు. ఆ తర్వాత వచ్చిన వై సీ పీ అరాచక పాలన సృష్టించి అమరావతిని విధ్వంసం చేసిందన్నారు. మూడు రాజధానులను తెర మీదకు తెచ్చి అమరావతిని విచ్ఛిన్నం చేయడంతో పాటు రాష్ట్రానికి రాజధాని లేకుండా చేసిందన్నారు. మూడు రకాల పంటలు పండే భూములను ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడును నమ్మి 33 వేల ఎకరాల భూములను ఇచ్చిన రైతులను వైసీపీ అనేక వేధింపులకు గురి చేసిందన్నారు. విభజన చట్టం ప్రకారం అమరావతి ఏర్పాటు అయిందని పార్లమెంట్ సాక్షిగా కేంద్రం ప్రకటన చేసిన కూడా వైసీపీ ప్రభుత్వం రాజ్యాంగాన్ని తుంగలో తొక్కిందన్నారు. శాసనసభ సాక్షిగా వైయస్ జగన్మోహన్ రెడ్డి అమరావతి రాజధానిగా కొనసాగుతుందని చెప్పి అధికారంలోకి వచ్చిన తర్వాత మూడుముక్కలాటలాడారన్నారు. అమరావతి రైతుల అర్తనాధాలను వాళ్ల దయనీయ పరిస్థితిని చూసి వారందరికీ అండగా నిలబడటంతో పాటు న్యాయస్థానాలను ఆశ్రయించడం జరిగిందన్నారు. రాజధానిని ఒక్క అంగుళం కూడా ముందుకు కదలనివ్వకుండా రైతుల పక్షాన నిలబడి అనేక పోరాటాలు చేసామన్నారు. అమరావతిని భవిష్యత్తులో ఎవరూ కదిలించలేని విధంగా సి ఆర్ డి ఎ చట్టాన్ని రద్దుచేసి రే రా చట్టంగా మార్చడానికి ప్రభుత్వం జీవో తీసుకు రావాలన్నారు. ఇప్పటివరకు రైతులకు జరిగిన నష్టాన్ని ఏ విధంగా భర్తీ చేస్తారో చెప్పాలని సుజనా ప్రశ్నించారు.సుజనా చౌదరి ప్రశ్నకి మున్సిపల్ శాఖ మంత్రి నారాయణ బదులిచ్చారు.. రాజధాని నిర్మాణం ముందుకు సాగక పోవడానికి గత ప్రభుత్వ నిర్వాకమేనని చెప్పారు.. రాబోయే మూడు సంవత్సరాల్లో రాజధాని నిర్మాణ పనులను పూర్తి చేస్తామని, దానికి సంబంధించిన ఆర్థిక వనరుల సమీకరణ వివరాలను తెలిపారు.. ప్రపంచ బ్యాంకు, ఎడిబి తో పాటు హడ్కో, ఇతర అంతర్జాతీయ ఆర్థిక సంస్థల సాయంతో దాదాపు 64 వేల కోట్ల రూపాయల అంచనాల తో నిర్మాణం పూర్తి చేస్తామన్నారు.. రోడ్లు, అధికారుల, ప్రజాప్రతినిధుల భవన సముదాయాలు, ఇతర మౌలిక సదుపాయాలను దశల వారీగా పూర్తి చేస్తామని వివరించారు.. రాజధాని విషయంలో దాష్టీకాలు, దారుణాలకు పాల్పడ్డ వారి పై చట్టపరమైన చర్యలు ఉంటాయని తెలిపారు.

అమరావతి రాజధాని అంశం పై సుధీర్ఘ చర్చ కూడా అవసరమని పేర్కొన్నారు..సుజనా చౌదరి మంచి ప్రశ్న అడిగారని స్పీకర్ అయ్యన్న పాత్రుడు కొనియాడారు..

అయితే ఈ అంశం పై సమయం చూసి ఈ సమావేశాల్లోనే చర్చ పెడతామని స్పీకర్ అన్నారు.

దుర్గమ్మ సేవలో కేంద్ర ఐఎఎస్ అధికారుల బృందం

ఇంద్రకీలాద్రి, మార్చి 11, ప్రభాత'వార్త' : అమ్మలగన్న అమ్మ బెజవాడ దుర్గమ్మవారిని మంగళవారం కేంద్ర ప్రభుత్వ ఐఏఎస్ అధికారులు వందన గుర్‌నాని, శ్వేతమొమంతి, యశ్విముండ్, గాయత్రి పాండే లు దర్శించుకున్నారు. అనంతరం వారికి దుర్గమ్మవారి చిత్రపటం, ప్రసాదం, శేషవస్త్రం లను అందించారు. వేదపండితులు వేదాశీర్వచనం పలికారు.

కేంద్ర బృందానికి దుర్గమ్మ చిత్రపటం అందజేస్తున్న దృశ్యం

అలిపిరిలో చలువ పందిళ్లు

తిరుమల,మార్చి 11ప్రభాతవార్తప్రతినిధి: శ్రీవేంకటేశ్వరస్వామి దర్శనార్థం తిరుమలకు వచ్చే దేశవిదేశాల భక్తులకు అలిపిరి తనిఖీ కేంద్రం వద్ద నిరీక్షించేందుకు వీలుగా చలువపందిళ్ళు ఏర్పాటుచేశారు. తిరుమలకు అలిపిరి తనిఖీ కేంద్రం ప్రధాన ప్రవేశద్వారం. ఇక్కడ వాహనాలను, భక్తుల లగేజీలను తనిఖీ చేసుకుని ఆ తరూవాత తిరుమలకు రావాలి. తనిఖీ కేంద్రం వద్ద వాహనాలు, ఆర్టీసి బస్సులు దిగిన భక్తులు కొంత సమయం వేచివుండాల్సి వస్తుంది. ఇందుకు ఎండకు ఇబ్బంది లేకుండా చలువపందిళ్ళను టిటిడి ఇంజనీరింగ్ అధికారులు ఏర్పాటుచేశారు. రోజూ 60వేలమంది భక్తులు తిరుమలకు వస్తున్నారు. గత వారంలో అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్యచౌదరి అలిపిరి తనిఖీ కేంద్రాన్ని తనిఖీ చేశారు. ఆసమయంలో భక్తులు అక్కడ సమస్యలు, ఇబ్బందులు ఆయన దృష్టికి తీసుకెళ్ళారు. దీంతో అక్కడ భక్తులకు నిరీక్షణకోసం చలువపందిళ్ళు ఏర్పాటుచేశారు.

బిజెపి ప్రభుత్వం వచ్చాక ప్రజలకు చేసిందేమీలేదు

మాజీ ఎంపి చింతా మోహన్

కావలి, (నెల్లూరు)మార్చి11 ప్రభాతవార్త : భారతదేశంలో బిజెపి ప్రభుత్వంవచ్చాక పేదప్రజలకు చేసిందేమీలేదని, ఈవీఎంల ట్యాంపరింగ్‌తోనే ఈ దేశంలో బిజెపి చలామణి అవుతుందని కాంగ్రెస్‌పార్టీ సీనియర్ నాయకులు, మాజీ ఎంపి చింతామోహన్ సంచలనవ్యాఖ్యలు చేశారు. కావలి పట్టణం రైల్వేరోడ్డులోని జర్నలిస్ట్‌క్లబ్‌లో మంగళవారం ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రధానమంత్రి నరేంద్రమోడీ 11 సంవత్సరాలలో పేదప్రజలకు చేసిందేమీలేదన్నారు. 10వేల డ్రస్సులు కుట్టించుకుని నాలుగుపూట్ల బట్టలుమారుస్తూ చలామణి అవుతున్నారన్నారు. ఆయన బట్టల ఖరీదు 100కోట్ల రూపాయలు అవుతుందన్నారు. అది ప్రజల సొమ్ముఅని ఆయన దుయ్యబట్టారు. కాంగ్రెస్‌పార్టీ అధికారంలో ఉన్నపుడు పేదప్రజలకోసం ఎన్నో సంస్కరణలు తెచ్చిందన్నారు. ఉపాధిహామీ, ఎస్సీ, ఎస్టీ కార్పొరేషన్లు, ఓబిసి రిజర్వేషన్లు తెచ్చిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వందేనన్నారు. అలానే దేశంలో, రాష్ట్రంలో కాంగ్రెస్ పవనాలు వీస్తున్నాయన్నారు. ప్రజలు కాంగ్రెస్‌పార్టీపట్ల సానుభూతి వ్యక్తం చేస్తున్నారన్నారు. రానున్న జెమిలి ఎన్నికల్లో కాంగ్రెస్‌పార్టీ కేంద్ర, రాష్ట్రప్రభుత్వాల్లో అధికారం చేపడుతుందన్నారు. అలాగే జగన్‌మోహన్‌రెడ్డి ప్రతిపక్షహోదా అడగడంలో తప్పులేదని ఆయన తండ్రి రాజశేఖర్‌రెడ్డిపేరును అడ్డంపెట్టుకుని వేలకోట్లు సంపాదించారని తెలిపారు. గత 5 సంవత్సరాలలోకూడా డబ్బే సంపాదనే ధ్యేయంగా జగన్‌రెడ్డి పనిచేశారన్నారు. ఎస్సీ, ఎస్టీ కార్పొరేషన్లను మూసివేసి ఆ నిధులను దుర్వినియోగం చేసిన ఘనతకూడా జగన్‌మోహన్‌రెడ్డికే దక్కుతుందన్నారు. టిడిపి అధినేత ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు మితిమీరిన హామీలిచ్చి అమలుపరచలేక ప్రజలను మోసం చేస్తున్నారన్నారు. మందుబాబుల డబ్బులతో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ప్రత్యేక విమానాల్లో విహరిస్తూ ప్రజల డబ్బును దుర్వినియోగం చేస్తున్నారన్నారు. ఆయన ఇచ్చిన హామీలకు మహిళలు ఉచితబస్సుకోసం ఎదురుచూస్తున్న పరిస్థితి దాపురించిందన్నారు. అలాగే, అమరావతి రాజధానికి 60వేలకోట్లరూపాయలు ఖర్చుపెడతామని చెప్పడం ఏమిటన్నారు. మిగతా జిల్లాల పరిస్థితి ఏమిటని ఆయన ప్రశ్నించారు.

ఎన్నికల ప్రక్రియ మరింత బలోపేతానికి శ్రీకారం

- జాతీయ, రాష్ట్ర రాజకీయ పార్టీల నుంచి భారత ఎన్నికల సంఘం సలహాలు, సూచనలకు ఆహ్వానం : ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేశ్‌కుమార్

తిరుపతి కలెక్టరేట్, మార్చి 11 ప్రభాతవార్త : భారత రాజ్యాంగ చట్టాలకు అనుగుణంగా ఎన్నికల ప్రక్రియ బలోపేతం చేయడంలో భాగంగా భారత దేశంలోని జాతీయ, రాష్ట్ర రాజకీయ పార్టీల నుంచి భారత ఎన్నికల సంఘం సలహాలు, సూచనలు ఆహ్వానిస్తున్నట్లు ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేష్ కుమార్ తెలిపారు. ఈ మేరకు మంగళవారం ఆయన మీడియాతో మాట్లాడారు. చట్టపరమైన పద్ధతిలో ఎన్నికల ప్రక్రియలను మరింత బలోపేతం చేయడానికి పరస్పర చర్య కోసం పార్టీ అధ్యక్షులు, సీనియర్ నాయకలను ఎన్నికల సంఘం ఆహ్వానిస్తోంది. ఓటరు నమోదు అధికారి, జిల్లా ఎన్నికల అధికారి, ముఖ్య ఎన్నికల అధికారి స్థాయిలో ఏవైనా పరిష్కరించబడని సమస్యల కోసం ఏప్రిల్ 30, 2025 నాటికి అన్ని జాతీయ, రాష్ట్ర రాజకీయ పార్టీల నుంచి భారత ఎన్నికల సంఘం సలహాలు సూచనలను ఆహ్వానించింది. ఈ రోజు రాజకీయ పార్టీలకు జారీ చేసిన వ్యక్తిగత లేఖలో, కమిషన్ ఏర్పాటు చేసిన చట్టానికి అనుగుణంగా ఎన్నికల ప్రక్రియలను మరింత బలోపేతం చేయడానికి పరస్పర అనుకూలమైన సమయంలో పార్టీ అధ్యక్షులు, పార్టీ సీనియర్ నాయకులతో పరస్పర చర్చలను ఆశిస్తోంది. ఇది వరలో గత వారం భారత ఎన్నికల సంఘం కాన్ఫెరెన్స్ సందర్భంగా ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేష్ కుమార్ అన్ని రాష్ట్రాలు,యూనియన్ టెర్రిటరీల ముఖ్య అధికారులు, ఓటరు నమోదు అధికారులను రాజకీయ పార్టీలతో క్రమం తప్పకుండా పరస్పర చర్యలు జరపాలని, అటువంటి సమావేశాలలో అందిన ఏవైనా సూచనలను చట్టపరమైన పద్ధతిలో ఖచ్చితంగా పరిష్కరించాలని, మార్చి 31, 2025 లోగా కమిషన్‌కు చర్య తీసుకున్న నివేదికను సమర్పించాలని ఆదేశించారు. రాజ్యాంగం, ఎన్నికల ప్రక్రియ యొక్క అన్ని అంశాలను చట్టబద్ధమైన పద్ధతి ప్రకారం కమిషన్ గుర్తించిన 28 వాటాదారులలో రాజకీయ పార్టీలు కీలకమైన వాటాదారులలో ఒకటి. కమిషన్ రాజకీయ పార్టీలకు లేఖలో ప్రజా ప్రాతినిధ్యం చట్టం 1950, 1951 ఓటర్ల నమోదు నియమాలు 1960, ఎన్నికల నియమాల ప్రవర్తన, 1961 గౌరవ సుప్రీంకోర్టు ఆదేశాలు, భారత ఎన్నికల సంఘం ఎప్పటికప్పుడు జారీ చేసే సూచనలు, మాన్యువల్‌లు, హ్యాండ్‌బుక్‌లు వెబ్‌సైట్‌లో అంద

12-3Pg5.qxd:12-3Pg5.qxd 1/1/02 5:47 AM Page 1

పాకిస్థాన్‌లో ఎక్స్‌ప్రెస్ రైలు హైజాక్

బెలూచిస్థాన్ ప్రావిన్స్‌లో దాడిచేసిన వేర్పాటు వాదులు, బందీలుగా వందలమంది ప్రయాణీకులు

ఇస్లామాబాద్, మార్చి 11: పాకిస్థాన్‌లో రైలు హైజాక్‌కు గురైన ఘటన కలకలం సృష్టిస్తోంది. బలోచిస్థాన్ ప్రావిన్స్‌లోని వేర్పాటువాదులు ప్రయాణికుల రైలుపై దాడి చేశారు. వందల మందికిపైగా ప్రయాణికులను బందీలుగా తీసుకున్నామని ప్రకటించుకున్నారు. బెలూచిస్థాన్‌లోని క్వెట్టా నుంచి ఖైబర్ పఖ్తుంఖ్వాలోని పెషావర్‌కు రైలు వెళుతుండగా ఈ ఘటన చోటుచేసుకుంది. పెషావర్ వెళుతున్న జాఫర్ ఎక్స్‌ప్రెస్‌పై వేర్పాటువాదులు భారీస్థాయిలో కాల్పులు జరిపారని బలోచిస్థాన్ ప్రభుత్వ ప్రతినిధి షాహిద్ రిండ్ వెల్లడించారు. ఈ ఘటన గురించి తెలియగానే అత్యవసర చర్యలు తీసుకోవాలని స్థానిక యంత్రాంగాన్ని ప్రభుత్వం ఆదేశించింది. వేర్పాటువాద మిలిటెంట్ గ్రూప్ బలోచ్ ఆర్మీ (బిఎల్ఎ) ఈ దాడికి బాధ్యత ప్రకటించుకుంది. తాము బందీలుగా తీసుకున్న తీసుకున్న వారిలో భద్రతా సిబ్బంది కూడా ఉన్నారని తెలిపింది. పక్కా ప్రణాళికతో ఆ గ్రూప్ రైల్వే ట్రాక్‌ను పేల్చివేయడంతో జాఫర్ ఎక్స్‌ప్రెస్ నిలిచిపోయింది. దాంతో మిలిటెంట్లు వెంటనే రైలును తమ నియంత్రణలోకి తెచ్చుకున్నారు. ప్రయాణికులందరినీ బంధించారు. ఈ దాడిలో ఆగురుగు మిలిటరీ సిబ్బంది మృతి చెందినట్లు బిఎల్ఎ వెల్లడించింది. తమపై ఏదైనా మిలిటరీ ఆపరేషన్‌కు ప్రయత్నిస్తే ప్రయాణికులందరినీ చంపేస్తామని బెదరించింది. ఈ ఘటనలో రైలు డ్రైవర్ గాయపడినట్లు తెలుస్తోంది.

ప్రస్తుతం ఘటనాస్థలానికి సహాయక, భద్రతా సిబ్బంది చేరుకున్నట్లు స్థానిక మీడియా కథనాలు వెల్లడించాయి. బందీలను విడిపించేందుకు పాక్ భద్రతా బలగాలు యత్నిస్తున్నాయి. ఇదిలా ఉంటే బలోచిస్థాన్ వేర్పాటువాదులు పాక్‌లో వరుసగా దాడులకు పాల్పడుతున్నారు. పోలీసుస్టేషన్లు, రైల్వేలైన్లు, వాహనాలపై దాడులు చేస్తున్నారు. సాయుధులు ప్రధాన హైవేను స్తంభింపజేసి బస్సులో నుంచి ప్రయాణికులను కిందకు దించి వారి గుర్తింపుకార్డులను చూసి మరీ కాల్చిచంపిన ఘటనలు చోటుచేసుకున్నాయి. బలోచ్ ప్రజల స్వయం నిర్ణయాధికారం, పాకిస్థాన్ నుంచి ప్రత్యేక ప్రాంత ఆవిర్భావాన్ని కోరుతూ బిఎల్ఎ 2000 సంవత్సరం ప్రారంభం నుంచి పాక్ సైన్యంపై దాడులకు పాల్పడుతోంది. పాక్‌తోపాటు అమెరికా, యుకె దీన్ని ఉగ్ర సంస్థగా ప్రకటించాయి.

బలోచిస్థాన్ ప్రాంతం నైరుతి పాకిస్థాన్, ఆగ్నేయ ఇరాన్, దక్షిణ అఫ్గానిస్థాన్‌లలో వ్యాపించి ఉంది. చైనా అధ్యక్షుడు జిన్‌పింగ్ ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన చైనా-పాకిస్థాన్ ఆర్థిక నడవా (సిపెక్) బలోచిస్థాన్ ద్వారా వెళ్తుండటం ఈ దాడులకు ప్రధాన కారణం. ఆర్థిక వృద్ధికి సిపెక్ తోడ్పడుతుందని పాకిస్థాన్ ప్రభుత్వం ఆశిస్తుండగా తమ ప్రాంత వనరులను కొల్లగొట్టడానికి ఇదొక ఎత్తుగడ అని, దీని వల్ల తమకు ఎలాంటి ప్రయోజనం లేదని స్థానికులు భావిస్తున్నారు. సిపెక్‌కు సంబంధించిన ప్రాజెక్టులు, సిబ్బందిపై ముఖ్యంగా చైనీయులపై ఇటీవల దాడులు అధికమయ్యాయి.

బలోచ్ వేర్పాటువాదాన్ని పాకిస్థాన్ ఉక్కుపాదంతో అణచివేస్తుండటంతో పరిస్థితులు మరింత జటిలంగా మారుతున్నాయి. ఆమ్నెస్టీ ఇంటర్నేషనల్ లెక్కల ప్రకారం 2011 నుంచి దాదాపు పదివేల మంది బలోచ్ ప్రజలు అదృశ్యమయ్యారు.

పునర్విభజన వల్ల పెరగనున్న సీట్లు

రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్



న్యూఢిల్లీ, మార్చి 11: లోక్‌సభ నియోజకవర్గ పునర్విభజన అమలుపై దక్షిణాది రాష్ట్రం తమిళనాడు కొంతకాలంగా అభ్యంతరం వ్యక్తం చేస్తోంది. పునర్విభజన వల్ల దక్షిణాది రాష్ట్రాలకు అన్యాయం జరుగుతుందని, పార్లమెంట్‌లో సీట్ల సంఖ్య తగ్గుతుందని డిఎంకె ప్రభుత్వం వాదిస్తోంది. ఈ నేపథ్యంలో కేంద్ర రక్షణశాఖ మంత్రి రాజ్‌నాథ్‌సింగ్ స్పందించారు. డీలిమిటేషన్ ప్రక్రియ ప్రణాళికాబద్ధంగా కొనసాగుతుందని భావిస్తున్నా. దీనిపై అభ్యంతరాలు ఉంటే తమిళనాడు సిఎం ఎంకె స్టాలిన్‌కు వాటిని లేవనెత్తే స్వేచ్ఛ ఉంటుంది. ఆ అంశాలపై సంబంధిత అధికారులు చర్చలు జరుపుతారు. నిర్ణయం న్యాయంగా ఉంటుంది. శాసనసభ, లోక్‌సభ అయినా ప్రతి రాష్ట్రంలోనూ నియోజకవర్గాల పునర్విభజన తర్వాత సీట్ల సంఖ్య సహజంగానే పెరుగుతుంది అని రాజ్‌నాథ్ సింగ్ హామీ ఇచ్చారు. తమిళనాడు సహా ఆంధ్రప్రదేశ్, కర్ణాటక, కేరళలో కూడా సీట్ల సంఖ్య పెరుగుతుంది. కేవలం ఉత్తరాది రాష్ట్రాలకే ప్రయోజనం చేకూరుతుందనేది సరైన వాదన కాదు అని పేర్కొన్నారు. కాగా లోక్‌సభ నియోజకవర్గ పునర్విభజన విషయంలో తమిళనాడు ముఖ్యమంత్రి ఎంకె స్టాలిన్ గత కొంతకాలంగా కేంద్రంపై విమర్శలు గుప్పిస్తోన్న సంగతి తెలిసిందే. జనాభా ప్రాతిపదికన మాత్రమే నియోజకవర్గాలను నిర్ణయిస్తే రాష్ట్రంలో లోక్‌సభ స్థానాలు తగ్గుతాయని ఆయన ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఈ క్రమంలోనే డీలిమిటేషన్ వ్యతిరేకించాలని కోరుతూ స్టాలిన్ ఏడుగురు ముఖ్యమంత్రులకు లేఖ రాశారు. తాజాగా దీనిపై స్పందించిన రాజ్‌నాథ్ సింగ్ ఈ వ్యాఖ్యలు చేశారు. పునర్విభజనపై వ్యక్తం అవుతున్న ఆందోళనలు సరైనవి కావని పేర్కొన్నారు.

రన్యారావు కేసు విచారణ అధికారిగా గౌరవ్ గుప్తా

బెంగళూరు, మార్చి 11: కన్నడ నటి రన్యారావు దుబాయ్ నుంచి అక్రమంగా బంగారం తీసుకొస్తూ రెడ్‌హ్యాండెడ్‌గా దొరికిపోయిన సంగతి తెలిసిందే. ఆమె బంగారం తరలించే సమయంలో విమానాశ్రయంలో విఐపి ప్రోటోకాల్‌ను దుర్వినియోగం చేసినట్లు ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. ఈ అంశంపై విచారణ జరపాలని కర్ణాటక ప్రభుత్వం ఆదేశించింది. బంగారాన్ని అక్రమంగా తరలించే సమయంలో భద్రతా తనిఖీలను తప్పించుకునేందుకు ఆమె సవతి తండ్రి, సీనియర్ ఐపిఎస్ అధికారి కె.రామచంద్రరావు పేరును ఉపయోగించుకున్నారనేది ప్రధాన ఆరోపణ. దీనిపై పూర్తిస్థాయి దర్యాప్తు చేయాలని రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. అంతేకాక ఇందులో రామచంద్రరావు పాత్ర ఏమైనా ఉందా అనే దానిపైనా దృష్టి సారించాలని కోరింది. ఇందులో భాగంగా ఈ కేసు విచారణ అధికారిగా అదనపు ప్రధాన కార్యదర్శి గౌరవ్ గుప్తాను రాష్ట్ర ప్రభుత్వం నియమించింది. తక్షణమే విచారణ ప్రారంభించి, వారం రోజుల్లో తుది నివేదిక సమర్పించాలని ఆదేశించింది. ఇదిలా ఉండగా రన్యా బంగారం స్మగ్లింగ్ వ్యవహారంలో ఆమె స్నేహితుడు, అట్రియా హోటల్ యజమాని మనవడు తరుణ్ రాజును డిఆర్ఐ అధికారులు అరెస్టు చేసినట్లు తెలుస్తోంది. అతన్ని బెంగళూరులోని ప్రత్యేక ఆర్థికనేర కోర్టులో హాజరుపరచగా అయిదు రోజుల కస్టడీని విధించింది. బంగారం అక్రమ రవాణాలో తరుణ్ పాత్ర ఉన్నట్లు దర్యాప్తులో వెల్లడయింది.

శాంతి ఒప్పందంలో ఉక్రెయిన్ భూమిని వదులుకోవాల్సిందే

అమెరికా విదేశాంగ మంత్రి మార్కో రూబియో

జెడ్డా, మార్చి 11: శాంతి ఒప్పందం కోసం 2014 తర్వాత రష్యా ఆక్రమించుకొన్న భూమిపై ఉక్రెయిన్ ఆశలు వదులుకోవాల్సిందేనని అమెరికా విదేశాంగమంత్రి మార్కో రూబియో తేల్చి చెప్పారు. అప్పుడే సంధి జరిగి యుద్ధం ఆగుతుందన్నారు. శాంతి చర్చల కోసం ఉక్రెయిన్ అధికారులతో మాట్లాడేందుకు సౌదీ అరేబియా రాజధాని జెడ్డాకు చేరుకున్న సందర్భంగా మార్కో రూబియో ఈ వ్యాఖ్యలు చేశారు. శ్వేతసౌధంలో ట్రంప్-జెలెన్‌స్కీల మధ్య వాగ్వాదం చోటు చేసుకొన్న 10 రోజుల తర్వాత ఈ పరిణామాలు సంభవించడం గమనార్హం.

ఇప్పటికే ట్రంప్ ప్రభుత్వం ఉక్రెయిన్‌కు సైనిక సాయం, ఇంటెలిజెన్స్ సమాచారం నిలిపివేసింది. రూబియో విలేకరులతో మాట్లాడుతూ 'ఉక్రెయిన్ శాంతి ఒప్పందం కొన్ని కఠినమైన నిర్ణయాలు తీసుకొంటుందన్న అంచనాలతోనే నేను ఇక్కడికి వచ్చాను. అదే సమయంలో యుద్ధం ముగిం చాలంటే రష్యా కూడా కొన్ని పనులు చేయాల్సి ఉంటుంది. ఇరుపక్షాలు ఓ అవగాహనకు రావాల్సిన అవసరం ఉంది. ప్రస్తుత పరిస్థితికి సైనిక పరిష్కారం లేదు. ఇక ఉక్రెయిన్ మొత్తాన్ని రష్యా ఆక్రమించలేదు. అదే సమయంలో 2014 నాటి స్థితికి రష్యాను ఉక్రెయిన్ చేర్చ లేదు' అని పేర్కొన్నారు. అంతకుమించి ఒప్పం దం వివరాలను మాత్రం ఆయన వెల్లడిం చేందుకు నిరాకరించారు.

ఇక ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్‌స్కీ కూడా జెడ్డా చేరుకొన్నారు. ఆయన సౌదీ యువరాజు మహమ్మద్ బిన్ సల్మాన్‌తో భేటీ అయ్యారు. ఈ సందర్భంగా యుద్ధ ఖైదీల విడుదలకు ఆయన సంసిద్ధత వ్యక్తం చేశారు.

కర్స్క్ ప్రాంతంలో రష్యా దూకుడు: ఉక్రెయిన్ స్వాధీనం చేసుకొన్న కర్స్క్ ప్రాంతాన్ని రష్యా దళాలు స్వాధీనం చేసుకోవడం మొదలు పెట్టాయి. అమెరికా నుంచి సైనిక, ఇంటెలిజెన్స్ సాయం నిలిచిపోవడంతో మాస్కో సేనలు రెట్టించిన ఉత్సాహంతో దాడులు చేస్తున్నాయి. వీటికితోడు ఉత్తరకొరియా దళాలు కూడా గత కొన్ని రోజులుగా ఇక్కడ పలు ఉక్రెయిన్ స్థావరాలను స్వాధీనం చేసుకొన్నాయి. కీవ్ నుంచి ఈ ప్రాంతానికి వస్తున్న కీలక వస్తువుల సరఫరాను తరలించేందుకు ఉపయోగించే రోడ్డును స్వాధీనం చేసుకొనేందుకు రష్యా సేనలు యత్నిస్తున్నాయి. ఇప్పటికే ఆ ప్రాంతంలో ఉన్న ఉక్రెయిన్ సేనలను మాస్కో దళాలు చుట్టుముట్టే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. కాగా, ఈ ప్రచారాన్ని ఉక్రెయిన్ సైన్యం తిరస్కరిస్తోంది.

చైనా బయటే నా వారసుడి జననం

టిబెట్ ఆధ్యాత్మిక గురువు దలైలామా

ధర్మశాల, మార్చి 11: చైనా బయటనే తన వారసుడు జన్మిస్తాడని టిబెట్ బౌద్ధగురువు దలైలామా వ్యాఖ్యానించారు. కొత్తగా రాసిన ఆయన తన పుస్తకంలోనే ఈ అంశం ప్రకటించారు. దీనితో దాదాపు ఆరుదశాబ్దాలుగా టిబెట్ నియంత్రణపై చైనాతో ఆయనకు వివాదం ఉన్న సంగతి తెలిసిందే. తన తర్వాత దలైలామా వారసత్వం కొనసాగాలని ఆయన రాసిన వాయిస్ ఫర్‌ది వాయిస్‌లెస్‌లో కోరారు. నేడు విడుదలకానున్న ఈ పుస్తకాన్ని ఒక ఆంగ్ల వార్త పత్రిక సమీక్షించింది. గతంలో ఓసందర్భంలో దలైలామా మాట్లాడుతూ తన తర్వాత ఈ పరంపర ముగిసిపోవచ్చని ఆందోలన వ్యక్తం చేసారు. కానీ తన తాజా పుస్తకంలో మాత్రం చైనా బయటపుడతారని పేర్కొన్నారు. తన పునర్జన్మ టిబెట్‌బయట జరగొచ్చని అది భారత్‌లో కూడా కావచ్చని ఆయన పేర్కొన్నారు. పూర్వీకుల పనిని ముందుకు తీసుకెళ్లడానికి ఉద్దేశించిందే పునర్జన్మ. కొత్త దలైలామా చైనా బయట స్వేచ్ఛా ప్రపంచంలోజన్మిస్తాడు. అందుకే తన బాధ్యత అయిన విశ్వకరుణకు గొంతుకగా ఉంటారని ఆయన ఆ పుస్తకంలో పొందుపరిచారు. 14వ దలైలామాగా మారిన టెంజియన్ గ్యాట్సో 23వ ఏటే టిబెట్‌నుంచి భారత్‌కు వలసవచ్చారు. ఆనాడు తమ ప్రాంతాన్ని ఆక్రమించిన చైనాకు వ్యతిరేకంగా ఆయన గళం విప్పారు. టిబెట్‌వాదాన్ని జీవంగా ఉంచినందుకు ఆయనకు 1989లో నోబెల్‌శాంతి బహుమతివచ్చింది. తన వారసుడిగా చైనా ప్రకటించే వ్యక్తికి ఎటువంటి గౌరవం లభించదని వెల్లడించారు. దలైలామా ప్రస్తుతం భారత్‌లోని ధర్మశాలలో ఆశ్రయం పొందుతున్నారు. ఆయన అక్కడినుంచే తన వారసుడిని ఎంపికచేయనున్నారు. ఇదిచైనాకు గిట్టక తన గడ్డపైనే వారసుడిని గుర్తించాలని భావిస్తోంది. టిబెట్ బౌద్ధుల దృష్టిలో దలైలామా తర్వాత రెండో స్థానం పంచెన్‌లామాది. ఈ పదవికి దలైలామా ఎంపికచేసిన బాలుడిని కాదని చైనా తనే సొంతంగా ఒక బాలుడిని నియమించినా టిబెటన్ల ఆమోదం పొందడంలో ఆతడు విఫలం అయ్యాడు. ఈ క్రమంలో ఇపుడు కొత్తవారసుడి ఎంపికపై సర్వత్రా ఆసక్తి నెలకొంది.

లోక్‌సభలోకి కొత్త ఇమ్మిగ్రేషన్ బిల్లు

సభలో ప్రవేశపెట్టిన హోంశాఖ సహాయమంత్రి నిత్యానంద్‌రాయ్

న్యూఢిల్లీ, మార్చి 11: వలసవిధానాలు, విదేశీయులకు సంబంధించి వివిధ సేవలను హేతుబద్ధీకరించేందుకుగాను ఒక కొత్త సవరణ బిల్లును ఎన్డీయే సర్కారు లోక్‌సభలోప్రవేశపనెట్టింది. వారు దేశంలోకి రావడం, వెళ్లడం, భారత్‌లో బసచేయడం వంటి పూర్తి వివరాలపై ఉన్న సేవల బిల్లును లోక్‌సభలో మంగళవారం ప్రవేశపెట్టింది. పార్లమెంటుకు ఈ బిల్లుసవరణకు అవకాశం లేదన్న విమర్శలపై హోంశాఖ సహాయ మంత్రి నిత్యానంద్‌రాయ్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వానికి ఈబిల్లుకు సంబంధించి సర్వహక్కులు ఉన్నాయని, కేంద్రజాబితాలో ఉన్న చట్టాల్లో సవరణలు తెచ్చే వెసులుబాటు కూడా ఉందని వివరించారు. ఈబిల్లు ఆమోదం పొందితే ప్రస్తుతం ఉన్న చట్టాలు పాస్‌పోర్టు, భారత్‌లోకి ప్రవేశం చట్టం 1920, రిజిస్ట్రేషన్ ఆఫ్ ఫారినర్స్ యాక్ట్ 1939, విదేశీయుల చట్టం 1946, వలసవిధానం క్యారియర్స్ లయబిలిటీ చట్టం 2000 చట్టాలు కూడా మారిపోతాయి. ఈ ముసాయిదాబిల్లు జాతీయ భద్రతను పెంపొందించి వలసవిధానాలపై పూర్తి నియంత్రణతోపాటు నిబంధనలు ఉల్లంఘించి బసచేసినవారు, గడువుమీరినా కొనసాగినవారిని పరిశీలించి కఠిన శిక్షలు, జరిమానాలు విధించేందుకు కూడా ఈచట్టంలో పొందుపరిచారు. జాతీయభద్రత, దేశ సార్వభౌమత్వానికి, జాతి సమగ్రతకు ముప్పుగా పరిణమించిన విదేశీయులను ఎట్టిపరిస్థితుల్లోను అనుమతించే వీలులేకుండా ఈ చట్టంలో నిబంధనలున్నాయి. భారత్‌లోకి వచ్చినవెంటనే వారి రిజిస్ట్రేషన్, వారి కదలికలపై నియంత్రణ, పేరుమార్పు, రక్షిత, అనుమతిలేని ప్రదేశాల్లోకి రావడం విద్యాసంస్థలు, ఆసుపత్రులు, నర్సింగ్‌హోమంలు వంటివాటిలోకి రావడంపై నియంత్రణ వంటివి ఉన్నాయి. భారత్‌కు ఎలాంటి చెల్లుబాటయ్యే పాస్‌పోర్టు వీసాలు లేకుండా వస్తే కనీసం ఐదేళ్లపాటు జైలుశిక్ష,ఐదులక్షల జరిమానా ఉన్నాయి. నకిలీపత్రాలతో వస్తే కనీసం రెండునుంచి ఏడేళ్లజైలు, లక్షనుంచి పదిక్షల రూపాయలవరకూ జరిమానా ఉంటుందని కొత్తబిల్లులో పొందుపరిచారు. వీసానిబంధనలు ఉల్లంఘించి మరింతకాలం బసచేసినవారు, అనుమతిలేని ప్రాంతాల్లోకి రావడం వంటివి చేస్తేమూడులక్షల జరిమానా, మూడేళ్లజైలు వంటివి ఉన్నాయి. అలాగే సరైన ధృవపత్రాలు లేకుండా విదేశీలయులను తీసుకువచ్చే ట్రాన్స్‌పోర్టుసంస్థలు కూడా ఐదులక్షల జరిమానా చెల్లించాల్సి ఉంటుంది. అలాగే జరిమానాలు చెల్లించకపోతే వారి సంస్థలు, వాహణాలు అన్నింటినీ సీజ్‌చేసే అధికారం ఉంది. ఒక విదేశీయుడికి అనుమతి నిరాకరిస్తే ఆ ట్రాన్స్‌పోర్టు సంస్థ అందుకు బాధ్యత వహించాలని ఆతడిని వెంటనే భారత్‌ణుంచి పం పించివేయాలని సూచిస్తోంది. వారంటలేకుండా కూడా ఇమ్మిగ్రేషన్ అధికారులను అవసరమైతే అరెస్టుచేసే అధికారాలు కూడా కల్పిస్తోంది. ఈబిల్లుపై కాంగ్రెసేతర మనీష్‌తివారి మాట్లా డుతూ రాజ్యాంగంలోని వివిధ నిబంధనలు, వివిధ చట్టాలను ఉల్లంఘిస్తోందని ఆరోపించారు. రాజ్యాంగంలోని ప్రాథమిక హక్కులను హరించివేస్తోందని, ప్రభుత్వం కొత్త చట్టంలోని నిబంధనలను అలుసుగా తీసుకుని అధికార పార్టీకి అనుకూలంగా లేని వారిని వ్యవహరించేవారిని కూడా వేధించే అవకాశాలున్నాయని ఆరోపించారు.

మారిషస్ నేషనల్‌డేకు చీఫ్‌గెస్ట్‌గా ప్రధాని మోడీ

27 యేళ్ల క్రితమే మారిషస్‌తో ఉన్న అనుబంధాన్ని గుర్తు చేసుకున్న పిఎం



ప్రధాని మోడీ 27యేళ్లక్రితం మారిషస్‌ను సందర్శించిన చిత్రం(ఫైల్)

న్యూఢిల్లీ, మార్చి 11: మినీ ఇండియాగా పిలుచుకునే మారిషస్‌లో ప్రధాని నరేంద్రమోడీ పర్యటిస్తున్నారు. రెండు రోజుల పర్యటనలో భాగంగా ప్రధాని హోదాలో రెండోసారి ఆ దేశం వెళ్లారు. అయితే 27 ఏళ్ల క్రితమే మారిషస్‌తో ఆయనకు అనుబంధం ఏర్పడింది. 1998లో గుజరాత్‌లో బిజెపి భారీ విజయం సాధించడంలో కీలక పాత్ర పోషించిన మోడీ మారిషస్‌లోని మోకా ప్రాంతంలో జరిగిన అంతర్జాతీయ ఆరమాయణ సదస్సులో పాల్గొని ప్రసంగించారు. భారత సంతతి జనాభా అధిక సంఖ్యలో ఉండటం వల్ల అది మినీ ఇండియాగా పాపులరైంది. ఈ దేశానికి వచ్చినప్పుడల్లా మినీ ఇండియాకు వచ్చినట్లే ఉంటుందని తొలి పర్యటన ఫొటోలను షేర్ చేస్తూ తన అనుబంధాన్ని వెల్లడించారు. అప్పుడు ఆయన బిజెపి జాతీయ కార్యదర్శిగా అక్కడికి వెళ్లి శ్రీరాముడు తన జీవితంలో అనుసరించిన విలువలను వెల్లడించాడు. రామాయణం రెండు దేశాల సంబంధాల్లో ఎలా వారధిగా నిలుస్తుందో వివరించారు. అప్పుడు ఆయన పరనయటన అధికారిక సమావేశాలకే పరిమితం కాలేదు. ఆ దేశ భౌగోళిక స్వరూపం, చరిత్ర, ప్రజల అలవాట్లను అర్థం చేసుకునేందుకు ప్రయత్నించారు.అలాగే గంగా తలావో సరస్సును సందర్శించారు. భారత్ వెలుపల ఆ ప్రాంతంలో హిందూ సంప్రదాయాలను అనుసరిస్తోన్న తీరును వీక్షించారు. ఆ దేశ జాతిపితగా పేరుగాంచిన సర్ సివూసాగుర్ రామ్‌గులాంకు నివాళి అర్పించారు. తర్వాత ప్రధాని హోదాలో 17 ఏళ్లకు మళ్లీ ఆ దేశంలో పర్యటించారు. మళ్లీ గంగా తలావోను సందర్శించారు. 2015లో ఆ దేశ నేషనల్ డేలో పాల్గొన్నారు. ఇప్పుడు మరోసారి పదేళ్లకు 57వ నేషనల్‌డేకు చీఫ్‌గెస్ట్‌గా పాల్గొననున్నారు. 'మారిషస్ హిందూ మహాసముద్రంలో మన కీలక భాగస్వామి మాత్రమే కాదు, ఆఫ్రికా ఖండానికి ముఖద్వారం కూడా. చారిత్రకంగా, భౌగోళికంగా, సాంస్కృతికంగా మనకు ఆ దేశంతో అనుబంధం ఉంది అని ఈ పర్యటనకు ముందు మోడీ అన్నారు.

హోలీ పండుగరోజు మసీదులవద్ద టార్పాలిన్లతో కవర్ చేసుకోండి

యూపి మంత్రి రఘురాజ్‌సింగ్ వివాదాస్పద వ్యాఖ్యలు

ఆలిఘర్, మార్చి 11: హోలి పండుగరోజు రంగుల నుంచి తప్పించుకునేందుకు ముస్లింలు టార్పాలిన్‌లతో కవర్ చేసుకోవాలని యుపి మంత్రి రఘురాజ్‌సింగ్ చేసిన సూచనలు వివాదాన్ని రేకెత్తించాయి. శుక్రవారం ఒపక్క మసీదుల్లో నమాజ్ ప్రార్థనలు, మరోపక్క హోలీ వేడుకలు జరగనున్నందున ముస్లింలు తగు జాగ్రత్తలు తీసుకోవాలంటూ వివాదాస్పద వ్యాఖ్యలుచేసారు. మసీదు ప్రార్థనలనుంచి వచ్చినవెంటనే వారిపై రంగులు చల్లేప్రమాదం ఉందని అందువల్ల జాగ్రత్తలుతీసుకోవాలని ఆయన సూచించారు. రంజాన్‌నెలలో వచ్చే రెండో శుక్రవారం మసీదు ప్రార్థనలు చేస్తుంటారు. సరిగ్గా అదేరోజు కూడా హిందువుల మరో పండుగ హోలీ వచ్చింది. సనాతన ధర్మాను ఆచరించేవారు ఈ పండుగను అత్యం తపవిత్రంగా జరుపుకుం టారు. అయితే కొన్ని అనుమతిలేని ప్రాంతాలు, మసీదులవద్ద హోలీ రంగులు చల్లుకోవద్దని ఆంక్షలు కూడా ఉన్నాయి. ముస్లిం ప్రజలు మసీదులనుంచి బయటికువచ్చేటపుడు జాగ్రత్తలుతీసుకో వాలని, ముస్లిం మహిళలు అయితే పరదాలు ఉంటాయని, అందువల్ల మసీదులను టార్పాలిన్లతో కవర్‌చేసుకోవాలనిసూచించారు. ఇప్పటికే సంభాల్‌లోని ఒక సర్కిల్ అధికారి హోలిరంగులు చల్లే అవకాశం ఉన్నందున ముస్లింలు అందరూ ఆరోజు ఇళ్లలోనే ఉండాలని చేసిన వ్యాఖ్యలు వివాదాలను రేకెత్తించాయి. జుమా నమాజ్ ప్రార్థనలు ఏడాదిలో 52సార్లు వస్తాయని, అదే హోలీపండుగ ఒక్కసారే వస్తుందని అందువల్ల ముస్లింలు జాగ్రత్తలు తీసుకోవాలని ఆయన సూచించారు. సంభాల్ పోలీస్ అధికారి వ్యాఖ్యలను యుపీ సీఎం ఆదిత్యనాథ్‌కూడా సమర్థించారు. పైగా ఆ అధికారిని పహల్‌వాన్ అని ప్రశంసించారు. అర్జున్ అవార్డుగ్రహీత అయిన అధికారి చెప్పింది వాస్తవమేనన్నారు. హోలి పండుగ కారణంగా అనేక మసీదుల్లో శుక్రవారం ప్రార్థన సమయాలను మార్చుకున్నారు. స్థానిక బిజెపినాయకుడు రూబీ ఆసిఫ్‌ఖాన్ మాట్లాడుతూ ఎఎంయు క్యాంపస్‌లో రామ్ మందిర్ నిర్మాణాన్ని సమర్థించారు. తాను ఈ ప్రతిపాదనకు మద్దతిస్తున్నానని, ఇందుకోసం భారీ విరాళం కూడా సేకరించిఅందచేస్తానని అన్నారు. అయితే జిల్లాల అధికారులు మాత్రం హోలీపండుగ ప్రశాంతవాతావరణంలో జరుపుకునే విధంగా అన్ని ఏర్పాట్లు చేస్తున్నట్లు ప్రకటించారు.

అసెంబ్లీలో ప్లాస్టిక్ పాములతో కాంగ్రెస్ ఎమ్మెల్యేల నిరసన

భోపాల్, మార్చి 11: మధ్యప్రదేశ్ అసెంబ్లీ సమావేశాల్లో కాంగ్రెస్ ఎమ్మెల్యేలు వినూత్ననిరసన తెలిపారు. ప్లాస్టిక్ పాములను సభలోకి తెచ్చి ఉద్యోగ ఖాళీలపై బిజెపి ప్రభుత్వం విషసర్పంలా కమ్ముకుని ఉందని విమర్శలుచేసారు. ఇందుకు గుర్తుగా ప్లాస్టిక్ సర్పాలను బుట్టల్లో పెట్టుకుని మరీ వచ్చి అసెంబ్లీలోప్రదర్శించారు. రాష్ట్రమంత్రి కాంగ్రెస్ ఎమ్మెల్యే తీరును తీవ్రంగా వ్యతిరేకించారు. అసెంబ్లీ సత్సంప్రదాయాలను కాంగ్రెస్ ఎమ్మెల్యేలు ఉల్లంఘించారని, కేవలం ఫోటో ప్రదర్శనకోసం అసెంబ్లీని వాడుకోవడం విడ్డూరంగా ఉందని అన్నారు. రాష్ట్ర బడ్జెట్ సమావేశాలుప్రారంభం అయ్యేముందు కాంగ్రెస్ ఎమ్మెల్యేలు విపక్షనేత ఉమంగ్ సింఘార్ ఆధ్వర్యంలో గుమికూడి మహాత్మాగాంధీ విగ్రహం వద్ద నిరసన తెలిపారు. వారంతా కూడా బుట్టల్లో ప్లాస్టిక్‌పాములనుతెచ్చి ప్లకార్డులతోనిరసన ప్రదర్శననిర్వహించారు. వారంతా నినాదాలుచేస్తూ ప్రబుత్వం యువతకు ఉపాధి కల్పించడంలో ఘోరంగా విఫలం అయిందన్నారు. రాష్ట్రంలో నిరుద్యోగిత పెరిగిపోతూవస్తోందన్నారు. క్షేత్రస్థాయినుంచి ఉన్న తస్థాయివరకూ ఉన్న ఖాళీలు భర్తీ చేయడంలేదని, యువత కాళ్లరిగేలా తిరుగుతున్నారని పోలీస్, విద్య, సాగునీటిపారుదల, ఆరోగ్యం వంటి శాఖల్లో ఖాళీలు రోజురోజుకూ పెరిగిపోతున్నాయని అన్నారు. కాంగ్రెస్ నేత మాట్లాడుతూ సుమారు 70వేల ఖాళీలు భర్తీ చేయాలని, అవి ఇప్పటికీ భర్తీకాలేదని కేవలం విద్యాశాఖలోనే 70వేల ఖాళీలున్నాయంటే వివిధ శాఖలన్నీ కలిపితే లక్షల్లోనే ఉంటాయన్నారు. కాంగ్రెస్ ఎమ్మెల్యేల నిరసనపై రాష్ట్ర మంత్రి విశ్వాస్ సారంగ్‌మాట్లాడుతూ అసెంబ్లీ ఆవరణను కాంగ్రెస్ ఎమ్మెల్యేలు దుర్వినియోగం చేస్తున్నారని, ఫోటో సెషన్‌గా మార్చివేసి మీడియా దృష్టిలోపడాలని తాపత్రయ పడుతున్నారన్నారు. ఇలాంటి డ్రామాలు, జిమ్మికులను ప్రజలు ఎంతమాత్రం ఉపేక్షించరని, మీడియా హెడ్‌లైన్స్ కోసం తాపత్రయపడుతున్న కాంగ్రెస్ పరిస్థితిచూసి నవ్వుకుంటున్నారని అన్నారు.

ఉత్తరప్రదేశ్‌లో జిఎస్టీ అధికారి ఆత్మహత్య

పని ఒత్తిడే కారణమంటూ ఆరోపించిన భార్య

లక్నో, మార్చి 11: ఉత్తరప్రదేశ్‌లో జిఎస్టీ డిప్యూటీ కమిషనర్ ఒకరు ఆత్మహత్యకు పాల్పడిన ఘటన చర్చనీయాంశంగా మారింది. తన భర్త మృతిపై తాజాగా అధికారి భార్య స్పందించారు. పని ఒత్తిడి కారణంగానే ఆయన ప్రాణాలు కోల్పోయారని ఈ వ్యవస్థ తన భర్తను బలి తీసుకుందని ఆరోపించారు. నోయిడాలో కుటుంబంతో కలిసి నివాసముంటున్న జిఎస్టీ డిప్యూటీ కమిషనర్ సంజయ్‌సింగ్ (59) ఘజియాబాద్‌లో పని చేస్తున్నారు. ఆయన ఆత్మహత్యకు పాల్పడ్డారు. తాను ఉంటున్న అపార్ట్‌మెంట్‌లో 14వ అంతస్తు నుంచి కిందకి దూకేశారు. దీంతో ఆయన ప్రాణాలు కోల్పోయారు. ఆయన అయిదేళ్లుగా క్యాన్సర్‌తో పోరాడుతున్నారని ఈ క్రమంలోనే అధికారి మానసిక కుంగుబాటుకు

అత్యంత వైభవంగా దేముని గుమ్మం వెంకన్న కల్యాణం

అనకాపల్లి, మార్చి 11, ప్రభాతవార్త

పట్టణంలోని దేముని గుమ్మం శ్రీ వెంకటేశ్వర స్వామి వారి దేవస్థానంలో వార్షిక కళ్యాణం అత్యంత వైభవంగా జరిగినది రాత్రి 1:00 వరకు కన్నులు పండుగగా జరిగిన కళ్యాణాన్ని భక్తులు పారవశ్యంతో వీక్షించి తలంబ్రాలు శిరస్సును ధరించి ఆనందభరితుల య్యారు. ఈ కళ్యాణ మహోత్సవానికి శాసనసభ్యులు కొణతాల రామకృష్ణ తరఫున బీమరశెట్టి రామ్కి పట్టు వస్త్రాలతో దేవాలయానికి విచ్చేయగా ఆలయ మర్యాదలతో స్వాగతం పలికి బేడా మండపం ప్రదక్షణ గావించి స్వామివారికి వారి చేతుల మీదుగా పట్టు వస్త్రాలు సమర్పించారు. దేవాలయం ప్రధాన అర్చకులు పులకండం విజయబాబు, గిరిబాబు, పులకండం ప్రసాదు పులకండం రాజేష్ ఆధ్వర్యంలో పాంచరాత్ర ఆగమశాస్త్రననుసరించి, కళ్యాణ మహోత్సవం వివరాలను భక్తులకు తెలియజేస్తూ లోక కళ్యాణం కోసం జరుగుతున్న ఈ కళ్యాణం భక్తులకు ప్రజలకు విశేష ప్రతిఫలాన్ని అందుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో దేవాలయం చైర్మన్ బొలిశెట్టి శ్రీనివాసరావు, కార్యనిర్వహ ణాధికారి టి రాజ సులోచన కళ్యాణ కర్తలు పిల్లా వారి కుటుంబ సభ్యులు, కరణం వారి కుటుంబ సభ్యులు, ధర్మకర్తలు గోలి మురళి, వేదుల సూర్యప్రభ, సిహెచ్ నర్సింగరావు,కొణతాల అరుణ, కొణతాల వాసు సోమాదుల తులసి తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థుల ఫీజు బకాయిల ద్రోహి జగన్

అనకాపల్లి, మార్చి 11, ప్రభాతవార్త

విద్యార్థుల ఫీజుల బకాయిల ద్రోహి జగన్ ఇపుడు నీతులు వల్లించడం హాస్యాస్పదంగా ఉందని శాసనమండలి మాజీ సభ్యులు బుద్ధ నాగ జగదీశ్ అన్నారు. జగన్ రెడ్డి శాపం ఇప్పటికీ కూటమి ప్రభుత్వంపై వెంటాడుతుందని, గతంలో జగన్ రెడ్డి నిర్వాహకం వల్ల మూడు క్వార్టర్ ఫీజులు బకాయి పెట్టినందుకు విద్యార్థులు, తల్లిదండ్రులు తరిమి వేశారని అన్నారు. పైగా కాలేజీలు ప్రభుత్వం మధ్య ఉండాల్సిన ఫీజుల అంశాన్ని కాలేజీలు తల్లిదండ్రులకు మధ్యన తీసుకొచ్చి విద్యార్థులను ఇబ్బంది పెట్టారని, పీజీ విద్యార్థులకు ఫీజు రీయంబర్స్మెంట్ పథకాన్ని రద్దు చేశారని, ప్రస్తుతం ఫీజులు బకాయిలు జగన్ రెడ్డి పుణ్యమేనని అన్నారు. ఉన్నత విద్యలో ఇన్ని ఘన కార్యాలు చేసిన జగన్ ఇప్పుడు యువత పోరుపేరుతో ధర్నాలకు పిలుపునివ్వడం విడ్డూరంగా మారిందని, గతంలో ఎన్నడు లేని విధంగా ఎవరు చేయలేని విధంగా తాను ముఖ్యమంత్రిగా బకాయిలు పెట్టిన వాటిపైనే ధర్నాలకు పిలుపునివ్వడం జగన్ రెడ్డికే సాధ్యమని సిగ్గు ఎగ్గు లేకుండా ధర్నాలకు పిలుపునివ్వడం ఆయనకే చెల్లిందని అన్నారు. గ్రాడ్యుయేట్స్ ఇటీవల ఎన్నికల్లో బుద్ధి చెప్పినా ఈయనలో మార్పు రాలేదని, గతంలో రైతు పోరు, విద్యుత్ చార్జీలు పోరు జనాలు లేక నాయకులు సహకరించకపోవడంతో వాయిదాల మీద వాయిదాలు వేసుకుంటూ ఆ పోర్లకు స్వస్తి పలికి తగదునమ్మ అని ఫీజు పోరు పేరుట అతను విశ్వసనీయతకే విడిచిపెడుతున్నామని నాగ జగదీష్ అన్నారు. ఫీజు రియంబర్స్మెంట్ బకాయిలతో పాటు నిరుద్యోగ భృతి ప్రభుత్వ మెడికల్ కాలేజీలు అంశాలను చేర్చారని, చేసిన పాపాలు జ్ఞాపకం చేసుకుంటూ రోడ్డెక్కి మరొకసారి ప్రజలు తిరస్కారానికి గురవుతారని అన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత 788 కోట్లు చెల్లించారని, విద్యుత్ బకాయిలు 12 వేల కోట్లు విద్యుత్ వినియోగదారులపై భారం మోపి ఆ పాపం కూటమి ప్రభుత్వం పై నెట్టివేశారని అబద్దాలతో పుట్టిన వైసీపీ ఇంకా అబద్దాలతోటే ప్రజలను నయవంచనకు గురి చేస్తున్నారని మండిపడ్డారు. ఇటువంటి రాజకీయ పార్టీ దేశంలోనే లేదని భవిష్యత్తులో కూడా ఈ పార్టీకి భవిష్యత్తు లేదని నాగ జగదీష్ జోష్యం చెప్పారు.

స్వయం ఉపాధి పథకాలకు దరఖాస్తుల ఆహ్వానం

అనకాపల్లి, మార్చి 11, ప్రభాతవార్త

2024-25 సంవత్సరంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని బి.సి., కాపు (కాపు, బలిజ, తెలగ, ఒంటరి), ఇబిసి, కమ్మ, రెడ్డి, ఆర్య వైశ్య, క్షత్రియ మరియు బ్రాహ్మణ కార్పోరేషన్లకు సంబంధించిన లబ్దిదారులకు బిసి కార్పోరేషన్ ద్వారా సబ్సిడీ ఋణం మంజూరు చేయుటకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు జిల్లా వెనుకబడిన తరగతుల సేవా సహకార సంఘం కార్యనిర్వాహక సంచాలకులు జి. పెంటోజీరావు తెలిపారు. సబ్సిడీ ఋణం మంజూరు చేయుటకు గాను దరఖాస్తుదారులు ఎపి-ఒబిఎంఎంఎస్ ద్వారా వారి పేరును ఆన్ లైన్ లో నమోదు చేసుకొనుటకు తేదీ 10.03.2025 నుండి 22.03.2025 వరకు అవకాశం కల్పించబడినదని ఆయన తెలిపారు. వ్యవసాయంఅనుబంధ, రవాణా, పరిశ్రమలు, సేవలు మరియు వ్యాపార రంగాలు, స్వయం ఉపాధి,బి. ఫార్మసీ /డి. ఫార్మసీ అభ్యర్థులకు చెందిన నిరుద్యోగ బీసీ మరియు ఈడబ్ల్యుఎస్ యువతకు జెనరిక్ ఫార్మసీలు. మేదర %డ% కుమ్మరి / సాలిహాన వృత్తి పని చేయుచున్న మేదర కుమ్మరి / సాలిహాన కమ్యూనిటీ వారికి ఒకరు లేదా ముగ్గురు (3) నుండి ఐదుగురు (5) సభ్యులు గ్రూపుగా ఏర్పడిన వారికి బ్యాంకు లింకేజ్ తో ఆర్థిక సహాయం పథకముల ద్వారా అందిస్తామని అన్నారు. బిసి కార్పోరేషన్ ద్వారా రుణాలకు బిసిలందరూ దరఖాస్తు చేసుకొనవచ్చునని, కాపు కార్పొరేషన్ ద్వారా రుణాలకు కాపు, బలిజ, తెలగ, ఒంటరి కుల ధృవ పత్రం కలిగిన ఓసి కమ్యూనిటీ వారు, ఇబిసి కార్పోరేషన్ ద్వారా రుణాలకు ఇబిసి కుల ధృవ పత్రం కలిగిన ఓసి కమ్యూనిటీ వారు, కమ్మ కార్పోరేషన్ ద్వారా రుణాలకు కమ్మ కుల ధృవ పత్రం కలిగిన ఓసి కమ్యూనిటీ వారు, రెడ్డి కార్పోరేషన్ ద్వారా రుణాలకు రెడ్డి కుల ధృవ పత్రం కలిగిన ఓసి కమ్యూనిటీ వారు, ఆర్య వైశ్య కార్పోరేషన్ ద్వారా రుణాలకు ఆర్య వైశ్య కుల ధృవ పత్రం కలిగిన ఓసి కమ్యూనిటీ వారు, క్షత్రియ కార్పోరేషన్ ద్వారా రుణాలకు క్షత్రియ, కుల ధృవ పత్రం కలిగిన ఓసి కమ్యూనిటీ వారు, బ్రాహ్మణ కార్పోరేషన్ ద్వారా రుణాలకు బ్రాహ్మణ కుల ధృవ పత్రం కలిగిన ఓసి కమ్యూనిటీ వారు ధరఖాస్తు చేసుకోవచ్చునని తెలిపారు. కార్పోరేషన్ల ద్వారా సబ్సిడీ ఋణముల మంజూరుకు పట్టణ ప్రాంతము వారి ఆదాయము రూ.1,03,000 గ్రామీణ ప్రాంతము వారి ఆదాయము రూ.81,000లేదా అంతకంటే తక్కువగా ఉండవలెనని, కాపు, బలిజ, తెలగ, ఒంటరి కులముల వారికి 21 నుండి 50సం. ల మధ్య వయసు, మిగిలిన వారికి 21 నుండి 60 సం. ల మధ్య వయసు గలవారు అర్హులులని తెలిపారు. తెల్ల రేషన్ కార్డు, ఆదాయ, కుల ధృవీకరణ పత్రములు, ఆధార్ కార్డు తప్పనిసరిగా కలిగి యుండవలెనని, ఒక కుటుంబము యొక్క తెల్ల రేషన్ కార్డు నందు ఒక్కరు మాత్రమే లబ్ది పొందుటకు అర్హులని, జెనరిక్ ఫార్మసీ కొరకు దరఖాస్తు చేసుకునే అభ్యర్థి ఖచ్చితంగా బి. ఫార్మసీ/ డి.ఫార్మసీ పూర్తి చేసి యుండవలెనని మరియు నిరుద్యోగి లేదా స్వంత మెడికల్ షాపు లేనివారై ఉండవలెనని తెలిపారు. పై తెల్పిన విధంగా అర్హతలున్న వారు వెబ్ సైట్ నందు నమోదు చేసుకోవలసినదిగా తెలియజేసారు.

చూచుకొండ ఆరోగ్య కేంద్రం అకస్మిక తనిఖీ

అనకాపల్లి, మార్చి 11, ప్రభాతవార్త

మునగపాక మండలం చూచుకొండ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ను మంగళవారం అనకాపల్లి జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ పి రవి కుమార్ ఆకస్మికంగా తనిఖి చేశారు. పీహెచ్ సి నందు వ్యాక్సిన్ కోల్డ్ చైన్ నిర్వహణ ను,ల్యాబ్ ను,మందుల స్టోర్ ను,వార్డ్ ను, ఆపరేషన్ థియేటర్ ను, రికార్డు లను పరిశీలించి తగు సూచనలు ఇచ్చారు. పీహెచ్ సి డెలివరీస్ కోసం అడిగి తెలుసుకున్నారు. జాతీయ ఆరోగ్య కార్యక్రమాల లక్ష్యాలు సమీక్షించి రికార్డ్స్, రిపోర్ట్స్ పరిశీలించారు. మెడికల్ ఆఫీసర్ డాక్టర్ ఎస్తేర్ రాణి 5 ఫ్యామిలీ ప్లానింగ్ కేసులు చేస్తూ ఉన్నారు. డీఎం%డ% ఎచ్ఓ గారు ఆపరేషన్ థియేటర్ ను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో హెల్త్ ఎక్సటెన్షన్ ఆఫీసర్ గుర్రం శ్రీనివాస్ , సీనియర్ అసిస్టెంట్ ఏ సువర్ణరాజు గారు , హెల్త్ సూపర్వైజర్ బేగం,మరియు సిబ్బంది పాల్గొన్నారు.

జిల్లాలో సీడాప్ ఆంధ్రప్రదేశ్ ద్వారా జాబ్ మేళా

అనకాపల్లి, మార్చి 11, ప్రభాతవార్త

సొసైటీ ఫర్ ఎంప్లాయ్మెంట్ జనరేషన్ అండ్ ఎంటర్ప్రైజ్ డెవలప్మెంట్ ఇన్ ఆంధ్రప్రదేశ్ ద్వారా మార్చి నెలలోని 14, 18 మరియు 28వ తేదీలలో జిల్లాలలో జాబ్ మేళాలు నిర్వ నిర్వహించుటకు షెడ్యూల్ (జాబ్ కాలెండర్) విడుదల చేయడమైనదని మైనారిటీ కార్పొరేషన్ కార్యనిర్వాహక సంచాలకులు షంసున్నీసా బేగమ్ తెలిపారు. జిల్లాలోని మైనారిటీ వర్గములకు చెందిన యువత కూడా ఈ జాబ్ మేళాలో పాల్గొని ఉద్యోగావకాశములను పొందాలని తెలియజేసారు. 14వ తేదిన గవర్నమెంట్ డిగ్రీ కాలేజీ- చోడవరం నందు, 18వ తేదిన ఎస్.జి.ఎ. గవర్నమెంట్ డిగ్రీ కాలేజి, ఎలమంచిలి మరియు గవర్నమెంట్ ఐ.టి.ఐ. కాలేజీ, పాయకరావు పేట నందు, 28వ తేదిన గవర్నమెంటు జూనియర్ కాలేజీ మాడుగుల నందు జాబ్ మేళాలు నిర్వహించబడతాయని ఆమె తెలిపారు. జిల్లా లోని అన్ని మైనారిటీ వర్గములకు చెందిన అనగా, ముస్లిం, క్రైస్తవ, సిఖ్, బౌద్ధ, జైన మొ. యువత తగిన అర్హతను బట్టి వెబ్ సైటు నందు యూత్ రిజిస్ట్రేషన్ కాలమ్ నందు క్లిక్ చేసి, కోర్సు వివరాలు క్లిక్ చేయగా, వివిధ రంగాలకు చెందిన శిక్షణా కార్యక్రమాల వివరాలు ఉంటాయని మరియు ఆయా ప్రదేశాలలో జరుగు శిక్షణా కార్యక్రమములకు తప్పనిసరిగా హాజరు అయి ఈ సదవకాశమును సద్వినియోగము చేసుకొనవలసినదిగా కోరారు. జాబ్ మేళాల గురించి సమాచారానికి జిల్లా ఎంప్లాయిమెంట్ అధికారి వారిని గాని లేదా జిల్లా ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్, ఏ. పి. స్టేట్ మైనారిటీస్ ఫైనాన్స్ కార్పొరేషన్, డా. ధీన్ షాదిఖానా, ఓల్డ్ పోస్ట్ ఆఫీసు, విశాఖపట్నం వారిని స్వయముగా గాని లేదా మొబైలు నెం. 9849901159 లేదా 0891-2502271 కు కాల్ చేసి సంప్రదించవచ్చునని ఆమె తెలిపారు.

నేడు, రేపు జిల్లాలో ఆహార కమీషన్ సభ్యుల పర్యటన

అనకాపల్లి, మార్చి 11, ప్రభాత వార్త

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఆహార కమిషను సభ్యులు జి.దేవి ఈ నెల 12,13 తేదీలలో జిల్లాలో పర్యటించనున్నట్లు జాయింటు కలెక్టరు ఎమ్. జాహ్నవి తెలిపారు. మార్చి 12వ తేదిన విశాఖపట్నం జిల్లా పర్యటన అనంతరం అనకాపల్లి జిల్లాకు చేరుకుంటారని తెలిపారు. క్షేత్రస్థాయి పర్యటనలో భాగంగా అంగన్వాడీ కేంద్రాలు, పాఠశాలలు, చౌకధరల దుకాణాలు, సరుకులు పంపిణీ వాహనాలు, ఎస్.సి., ఎస్.టి., బి.సి., సంక్షేమ వసతి గృహాలు తనిఖీచేస్తారని మరియు మధ్యాహ్న భోజన పథకం క్రింద పోషకాహార కార్యక్రమాల అమలును పరిశీలిస్తారని తెలిపారు.

ఉత్తమ కంప్యూటర్ ఆపరేటర్‌గా కవిత

నక్కపల్లి, మార్చి 11, ప్రభాతవార్త

స్థానిక సర్కిల్ కార్యాలయంలో ఉత్తమ కంప్యూటర్ ఆపరేటర్ గా రాష్ట్ర హోంమంత్రి చేతుల మీదుగా ప్రశంస పత్రం అందుకున్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవ వారోత్సవాలు సందర్భంగా నక్కపల్లి లో జరిగిన కార్యక్రమంలో విధి నిర్వహణలో అంకితభావంతో పని చేస్తూ గుర్తింపు పొందిన కవితను హోంమంత్రి అనిత పాటు డీఐజీ గోపినాథ్ జెట్టి, జిల్లా కలెక్టర్ విజయ కృష్ణన్, జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హాలు అభినందించారు. ఉత్తమ ప్రశంసలు అందుకున్న కవితను సిఐకే. కుమారస్వామి, ఎస్సై సన్నిబాబు, ఏఎస్ఐ సత్య నారాయణ, కానిస్టేబుల్ కిషోర్, వెంకట్రావు, బంగారి, రమేష్ లు అభినందించారు.

ఆ.. ముగ్గురు అధికారులకు ఘన సత్కారాలు.!

నక్కపల్లి, మార్చి 11, ప్రభాతవార్త

విశాఖ రేంజ్ ను ఒక మంచి మార్గంలో నడిపిస్తున్న డీఐజీ గోపీనాథ్ జెట్టి, అనకాపల్లి జిల్లాను అటు పరిపాలన విభాగంలోని ఇటు ప్రజా సంబంధాల విషయంలోని ఉత్తమ సేవలందిస్తున్న జిల్లా కలెక్టర్ విజయ్ కృష్ణన్ ,శాంతిభద్రతల విషయంలో ఎక్కడ రాజీ పడకుండా నేరస్తులను అదుపు చేసే విషయంలో ముందడుగు వేస్తున్న జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా లను అంతర్జాతీయ మహిళా దినోత్సవ వారోత్సవాల్లో భాగంగా రాష్ట్ర హోంమంత్రి వంగలపూడి అనిత చేతులమీదుగా ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా వారి సేవలను కొనియాడారు అంతర్జాతీయ మహిళా దినోత్సవం వారోత్సవాల్లో భాగంగా నక్కపల్లిలో శక్తి యాప్ ప్రారంభోత్సవ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించే విషయంలో చాకచక్యంగా వ్యవహరించిన డిఎస్పి పోతిరెడ్డి శ్రీనివాస్, నక్కపల్లి సిఐ కే. కుమారస్వామి ఎస్సై సన్ని బాబు లతోపాటు పాయకరావుపేట నియోజకవర్గం సిఐలు జి. అప్పన్న, ఎల్ రామకృష్ణ లను అభినందించారు.

పారిశ్రామికవేత్తలుగా ఎదగాలనుకునే వారికి ఈడిపి శిక్షణ ఎంతో ఉపయోగము కమిషనర్ ప్రసాద్ రాజు..

ఎలమంచిలి, మార్చి 11, ప్రభాతవార్త

మెప్మా ఆధ్వర్యంలో పట్టణంలో స్వయం సహాయక సంఘం సభ్యులతో చిన్న చిన్న వ్యాపారం చేస్తూ పారిశ్రామికవేత్తలుగా ఎదగాలనుకునేవారు కొత్తగా యూనిట్లు స్థాపించుట కు ఆసక్తిగలవారికి ఎంటర్ ప్రేన్యూర్ డెవలప్మెంట్ ప్రోగ్రాం ద్వారాశిక్షణ అందించుటకు డిపార్ట్మెంట్ ఆఫ్ స్కిల్ డెవలప్మెంట్ ట్రైనింగ్ ద్వారా 30 మంది ఎస్ హెచ్ జి సభ్యులకు మూడు రోజులు శిక్షణా కార్యక్రమం నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమాన్ని మున్సిపల్ కమిషనర్ ప్రసాద్ రాజు మంగళవారం పరిశీలించారు. ఎస్ హెచ్ జి సభ్యులు బ్యాంకులు ద్వారా పీఎం ఈజిపి, పి ఎం ఎఫ్ ఎం ఈ రుణాలు పొందిన యూనిట్లు స్థాపించుటకు మంచి అవకాశం అని ఈ శిక్షణ ద్వారా వ్యాపారం మెళుకువలు, ముడిసరుకు ,మార్కెటింగ్ యూనిట్ స్థాపనకు,మిషనరీ కొనుగోలు వంటి వివిధ విషయాలపై అవగాహన పెరుగుతుందని, ఇటువంటి శిక్షణకు ఎక్కువమంది ఎస్హెచ్జి సభ్యులు వినియోగించుకుని ఉపాధి అవకాశాలు పెంపొందించు కోవాలని అన్నారు. మెప్మా ప్రాజెక్ట్ డైరెక్టర్ సరోజినీ ఆదేశాలు మేరకు ఈ శిక్షణ కొనసాగిస్తున్నామని శిక్షణ ద్వారా ఎస్ హెచ్ జి సభ్యులు వ్యాపారం మెలుకువులు తెలుసుకొని తద్వారా ఉపాధి అవకాశాలు మెరుగుపరచుకుంటున్నారని సి ఎం ఎం పద్మావతి అన్నారు. ఈ కార్యక్రమంలో ట్రైనింగ్ అధికారులు అచ్యుతరావు, అమూల్య పాల్గొన్నారు. స్కిల్ డెవలప్మెంట్ డిపార్ట్మెంట్ ప్రసన్నకుమార్ శిక్షణ అనంతరం వారికి సర్టిఫికెట్లను మంజూరు చేస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మెప్మా అధికారులు సీఈవో, సీఆర్పీలు, పాల్గొన్నారు

ఘనంగా నిర్వహించిన అభయ ఆంజనేయ స్వామి తీర్థ మహోత్సవం

చోడవరం, మార్చి 11, ప్రభాతవార్త

చోడవరం పంచాయతీ తామర చెరువు వీధిలో శ్రీ అభయ ఆంజనేయ స్వామి తీర్థ మహోత్సవం ఘనంగా నిర్వహించారు చోడవరం ఎమ్మెల్యే కేఎస్ఎన్ఎస్ రాజు రాష్ట్ర తెలుగు రైతు ఉపాధ్యక్షుడు మల్లు నాయుడు మాజీ ఎంపీపీ వెంకట సత్యనారాయణ (పెదబాబు) స్వామివారిని దర్శించుకుని తీర్థ మహోత్సవంలో పాల్గొన్నారు రాత్రి పలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు పెద్ద ఎత్తున భక్తులు పాల్గొని స్వామి వారిని దర్శించుకున్నారు ఈ కార్యక్రమంలో శివాలయం కమిటీ చైర్మన్ గూనురు సురేష్, తెలుగు యువత నాయకుడు సకురు కోటేశ్వరరావు బొబ్బిలి ప్రసాద్ అంజి యూత్ సభ్యులు ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు

ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ముగిసిన జాతీయ సదస్సు

చోడవరం, మార్చి 11, ప్రభాతవార్త

స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాల చోడవరంలో రసాయన శాస్త్ర విభాగం నిర్వహించిన రెండు రోజుల జాతీయ సదస్సు విజయవంతంగా ముగిసింది. ఈ సదస్సు యొక్క ముఖ్య ఉద్దేశ్యము విద్యార్థులలో రసాయన శాస్త్రంలో జరుగుతున్న విస్తృత పరిశోధన లపై అవగాహన కల్పించడం అని కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ పి కిరణ్ కుమార్, సదస్సు కన్వీనర్ జె లక్ష్మీ మంగమ్మ మరియు వెంకటేష్ తెలిపారు. రెండు రోజుల నుండి జరుగుతున్న సదస్సునకు ప్రముఖ విద్యాసంస్థ ఐఐటి హైదరాబాద్ నుండి విచ్చేసిన సిహెచ్ సుబ్రహ్మణ్యం నానో పార్టికల్స్ అంశంపై అవగాహన కల్పించారు. అనంతరం ఐఐటి భువనేశ్వర్ నుండి వచ్చిన ప్రొఫెసర్ కె. విజయ కృష్ణ గ్లోబల్ వార్మింగ్, కర్బన పదార్థాల గురించి వివరిస్తూ ప్రతి విద్యార్థి సంకల్పబలంతో ఉన్నత విద్యాసంస్థలలో విద్యను అభ్యసించి జీవితంలో ఉన్నత శిఖరాలను అందుకోవాలని సూచించారు. ఈ సదస్సులో గీతం యూనివర్సిటీ ప్రొఫెసర్ సూర్యకళ, ఐ సర్ బరంపురం నుండి విచ్చేసిన డాక్టర్ ఆదినారాయణ రసాయన శాస్త్రంలో నూతన పోకడల అంశాలను గురించి వివరించారు. రెండవ రోజు కార్యక్రమంలో అమెరికన్ యూనివర్సిటీ ప్రొఫెసర్ బోరా రాంప్రసాద్ ఆన్లైన్ ద్వారా విద్యార్థులకు విజ్ఞాన శాస్త్ర అంశాలలో కృత్రిమ మేధస్సు అనువర్తనాలను గురించి వివరించారు. అనంతరం ఎస్ఆర్ఎమ్ యూనివర్సిటీ ప్రొఫెసర్ డాక్టర్ పార్థసారథి, విజ్ఞాన్ యూనివర్సిటీ ప్రొఫెసర్ డాక్టర్ కె. ప్రభాకర్ రసాయన శాస్త్రంలో పర్యావరణ సుస్థిరత నూతన పరిశోధనలను గూర్చి వివరిస్తూ వివిధ ప్రముఖ విద్యాలయాలలో ఉన్నత విద్యా పరిశోధనలలో ప్రవేశానికి కావలసిన అర్హతలు కెరీర్ కౌన్సిలింగ్ గూర్చి అవగాహన కల్పించారు. ఈ సదస్సుకు శ్రీకాకుళం, విజయనగరం, విశాఖపట్నం, ఎలమంచిలి, చింతపల్లి, ఎస్.కోట, సబ్బవరం మొదలగు కళాశాలల నుండి అధ్యాపకులు హాజరయ్యారు. సదస్సు ముగింపు సభలో ప్రిన్సిపాల్ డాక్టర్ పి. కిరణ్ కుమార్, ప్రొఫెసర్ ఆదినారాయణ, ప్రొఫెసర్ పార్థసారథి, ప్రొఫెసర్ ప్రభాకర్ పాల్గొని అధ్యాపకులకు సర్టిఫికెట్లను ప్రదానం చేశారు. ఈ కార్యక్రమానికి విలువైన సమయాన్ని వెచ్చించి విద్యార్థులకు ఉన్నత విద్యపై సూచనలు ఇచ్చిన ఆచార్యులందరికీ ప్రిన్సిపల్ కళాశాల సిబ్బంది ఘనంగా సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో అనేక సంఖ్యలో విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

నేషనల్ అప్రెంటిస్షిప్ ట్రైనింగ్ శిక్షణ కోసం అభ్యర్థుల ఎంపిక..

ఎలమంచిలి, మార్చి 11, ప్రభాతవార్త

పట్టణములో డిగ్రీ పూర్తిచేసిన యువతీ యువకులకు ఆశా సొసైటీ మెప్మా ఆధ్వర్యంలో ఉపాధి అవకాశాలు మెరుగుపరిచేందుకు నైపుణ్యం శిక్షణ ఇస్తున్నట్లు మున్సిపల్ కమిషనర్ ప్రసాదరాజు తెలిపారు. ఆశా సొసైటీ మెప్మాలో రిజిస్టర్ చేసుకున్న డిగ్రీ చదివిన స్టూడెంట్స్కు నేషనల్ అప్రెంటిస్ ట్రైనింగ్ స్కీం ద్వారా రిజిస్ట్రేషన్ ప్రక్రియ మొదలు పెట్టారని ఈ రిజిస్ట్రేషన్ చేయించుకున్న వారు ఈ ఒక సంవత్సరం కాలం పాటు వర్చువల్ శిక్షణ కార్యక్రమాన్ని ఇస్తారని, ఈ పథకానికి రిజిస్టర్ అయినా అర్హులు వారికి నెలకు 4500 ఉపకార వేతనం సంవత్సరం పాటు చెల్లిస్తారని, సేవా చార్జీలు కింద సొసైటీ వారికి వెయ్యి రూపాయలు చెల్లించాలని ఆశ సొసైటీ కోఆర్డినేటర్ అలేఖ్య తెలిపారు. పట్టణంలో మొత్తం 247 మంది దరఖాస్తు చేసుకోగా వారిలో 180 మందికి మొదటి రోజు రిజిస్ట్రేషన్ ప్రక్రియ పూర్తయిందని మెప్మా సీఎం ఎం పద్మావతి తెలిపారు. ఎస్ ఏ టి ఎస్ శిక్షణా కార్యక్రమం ద్వారా ఎక్కువ మందికి యువతి యువకులకు ఉపాధి పొందే అవకాశాలు ఉన్నాయని కావున ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో 200 మంది యువతి యువకులు పాల్గొన్నారు. మెప్మా ఆర్పీలు, సీఆర్పీలు, పాల్గొన్నారు.

నాటు సారా వాడకం - దుష్ప్రభావం పై అవగాహన

చోడవరం, మార్చి 11, ప్రభాతవార్త

చోడవరం ఎక్సైజ్, ప్రొబిషన్ శాఖ ఆధ్వర్యంలో నాటు సారా వాడకం వలన జరుగు దుష్ప్రభావాలను ప్రజ లకు వివరించారు దేవరపల్లి మండలం తిమిరామ్, తెలుగు పూడి, గరిసింగి, దేవరపల్లి, వాలాబు, బేత పూడి, రైవాడ, ఏ కొత్తపల్లి, అలమండ, గ్రామాలలో ప్రజలకు అవగాహన కల్పించారు సారా త్రాగడం వలన వచ్చే ఆరోగ్య సమస్యలు దుష్పరిణామాలు, సారా నిర్మూలన కొరకు ప్రజలలో అవగాహన కొరకు ప్రచార రథం పై అవగాహన కల్పించారు సారాయి అమ్మిన తయారుచేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఈ సందర్భంగా ప్రజలను చైతన్య పరిచే విధంగా అవగాహన నిర్వహించారు.

అట్టహాసంగా ఎదురు సన్నాహా మహోత్సవం- హాజరైన హోం మంత్రి అనిత.!

నక్కపల్లి, మార్చి 11, ప్రభాతవార్త

ఉత్తరాంధ్ర కలియుగ దైవం ఉపమాక వెంకటేశ్వర స్వామి వార్షిక కళ్యాణోత్సవాల కార్యక్రమంలో భాగంగా కల్యాణోత్సవం తంతు లో భాగంగా సోమవారం రాత్రి అట్టహాసంగా ఎదురు సన్నాహ మహోత్సవం (పెళ్లి మాటలు తంతు) ఘనంగా నిర్వహించారు. ఈ నిర్వహించిన ఎదురు సన్నాహ మహోత్సవ కార్యక్రమానికి ఉపమాక వెంకటేశ్వర స్వామి వార్షిక కళ్యాణోత్సవాల్లో రాష్ట్ర హోం మంత్రి హోదాలో హాజరయ్యారు. వెంకటేశ్వర స్వామి ఇత్తడి గరుడ వాహనం పైన ఉభయ దేవేరులను ఇత్తడి సర్ప వాహనం పైన నుంచి చిన్న వీధి పెద్ద వీధిలో వేలాది మంది భక్తులు నడుమ ఊరేగించారు. ఉపమాక సింహాద్రి ఆచార్యులు ఇంటి వద్ద ఈ పెళ్లి మాటలు తంతు కార్యక్రమం కన్నులు వైభవంగా విశ్రాంతి తెలుగు ఉపాధ్యాయురాలు డాక్టర్ వేదాల గాయత్రి దేవి స్వామి అమ్మవార్ల వారి విశిష్టతలను గొప్పతనాన్ని వివరించే సన్నివేశం భక్తులను విశేషంగా ఆకట్టుకునేటట్లు చేసింది అనంతరం శ్రీదేవి భూదేవి సమేతుడైన శ్రీ వెంకటేశ్వర స్వామిని రథంపై ఉంచి తిరు వీధుల్లో పెద్ద ఎత్తున ఊరేగించారు. ముందుగా ప్రధాన అర్చకులు గొట్టుముక్కల ప్రసాదాచార్యుల పూజా కార్యక్రమంలో అనంతరం కార్యక్రమాలు మొదలుపెట్టారు. ఈ ఎదురు సన్నాహ మహోత్సవానికి హాజరైన రాష్ట్ర హోంమంత్రి వంగలపూడి అనిత ఎదురు సన్నాహ మహోత్సవాన్ని కన్నులు వైభవంగా స్వామి అమ్మవార్ల గొప్పతనాన్ని వివరించిన సందర్భం ఎంతో సంతోషం కలిగించిందని చెబుతూ కార్యక్రమాన్ని నిర్వహించిన డాక్టర్ వేదాలు గాయత్రి దేవిని సింహాద్రి ఆచార్యుల కుటుంబాన్న అభినందించారు. ఈ కార్యక్రమానికి హాజరైన రాష్ట్ర హోంమంత్రి వంగలపూడి అనితను డాక్టర్ వేదాలు గాయత్రి దేవి ప్రధాన అర్చకులు గొట్టుముక్కల ప్రసాదాచార్యులు ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల శాఖ అధ్యక్షులు కొప్పిశెట్టి వెంకటేష్ ,మాజీ చైర్మన్ కొప్పిశెట్టి కొండబాబు, బుజ్జి, కురుందాసు నూకరాజు, లాలం కాశి నాయుడు, సీఐకే .కుమారస్వామి తదితరులు ఉన్నారు.

న్యాయం జరిగే వరకు పోరాడాలి

-ప్రజా చైతన్య యాత్రలో సిపిఎం రాష్ట్ర నేత శ్రీనివాసరావు భరోసా..! - పునరావాసం చెల్లించకుండా పనులు చేయడంపై అభ్యంతరం.!

నక్కపల్లి, మార్చి 11, ప్రభాతవార్త

విశాఖ చెన్నై ఇండస్ట్రియల్ కారిడార్ నిర్వాసితుల భూములకు పూర్తి పరిహారం, పునరావాసం కల్పించకుండా పనులెలా చేపడతారని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి. శ్రీనివాసరావు ప్రశ్నించారు. పిడిఎఫ్ గ్రామాల్లో

విశాఖపట్నం
అనకాపల్లి
అల్లూరి సీతారామరాజు
వార్త
బుధవారం, 12 మార్చి 2025

అంగరంగ వైభవంగా స్వామి కళ్యాణం..

తరలివచ్చిన వేలాది మంది భక్తులు... గోవింద నామ స్మరణతో మారుమ్రోగిన కళ్యాణ వేదిక... కళ్యాణానికి హాజరైన హోం మంత్రి 'అనిత'

11లో

హైగ్రీవ భూములు స్వాధీనం

ప్రభుత్వ ఆదేశాలతో బోర్డులు ఏర్పాటు

విశాఖపట్నం మార్చి11, ప్రభాతవార్త

అత్యంత వివాదాస్పదమైన హయగ్రీవ భూముల వ్యవహారం అనేక మలుపులు తిరిగి ప్రభుత్వ అధీనంలోకి వచ్చాయి. స్థానిక ఎండాడ సమీపంలో హయగ్రీవ ఫార్మ్ అండ్ డవలపర్స్ సంస్థ అనాథ శరణాలయం, వృద్ధాశ్రమాలు నిర్మిస్తామని, అందుకు తగిన భూమిని కేటాయించాలని గత ప్రభుత్వాన్ని అభ్యర్థించింది. ఈ మేరకు సర్వేనెంబర్ 92/3 లో 12. 51 ఎకరాలను రాయితీపై గత ప్రభుత్వం కేటాయించింది. అయితే సదరు సంస్థ అనాథ శరణాలయం, వృద్ధాశ్రమాలను నిర్మించకపోగా, ఈ భూములతో రియల్ ఎస్టేట్ వ్యాపారం చేసిందన్న ఆరోపణలు వచ్చాయి. అయితే ఈ భూముల కేటాయింపు గందరగోళంగా మారడంతో పాటు, ఈ వ్యవహారం కోర్టుకు వెళ్లి చాలా కాలం నడిచింది. అయితే గత ప్రభుత్వం ఏ ఆశయంతో ఈ భూమిని కేటాయించిందో దానిని నెరవేర్చకపోవడంతో ప్రస్తుత ప్రభుత్వం దీన్ని సీరియస్ గా తీసుకొని, సదరు కేటాయింపులను రద్దు చేస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. వెంటనే ఈ భూమిని స్వాధీనం చేసుకోవాలని విశాఖ జిల్లా కలెక్టర్కు భూ పరిపాలన ప్రధాన కమిషనర్ ఆదేశాలు జారీ చేయడంతో, రెవెన్యూ అధికారులు మంగళవారం సదరు భూమి లో బోర్డులు ఏర్పాటు చేశారు. దీంతో ఈ భూమి ప్రభుత్వాధీనంలోకి వచ్చింది.

అంగరంగ వైభవంగా అనంత పద్మనాభస్వామి కళ్యాణం

8లో

చెత్త నుండి సంపద దిశగా

విశాఖను అభివృద్ధి పరచండి

స్వచ్ఛ ఆంధ్ర- స్వర్ణ ఆంధ్ర కార్యక్రమాల్లో ప్రజలను భాగస్వామ్యం చేయండి.. -స్వచ్ఛ ఆంధ్ర కార్పొరేషన్ చైర్మన్ కొమ్మారెడ్డి పట్టాభిరామ్

విశాఖపట్నం, మార్చి 11, ప్రభాతవార్త

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు రాష్ట్రాన్ని స్వచ్ఛ ఆంధ్ర- స్వర్ణ ఆంధ్ర ప్రదేశ్ గా అభివృద్ధి చేయుటకు స్వచ్ఛతా ఉద్యమాన్ని చేపట్టారని, అ దిశగా ప్రతి మూడవ శనివారం "స్వచ్ఛ ఆంధ్ర డే" కార్యక్రమాలను నిర్వహించడం జరుగుచున్నవని, మార్చి 15వ తేదీ శనివారం సింగిల్ యూజ్ ప్లాస్టిక్ నియంత్రణ ఇతివృతంగా జరగబోవు స్వచ్ఛ ఆంధ్ర- స్వర్ణ ఆంధ్ర కార్యక్రమాలపై ప్రజలకు అవగాహన కల్పిస్తూ వారిని భాగస్వామ్యం చేయాలని, చెత్త నుండి సంపద దిశగా విశాఖను అభివృద్ధి పరచాలని స్వచ్ఛ ఆంధ్ర కార్పొరేషన్ చైర్మన్ కొమ్మారెడ్డి పట్టాభిరామ్ జీవీఎంసీ అధికారులకు ఆదేశించారు. మంగళవారం ఆయన జీవీఎంసీ కార్పొరేటర్లు ,అధికారులతో కలిసి జీవీఎంసీ ప్రధాన కార్యాలయంలో స్వచ్ఛ విశాఖ కార్యక్రమాలపై సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమీక్షా సమావేశంలో ముందుగా జీవీఎంసీ ప్రధాన వైద్యాధికారి డాక్టర్ ఈ.ఎన్.వి.నరేష్ కుమార్ వివరించిన వేస్ట్ మేనేజ్మెంట్, పారిశుధ్య పనుల నిర్వహణ, పరిసరాల పరిశుభ్రత, వ్యర్థాల విభజన, సేకరణ, తరలింపు పనితీరును, నీటి సరఫరా విభాగం ప్రాజెక్టు పర్యవేక్షక ఇంజనీర్ కె వి యన్ రవి యు జి డి సివరేజ్ నెట్వర్క్ కవరేజ్, వాటర్ ట్రీట్మెంట్ ప్లాంట్ నిర్వహణ తదితర అంశాలపై వివరించిన పవర్ పాయింట్ ప్రజెంటేషన్ను స్వచ్ఛ ఆంధ్ర కార్పొరేషన్ చైర్మన్ తిలకించారు. ఈ కార్యక్రమంలో చైర్మన్ మాట్లాడుతూ స్వచ్ఛ ఆంధ్ర- స్వర్ణాంధ్ర కార్యక్రమాలపై ప్రజలకు అవగాహన కల్పిస్తూ వారిని భాగస్వామ్యం చేయాలని, ఈ కార్యక్రమాలకై ప్రత్యేకంగా ప్రతి డిపార్ట్మెంట్ నుండి జిల్లా స్థాయిలో నోడల్ అధికారులను కూడా ఏర్పాటు చేయడమైనదన్నారు. విశాఖ నగరంలో వేస్ట్ మేనేజ్మెంట్, పారిశుద్ధ్య నిర్వహణ కార్యక్రమాలకు అత్యంత ప్రాధాన్యత నివ్వాలని, భవిష్యత్తు కార్యాచరణ దిశగా సస్టైనబుల్ వేస్ట్ మేనేజ్మెంట్ ప్రామాణికంగా 3%=% సెంటర్ లను పూర్తి స్థాయిలో మిగతా 11లో

బుద్ధిమాంద్యం గల చిన్నారులపై

ప్రత్యేక దృష్టి సారించాలి

అసెంబ్లీలో ఎమ్మెల్యే సుందరపు సూచన

ఎలమంచిలి, మార్చి 11, ప్రభాతవార్త

రాష్ట్రంలో బుద్ధి మాంద్యం గల పిల్లల విషయంలో ప్రత్యేక దృష్టి సారించాలని ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్ సూచించారు. నూతన విద్యా విధానంపై మంగళవారం అసెంబ్లీలో జరిగిన చర్చ సందర్భంగా ఎమ్మెల్యే విజయ్ కుమార్ మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా బుద్ధి మాంద్యం గల పిల్లలు తల్లిదండ్రులకు మోయలేని భారంగా ఉంటున్నారు. అల్పాదాయ వర్గాలు, మధ్య తరగతితో పాటు ఉన్నతవర్గాల్లోనూ బుద్ధి మాంద్యం గల చిన్నారులు ఉన్నారు. ముఖ్యంగా వీరికి విద్యాబుద్ధులు నేర్పించే అంశంలో ప్రభుత్వ విద్యా విధానంలో కొన్ని మార్పులు తీసుకురావాల్సిన ఆవశ్యకత ఉందన్న విషయాన్ని రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ దృష్టికి తీసుకువెళ్లారు. బుద్ధి మాంద్యం గల పిల్లలకు విద్యాబుద్ధులు నేర్పేందుకు ప్రత్యేకంగా తర్ఫీదు పొందిన ఉపాధ్యాయుల నియామకాల మీద దృష్టి సారించాలని కోరారు.కూటమి ప్రభుత్వం త్వరలో ప్రకటించనున్న మెగా డీఎస్సీలో ఈ అంశాన్ని పరిగణలోకి తీసుకుని ప్రత్యేకంగా పోస్టులు కేటాయించాలని మిగతా 11లో

రేషన్ సరుకుల పంపిణీలో అలసత్వం వద్దు

రాష్ట్ర ఆహార కమిషన్ సభ్యులు గంజిమాల దేవి

విశాఖపట్నం, మార్చి 11, ప్రభాతవార్త

రేషన్ సరుకుల పంపిణీ వ్యవస్థలో ఎలాంటి జాప్యం లేకుండా, లబ్ధిదారులకు సకాలంలో సరుకులు అందజేయాలని రాష్ట్ర ఆహార కమిషన్ సభ్యులు గంజిమాల దేవి అధికారులను ఆదేశించారు. మంగళవారం ఉదయం ఆమె నగరంలోని పలు రేషన్ డిపోలు, అంగన్వాడీ కేంద్రాలు, ప్రాథమిక పాఠశాలలు, మధ్యాహ్న భోజనం పథకాల అమలును పరిశీలించి, సంబంధిత అధికారులకు తగిన సూచనలు చేశారు. పంపిణీ ప్రక్రియలో పొరపాట్లు తలెత్తితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. జిల్లా పౌర సరఫరాల అధికారిణి కళ్యాణి, ఇతర అధికారులతో కలిసి ఆసిల్ మెట్ట సర్కిల్ - 2లోని రేషన్ డిపోను పరిశీలించారు. కార్డుదారుల వివరాలు అడిగి తెలుసుకుని, సరుకుల పంపిణీలో పారదర్శకత పాటించాలని సూచించారు. అనంతరం కప్పరాడలోని అక్షయపాత్ర ఫౌండేషన్, యు.పి.హెచ్.సి కేంద్రాలను సందర్శించి, భోజన నాణ్యతపై ఆరా తీశారు. జీవీఎంసీ హైస్కూల్లో మధ్యాహ్న భోజనం నాణ్యతను పరిశీలించి, పిల్లలకు స్వయంగా రాగిజావ అందజేశారు. విద్యార్థులతో ముచ్చటించి, ప్రభుత్వ పథకాల ప్రయోజనాలను వివరించారు. అలాగే, మిగతా 11లో

సిఎన్ జీ ఆటోలతో కాలుష్య నియంత్రణ : ఇన్చార్జి డిటిసి ఆర్.సి.హెచ్. శ్రీనివాస్

మాధవధార, మార్చి 11, ప్రభాతవార్త

ఆసియాలో అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న విశాఖ నగరంలో సిఎన్‌జీ ఆటోలను ఉపయోగించు కోవడం వలన కాలుష్యాన్ని నియంత్రించి పర్యావరణాన్ని కాపాడవచ్చునని జిల్లా ఇన్చార్జి డిటిసి ఆర్.సి. హెచ్.శ్రీనివాస్ తెలిపారు. సిఎన్‌జీ ఆటో యజమానులకు, డ్రైవర్లకు రవాణా కార్యాలయంలో అవగాహన కల్పించారు. ప్రతి ఒక్కరూ రహదారి భద్రత నియమాలను పాటించాలని పేర్కొన్నారు. ఈ ఆటోలను నడిపేటప్పుడు తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ బుచ్చిరాజు, ఐఓసి ప్రతినిధి జగదీష్ తదితరులు పాల్గొన్నారు.

ఖేలో ఇండియా గేమ్స్‌కు సత్య డిగ్రీ కళాశాల విద్యార్థి పవన్ ఎంపిక

మాధవధార, మార్చి 11, ప్రభాతవార్త

ఖేలో ఇండియా గేమ్స్‌కు సత్య డిగ్రీ,పీజీ కళాశాల డిగ్రీ మొదటి సంవత్సరం చదువుతున్న విద్యార్థి పవన్ కుమార్ ఎంపిక అయ్యారు.ఇటీవల జరిగిన కాకినాడలో జరిగిన ఖెలో ఇండియా ట్రయిల్స్ లో ఫెన్సింగ్ క్రీడలో ఎంపిక అయ్యారు.పవన్ ఈ నెల 14 నుంచి 18 వరకు కేరళలో జరిగే అంతర్ రాష్ట్ర పోటీలకు పవన్ కుమార్ వెళనున్నారు.నిరంతర సాధనే లక్ష్యంగా ముందుకు వెళ్తే విజయం తప్పకుండా వరిస్తుందని పవన్‌ను కళాశాల డైరెక్టర్ శశి భూషణరావు ప్రోత్సహించి నగదు బహుమతిని అందజేసారు.ప్రిన్సిపాల్ ఎంవి సాయి దేవమణి మాట్లాడుతూ విద్యార్థులు ఎల్లప్పుడూ దొరికిన అవకాశాన్ని అంది పుచ్చుకుని దానికోసం నిరంతరం కృషి చేస్తే తప్పకుండా సహాయసహకారాలు అందించడానికి సిద్ధంగా ఉంటామన్నారు.కళాశాల ఎన్‌సిసి ఆఫీసర్లు కెప్టెన్ ఎం సత్య వేణి, లెఫ్టినెంట్ ఎం. ఉదయ్ కిరణ్,ఎన్ ఎస్ ఎస్ ఆఫీసర్ బి సూరపు నాయుడు, కళాశాల ఫిజికల్ డైరెక్టర్ ఎస్ హెచ్ హెచ్ ప్రసాద్, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

గందవరంలో మరమ్మత్తులకు చేరిన నాలుగు బోరుబావులు

పద్మనాభం, మార్చి11 ప్రభాతవార్త

మండలంలో గందవరం గ్రామంలో నాలుగు మంచినీటి బోరుబావులు మరమ్మత్తులకు చేరుకోవడం తో ప్రజలు తాగునీటికి ఇబ్బందులు పడుతున్నట్లు గ్రామ టీడీపీ సీనియర్ నాయకుడు జుత్తాడ గణేష చెప్పారు. గ్రామంలో ఎస్.సి.రెల్లికాలనీ, పర్రివారి కళ్లాలు, చెరుకూరి కిరాణా షాపు,వెంకన్నరాజు ఇంటి వద్ద ఉన్న మంచినీటి బోరుబావులు నెలరోజుల నుండి పనిచేయలే దని ఆయన అన్నారు. దీంతో ప్రజలు తాగునీటికి నానా అవస్థలు పడుతున్నారు.గ్రామ సచివాలయ అధికారులకు, మండల అధికారులకు ఎన్ని సార్లు చెప్పినా బోర్లును బాగుచేయలేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా జిల్లా ఉన్నత అధికారులు స్పందించి బోర్లును బాగుచేసి తాగునీటిని ఇప్పించాలని కోరారు.

యాజమాన్యం ఇచ్చిన షోకాజు నోటీస్ తక్షణం ఉపసంహరించుకోవాలి

గాజువాక,మార్చి 11,ప్రభాతవార్త

స్టీల్ యాజమాన్యం ఉక్కు కార్మిక నాయకులకు ఇచ్చిన షోకాజ్ నోటీసు తక్షణం ఉపసంహరిం చుకోవాలని కాంట్రాక్ట్ కార్మికుల తొలగింపు తక్షణం ఆపాలి అని విశాఖ ఉక్కు పరిరక్షణ పోరాట కమిటీ ప్రతినిధులు యాజమాన్యాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం స్టీల్ ప్లాంట్లో వివిధ విభాగాలలో విభాగాధిపతుల కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించి విభాగాధిపతులకు వినతి పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా జరిగిన ధర్నాలో విశాఖ ఉక్కు పరిరక్షణ పోరాట కమిటీ కన్వీనర్ కె ఎస్ ఎన్ రావు, కోకన్వీనర్ రమణమూర్తి, జె అయోధ్యరామ్, పి శ్రీనివాసరాజు, వైటి దాస్, యు రామస్వామి మాట్లాడుతూ యాజమాన్యం సుమారు ఆరు నెలలుగా సకాలంలో జీతాలు చెల్లించకుండా స్టీల్ కార్మికులను అనేక ఇబ్బందులకు గురిచేస్తోందని ఆందోళన వ్యక్తం చేసారు. సుమారు 6000 మంది కార్మికులకు హెచ్ ఆర్ ఏ నిలుపుదల చేయడం, ఉక్కు నగరంలో నివసిస్తున్న కార్మికులకు కరెంటు చార్జీలు యూనిట్‌కి ఎనిమిది రూపాయల చొప్పున పెంచడం,కార్మిక హక్కులపై నిరంకుశ వైఖరిని ప్రదర్శించడం అత్యంత దుర్మార్గమని వారు వివరించారు. ఒకపక్క ప్రభుత్వం పూర్తిస్థాయి ఉత్పత్తి చేయాలని చెబుతూనే 1130 మందికి విఆర్ఎస్ పేరుతో ఇంటికి పంపుతోందని అన్నారు. ఇదే సమయంలో సుమారు 6000 మంది కాంట్రాక్ట్ కార్మికులను విధుల నుంచి తొలగించే విధంగా చర్యలు చేపట్టారని అన్నారు. ఇవి అడిగిన కార్మిక నేతలకు నిరంకుశంగా షోకాజ్ నోటీసులను ఇచ్చి కట్టడి చేయాలని భ్రమించడం అవివేకమని ఎద్దేవా చేశారు. ఇప్పటికే కాంట్రాక్ట్ కార్మికుల భవిష్యత్తులో అంధకారం చేసిన యాజమాన్య వైఖరికి నిరసనగా సమ్మె నోటీసు ఇచ్చారని వారు గుర్తు చేశారు. రీజనల్ లేబర్ కమిషనర్ సమక్షంలో నేడు జరుగుతున్న చర్చలు విఫలమైతే వారు చేసే పోరాటానికి పూర్తి మద్దతు అందిస్తామని అలాగే ఐక్య ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని యాజమాన్యాన్ని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో స్టీల్ అఖిల పక్ష కార్మిక సంఘాల ప్రతినిధులు జె రామకృష్ణ, సుబ్బయ్య, టి వి కె రాజు, నీలకంఠం, పుల్లారావు, మరిడయ్య, వి ప్రసాద్, వి డి వి పూర్ణచంద్రరావు, నాగబాబు, దాసరి రవి, మహాలక్ష్మి నాయుడు, రామ్ కుమార్ తదితరులతో పాటు అధిక సంఖ్యలో కార్మికులు, కాంట్రాక్ట్ కార్మికులు, మహిళలు పాల్గొన్నారు.

అంగరంగ వైభవంగా అనంతపద్మనాభస్వామి కళ్యాణం

పద్మనాభం, మార్చి 11,ప్రభాతవార్త

పద్మనాభం పుణ్యక్షేత్రంలో వేంచేసియున్న అనంత పద్మనాభ స్వామి కళ్యాణంను సోమవారం అర్ధరాత్రి ఈ.ఒ.ఎస్.నానాజీబాబు ఆధ్వర్యంలో ఉత్సవకమిటీ సహకారంతో అర్చకులు, భక్తులు వైఖానస ఆగమ శాస్త్రం ప్రకారం అత్యంత వైభవంగా నిర్వహిం చారు. ముందు గా అనంతునని, భూదేవి, శ్రీదేవిలను సుప్రభాత సేవతో మేల్కొలిపి అర్చకులు విశేష పూజలు చేసారు. సాయంత్రం ధ్వజస్థంబ వద్ద ధ్వజారోహణ నిర్వహించారు. అనంతరం పూర్వం నుండి వస్తున్న ఆచారం ప్రకారం గ్రామంలో రాజువీఇధిలో స్వామివారికి, అమ్మవార్లకి ఎదుర సన్నాహాలు జరిపించారు. అక్కడ ఒకరికి నచ్చడంతో ఇటుపెద్దలు, అటుపెద్దలు కట్నకానుకులు మాట్లాడుకున్నారు. అనంతరం కుంతీమాధవస్వామి ఆలయ ప్రాంగణంలో మామిడితోరణాలు,పూలమాలలు, విద్యుత్ కాంతులతో అలంకరించిన పెళ్లిపందిరిలో పట్టు పీతాంబర్లతో ముస్తాబు చేసిన భూదేవి,శ్రీదేవి సమేతుడైన అనంతునిని వేంచేయించారు.అనంతరం వైదిక బృందం స్వామివారి కళ్యాణంను వేదమంత్రాలు, సన్నాయి మేళాలు నడుమ జరిపించారు.ఈ కార్యక్రమానికి హాజరైన నెల్లిమర్ల శ్రీదుర్గమహా పీఠం ఉత్తర పీఠాధిపతి శ్రవణ చైతన్యాంద చిన్న స్వామి మాట్లాడుతూ ఆధ్యాత్మిక తత్వం వల్ల జరిగే శుభాలను వివరించారు.ఈ కార్యక్రమంలో ఎంపీపీ రాంబాబు, సర్పంచ్ తాలాడ పాప, ఎంపీటీసీ లక్ష్మీనాయుడు, నాయకులు ఎర్రినాయుడు, పద్దు,పైడిరాజు, నాగు, సన్యాసిరావు, సన్నిబాబు, అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.



రోడ్డు విస్తరణలో స్థలాలు కోల్పోయిన వారు టిడిఆర్ పోర్టల్‌లో దరఖాస్తు చేసుకోండి

జీవీఎంసీ చీఫ్ సిటీ ప్లానర్ ఎ.ప్రభాకర రావు

విశాఖపట్నం, మార్చి 11, ప్రభాతవార్త

మహా విశాఖ నగరపాలక సంస్థ పరిధిలో రోడ్డు విస్తరణ చేపట్టు కార్యక్రమము నందు స్థలాన్ని కోల్పోయినవారు టి డి ఆర్ పోర్టల్ లో సిటిజన్ రిజిస్ట్రేషన్ పూర్తి చేసుకొని, యూసర్ వేలిడేషన్ కొరకు ఆధార్ కాపీ, యూసర్ రిజిస్ట్రేషన్ ఫారంతో పాటు మీ యొక్క ధరఖాస్తు సమర్పించవలసినదిగా కోరడమైనదని జీవీఎంసీ ఇన్చార్జి కమిషనర్ ఎమ్ఎన్. హరేంధిర ప్రసాద్ ఆదేశాల మేరకు జీవీఎంసీ చీఫ్ సిటీ ప్లానర్ ఎ.ప్రభాకర రావు పత్రిక ప్రకటన ద్వారా మంగళవారం తెలిపారు. ఆ విధముగా యూజర్ వేలిడేషన్ పూర్తి అయిన పిదప, రోడ్డు విస్తరణలో స్థలము కోల్పోయినవారు వారి పూర్తి యాజమాన్య హక్కు వివరములు టిడిఆర్ పోర్టల్ నందు నమోదు చేసుకోవలసినదిగా కోరడమైనదన్నారు. అలా నమోదు చేసుకొన్న తదుపరి, నిబందనలు ప్రకారము సదరు ధరఖాస్తు పరిశీలించి టిడిఆర్ ఇచ్చు విషయమై తదుపరి చర్యలు తీసుకొనబడునన్నారు. ఈ విషయము నందు ఏ విధమైన సహకారము కావలసినయెడల సంబందిత జోనల్ కార్యాలయాలలో వున్న అసిస్టెంట్ సిటీ ప్లానర్ లను మరియు జి.వి.యం.సి ప్రధాన కార్యాలయము నందు డిప్యూటీ సిటీ ప్లానర్ లను సంప్రదించవలసినదిగా పత్రికా ప్రకటన ద్వారా ప్రజలకు తెలియజేశారు.

కేజీహెచ్ భద్రతపై విశాఖ పోలీసుల ప్రత్యేక చర్యలు

విశాఖపట్నం, మార్చి 11, ప్రభాతవార్త

విశాఖపట్నం సిటీ పోలీస్ కమిషనర్ ఆదేశాల మేరకు, నగరంలోని ప్రముఖ పేదల ఆసుపత్రి కింగ్ జార్జ్ హాస్పిటల్ (కేజీహెచ్) భద్రతను పెంచే చర్యలు చేపట్టారు. ఈ క్రమంలో వన్ టౌన్ పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ జిడి బాబు నేతృత్వంలో ప్రత్యేక గస్తీ విధులు అమలు చేయబడుతున్నాయి. గత రాత్రి ఇన్స్పెక్టర్ జిడి బాబు పోలీస్ సిబ్బందితో కలిసి కేజీహెచ్ పరిసరాల్లో అనుమానాస్పద వ్యక్తులను గుర్తించి, వారిపై విచారణ జరిపారు. ప్రజా శాంతి భద్రతకు విఘాతం కలిగించే ఎవరైనా కఠిన చర్యలు ఎదుర్కొంటారని స్పష్టం చేశారు. 24/7 పెట్రోలింగ్, గస్తీ విధులను మరింత కట్టుదిట్టం చేస్తామని తెలిపారు. ఇన్స్పెక్టర్ ప్రకటన ప్రకారం, కేజీహెచ్ లోని వైద్యులు, రోగులు, వారి బంధువుల భద్రతకు ప్రత్యేకంగా పోలీస్ పహారా ఏర్పాటు చేయబడింది. ఆసుపత్రిలోని ప్రధాన ప్రాంగణం, అత్యవసర విభాగం, బయటి ప్రదేశాల్లో నిరంతరం పోలీసు పహారా కొనసాగుతుందని తెలియజేశారు. పోలీసు కమిషనర్ ఆదేశాల మేరకు భద్రతా చర్యలను మరింత పటిష్ఠంగా అమలు చేయాలని నిర్ణయం తీసుకున్నట్లు ఇన్స్పెక్టర్ జిడి బాబు తెలియజేశారు. ప్రజలు అనవసరంగా ఆసుపత్రి పరిసరాల్లో తిరగవద్దని, అవసరమైన భద్రతా సహాయానికి ఎప్పుడైనా పోలీసులను ఆశ్రయించాలని ఆయన సూచించారు. ఏ సహాయం కావాలన్నా 24/7 ఇన్స్పెక్టర్ జి.డిబాబుకి 9440796019 ఫోన్ చేసి తగిన సహాయ సహకారాలు పొందవలేనని తెలియజేయడం జరిగింది

దారపాలెంలో కొండ పోరంబోకు భూములు ఆక్రమిస్తే చర్యలు తప్పవు

చినగదిలి తహశీల్దార్ పాల్ కిరణ్

ఆరిలోవ, మార్చి 11, ప్రభాతవార్త

ధారపాలెంలో సర్వేనెంబర్ 15/12లో కొండ పోరంబోకు భూములు రక్షణకు రెవెన్యూ అధికారులు చర్యలు చేపట్టారు. ఇటీవలే ఈ భూముల్లో సుమారు 700 గజాల స్థలాన్ని కొంతమంది వ్యక్తులు ఆక్రమించుకొని, జేసీబీ లతో చదును చేసి నిర్మాణాలు చేపడుతుండడంతో స్థానికులు ఫిర్యాదు మేరకు రెవెన్యూ అధికారులు వెంటనే స్పందించి నిర్మాణ పనులను అడ్డుకున్నారు. ఈ మేరకు తహసీల్దార్ విలేకరులతో మాట్లాడుతూ.. ఇది పూర్తిగా కొండ పోరంబోకు ప్రభుత్వ స్థలమని, ఈ ప్రాంతంలో సుమారు మూడు ఎకరాలు ప్రభుత్వ స్థలం ఉందని, ఆ స్థలాన్ని పరిరక్షించే బాధ్యత మాపై ఉందన్నారు. ఇందులో కొంతమంది ఆక్రమదారులు సుమారు 700 గజాల స్థలాన్ని ఆక్రమించి రాత్రికి రాత్రే బోర్లు వేసి ఆక్రమించే ప్రయత్నం చేశారని సిబ్బంది నిర్ధారించినట్టు తెలిపారు. ఎంత భూమి ఆక్రమునకు గురైంది అన్న విషయంపై కలెక్టర్ కు నివేదించినట్లు తెలిపారు. కలెక్టర్ ఆదేశాలు మేరకు తదుపరి చర్యలు తీసుకుంటామని అన్నారు.

భక్తులకు ప్రసాదం వితరణ

ఆరిలోవ, మార్చి 11, ప్రభాతవార్త

స్థానిక పదో వార్డ్ ఓల్డ్ డైరీ ఫారం గ్రామంలో వెలిసిన శ్రీ శ్రీ పైడి మాంబ అమ్మవారి జాతర మహోత్సవం సందర్భంగా మంగళవారం శ్రీముఖలింగ కళింగ సేవా సంఘ సభ్యులు భక్తులకు ప్రసాదం వితరణ చేసే కార్యక్రమం చేపట్టారు. అమ్మవారిని దర్శించుకుని వచ్చి న భక్తులకు ప్రసాదం అందజేశారు. రాష్ట్ర కళింగ సంఘం అధ్యక్షులు సిపాన వెంకటరమణ, సంఘం అధ్యక్షులు నంబాల అప్పారావు, హనుమంతు నారాయణరావు, హనుమంతు కుమార్, గురువెల్లి బాలకృష్ణ, పైడి రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా పాట్నూరు గ్రామదేవత పరదేశమ్మ తల్లి అణుపోత్సవం

పద్మనాభం, మార్చి11, ప్రభాతవార్త

మండలంలో పాట్నూరు గ్రామంలో పచ్చని పంట పొలాలలో కొలువు దీరిన గ్రామ దేవత పరదేశమ్మ తల్లి అనుపోత్సవంను గ్రామ ప్రజలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయంలో ఉదయం నుండి రాత్రి వరకు భక్తులు అమ్మవారి దర్శనానికి బారులు తీరారు.అలాగే అమ్మవారికి పసుపు కుంకుమలతో పూజలు చేసి మొక్కులు తీర్చుకున్నారు. సాయంత్రం గ్రామంలో పూర్వ ఆచారం ప్రకారం రథోత్సవంను ప్రజలు భక్తి శ్రద్ధలతో జరిపారు.సుమారు నూటా ఒకటి అరటిపండ్లు గెలలు కట్టిన రథం అందరినీ ఆకర్షించిం ది.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కోలాటం, తప్పెటగుళ్లు, పులివేశాలు తదితర కార్యక్రమాలను ప్రజలు తిలకించారు.

నారీ శక్తిని పెంచడం వల్ల ఉత్పత్తి రంగంలో మరింత పురోభివృద్ధి సాధ్యం

గాజువాక,మార్చి 11,ప్రభాతవార్త

నారీ శక్తిని పెంచడం వల్ల ఉత్పత్తి రంగంలో మరింత పురోభిరుద్ధి సాధ్యం అవుతోందని భారతీయ మజ్దూరీర్ సంఘ్ (బీఎంయస్) అనుబంద భారతీయ ప్రతిరక్షా మద్దూర్ సంఘ్ (బీపీఎంయస్) ఫెడరేషన్ ఉప ప్రధాన కార్యదర్శి పుట్టా విద్యా సాగర్ అన్నారు. ఇండియన్ నేవీ సివిలియన్ మజ్దా రీర్ సంఘ్ (ఐయన్‌సీఎం యస్) యూనియన్ ఆధ్వర్యంలో మంగళవారం నేవల్ డాకుయార్డ్ లో జరిగిన మహిళా దినోత్సవ వేడుకలకు ముఖ్య అతిథి గా హాజరై ప్రసంగిస్తూ స్త్రీ లు సహన శీలులు, కార్య శీలులు మాత్రమే కాదు శక్తి స్వరూపాలని అన్నారు. నారీ శక్తి ని అన్ని రంగాల్లో ప్రోత్యహించడం ద్వారా దేశంలో మహిళా సాధికారతకు ప్రభుత్వాలు పెద్ద పీట వేయాలని కోరారు. దైనందిన జీవితంలో స్త్రీ ల సహకార లేమిని ఊహించలేమని పారిశ్రామిక ఆర్థిక రాజకీయ పరిపాలనా రంగాలలో పురుషులతో సమానంగా అవకాశలు కల్పించడం ద్వారా పారిశ్రామిక పురోభిరుద్ధి కి ప్రభుత్వాలు పాటుపడాలన్నారు. మహిళల హక్కులు పరిరక్షించినప్పుడే దేశం సుభిక్షంగా ఉంటుందన్నారు. యూనియన్ ప్రధాన కార్యదర్శి యస్. రాజేష్ మాట్లాడుతూ తూర్పు నావికాదళ పరిధిలో పని చేస్తున్న మహిళా ఉద్యోగుల సమస్యల పరిష్క రించేదుకు తమ యూనియన్ కట్టుబడి ఉందన్నారు. ఇంటర్నేషనల్ క్వాలిటీ సర్కిల్స్ పోటీల్లో వర్క్ కమిటీ, షాప్ కమిటీ లో ప్రతిభ కనబరచిన ముగ్గురు మహిళా ఉద్యోగినులు తో పాటు నేవల్ డాక్ యార్డ్ ఉమెన్స్ ఫారం కు చెందిన పలువురు ఉద్యోగినులను ఐయన్ సి యమ్ యస్ యూనియన్ నాయకులు ఘనంగా సత్కరించారు. కార్యక్రమం లో ఐ యన్ సి యం యస్ గుర్తింపు యూనియన్ గౌరవ అధ్యక్షుడు పైలా దేముడు నాయుడు కోశాధికారి పి. సురేష్ వర్క్ కమిటీ సభ్యులు రెడ్డిపల్లి యోగిత, జగదీష్, జె సి యమ్ సభ్యులు బి. శివ కాసు బాబు సీ హెచ్. లక్ష్మన్, జిల్లా బి ఏం ఎస్ ఉపాధ్యక్షుడు చింతాడ రమణ తదితర యూనియన్ నాయకులు ఉమెన్స్ ఫోరమ్ సభ్యులు అధిక సంఖ్యలో మహిళా ఉద్యోగులు హాజరయ్యారు.

చీకటి తెరల్ని చీల్చే దీపం విద్య ..

విద్యతో విజ్ఞానం-సాధనతో నైపుణ్యం

పరీక్ష పరికరాల ఉచిత పంపిణీలో విమ్స్ డైరెక్టర్ కె.రాంబాబు

విశాఖపట్నం, మార్చి 11,ప్రభాతవార్త

విద్య చీకటి తెరలని చీల్చే దీపమని విమ్స్ డైరెక్టర్ డాక్టర్ కే.రాంబాబు పేర్కొన్నారు. విప్పర్తి రామం– కామేశ్వరి ఆత్మీయ సేవా ఫౌండేషన్ విశ్వ చిత్రకళ సంయుక్త ఆధ్వర్యంలో మంగళవారం సాయంత్రం విజెఎఫ్ ప్రెస్ క్లబ్ లో ఏర్పాటుచేసిన జర్నలిస్టుల పిల్లల పరీక్షా పరికరాల ఉచిత పంపిణీ కార్యక్రమం లో డాక్టర్ రాంబాబు మాట్లాడుతూ విద్య ఊహించని విజ్ఞానాన్ని, సాధన సత్ ఫలితాలిచ్చే నైపుణ్యాన్నీ అందిస్తుం దాన్నారు. ఆందోళన చెందకుండా ఆలోచనతో రాసే పరీక్షలు చక్కని ఫలితాలను ఇస్తాయన్నారు. కళావేదిక గౌరవ అధ్యక్షులు కమల్ బైడ్ మాట్లాడుతూ సృజనత్మక ధోరణి, ధైర్యం చదువు తోనే సాధ్యం అన్నారు. ఇంచార్జి డి టి సి ఆర్. సి హెచ్ శ్రీనివాస్ రావు, ఆర్ టి ఒ ఎం.బుచ్చి రాజు, సింహాచలం దేవస్థానం ధర్మ కర్త ల మండలి మాజీ సభ్యులు, జాతీయ జర్నలిస్ట్స్ సంఘం కార్యదర్శి గంట్ల శ్రీనుబాబు, వాకర్స్ ఇంటర్నేషనల్ పూర్వ అధ్యక్షులు కమల్ బెయిడ్ లు మాట్లాడుతూ నిత్యం సమాజాన్ని జాగృతి పరిచే వార్తలు అందించే జర్నలిస్ట్ పిల్లలు పట్టుదలతో ఉన్నత చదువులు చదువుతూ దేశ, విధేశాల్లో పేరు ప్రఖ్యతలు సంపాదిస్తున్నార న్నారు. ఇటువంటి వారికీ ప్రోత్సాహకాలను, సత్కార్యాలను తాము చేశామన్నారు. విప్పర్తి రామం కామేశ్వరి ఆత్మీయ సేవ ఫౌండేషన్ వ్యవస్థాపకుడు వి. శ్రీనివాస జగన్మోహన్ మాట్లాడుతూ ప్రతి ఏటా పరీక్షల సమయంలో జర్నలిస్ట్ పిల్లలకు ఉచితంగా కిట్స్, అవసరమైన ప్రత్యేక శిక్షణ అందిస్తామన్నారు. ఇంటర్నేషనల్ కొరియోగ్రాఫర్, సీనియర్ జర్నలిస్ట్ ఆర్. నాగరాజ్ పట్నాయక్ స్వాగతవన్యాసం చేసిన కార్యక్రమంలో ఇటీవల అరుదైన లివర్ శాస్త్ర చికిత్స విజయవంతంగా చేసిన డాక్టర్ కే. రాంబాబు ను సత్కరించారు. అనంతరం 75 మంది బాలలకు పరీక్ష పరికరాలు అందించారు.కొణతాల శ్రీనివాస్, ఈశ్వర్, ప్రకాష్,సతీష్,పెద్ద ఎత్తున జర్నలిస్ట్ లు, వారి కుటుంబం సభ్యులు పాల్గొన్నారు.

SBI స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

స్మాల్ & మీడియం ఎంటర్‌ప్రైజెస్ సెంటర్ (కోడ్ – 05016), కలెక్టరేట్ కాంపౌండ్, విశాఖపట్నం – 530002.

అమ్మకము కొరకు ముందస్తు ప్రకటన

SARFAESI చట్టం 2002 యొక్క సెక్యూరిటీ ఇంటరెస్ట్ ఎన్‌ఫోర్స్‌మెంట్ రూల్స్ 2002 లోని రూల్ 8 (6) & 6(2) ప్రకారం జారీ చేయడమైనది.

టు,

ఋణగ్రహీత చిరునామా: యూనిట్: మెస్సర్స్ జి & ఆర్ ఎంటర్ ప్రైజెస్, ప్రాతినిధ్యం వహిస్తున్న ప్రొప్రయిటర్: శ్రీ పైడా బాల విష్ణుమూర్తి, తండ్రి: శ్రీ పైడా వీర ప్రసాద్, డి.నెం. 1-334, క్రింది అంతస్తు, ఫ్లాట్ నెం.3, జెర్రిపోతులపాలెం, పెందుర్తి, చిసగట్ల గ్రామం, పెందుర్తి మండలం, విశాఖపట్నం – 531035. నివాసం: శ్రీ పైడా బాల విష్ణుమూర్తి, తండ్రి : శ్రీ పైడా వీర ప్రసాద్, డి.నెం. 2-12-17, మింది, పెదగంట్యాడ, వార్డు 65, గాజువాక మండలం, విశాఖపట్నం – 530012.

సర్ / మేడమ్

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఆసెట్స్ & ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్ 2002 లోని సెక్షన్ 13(12) దీనితో చదువుకోలసిన సదరు రూల్స్‌లోని రూల్ 3 ప్రకారం ఋణగ్రహీతలకు **స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా** యొక్క అధీకృత అధికారి **తేది. 11-10-2024**న జారీచేసిన డిమాండ్ నోటీసులో తెలిపిన విధంగా **తేది.11-10-2024** నాటికి చెల్లించవలసిన బకాయి మొత్తం **రూ.48,53,720/-** (అక్షరాల నలభై ఎనిమిది లక్షల యాభై మూడు వేల ఏడు వందల ఇరవై రూపాయలు మాత్రమే) + **తేది.12.10.2024** నుండి కాంట్రాక్చువల్ రేటు ప్రకారం తదుపరి వడ్డీ, వ్యయాలు, ఛార్జీలు మరియు ఇతర ఖర్చులు వసూలు నిమిత్తం పైన తెలిపినట్లు 60 రోజులలోగా చెల్లించవలసినదిగా తెలియజేయడమైనది.

మీరు మొత్తం ఋణాలను తిరిగి చెల్లించడంలో విఫలమైనందున సదరు ఆస్తులను సెక్షన్ 13(4) దీనితో సదరు రూల్స్‌లోని రూలు 8(1) ప్రకారం అధీకృత అధికారి సదరు తనఖా ఆస్తిని **తేది.03.01.2025**న స్వాధీనం చేసుకున్నారు. సదరు స్వాధీనత నోటీసును **తేది. 07-01-2025**న (**వార్త విశాఖపట్నం ఎడిషన్ (తెలుగు)** మరియు **ది న్యూ ఇండియన్ ఎక్స్‌ప్రెస్ విశాఖపట్నం ఎడిషన్ (ఇంగ్లీష్)**) దినపత్రికలలో రూలు 8(2) ప్రకారము ప్రచురించడమైనది.

తనఖా ఉంచిన దిగువ తెలిపిన ఆస్తులపై గల **తేది.11-10-2024**న డిమాండ్ నోటీసులో పేర్కొన్న బకాయి మొత్తమును ఈ నోటీసు తేది నుండి 30 రోజులలోగా చెల్లించవలెను. లేని యెడల సదరు ఆస్తులు విక్రయించుటకు బహిరంగ వేలం కొరకు టెండర్లు / కొటేషన్లు సాధారణ ప్రజానీకం వద్ద నుండి ఆహ్వానించబడును.

చరాస్తి వివరములు

షెడ్యూలు–ఎ: హైపోథికేషన్‌లో ఉన్న చరాస్తులు.

1. Goods carrier - Make : Ashok Leyland, Model Dost string LX FSD-2023 (Batch: MB1AA22E1RRPS9826/RPH062385P), Engine No : RPH052385P, Chassis No : MB1AA22E1RRPS9826; 2. Automatic Pet blow moulding Machine DSPA-1000, 3. 4000LPH RO Plant, 4. Cooling Chiller 5 Ton, 5. 20Ltr Cans (350), 6. 2HP Submersible Pump, 7. SS Storage Tank 2000 Lts SS (360), 8. Raw Water tank 10,000 Ltr.

తేది: 15-02-2025
ప్రదేశం: విశాఖపట్నం

సం/- అధీకృత అధికారి,
స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

అక్రమ ఇసుక రీచ్‌లు ఆర్డీవో ఆకస్మిక తనిఖీ- 4 ట్రాక్టర్లు సీజ్

మాకవరపాలెం మార్చి11 ప్రభాతవార్త

మాకవరపాలెం మండలంలో నర్సీపట్నం ఆర్డిఓ వివి రమణ అక్రమ ఇసుక రీచ్ లను తనిఖీ చేసి 4ట్రాక్టర్లను సీజ్ చేశారు. ఈ మేరకు మంగళవారం మాకవరపాలెం మండలం జంగాలపల్లి సమీప సర్పానది ఆనుకొని ప్రభుత్వ భూములలో ఇసుక అక్రమ రవాణా జరుగుతున్న రీచ్‌లను ఆర్ డి వో తనిఖీ చేశారు. మాకవరపాలెం ఇన్చార్జి తాసిల్దార్ నూకారపు రామారావుతో కలిసి ఆర్డీవో ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. ప్రభుత్వ నిబంధనలు విరుద్ధంగా జంగాలపల్లి సమీపంలో సర్పనది అనుకొని ఉన్న ప్రభుత్వ భూముల్లో ఇసుక రీచ్ లు ఏర్పాటు చేసి కొంతమంది అక్రమ ఇసుక తరలిస్తున్నారు. అక్రమ ఇసుక రీచుల పై వచ్చిన ఫిర్యాదు మేరకు నర్సీపట్నం ఆర్డిఓ తీవ్రస్థాయిలో స్పందించారు. దీనిలో భాగంగా మంగళవారం తాసిల్దార్ రామారావు తో కలిసి అక్రమ ఇసుక తరలిస్తున్న ప్రదేశాలను సందర్శించారు. ఈ సందర్భంగా నర్సీపట్నం ఆర్డీవో వివి రమణ మాట్లాడుతూ ప్రభుత్వ నిబంధన మేరకు అనుమతులు లేని ప్రదేశాలలో అక్రమ ఇసుక తరలించినట్లయితే చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. తాసిల్దార్ రామారావు మాట్లాడుతూ మాకవరపాలెం మండలంలో జంగాలపల్లి సమీప సర్పానది ఒడ్డున అక్రమ ఇసుక తరలిస్తున్న 2ఇసుక ట్రాక్టర్లను సీజ్ చేసినట్లు తెలిపారు. అదేవిధంగా పెద్దిపాలెం రెవిన్యూ పరిధిలోని జంగంగెడ్డ సమీపంలో అక్రమ ఇసుక తరలిస్తున్న మరో 2ట్రాక్టర్లు పట్టుకుని సీజ్ చేసినట్లు తహసిల్దార్ రామారావు తెలిపారు. కార్యక్రమంలో నర్సీపట్నం ఆర్డీవోతో పాటు తహసిల్దార్ రామారావు రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

పది విద్యార్థులకు వర్తక సంఘం స్టేషనరీ పంపిణీ

గొలుగొండ మార్చి 11, ప్రభాతవార్త

ఏ ఎల్ పురం జిల్లా పరిషత్ పాఠశాలలో చదువుతున్న పదవ తరగతి విద్యార్థిని విద్యార్థులకు పరీక్ష మెటీరియల్‌ను మంగళవారం పంపిణీ చేశారు. స్థానిక శ్రీ అల్లూరి వర్తక సంఘం ఆధ్వర్యంలో 10వ తరగతి పబ్లిక్ పరీక్షలు రాస్తున్న విద్యార్థులకు ఆల్ ది బెస్ట్ చెబుతూ స్టేషనరీ అందజేశారు అనంతరం సంఘం సభ్యులు మాట్లాడుతూ భవిష్యత్తుకు బాటలు వేసే పరీక్షా కాలాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. పరీక్షలు వ్రాసే విద్యార్థులంతా పట్టుదలతో చదివి మంచి మార్పులు తెచ్చుకోవాలన్నారు. ఏ ఎల్ పురం హై స్కూల్ పేరును మారుమోగించాలని ఈ సందర్భంగా అన్నారు. గ్రామానికి స్కూల్ కి మంచి పేరు తీసుకురావాలని, వర్తక సంఘం సభ్యులు అన్నారు. ఈ కార్యక్రమంలో రామచంద్రరావు, నానిబాబు, జోగుబాబు, జోగునాదం, రామకృష్ణ, చక్రి ,శివ ,లక్ష్మి హై స్కూల్ ప్రధాన నాగభూషణం, స్కూల్ సిబ్బంది పాల్గొన్నారు.

ఘనంగా శ్రీ గజ్జలమ్మ అమ్మవారి పండగ మహోత్సవం

కసింకోట, మార్చి 11, ప్రభాతవార్త

మండలంలోని గోకువానిపాలెం గ్రామంలో మంగళ వారం శ్రీ గజ్జలమ్మ అమ్మవారి పండగ మహోత్సవ ఘనంగా జరిగింది. అమ్మవారి ఆలయంలో ప్రత్యేక అలంకరణ పూజలు నిర్వహించారు. తెలుగుదేశం రాష్ట్ర నాయకులు దాడి రత్నాకర్, రాష్ట్ర గవర కార్పొరేషన్ చైర్మన్ మల్ల సురేంద్ర, నిమ్మ దల సన్యాసినాయుడు, నేను శెట్టి రమణారావు, దొడ్డి నాగేశ్వరరావు,గొంతిన లోవ అప్పారావు,అల్లు రామకృష్ణ, గోకోడ మారాజు, జర్రిపోతుల నూకినాయుడు, వేగి దొరబాబు, తదితరులు అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు జరిపారు అనంతరం తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

ఈనెల 23 వరకు ఉపాధి హామీ పనులపై పంచాయతీలలో గ్రామ సభలు

కసింకోట, మార్చి 11, ప్రభాతవార్త

ఈనెల 11 నుండి 23 వరకు మండలంలో గల పంచాయతీలలో మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకంలో చేపట్టిన పనులపై గ్రామ సభలు నిర్వహిస్తున్నట్లు ఎంపీడీవో వివి రవికుమార్ మంగళవారం తెలిపారు. ఈ గ్రామ సభలు పూర్తి అయిన తర్వాత 24న సామాజిక తనిఖీ పై పబ్లిక్ హియరింగ్ కసింకోట మండల పరిషత్ కార్యాలయం నందు నిర్వహిస్తున్నట్టు ఆయన తెలిపారు.

ఎక్సైజ్ అధికారుల దాడుల్లో ముగ్గురు వ్యక్తులు అరెస్ట్

పాయకరావుపేట రూరల్, మార్చి 11, ప్రభాతవార్త

పాయకరావుపేట ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ అధికారులు మంగళవారం చేపట్టిన దాడుల్లో నాటుసారా తరలిస్తోన్న ముగ్గురు వ్యక్తులు పట్టుబడ్డారు. మండలంలోని రాజవరం గ్రామానికి చెందిన వ్యక్తి కేశవరం గ్రామ శివారులో 18 లీటర్లు నాటుసారా తోనూ, శ్రీరాంపురం గ్రామానికి చెందిన వ్యక్తి గ్రామ శివారులో 6 లీటర్లు నాటుసారాతోనూ పట్టుబడ్డారు. అదేవిధంగా అనకాపల్లి ఇఎస్‌టిఎఫ్ (ఎక్సైజ్ సూపరింటెండెంట్ టాస్క్ ఫోర్స్) అధికారులు పాయకరావుపేటకు చెందిన ఒక వ్యక్తిని 5 లీటర్లు నాటుసారోతో అరెస్ట్ చేసి పాయకరావుపేట ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ స్టేషన్‌కు అప్పగించారు. ఈ ముగ్గురు వ్యక్తులను యలమంచిలి ఎజెఎఫ్‌సి ఎమ్ కోర్టు ఎదుట హాజరుపరచగా కోర్టు ఆదేశాలు మేరకు రిమాండ్ నిమిత్తం సబ్ జైలుకు తరలించారు. ఈ దాడుల్లో పాయ కరావుపేట ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ ఇన్స్పెక్టర్ జి శ్రీనివాసు, హెడ్ కానిస్టేబుళ్ళు రమణ, వెంకట్రావు, కానిస్టేబుళ్లు నాగ శంకరరావు, ఇఎస్‌టిఎఫ్ సిబ్బంది, ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ సబ్ ఇన్స్పెక్టర్ ఎస్ చంద్రశేఖర్, సిబ్బంది పాల్గొన్నారు.

ఇచ్చిన హామీలు నెరవేర్చడమే కూటమి లక్ష్యం

నక్కపల్లి, మార్చి 11, ప్రభాతవార్త

ఇచ్చిన హామీలను సకాలంలో పూర్తి చేయడమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం పని చేస్తుందని నక్కపల్లి మండల టిడిపి అధ్యక్షుడు కొప్పిశెట్టి వెంకటేష్ అన్నారు. అనకాపల్లి జిల్లా నక్కపల్లి మండల తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ సూపర్ సిక్స్ పథకాలు ఒక్కొక్కటిగా అమలు చేయడమే కాకుండా నిరుద్యోగ యువతకు బీసీ కార్పొరేషన్ ద్వారా 146 స్కీములు ద్వారా 20 నుండి 60 సంవత్సరాల లోపు ఉన్నవారికి రుణాలు మంజూరు చేస్తుందని ఆయన తెలిపారు.ఈ నెల పదో తేదీ నుండి 22వ తేది వరకు ఆన్లైన్ ద్వారా లేదా గ్రామ సచివాలయాల ద్వారా ఈ రుణాల మంజూరుకు దరఖాస్తు చేసుకోవాలని ఆయన తెలిపారు.ఈ స్వయం ఉపాధి పథకాలకు బీసీ, ఈబిసి, కమ్మ,రెడ్డి, ఆర్య వైశ్య, క్షత్రియ,బ్రాహ్మణ, కాపు (ఓసీ-కాపు,బలిజ, తెలగ, ఒంటరి) మేదరి, కుమ్మరి శాలివాహన మొదలగు కులాల వారు బీసీ కార్పొరేషన్ ద్వారా వివిధ పథకాల సబ్సిడీ మంజూరు చేయుటకు దరఖాస్తుదారులు ఏపీ -ఓబిఎంఎంఎస్ ద్వారా ఆన్లైన్ ద్వారా నమోదు చేసుకోవచ్చన్నారు.ఈ కార్యక్రమంలో న్యాయంపూడి సర్పంచ్ రెడ్డి వరహాలు, పట్టణ అధ్యక్షులు అడ్డూరి లోవరాజు, నాయకులు ఆకేటి సత్తిబాబు,కొప్పిశెట్టి వీరబాబు,అల్లాడ సన్యాసిరావు,సకూరి అప్పారావు, లోవరాజు తదితరులు పాల్గొన్నారు.

ఉపమాక వెంకన్న స్వామిని దర్శించుకున్న బోడపాటి

నక్కపల్లి, మార్చి 11, ప్రభాతవార్త

మండలంలోని హోమాక వెంకటేశ్వర స్వామి కళ్యాణో త్సవంలో భాగంగా రాష్ట్ర సివిల్ సప్లై కార్పొరేషన్ డైరెక్టర్ బోడపాటి శివదత్తు దర్శించు కున్నారు. ఆ సందర్భంలో స్వామివారి పల్లకిని మోసారు. ఆయనతో పాటు పాము గణేశ్వరరావు, కురందాసు అప్పలరాజు ఉన్నారు.

మంత్రి నాదెండ్ల మనోహర్ని కలిసిన శ్రీనివాస్

నక్కపల్లి, మార్చి 11, ప్రభాతవార్త

రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మాత్యులు టిడిపి నాయకులు శ్రీనివాస్, జనసేన పార్టీ నాయకులు పాము గణేశ్వరరావు రాష్ట్ర హోం మంత్రి వంగలపూడి అనిత ఆధ్వర్యంలో మర్యాద కొరకు కలిశారు.

యువత పోరుకు, సిద్ధం కావాలి

వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ మండల పార్టీ అధ్యక్షుడు పరుశురాం

డుంబ్రిగుడ రూరల్, మార్చి 11,ప్రభాతవార్త

వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఈనెల 12న రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహించే యువత పోరు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరుతూ అరకు ఎమ్మెల్యే మత్యలింగం ఆదేశాల మేరకు మండల పార్టీ అధ్యక్షుడు పరశురాం వైసీపీ నాయకుల ఆధ్వర్యంలో అరకు సంత బయలు గ్రామంలో యువత పోరుకు సిద్ధం కావాలనే పోస్టర్లను నాయకులు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మండల పార్టీ అధ్యక్షుడు మాట్లాడుతూ యువత, విద్యార్థుల జీవుల జీవితాలతో కూటమి ప్రభుత్వం చెలగాట మాడుతుందని ఆయన విమర్శించారు. నిరుద్యోగులను కూటమి ప్రభుత్వం నమ్మించి నట్టేట ముంచారని నిరుద్యోగ భృతి ఇస్తామని మోసం చేసిన ఘనత కూటమి పర్వతానికి దక్కుతుందన్నారు. తక్షణమే ఇచ్చిన మాటను నిలబెట్టుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వైసీపీ సీనియర్ నాయకులు బాక. సింహాచలం, చటారి. కృష్ణారావు, అశోక్ కుమార్, నాగేశ్వరరావు, సోషల్ మీడియా జిల్లా కన్వీనర్ నర్సింగరావు, గురు నాయుడు, తదితరులు పాల్గొన్నారు.

గంజాయి సాగు వద్దు - సంప్రదాయ పంటలే ముద్దు..

మండల వ్యవసాయ శాఖ అధికారి..ఎం. శ్రీనివాస బాబు

ముంచంగి పుట్టు, మార్చి 11, ప్రభాతవార్త

పరివర్తన కార్యక్రమంలో భాగంగా మంగళ వారం అల్లూరి సీతారామరాజు జిల్లా ముంచంగిపుట్టు మండలంలోని వనుగుమ్మ పంచాయతీ పరిధిలోని డాబుగూడ, సంగడ మరియు పనస గ్రామాలలో ప్రభుత్వ నిర్దేశాల ప్రకారం జిల్లా కలెక్టరు ఆదేశానుసారం రైతులు, మహిళా సంఘాలు మరియు గ్రామ పెద్దల సమక్షంలో మండల వ్యసాయాధికారి ఎం.శ్రీనివాసబాబు ఆధ్వర్యంలో గంజాయి సాగు వద్దు - సాంప్రదాయ పంటలే ముద్దు అనే నినాదంతో ప్రత్యేక అవగాహన కార్యక్రమా న్ని నిర్వహించారు. ఆయా గ్రామాల ప్రజలను ఉద్దేశించి మండల వ్యవసాయ శాఖ అధికారి శ్రీనివాస బాబు మాట్లాడుతూ గంజాయి సాగుచేయడం చట్ట రీత్యా నేరం అని తెలియచేస్తూ, గంజాయి సాగు చేయటం వల్ల జరిగే నష్టం గూర్చి ప్రజలకు వివరించారు.ఆదాయాన్ని, ఆరోగ్యాన్ని ఇచ్చేసాంప్రదాయ పంటలు, వాణిజ్య పంటలు, కూరగాయ పంటలు సాగు మేలైనవని రైతులకు సూచించారు. గ్రామస్తులందరిచేత గంజాయి సాగుచేయమని ప్రతిజ్ఞ చేయించారు. మండల వ్యవసాయ శాఖ అధికారి ఎం. శ్రీనివాస బాబుతో పాటు గ్రామ ఉద్యాన సహాయకులు ఎ.సునీల్ కుమార్, సర్పంచ్ కె.నీలకంఠం, వార్డు మెంబర్ కె.బుద్ధు, కె.లలిత ఆయా గ్రామాల ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

గిరిజన రైతులు శాస్త్రీయ అవగాహనను పెంపొందించుకోవాలి.. డైరెక్టర్ యం. శేషుమాదవ్

రాజవొమ్మంగి, మార్చి 11, ప్రభాత వార్త

గిరిజన రైతులు వ్యవసాయ సాగులో శాస్త్రీయ, నూతన సాంకేతిక విధానాలను అవగాహనతో నేర్చుకొని మరింత ఆర్థిక ప్రగతి సాధించాలని ఐ సి. ఆర్. ఐ జాతీయ వాణిజ్య వ్యవసాయ పరిశోధనా సంస్థ డైరెక్టర్ డా. మాగంటి శేషుమాధవ్ సూచించారు. గిరిజన ఉప ప్రణాళిక 2024- 25 సం. లో భాగంగా జడ్డంగి గ్రామ సచివాలయం వద్ద సర్పంచ్ కొంగర మురళీకృష్ణ అధ్యక్షతనసభ జరిగింది. ఈసందర్భంగా సర్పంచ్ మురళీకృష్ణ మాట్లాడుతూ మాప్రాంతంలో జీడిమామిడి ప్యాక్ట రీ పెట్టేలా సహకారం అందించాలని కోరారు. జడ్పీటీసీ జ్యోతి మాట్లాడుతూ వాణిజ్య సాగుకు సలహాలు, ప్యాక్టరీ పెడితే చాలా మందికి ఉపాధి దొరుకుతుందని అన్నారు. మాజీ సొసైటీ అధ్యక్షులు తాతారావు మాట్లాడుతూ రైతులకు శాంకేతిక సలహాలు అందించాలన్నారు. ఈసందర్భంగా డైరెక్టర్ మాట్లాడుతూ పూర్వపు కేంద్ర పొగాకు పరిశోధనా సంస్థ నేడు జాతీయ వాణిజ్య వ్యవసాయ పరిశోధనా సంస్థగా రూపాంతరం చెందిందని అన్నారు. మిరప, పసుపు, అశ్వగంద, ఆముదం పంటలపై పరిశోధన చేస్తున్నట్లు తెలిపారు. గిరిజన ప్రాంతంలో జీడిమామిడి సాగు చేసే గిరిజన రైతులకు పంట అధిక దిగుబడికి ఎరువులు అవసరమని పేర్కొన్నారు. ఈసందర్భంగా సుమన్ కల్యాణి మాట్లాడుతూ జీడిమామిడిలో ఎండు కొమ్మలు తొలగింపు, రెండుసార్లు ఇమిడాక్లోప్రిడ్ వంటి పురుగుమందులను పిచికారీ చేయడం వల్ల టీదోమ, కాండం తొలుచు పురుగు నివారణ చేయవచ్చునని వివరించారు. కొబ్బరిమొక్కలు, సోలార్ కంచెలు వంటివి ఇచ్చేలా చూడాలని గిరిజన రైతు గూడెం లక్ష్మి డైరెక్టర్ ను కోరారు. అనంతరం 50 గిరిజన రైతులకు ఒకొక్కరికి ఒక యూరియా, ఒక పోటాష్ ఎరువుల బస్తాలను ప్రజాప్రతినిధులతో కలిసి పంపిణీ చేశారు. నాలుగు గ్రామాల కు రైతులకు ఉమ్మడిగా పిచికారీ నిమిత్తం నాలుగు యర్లను పంపిణీ చేశారు. ప్రజాప్రతినిధులు డైరెక్టర్ స్పేయర్లను శాలువా కప్పి పుష్పగుచ్చాలతో సన్మానించారు. ఈకార్యక్రమంలో సర్పంచ్ కొంగర మురళీకృష్ణ, డైరెక్టర్ మాగంటి శేషుమాధవ్, టి. ఎస్. పి చైర్ పర్సన్ ప్రిన్సిపాల్ శాస్త్రవేత్త డా. కె. సుమన్ కల్యాణి, జడ్పిటీసి వడుగుల జ్యోతి, మాజీ సొసైటీ అధ్యక్షులు గణజాల తాతారావు, ఎంపిటిసి కానేం అచ్చియ్యమ్మ, ఉపసర్పంచ్ లోతా దుర్గ, 70 మంది గిరిజన రైతులు పాల్గొన్నారు.

ఎస్సీ ఎస్టీల వాణిజ్య పంటల తోడ్పాటుకు రూ. 44 లక్షల కేటాయింపు డైరెక్టర్ యం. శేషుమాధవ్

రాజవొమ్మంగి, మార్చి 11, ప్రభాత వార్త

రాజమహేంద్రవరంలో గల కేంద్ర పోగాకు పరిశోధనా సంస్థ గత ఐదు నెలలు క్రితం జాతీయ వాణిజ్య వ్యవసాయ పరిశోధనా సంస్థగా రూపాంతరం చెందిందని డైరెక్టర్ డా.మాగంటి శేషుమాధవ్ తెలిపారు. ఎస్సీ, ఎస్టీ రైతులకు వాణిజ్య పంటల సాగు, శిక్షణ నిమిత్తం కేంద్ర ప్రభుత్వం ఈ ఏడాది రూ.44 లక్షలు సంస్థకు అందజేయగా వారికి వ్యవసాయ సాంకేతిక అభివృద్ధి కోసం రసాయినిక ఎరువులు, వ్యవ సాయ పనిముట్లు, అభివృద్ధి చేసిన అధిక దిగుబడి ఇచ్చిన వంగడాలు, ఇతర సాంకేతిక శిక్షణఅందజేస్తున్న ట్లు డైరెక్టర్ డా. శేషుమాదవ్ డైరెక్టర్ తెలిపారు.మంగళవారం జడ్డంగి గ్రామంలో జీడిమామిడి సాగు చేసే 50 మంది గిరిజన రైతులకు ఎస్టీ సబ్ ప్లాన్ నిధుల్లో భాగంగా ఒక్కో రైతుకు యూరియా, పోటాష్ ఎరువుల పంపిణీ కార్యక్రమం సర్పంచ్ కొంగర మురళీకృష్ణ అధ్యక్షతన జరిగింది. అనంతరం పాత్రికేయులతో మాట్లాడుతూ 1947 సం. లో రాజమహేంద్రవరం లో కేంద్ర పొగాకు పరిశోదనా సంస్థ వలన పొగాకు రైతులకుసాంకేతిక సలహాలు, శిక్షణ ద్వారా ప్రోత్సహించడం జరిగేదన్నారు. పొగాకు వలన రూ.75 వేల కోట్లు మేరకు వ్యాపార లావాదేవీలు జరిగే వని తెలిపారు. సి.టి.ఆర్.ఐ పరిశోధనా కేంద్రాలు ఉన్న జీలుగుమిల్లి, గుంటూరు, కందుకూరు, హున్సూర్ వేదసందూర్, దిన్ హట ప్రాంతాల్లో మిర్చి, పసుపు, అశ్వగంద సాగు పరిశోధనలతో బాటు గిరిజన రైతులకు శిక్షణ, సాగు ప్రోత్సాహం, మార్కెటింగ్ సౌకర్యం ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. మహిళలకు. చిన్న పరిశ్రమల తోడ్పాటు విషయంపై ప్రభుత్వం దృష్టికి తీసుకొని వెళ్లడం జరుగుతుందన్నారు. పసుపు సాగు చేసే ఆసక్తి గల గిరిజన రైతులు రాజమహేంద్రవరంలో గల కార్యాలయంలో సంప్రదించవచ్చు నని తెలిపారు. ఈకార్యక్రమంలో సర్పంచ్ కొంగర మురళీకృష్ణ, డైరెక్టర్ మాగంటి శేషుమాధవ్, టి. ఎస్. పి. చైర్ పర్సన్ ప్రిన్సిపాల్ శాస్త్రవేత్త డా. కె. సుమన్ కల్యాణి, జడ్పిటీసి వడుగుల జ్యోతి, మాజీ సొసైటీ అధ్యక్షులు గణజాల తాతారావు, ఎంపిటిసి కానేం అచ్చియ్యమ్మ, ఉపసర్పంచ్ లోతా దుర్గ, 70 మంది గిరిజన రైతులు పాల్గొన్నారు.

భూసార పరీక్షల ఫలితాలపై అవగాహన

రాజవొమ్మంగి, మార్చి 11, ప్రభాతవార్త

రాజవొమ్మంగి మండల విద్యాధికారి కార్యాలయం లో మంగళవారం వ్యవసాయశాఖ, ఆత్మ ఆధ్వ ర్యంలో ఆత్మ బి.టి.యంయన్. బాబురావు అధ్య క్షతన పాఠశాల విద్యార్థులు, రైతులకు భూసార పరీక్షల ఫలితాలపై అవగాహన సదస్సును నిర్వ హించారు. బాబురావు మాట్లాడుతూ భూసార పరీక్షపత్రంలో గల వివరాలు అనగా భూమిలో గల దాతులోపాలపై పాఠశాల విద్యార్థులు, రైతులకు వివరించారు. ఈ భూసార పరీక్షలను అవగాహన చేసుకొని, వారి తల్లిదండ్రులకు చెప్పడం వల్ల రైతులు సరైన సమయంలో ఎరువులు యాజమాన్యం చేయటం వలన పంటలలో మెరుగైన ఫలితాలు పొందడానికి అవకాశం ఉంటుందన్నారు. ఏ.డి సావిత్రి మాట్లాడుతూ భూసారం పెంచడానికి పశువులు గెత్తం వేసుకోవాలని రైతులకు వివరించారు. ఎస్. ఎల్. టి ఏ. ఓ సుదామాధురి మాట్లాడుతు మట్టి నమూనా తీసే పద్ధతిని వివరించారు. ఈకార్యక్రమంలో మండల వ్యవసాయాధికారి చక్రధర్, ఏకలవ్య ఉపాధ్యాయులు, అధికారులు పాల్గొన్నారు.

ఇంటర్ పరీక్షలకు 17 మంది గైర్హాజరు

రాజవొమ్మంగి, మార్చి 11, ప్రభాతవార్త

మంగళవారం రాజవొమ్మంగి గిరిజన సంక్షేమ గురుకుల బాలికల కళాశాల ఇంటర్ పరీక్ష కేంద్రంలో జరిగిన ఇంటర్ మొదట సంవత్స ర పిజిక్స్, ఎకనామిక్స్ పరీక్షలకు 17 మంది విద్యార్థులు గైర్హాజరయ్యారని చీఫ్ సూపరిం డెంట్ సంతోషి కుమారి తెలిపారు. 328 మందికి 311 మంది విద్యార్థులు హాజరు అయ్యారని, ఐదుగురు గైర్హాజరయ్యారని సంతోషికుమారి తెలిపారు. పరీక్ష కేంద్రాన్ని ప్రత్యేక స్క్వాడ్ తనిఖీలు పరీక్షలు ప్రశాంతంగా జరిగాయని ప్రిన్సిపాల్ సుబ్రమణ్యం అన్నారు.

శాస్త్రీయ తేనెటీగల పెంపకంపై ఉచిత శిక్షణ.. ఏడిఆర్ ఆళ్ల అప్పలస్వామి

చింతపల్లి, మార్చి 11, ప్రభాతవార్త

చింతపల్లి ప్రాంతీయ వ్యవసాయ పరిశోధన స్థానంలో ఈనెల 17 నుండి 24 వరకు శాస్త్రీయ తేనెటీగల పెంపకంపై గిరి రైతులకు ఏడు రోజులపాటు ఉచిత శిక్షణ ఇవ్వనున్నట్లు చింతపల్లి ప్రాంతీయ వ్యవసాయ పరిశోధన స్థానం ఏ డి ఆర్ డా.ఆళ్ల అప్పలస్వామి తెలిపారు. మంగళవారం ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడుతూ జాతీయ తేనెటీగల బోర్డు సౌజన్యంతో అల్లూరి సీతారామరాజు జిల్లాకు చెందిన రైతులకు ఏడు రోజులపాటు శాస్త్రీయ తేనెటీగల పెంపకం పై ఉచిత శిక్షణ కల్పిస్తున్నామన్నారు. ఉత్సాహవంతులైన రైతులు మరియు మహిళా రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. ఆసక్తి గల రైతులు తమ ఆధార్ కార్డుతో పేర్లు నమోదు చేసుకోవాలని ఆయన కోరారు. ఉచిత శిక్షణకు సంబంధించి సమన్వయకర్త సేద్య విభాగం శాస్త్రవేత్త డా.బి.ఎన్ సందీప్ నాయక్ (98855112564) సంప్రదించవలసినదిగా ఆయన కోరారు.

ఈనెల 12న నిర్వహించే యువత పోరును విజయవంతం చేయండి

చింతపల్లి సర్పంచుల ఫోరం అధ్యక్షురాలు దురియాపుష్పలత

చింతపల్లి మార్చి 11 ప్రభాతవార్త.

కూటమి ప్రభుత్వం ఎన్నికల మేనిఫెస్టోలో నిరుద్యోగులకు ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో ఘోరంగా విఫలమైందని దానికి నిరసనగా ఈనెల 12న వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ తలపెట్టిన యువత పోరును విజయవంతం చేయాలని చింతపల్లి మేజర్ పంచాయతీ సర్పంచ్, సర్పంచుల ఫోరం అధ్యక్షురాలు దునియా పుష్పలత అన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఎన్నికల మేనిఫెస్టోలో భాగంగా నిరుద్యోగ యువతకు నెలకు 3000 నిరుద్యోగ భృతి చెల్లిస్తామని, విద్యను అభిశిస్తున్న విద్యార్థులకు ఫీజు రియం బర్స్మెంట్ చెల్లిస్తామంటూ మోసపూరితమైన హామీలను గుప్పించార న్నారు. హామీలను పక్కనపెట్టి నిమ్మకు నీరెత్తినట్లు ఉన్నారన్నారు. కూటం ప్రభుత్వం ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన హామీల అమలుకై ఈ నెల 12న తలపెట్టిన యువత కార్యక్రమానికి అధిక సంఖ్యలో నిరుద్యోగ యువతీ యువకులు తరలివచ్చి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలన్నారు. గత వైసీపీ ప్రభుత్వంలో విద్యార్థిని విద్యార్థులకు వసతి గృహాలను సుందరంగా తీర్చిదిద్దడంతో పాటు నాణ్యమైన విద్యను అందించడం జరిగిందన్నారు. కానీ ప్రస్తుతం పరిస్థితి విరుద్ధం గా ఉందన్నారు. తమ ప్రధాన డిమాండ్లైన ఎన్నికల మేనిఫెస్టోలో చెప్పిన విధంగా నిరుద్యోగ యువతకు నెలకు 3000 భృతి ఇవ్వాలని, కొత్త మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణ ఉపసంహరించుకోవాలని అన్నారు. నిరంతరం ప్రజాసమస్యలపై పోరాటం చేస్తామని ఆమె పేర్కొన్నారు. అధిక సంఖ్యలో యువత తరలివచ్చి యువ పోరు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆమె కోరారు.

రోడ్ల నిర్మాణానికి అటవీశాఖ అధికారులే అడ్డంకి..!

చట్టాలను సవరించాలంటూ సర్వసభ్య సమావేశంలో ప్రజాప్రతినిదుల తీర్మానం

కొయ్యూరు, మార్చి11, ప్రభాతవార్త

ఏజెన్సీలో రోడ్ల నిర్మాణానికి, చట్టాలు ,నిబంధనల పేరుతో కేవలం అటవీశాఖ అధికార్లే కారణమని మండల సర్పంచ్లు, ఎంపీటీసీలు ధ్వజమెత్తారు. స్వతంత్రం వచ్చి వందేళ్లు దాటుతున్న నేటికీ రూ.కోట్ల నిధులు మంజూరు అవుతున్నా కేవలం అటవీ శాఖ అనుమతుల్లేకనే రోడ్ల నిర్మాణాలు నిలిచి పోవటం పట్ల వారంతా ఆ శాఖ అధికార్లు పై అసహనం వ్యక్తం చేస్తున్నారు. తక్షణమే అటవీ శాఖ నిబంధనలను సవరించి ఏజెన్సీ లో ఆ కారణంగా నిలిచిన రోడ్ల నిర్మాణానికి యుద్ధప్రాతిపదికన నిర్ణయం చేయకపోతే జిల్లా వ్యాప్తంగా స్థానిక ప్రజాప్రతినిధులంతా ఆందోళనలు చేపడతామని డిమాండ్ చేశారు. ఎంపీపీ బదుగు రమేష్ బాబు అధ్యక్షతన మంగళ వారం మండల సర్వ సభ్య సమావేశం జరిగింది. పలు అభివృద్ధి పనులపై చేపట్టిన సమీక్షా సమావేశం లో అధికార్లు, స్థానిక ప్రజాప్రతినిధులు మధ్య వాడి వేడిగా సాగిన ఈ సర్వ సభ్య సమావేశం వివిధ శాఖల అధికార్లు తో సర్పంచ్ లు, ఎంపీటీసీ ల ప్రశ్నోత్తరాలతో నిర్వహించారు. ప్రధానంగా ఎన్నో మండల సర్వ సభ్య సమావేశాల్లో అనివార్య పరిస్థితుల్లో తప్పా, అన్ని సమావేశాలకు అన్ని శాఖల అధికార్లు హాజరై సర్పంచ్ ల ప్రశ్నలకు సమాధానం తెలిపినా పరిస్థితులున్నాయని, కేవలం అటవీ శాఖ అధికార్లు ఈ మండల సమావేశానికి హాజరు కాకపో వటం పట్ల సభ అంతా తీవ్ర అసహనం వ్యక్తం చేశారు. అనంతరం యు. చీడిపాలెం, మఠంభీమవరం, బూదరాళ్ళ వంటి అత్యంత మారుమూల గ్రామాల్లో ప్రజల కనీస అవసరాలను తీర్చేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రూ. వేల, వందల కోట్ల నిధులను రోడ్ల నిర్మాణానికి మంజూరు చేస్తున్నా కేవలం అటవీ శాఖ ఒక్కటే (అధికారులే) నిబంధనలు, చట్టాలు పేరుతో ఏళ్ల తరబడి అడ్డంకి కావటంతో నిధులుండీ రోడ్డేసుకోలేని దుస్థితి నేడు గిరిజనులు, ఆదివాసులు నానా అవస్థలు పడుతున్నట్టు ఎంపీపీ బదుగు రమేష్ బాబు మండి పడ్డారు. ఈ సభలో ఎంపీపీ ప్రతిపాదించిన.. రోడ్ల నిర్మాణంకు ప్రధాన అడ్డంకి అవుతూ దశాబ్దాలుగానోచుకోలేని ఆదివాసీల రోడ్ల కోసం మండల, జిల్లా వ్యాప్తంగా స్థానిక ప్రజా ప్రతినిధులంతా మూకుమ్మడిగా అధికార్లుపై ఒత్తిడి తెచ్చేందుకు తీర్మానించారు. అవసరమైతే ఉద్యమ బాట పట్టేందుకు నిర్ణయం తీసుకోనున్నట్టు ప్రకటించారు. తక్షణమే ఏజెన్సీ ప్రాంతంలో స్వతం

డోలీ మోతల నివారణకు చర్యలు

అత్యవసర వైద్య సేవలకు అంబులెన్సులు -ఎన్పీసి ఐ ఎల్ రూ. 1 కోటి లతో 7 అంబులెన్సులు వితరణ: జిల్లా కలెక్టర్ ఎ. ఎస్. దినేష్ కుమార్

పాడేరు,మార్చి11,ప్రభాతవార్త

జిల్లాలో డోలీ మోతలు నివారణకు తగిన చర్యలు చేపడుతున్నామని జిల్లా కలెక్టర్ ఎ.ఎస్. దినేష్ కుమార్ పేర్కొన్నారు. జిల్లా అభివృద్ధికి గట్టి ప్రయత్నం చేస్తున్నామన్నారు. శ్రీకాకుళం జిల్లా కొవ్వాడ న్యూక్లియర్ పవర్ కార్పోరేషన్ ఆఫ్ ఇండియా సంస్థ రూ.1 కోటి వ్యయంతో వితరణ చేసిన ఏడు అంబులెన్సులను ఐటిడిఎ కార్యాలయం వద్ద మంగళవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశానికి జిల్లా కలెక్టర్ ముఖ్య అతిధిగా పాల్గొని మాట్లాడారు. కార్పోరేట్ సంస్థలు సామాజిక బాధ్యతగా వితరణగా ఇచ్చిన అంబులెన్సులను వైద్య సేవలకు వినియోగిస్తున్నామన్నారు. మాతా శిశు మరణాలు నివారణకు తగిన వైద్య సేవలు అందించాలని సూచించారు. 370 గ్రామాలకు కనీస రహదారులు లేవని రానున్న రెండు మూడు సంవత్సరాలలో రహదారులు నిర్మాణానికి చర్యలు చేపట్టామని చెప్పారు. పి.హెచ్.సిలకు అంబులెన్సులు సమకూర్చి 15 సంత్సరాలు పూర్తి కావడం వలన మరమ్మతులకు గురవుతున్నాయని చెప్పారు. ఐటిడి ఏ నుండి అంబులెన్సులకు సమురు సరఫరా చేస్తున్నామన్నారు. ప్రముఖ సినీ నటుడు సోనూ సూద్ రెండు అంబులెన్సులను వితరణ చేసారని అన్నారు. జిల్లా కు 1650 మొబైల్ టవర్లు మంజూరు చేయగా 1000 టవర్లను పూర్తి చేసి కమ్యూనికేషన్ వ్యవస్థను బలోపేతం చేస్తున్నామని చెప్పారు. అరకు శాసన సభ్యులు రేగం మత్స్యలింగం మాట్లాడుతూ ప్రజారోగ్యానికి అత్యధిక ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. గోమంగి, రూడకోట, గన్నెల, ఉప్ప తదితర ప్రాధమిక ఆరోగ్య కేంద్రాలకు అంబులెన్సులు మంజూరు చేయాలని చెప్పారు. ఐటిడి ఏ ఇన్చార్జి పి.ఓ.సంయుక్త కలెక్టర్ డా.ఎం.జె. అభిషేక్ గౌడ మాట్లాడుతూ కొవ్వాడ న్యూక్లియర్ పవర్ కార్పోరేషన్ సామాజిక బాధ్యతగా గిరిజన ప్రాంతానికి గొప్ప సహకారం అందించిందన్నారు. ఎన్పిసిఐఎల్ మంజూరు చేసిన ఏడు అంబులెన్సులను ప్రాధమిక ఆరోగ్య కేంద్రాలకు కేటాయిస్తున్నామన్నారు. కోరుకొండ, ఈదులపాలెం, జి.మాడుగుల, జి.కె.వీధి, ఉప్ప, ఆర్ వి.నగర్, రాజేంద్రపాలెం ప్రాధమిక ఆరోగ్య కేంద్రాలకు కేటాయించామన్నారు. అంబులెన్సుల సేవలను అత్యవసర సమయంలో వినియోగించాలని వైద్యాధికారులకు సూచించారు. పాడేరు మాజీ ఎమ్మెల్యే ఈశ్వరి రాష్ట్ర ప్రభుత్వం వైద్య రంగానికి పెద్దపీట వేస్తోందన్నారు. కొవ్వాడ న్యూక్లియర్ పవర్ కార్పోరేషన్ అసోసియేట్ డైరెక్టర్ కె.వి. ఎస్. బి.వి . ప్రసాద్ మాట్లాడుతూ గత ఏడాది ఐటిడి ఏ పి ఓ అభిషేక్ ను కలిసి గిరిజన ప్రాంతం అభివృద్ధి సి ఎస్ ఆర్ కింద సహకారం అందిస్తామని కోరగా అంబులెన్సులు మంజూరు చేయాలని సూచించారని చెప్పారు. కొండలు, లోయలు అధికంగా ఉన్న గిరిజన ప్రాంతంలో వైద్య సేవలు అందించడానికి ఏదైనా చేయాలనే లక్ష్యంతో రూ.1 కోటి వ్యయంతో ఏడు అంబులెన్సులను మంజూరు చేసామన్నారు. ప్రజలు బాగుండాలి, దేశం బాగుండాలని ఆయన ఆకాంక్షించారు. జిల్లా అభివృద్ధి తమ వంతు సహకారం అందిస్తామని పేర్కొన్నారు. జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డా. జమాల్ భాషా, డి ఐ ఓ డా. సాధన, ఐటిడి ఏ పరిపాలనాధికారి ఎం. హేమలత, ఎన్ పి సి ఐ ఎల్ అడిషనల్ చీఫ్ ఇంజనీర్ బి.రవికుమార్, హెచ్ ఆర్ మేనేజర్ ప్రదీప్ కుమార్, ?? రవితేజ చిన్ని, బొర్రా విజయ రాణి, లగిశ పల్లి సర్పంచ్ పార్వతమ్మ, పలువురు వైద్యాధికారులు తదితరులు పాల్గొన్నారు.

నిర్వాసితులకు న్యాయం జరగాలంటే పోరాడాల్సిందే: సున్నం రాజులు

వి.ఆర్.పురం,మార్చి 11,ప్రభాతవార్త

పోలవరం ప్రాజెక్ట్ నిర్మాణంతో సర్వం కోల్పోతున్న నిర్వాసితులందరికి న్యాయం జరగాలంటే, పార్టీలకు అతీతంగా ఐకమత్యంతో ప్రజ లందరు పోరాడుదలసిందేనని, సిపిఎం జిల్లాకు జిల్లా కార్యాదర్శి వర్గ సభ్యులు సున్నం.రాజులు స్పష్టం చేశారు. మంగళవారం స్థానిక మండల ప్రజా పరిషత్ సమావేశ మందిరంలో, అఖిలపక్షం ఆధ్వర్యంలో నిర్వాసితుల ఐక్యవేదిక సమావేశం జరిగింది. సమావేశంలో సిపిఎం, తెలుగుదేశం, వైసిపి, జనసేన, బిజెపి, సిపిఐ నాయకులు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు పాల్గొని, ముంపు గ్రామాల్లోని ప్రస్తుత పరిస్థితులను ఏకరువు పెట్టారు. ఈ సంధర్భంగా మాట్లాడిన నేతలు భవిష్యత్తులో చేపట్టబోయే కార్యక్రమాల విషయమై తమ తమ అభిప్రాయాలు సమావేశం దృష్టికి తీసుకుని వచ్చారు. త్వరలో పెద్ద ఎత్తున నిర్వాసితుల సదస్సు నిర్వహించి ముంపు గ్రామాల్లోని పరిస్థితులను కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు దృష్టికి తీసుకుని వెళ్లాలని తీర్మానం చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి కారం.లక్ష్మి, జడ్ పిటిసి వాళ్ళ.రంగారెడ్డి, రేఖపల్లి సర్పంచ్ పూనెం.సరోజిని, ఎ.ఎస్.డి.ఎస్ స్వచ్ఛంద సంస్థ ఛైర్మెన్ వి.గాందిబాబు, మాజీ జడ్ పిటిసి ముత్యాల.రామారావు, సిపిఎం మండల కార్యదర్శి పులి.సంతోష్ కుమార్, తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్ష, కార్యదర్శులు ఆచంట.శ్రీను, బురకా.కన్నారావు,బిజెపి నాయకులు ముత్యాల.రాంబాబు, సిపిఐ మండల కార్యాదర్శి కర్నాటి.ఏసు తదితర నాయకులు, స్థానిక ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

గ్రామ దేవత జాకరమ్మ తల్లి ఆశీస్సులు ప్రతి ఒక్కరికీ ఉండాలి

తల్లిని దర్శించుకున్న మాజీ మంత్రి,జి సి సి చైర్మన్ కిడారి శ్రావణ్ కుమార్

పాడేరు,మార్చ్11,ప్రభాతవార్త

అల్లూరి జిల్లా పాడేరు మండలం లో కిండంగి పంచాయతీ కిండంగి గ్రామంలో జాకరమ్మ తల్లి పండుగ సందర్భంగా తల్లి ఆశీస్సులు మాజీ మంత్రి అరకు పార్లమెంట్ అధ్యక్షులు రాష్ట్ర గిరిజన సహకార సంస్థ చైర్మన్ కిడారి శ్రావణ్ కుమార్ తీసుకున్నారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి అరకు పార్లమెంట్ అధ్యక్షులు, రాష్ట్ర గిరిజన సహకార సంస్థ చైర్మన్ కిడారి శ్రావణ్ కుమార్ విలేఖర్లతో మాట్లాడుతూ జాకారమ్మ తల్లి ఆశీస్సులు భక్తులందరి పై ఉండాలని తల్లి ఆశీస్సులుతో భక్తులకు మంచి జరగాలని కోరుతున్నానని ఏప్పుడు గిరిజన సంప్రదాయ పండుగను ఆచార వ్యవహారాలను ప్రతీ ఒక్కరూ గౌరవించాలని గిరిజన పండుగలలో మంచి సాంప్రదాయాలు ఉంటాయని గిరిజన సంస్కృతి సాంప్రదాయాలు కాపాడాలని కోరారు. బాకూరు సర్పంచ్ వెంకట రమణ రాజు, శోభకోట సర్పంచ్ శశి భూషణ్ నాయుడు ,అండీభ సర్పంచ్ సత్యనారాయణ,దారెల సర్పంచ్ పాండు రంగ స్వామి, టిడిపి రాష్ట్ర కార్యదర్శి గిరిజన సహకార సంస్థ డైరెక్టర్ నాగరాజు, రాష్ట్ర ఎస్టీ సెల్ కార్యదర్శి సుబ్బారావు, క్లస్టర్ ఇంచార్జీ మురళి త్రినాథ్, యూనిట్ ఇంచార్జి లక్ష్మణ్ బూత్ ఇంచార్జి లు అచ్చి బాబు, తిరుపతిరావు, జగదీష్ ఉన్నారు.

బాధిత కుటుంబానికి జిల్లా కలెక్టర్ ఆర్థిక సహాయం

పాడేరు,మార్చ్11,ప్రభాతవార్త

పిడుగుపడి మృతి చెందిన కిల్లో నరసింగ రావు(18) కుటుంబానికి జిల్లా కలెక్టర్ ఎ. ఎస్. దినేష్ కుమార్ ఆర్థిక సహాయాన్ని అందజేసారు. పెదబయలు మండలం జామిగుడ పంచాయతీ జడిగూడ గ్రామానికి చెందిన కిల్లో నరసింగరావు గత ఆగస్టు 18న పొలంలో పనులు చేస్తుండగా పిడుగు పడి మృతి చెందాడు. మృతిని తలిదండ్రులు కిల్లో లివ్వు, తల్లి ఆల్మే మంగళవారం జిల్లా కలెక్టరును కలిసి జరిగిన సంఘటనను వివరించారు. ఈ మేరకు జిల్లా కలెక్టర్ సానూకూలంగా స్పందించి వారికి ధైర్యం చెప్పారు. కుటుంబానికి రూ. 10 వేలు ఆర్థిక సహాయ అందజేసారు. ఈ కార్యక్రమంలో 'జామిగుడ సర్పంచ్ కిరనాడ వెంకట రావు పాల్గొన్నారు. తదితరులు పాల్గొన్నారు.

ఆదివాసి చట్టాలను బేరం పెట్టిన ఎమ్మెల్యే శిరీష దేవి రాజీనామా చేయాలి...

ఎటపాక, మార్చి 11, ప్రభాతవార్త

రంపచోడవరం నియోజవర్గం ఎమ్మెల్యే శిరీష దేవి అసెంబ్లీ సమావేశాల్లో గిరిజ నేతరులకు పక్కా గృహాలు నిర్మించి ఇస్తాము అని అనడం హాస్యాస్ప దంగా ఉంది అని ఆదివాసి సంక్షేమ పరిషత్ రాష్ట్ర అధ్యక్షులు బంగారు వెంకటేశ్వర్లు డిమాండ్ చేశారు. ఐదవ షెడ్యూల్ ప్రాంతాల్లో 1/70 చట్టం అమల్లో ఉన్న ప్రాంతాల్లో గిరిజ నేతరులకు ఏవిధంగా ప్రభుత్వం నుంచి హక్కులు ఎలా కల్పిస్తారు అని అన్నారు. ఆదివాసులు అందరు కలిసి తక్షణమే ఎస్టీ రిజర్వేషన్లు పై ఎమ్మెల్యే అయిన శిరీష దేవిని క్షణమే రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. లేనియెడల ఎస్టీ సర్టిఫికెట్ రద్దు చేసుకొని గిరిజనేత్రులుగా పోటీ చేసి గిరిజనేత్రులకుసహాయం చేయాలని గుర్తు చేశారు. ఆదివాసి చట్టాలను చట్టసభలో అమల చేయాల్సినది పోయి ఆదివాసులకి వ్యతిరేకంగా మాట్లాడడం పై ఆదివాసీలందరూ మండిపడ్డారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు ఉమ్మల కూర నాగేశ్వరరావు. రవ్వ శాంతమ్మ .చింతూరు డివిజన్ అధ్యక్షులు సోడే రాఘవయ్య. ఎటపాక మండల బాధ్యులు, గుండు లక్ష్మణ్. కుంజా వినోద్ కుమార్. సిలకం జానకమ్మ. కుంజా నరసింహారావు. కుంజ నాగేశ్వరరావు. రమేష్ తదితరులు పాల్గొన్నారు.

13న విద్యుత్ సరఫరాకు అంతరాయం

పాడేరు,మార్చ్11,ప్రభాతవార్త

ఈ నెల 13 వ తేదీ గురువారం మధ్యాహ్నం 2 గంటలు నుండి సాయంత్రం 5 గంటలు వరకు హుకుంపేట సబ్ స్టేషన్ మరమత్తులు నిమిత్తము మండలంలో అన్ని గ్రామాలకు విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడుతుందని పాడేరు విద్యుత్ శాఖ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఎ. వి.ఎన్.ఏం అప్పారావు ఒక ప్రకటనలో పేర్కొన్నారు.హుకుంపేట వినియోగదారులు గమనించి సహకరించ వలసిందిగా ఈ ఈ ఎ. వి.ఎన్.ఏం అప్పారావు తెలిపారు.

మండల వైసీపీ అధ్యక్షుడిగా 'బిడిజన '..?

కొయ్యూరు మార్చి11 ప్రభాతవార్త

మండల వైసిపి నూతన అధ్యక్షుడుగా మండలంలోని డౌనూరు ఎంపీటీసీ బిడిజన అప్పారావు నియమింప బడనున్నట్టు విశ్వసనీయంగా తెలియ వచ్చింది. ఈ మేరకు పార్టీ జిల్లా అధ్యక్షులు, పాడేరు ఎమ్మెల్యే మత్స్య రాస విశ్వేశ్వర రాజు రేపో, మాపో అధికారికంగా ప్రకటించనున్నట్టు తెలుస్తోంది. ప్రస్తుతం డౌనూరు ఎంపీటీసీగా ఉన్న బిడిజన అప్పారావు తొలి నుండి పార్టీ విధేయుడుగా, మాజీ ఎంపీ గొడ్డేటి మాధవి విధేయుడుగా పార్టీ కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొంటున్న విషయం తెలిసిందే. మండలంలోని ప్రస్తుతం ఉన్న ఎంపీటీసీల్లో అత్యధిక మెజార్టీతో గెలిచిన బిడిజన అప్పారావు, అప్పట్లో ఎంపీపీ పదవికై పోటీపడి, విఫలమైన సంగతి విధితమే. కాగా ప్రస్తుత వైస్ ఎంపీపీ అప్పన వెంకటరమణ కూడా మండల పార్టీ అధ్యక్ష పదవికి పోటీ పడుతున్నట్టు తెలుస్తోంది. అయితే జిల్లా పార్టీ అధ్యక్షుడు, ఎమ్మెల్యే విశ్వేశ్వరరాజు చివరి నిమిషంలో బిడిజన అప్పారావును మండల పార్టీ అధ్యక్షుడుగా ఎంపిక చేసినట్టు పార్టీ వర్గాల ద్వారా తెలిసింది.

20న కూనవరం- రుద్రం కోటల మధ్య నున్న గోదావరి రేవు పాట

కూనవరం, మార్చి 11, ప్రభాతవార్త :

కూనవరం- రుద్రం కోటల మధ్యనున్న గోదావరి రేవు పాటను ఈనెల 20వ తేదీన కూనవరం గ్రామపంచాయతీ కార్యాలయంలో నిర్వహించడం జరుగుతుందని స్థానిక పంచాయతీ కార్యదర్శి సురేష్ మంగళవారం తెలిపారు.2025-26 సంవత్సరానికి సంబంధించిన ఈ రేవు పాటలో పాల్గొన దల్చినవారు గిరిజన అభ్యర్థులై ఉండాలని లక్ష రూపాయల ధరావత్తుతోపాటు ఐదు లక్షల రూపాయల సాలవెన్సీ సర్టిఫికెట్ పొందుపరచాలని అన్నారు. పాటలు దలచిన అభ్యర్థులు రెండు గ్రామపంచాయతీల్లో ఎటువంటి బకాయి ఉండకూడదని , హెచ్చు మొత్తంలో పాడిన పాటదారుడు 24 గంటల్లో 50 శాతం సొమ్ము చెల్లించాలని తదితర షరతులను వివరించారు.

బరడ పంచాయతీలో మూడు గ్రామాలకు పంచాయతీరాజ్ ప్రాజెక్టు నిధులు

5 కోట్ల32 లక్షలతో 5 కిలోమీటర్ల తారు రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన

ముంచంగిపుట్టు, మార్చి 11, ప్రభాతవార్త

అల్లూరి సీతారామరాజు జిల్లా ముంచంగిపుట్టు మండల పరిధిలో గల బరడ పంచాయతీ సగ్గులు, కొదోంజోల, బిమిడి గ్రామాలకు 5 కిలోమీటర్లు తారు రోడ్డు నిర్మాణానికి పంచాయతీరాజ్ ప్రాజెక్టు ద్వారా 5. కోట్ల 32 లక్షల రూపాయల నిధులు మంజూర అయ్యాయని బరడ పంచాయతీ సర్పంచ్ సీసా. పార్వతి తెలిపారు. ఈ సందర్భంగా పంచాయతీ సర్పంచ్ సీసా పార్వతి, ఎంపిటిసి కోడా నబ్బో ప్రత్యేక పూజలు నిర్వహించి మంగళవారం పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గడచిన కొన్నేళ్లుగా ఈ మూడు గ్రామాల ప్రజలు రహదారి సదుపాయం లేక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారని రోడ్డు సౌకర్యం కొరకు అనేక పోరాటాలు చేయడం జరిగిందన్నారు. పలుమార్లు అధికారులకు ప్రజాప్రతినిధులకు వినతి పత్రాలు సమర్పించడం జరిగిందన్నారు. ఎట్టకేలకు స్పందించిన ప్రభుత్వం తారు రోడ్డు నిర్మాణానికి నిధులు మంజూరు చేసిందన్నారు. ఆయా గ్రామస్తులు ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేసిరహదారి ప్రక్కన భూములు గల రైతులతో మాట్లాడి రోడ్డు పనులు పూర్తి అయ్యేంత వరకు కాంట్రాక్టర్ కు ఎటువంటి ఇబ్బంది పెట్టకుండా సహకరించాలని కోరారు. రోడ్డు నిర్మాణం పూర్తయితే ఈ ప్రాంత ప్రజలకు అన్ని విధాల బాగుంటుందని, రవాణ కష్టాలు తీరుతాయని ఆయాగ్రామ ప్రజలకు వివరించారు. రోడ్డు నిర్మాణ పనుల్లో నాణ్యత ప్రమాణాలు తప్పనిసరిగా పాటించాలని, నాణ్యత విషయంలో ఎటువంటి రాజీ పడవద్దని కాంట్రాక్టర్ ను సూచించారు. తమ గ్రామాలకు రోడ్డు సౌకర్యం రావడంతో ఆయా గ్రామ గిరిజనలు హర్షం వ్యక్తం చేశారు.రోడ్డు సౌకర్యం కల్పనకు కృషిచేసిన పంచాయతీ సర్పంచ్, ఎంపిటిసిలకు మూడు గ్రామాల ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు. వైసిపి నేత సీసా బాలరాజు, ఆయా గ్రామాల ప్రజలు గిర్లి లైకోన్, గిర్లి శివకృష్ణ, సీసా బుద్ధ, బిస్నాత్, గురునాద్, ప్రజలు పాల్గొన్నారు.

శిరీష గారూ ...'జనరల్ 'టికెట్ తెచ్చుకోగలరా మీరు..!

ఎమ్మెల్యే శిరీషదేవి తీరుపై ఆదివాసి పార్టీ ఫైర్

కొయ్యూరు మార్చి 11, ప్రభాతవార్త

శిరీష గారూ జనరల్ నియోజకవర్గంలో మీకు సీటు ఇస్తారా,మిమ్మల్ని గెలిపిస్తారా అని రంపచోడవరం ఎమ్మెల్యే శిరీష దేవిని ఉద్దేశించి భారత్ ఆదివాసి పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు మొట్టడం రాజబాబు ప్రశ్నించారు. రంపచోడవరం ఎమ్మెల్యే మిరియాల శిరీషాదేవి మంగళవారం అసెంబ్లీ సమావేశాలలో మాట్లాడుతూ- గిరిజనేతరులకు ఏజెన్సీలో గృహాలు మంజూరు చేయాలని ప్రభుత్వాన్ని కోరడం దారుణమైన విషయమని, గతంలో వైసీపీకి చెందిన ఏడుగురు ఆదివాసీ ఎమ్మెల్యేలు ఏజెన్సీలో గిరిజనేతరులు ఇళ్లు నిర్మించుకోవడానికి ఒకటిన్నర సెంట్ల భూమిని ఇవ్వాలని సీఎం కార్యాలయానికి లేఖ వ్రాసారన్నారు. మొన్నటికి మొన్న శాసనసభాపతి చింతకాయల అయ్యన్న పాత్రుడు 1/70 చట్టాన్ని సవరించాలన్నారని గుర్తు చేశారు .అయ్యన్న వ్యాఖ్యలకు వ్యతిరేకంగా రాష్ట్రంలో ఏజెన్సీ బంద్ కు పిలుపునివ్వడం జరిగిందన్నారు. గిరిజనేతరులు ఇచ్చిన ప్యాకేజీ తీసుకుని, వారిచ్చిన స్క్రిప్ట్ ను చదువుతున్నారంటేనే అమెకు ఆదివాసీ చట్టాలపైన కనీస అవగాహన లేదని అర్థం చేసుకోవాలని, భూబదాలయింపు నిషేధ చట్టం(ఎల్ టిఆర్ఏక్ట్) బ్రిటీష్ హయాంలో 1917 లోనే తీసుకొచ్చారని, 1959,1970 ముందు నుండే భూబదాలయింపు నిషేధచట్టం ఉందన్న విషయం తెలుసుకోవాలని, ఐదవ షెడ్యూల్డ్ ప్రాంతంలో గిరిజనేతరులకు సూది మోపేంత స్థలం కూడా ప్రభుత్వం కేటాయించ దానికి లేదన్నారు.ఐదో షెడ్యూల్డ్ ప్రాంతంలో ఇలాంటి ప్రజాప్రతినిధులు వల్లనే గిరిజనేతరులు ఐదవ షెడ్యూల్డ్ ప్రాంతాన్ని ఆక్రమించికొంటున్నారని, ఎమ్మెల్యే శిరీషాదేవి తాను అసెంబ్లీలో మాట్లాడిన మాటలను వెనక్కి తీసుకోవాలని ఆయన డిమాండ్ చేసారు.

27 పాఠశాలలకు సామాగ్రి

రాజవొమ్మంగి, మార్చి 11, ప్రభాత వార్త

మండలంలో గల 27 ప్రాధమిక పాఠశాలలకు 2025 సం. హెడ్ కో ద్వారా పర్నీచర్ రాగా, సంబంధిత పాఠశాలకు అందించడం జరిగిందని మండల విద్యాధికారి కె. వి.వి. సత్యనారాయణదొర తెలిపారు. 21 జి.పి.ఎస్ పాఠశాలలు, అమ్మిరేకుల ఏ.యు.పి.ఎస్ పాఠశాల, ఎంపిపి ఎస్ పాఠశాలలు ముర్లవానిపాలెం, బోయిపాడు, మద్దిబందల, బోర్నగూడెం, ఊర్లకులపాడు సామాగ్రిని ఇచ్చామన్నారు. ఒక్కో పాఠశాలకు రెండు టీచర్స్ కుర్చీలు, రెండు బల్లలు, ఒక బ్లాక్ బోర్డు, అన్ని పాఠశాలకు కలిపి 63 ట్యూబ్ లైట్లు వచ్చాయని తెలిపారు. యం.ఇ.ఓలు కె.వి.వి. సత్యనారాయణదొర, టి.సూరయ్యరెడ్డి, సిఆర్పీలు శ్రీనివాస్, సతీష్, విష్ణువర్ధన్, ఆదినారాయణ రెడ్డి, మంగరాజు పాల్గొన్నారు.

అనకాపల్లి జిల్లా నుంచి అల్లూరి జిల్లాకు 11 మంది పోలీసులు బదిలీలు .. పోస్టింగ్‌లు ఇచ్చిన ఎస్పీ

పాడేరు,మార్చ్11,ప్రభాతవార్త

అనకాపల్లి జిల్లా నుండి ఎఎస్ఐ, హెడ్ కానిస్టేబుల్స్, కానిస్టేబుల్స్ అల్లూరి జిల్లాకు బదిలీపై 11 మంది వచ్చారు. అల్లూరి జిల్లాకు బదిలీపై వచ్చిన వారికి జిల్లా ఎస్పీ అమిత్ బర్దర్ పాడేరు జిల్లా పోలీసు కాన్ఫరెన్స్ హాల్లో వారికి కౌన్సిలింగ్ నిర్వహించి జిల్లాలో ఉన్న వివిధ పోలీస్ స్టేషన్లు కు పోస్టింగ్ లు ఇచ్చారు.ఈ పోస్టింగ్ ఉత్తర్వులు అందుకున్న ఎఎస్ఐ,హెడ్ కానిస్టేబుల్స్,కానిస్టేబుల్స్ సంతృప్తిని వ్యక్తం చేశారు. జి.మాడుగుల,హుకుంపేట, సీలేరు,ముంచంగిపుట్టు,పాడేరు,జి. కె వీధి,అన్నవరం,అనంతగిరి, డుంబ్రిగూడ,పెదబయలు, అరకువేలీ పోలీస్ స్టేషన్‌లకు ఎస్పీ అమిత్ బర్దర్ పోస్టింగ్‌లు కేటాయించారు.

ప్రతి సోమవారం మీకోసం కార్యక్రమం.. ఎంపీడీవో యూఎస్వీ శ్రీనివాసరావు

చింతపల్లి, ఫిబ్రవరి 11, ప్రభాతవార్త

జిల్లా కలెక్టర్ ఏఎస్ దినేష్ కుమార్ ఆదేశానుసారం ఇకపై మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాల యంలో ప్రతి సోమవారం మీకోసం కార్యక్రమం నిర్వహించబడుతుందని ఎంపీడీవో యూఎస్వీ శ్రీనివాసరావు తెలిపారు. మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు మండలంలోని మండల పరిషత్ కార్యాలయం, మరియు మండల తాసిల్దార్ కార్యాలయంలో సమస్యలపై ఆర్జీలు పెట్టుకోవచ్చు అన్నారు. సమస్యలను ఆర్జీల రూపంలో నేరుగా మండల అభివృద్ధి అధికారికి, మండల తహసిల్దార్ కి అందజేసి పరిష్కారం పొందవచ్చు అన్నారు. మీకోసం కార్యక్రమం ప్రతి సోమవారం ఉదయం 11 గంటల నుండి 1 గంట వరకు ఉంటుందన్నారు. మండలంలోని ప్రజలందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని సమస్యలకు పరిష్కారం పొందాలని ఆయన కోరారు.

అంగన్వాడీ కార్యకర్తలు సహాయకులకు షోకాజ్ నోటీసులు

రాజవొమ్మంగి, మార్చి11, ప్రభాతవార్త

మండల పరిధిలో గల 101 అంగన్వాడీ కార్యకర్తలకు, సహాయకులకు షోకాజ్ నోటీసులు జారీ చేసినట్టు రాజవొమ్మంగి సిడిపిఓ ఎల్ దేవమణి తెలిపారు. అంగన్వాడీలు సమస్యలు పరిస్కారం కోసం ఈ నెల 10 తేదీన విజయవాడలో రాష్ట్ర స్థాయి కార్యక్రమం జరిగిన విషయం తెలిసిందే. పిల్లలు, గర్భిణీలు, బాలింతలకు అందవలసిన పోషకాహారాన్ని అందించకపోవడం, విధులకు గైర్హాజరు కావడం వలన షోకాజ్ నోటీసులను జారీ చేయడం జరిగిందన్నారు. ఈకార్యక్రమంలో సూపర్ వైజర్లు అరుణలత, నాగజయలక్ష్మి, అమ్మిరాజు, అమ్మాజీ, యు డి సి సత్యకుమారి, చక్రవేణి ఉన్నారు.

జనసేన పార్టీ లోకి అరకు వైసీపీ రెబల్ ఎమ్మెల్యే అభ్యర్థి రఘునాథ్ చేరిక

అరకులోయ, మార్చి 11, ప్రభాతవార్త

అరకులోయ నియోజకవర్గం వైసిపి రెబల్ ఎమ్మెల్యే అభ్యర్థి సమర్ధి రఘునాథ తో పాటు పలువురు నాయ కులు జనసేన పార్టీలో చేరారు. ఈ మేరకు మంగళ వారం వైసిపి రెబల్ ఎమ్మెల్యే అభ్యర్థి సమర్ధి రఘునాథ్ మాట్లాడుతూ జనసేన పార్టీ అధ్యక్షులు, ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ ఆదేశాల మేరకు జనసేన పార్టీ ప్రధాన కార్యదర్శి తమ్మిరెడి శివ శంకర్ జనసేన పార్టీ స్టేట్ మీడియా కార్డినేటర్ విజయ్ వర్మ అధ్యక్షతన జనసేన పార్టీ ఉమ్మడి విశాఖ జిల్లా రూరల్ సంయుక్త కార్యదర్శి బంగురు రామదాసు ఉమ్మడి విశాఖ జిల్లారూరల్ కార్యదర్శి కోన్నేడి లక్ష్మన్ అద్వరం లో జనసేన పార్టీలోకి చేరినట్లు తెలిపారు. తనతోపాటు నైన సత్తిబాబు మరియు మరో 30 మంది అనుచరులు జనసేన పార్టీ సిద్ధాంతాలు నచ్చి పార్టీ కండువా కప్పుకోవడం జరిగిందని తెలిపారు. అరకులోయ నియోజకవర్గంలో జనసేన పార్టీ బలోపేతానికి తమ వంతు కృషి చేస్తామని ఈ సందర్భంగా తెలియజేశారు. కాగా జనసేన పార్టీలో చేరిన వారిలో అరుకు మండలానికి చెందిన ముఖ్య నాయకులు మాజీ ఉపసర్పంచ్ సత్యానందం, ఎల్ బి దొరబాబు, రాయవరపు శ్రీను తదితరులు ఉన్నారు.

అసెంబ్లీలో రంపచోడవరం ఎమ్మెల్యే మిరియాల శిరీష దేవి వాక్యాలను వెనక్కు తీసుకోవాలి

సిపిఎం జిల్లా కార్యవర్గ సభ్యులు లక్ష్మీపురం పంచాయతీ సర్పంచ్ కొర్రా త్రినాథ్ డిమాండ్

ముంచంగిపుట్టు మార్చి 11 ప్రభాతవార్త

అసెంబ్లీలో రంపచోడవరం ఎమ్మెల్యే శిరీష దేవి గిరిజన చట్టాలను అవమానించే విధంగా గిరిజన ప్రాంతంలో గిరిజనేతరులకు పక్కా ఇల్లు మంజూరు చేయాలని మాట్లాడటం చాలా బాధాకరమని ఆమె మాట్లాడిన వ్యాఖ్యలను వెంటనే వెనక్కి తీసుకోవాలని లేకుంటే గిరిజనాగ్రహానికి గురికాక తప్పదని సిపిఎం జిల్లా కార్య వర్గ సభ్యులు, లక్ష్మీపురం పంచాయతీ సర్పంచ్ కొర్రా. త్రినా థ్ డిమాండ్ చేశారు. సందర్భంగా మంగళవారం ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడుతూ ఐదవ షెడ్యూల్ ప్రాంతంలో రాజ్యాంగబద్ధంగా ఎన్నికైనటువంటి గిరిజన ఎమ్మెల్యే గిరిజన ప్రాంతంలో జీవనం సాగిస్తున్న గిరిజనేతరులకు ఇల్లులు మంజూరు చేయాలని అసెంబ్లీలో మాట్లాడడం రాగ్యం గంలో గిరిజనులకు కల్పించిన గిరిజన చట్టాలు, హక్కులను అవమానపరచడమేనన్నారు. ప్రభుత్వ విధానం వల్ల గిరిజన చట్టాలు,హక్కుల కనుమరుగు అవుతున్న సందర్భంలో గిరిజన హక్కుల రక్షణ కోసం కృషి చేయడం మానేసి గిరిజన ఎంఎల్ఏ ఐఉండి అసెంబ్లీలో ఇటువంటి వాక్యాలు చేయడం దారుణం అన్నారు.గత నెల అసంబ్లీ స్పీకర్ అయ్యన పాత్రుడు వాక్యాలు, ఈ రోజు శిరీష దేవి వాక్యాలు చూస్తుంటే కూటమి ప్రభుత్వం ప్రణాళిక ప్రకారం చేయిస్తుందని అనుమానంగా ఉందని అన్నారు. అందుకు గిరిజనుల చట్టాలు,హక్కుల పై ఎటువంటి గౌరవం ఉన్న కూటమి ప్రభుత్వం వెంటనే స్పందించి అసెంబ్లీలో ప్రకటన చేయాలని, ఇటువంటి వాక్యాలు చేసిన ప్రజా ప్రతినిధుల పై చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు .,లేదం

ఇళ్ళ నిర్మాణాలను వేగవంతం చేయండి

గృహ నిర్మాణ వ్యయం పెంపుతో లబ్దిదారులలో ఉత్సాహం.. 57,617 మంది లబ్దిదారులకు సుమారు రూ,542 కోట్లు లబ్ది : జిల్లా కలెక్టర్ ఎఎస్ దినేష్ కుమార్

పాడేరు,మార్చి11, ప్రభాతవార్త

జిల్లాలో పిఎంఎవై, పిఎం జన్ మన్ పథకాల కింద చేపట్టిన ఇళ్ళ నిర్మాణాలు వేగవంత అయ్యేలా ఎంపిడిఓలు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఎఎస్ దినేష్ కుమార్ ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్ మినీ కాన్ఫరెన్స్ హాలు నుండి వివిధ శాఖల పని తీరు, వారు చేస్తున్న అభివృద్ధి పనులపై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించిన కలెక్టర్ మాట్లాడుతూ, సాంకేతిక కారణాలు చూపించి ఆలస్యం చేస్తే ఊరుకునేది లేదని హెచ్చరించారు. ఇప్పటికే ప్రగతిలో ఉన్న నిర్మాణ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు. ఎన్ఆర్ఇజిఎస్ కింద ఇళ్ళ నిర్మాణానికి కేటాయించిన 90 దినాల పని దినాలను త్వరగా పూర్తి చేయాలన్నారు. తద్వారా లబ్దిదారునికి రావలసిన లబ్ధిని ఆ మేరకు అందించే విధంగా చూడాలని, ఇళ్ళను త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు. అదేవిధంగా ప్రస్తుతం పిఎంఎవై 2.0 (రెండు పాయింట్ జీరో) సర్వేను ఈ నెల 20వ తేదీలోగా పూర్తీ చేయాలని ఆదేశించారు.

గృహ నిర్మాణ వ్యయం పెంపు

పిఎంఎవై, పిఎం జన్ మన్ పథకాల కింద చేపట్టిన ఇళ్ళ నిర్మాణాలకు అయ్యే ఖర్చును పెంపుదల చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం నిన్ననే ఉత్తర్వులు జారీ చేసిందని తద్వారా ఎస్ సి, బిసి లకు అదనంగా రూ.50 వేలు, ఎస్టిలకు రూ.75 వేలు, పివిటిజిలకు లక్ష రూపాయలు చొప్పున అదనంగా లబ్ది చేకూరుతుందని కలెక్టర్ తెలిపారు. ఈ ఉత్తర్వుల వల్ల జిల్లాలోని ఎస్టీ పివిటిజి గృహ నిర్మాణ లబ్దిదారులు సంతోశిస్తున్నారని కలెక్టర్ పేర్కొన్నారు. జిల్లా వ్యాప్తంగా పిఎం జన్ మన్ కింద అర్హత కలిగిన 40,506 మంది లబ్దిదారులకు ప్రస్తుతం ఇస్తున్న రూ.2.39 లక్షలకు అదనంగా మరో లక్ష రూపాయలు చొప్పున రూ.405.06 కోట్లు అదనంగా లబ్ది చేకూరుతుందన్నారు. పిఎంఎవై కింద 13,689 మంది ఎస్టీ లబ్దిదారులకు ప్రస్తుతం ఇస్తున్న రూ.1.80 లక్షలకు అదనంగా రూ.75 వేలు చొప్పున రూ.102.67 కోట్లు, 3,422 మంది పివిటిజి లబ్దిదారులకు ప్రస్తుతం ఇస్తున్న రూ.1.80 లక్షలకు అదనంగా లక్ష రూపాయలు చొప్పున రూ.34.22 కోట్లు అదనపు లబ్ది చేకూరుతుందని కలెక్టర్ వివరించారు. మొత్తం మీద జిల్లాలో 57,617 మంది లబ్దిదారులకు సుమారు రూ,541.95 కోట్లు లబ్ది చేకూరుతుందని దీనిని సద్వినియోగం చేసుకునే విధంగా లబ్దిదారులను ప్రోత్సహించాలని కలెక్టర్ సూచించారు.

మాజీ ముఖ్యమంత్రి వైయస్సార్ విగ్రహానికి ఘోర అవమానం

గాజులు మందు సీసాలతో అలంకరణ-హేయమైన చర్యను ఖండిస్తున్నాం :జిల్లా వైకాపా కోశాధికారి రామకృష్ణ

గూడెంకొత్తవీధి మార్చి 11 ప్రభాతవార్త :

మండల కేంద్రంలో దివంగత నేత మాజీ ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి ఘోర అవమానం జరిగిందని ఈ దుశ్చర్య సభ్య సమాజానికి సిగ్గుచేటని అల్లూరి సీతారామరాజు జిల్లా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కోశాధి కారి కుందేరి రామకృష్ణ అన్నారు. మంగళ వారం మండల కేంద్రంలో పర్యటించిన ఆయనకు ఓ సంఘటన కలచివేసింది ప్రజాదరణ కలిగిన నాయకుడిగా ప్రజల మన్ననలు పొందిన మహానీయుడుగా పేరుగాంచిన జననేత వైయస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి పూలమాలవేసి పూజించాల్సిన స్థానంలో గాజులు మందు గ్లాసులు చెత్త చెదారంతో అలంక రించిన దృశ్యం మదిని కలిచి వేసింది. ఎన్నికల నేపథ్యంలో ముసుగు ధరించిన వైయస్సార్ విగ్రహానికి ఇటువంటి అవమానం జరగడం బాధాకరమని మండల కేంద్రంలో ఇటువంటి ఘటన జరిగినప్పటికీ స్థానిక అధికారులు గమనించకపోవడంపై ఆయన అసహనం వ్యక్తం చేస్తూ వెంటనే చెత్తా చెదారాన్ని తొలగించారు. ఉద్దేశపూర్వకంగా వైయస్సార్ విగ్రహానికి అవమానపరిచారని ఈ దుశ్చర్యకు పాల్పడిన వారిపై తక్షణమే చర్యలు చేపట్టాలని జీకేవీధి పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయనున్నట్లు ఆయన పేర్కొన్నారు.

అంగన్వాడీ కార్యకర్తలు సమయపాలన పాటించాలి : సిడిపిఓ లక్ష్మీదేవి

గూడెంకొత్తవీధి, ఫిబ్రవరి 27, ప్రభాతవార్త

అంగన్వాడీ కార్యకర్తలు సమయపాలన పాటించాలని జీకేవీధి సిడిపిఓ లక్ష్మీదేవి అన్నారు. మంగళవారం సిబ్బం దితో అత్యవసర సమావేశం నిర్వహించారు. అంగన్వాడీ కార్యకర్తలు ఉదయం తొమ్మిది గంటల నుండి సాయం కాలం నాలుగు గంటల వరకు అంగన్వాడీ కేంద్రంలో ఉండాలని పిల్లల బరువులు ఎత్తు తూకం వేసి రిజిస్టర్‌లో నమోదు చేయాలని, ప్రీ స్కూల్‌కు పిల్లలు అందరూ అంగన్వాడీ కేంద్రానికి హాజరయ్యేలా చర్యలు చేపట్టాలని సూచించారు. పిల్లలందరికీ ప్రీస్కూల్ విద్యను అందించాలని, మెనూ సక్రమంగా అమలు చేయాలన్నారు.తక్కువ బరువున్న పిల్లల పట్ల శ్రద్ధ వహించాలని, గర్భవతులు డెలి వరీ సిద్ధంగా ఉన్న వారిని బర్త్ వెయిటింగ్ హోల్స్‌కి తరలించారని సూచించారు. లబ్ధిదారులందరికీ టిహెచ్ఆర్ సక్రమంగా పంపిణీ చేయాలన్నారు. విధులలో నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవు అన్నారు. సూపర్వైజర్లు వలసమ్మ, మోహిని, కృష్ణకుమారి,రామలక్ష్మి అంగన్వాడీ కార్యకర్తలు, సహాయక సిబ్బంది పాల్గొన్నారు.

వైసిపి యువత పోరును ప్రజలు నమ్మొద్దు

ఏజెన్సీలో డోలిమోత లేని గ్రామాలు చూడాలన్నదే కూటమి ప్రభుత్వ లక్ష్యం -ఏపీఎస్ఆర్టీసీ విజయనగరం జోన్ చైర్మన్- సివేరి దొన్ను దొర

అరకులోయ, మార్చి 11, ప్రభాతవార్త

వైసిపి వివిధ పేర్లతో చేపడుతున్న పోరాటాలను, నేడు చేపట్టబోయే యువత పోరును ప్రజలు నమ్మొద్దని ఏపీఎస్ఆర్టీసీ విజయనగరం జోన్ చైర్మన్ సివేరి దొన్ను దొర అన్నారు. మంగళ వారం విలేకరుల తో ఆయన మాట్లాడుతూ వైసిపి చేసిన తప్పులను కప్పిపుచ్చుకునేందుకు, వివిధ పేర్లతో పోరాటాలను చేస్తున్నట్లు తెలిపారు. గత వైసిపి ప్రభుత్వం నాడు నేడు పేరుతో కొన్ని వేల కోట్ల రూపాయలను బడ్జెట్లో కేటాయించింది అన్నారు. నాడు నేడు పేరుతో అభివృద్ధి సాధిస్తాం అని చెప్పారే తప్ప ఎక్కడ అటువంటి అభివృద్ధి కాన రాలేదన్నారు. గతంలో వైసీపీ ప్రభుత్వం విద్యా వ్యవస్థను ధ్వంసం చేసిందని ఆరోపించారు. పాఠశాల వ్యవస్థను మెరుగు పరచలేదు సరి కదా సమస్యలను సృష్టిం చినట్లు తెలిపారు. గత వైసిపి ప్రభుత్వం చేసిన బకాయిలను ప్రస్తుత కూటమి ప్రభుత్వం దశలవారీగా తీర్చుతున్నట్లు తెలియజేశారు. నాడు నేడు పథకం కింద గత వైసిపి ప్రభుత్వం వేల కోట్ల రూపా యలు బకాయి ఉన్నట్లు చెప్పారు. గతంలో బకాయిలు చెల్లించని వైసీపీ ప్రభుత్వం నేడు ఏ విధంగా ఫీజు పోరు, యువత పోరు వంటి పేర్లతో పోరాటం చేస్తుందని ప్రశ్నించారు. ప్రజలు వీటిని గమనిం చాలని, వైసిపి చేసే పోరాటాలను నమ్మ వద్దన్నారు. ఏజెన్సీ ప్రాంతంలో డోలిమోత లేని గ్రామాలను చూడాలన్నదే కూటమి ప్రభుత్వం లక్ష్యమని, ఆ దిశగా చర్యలు చేపడుతున్నట్లు చెప్పారు. ఏజెన్సీలో అన్ని గ్రామాలకు రోడ్లుతో పాటు విద్యుత్ సదుపా యం కూడా అందుబాటులోకి వస్తుందన్నారు. గిరిజన గ్రామాలు సంపూర్ణంగా అభివృద్ధి చేయాలన్నదే ప్రభుత్వ ఉద్దేశమని స్పష్టం చేశారు. ఈ సమావేశంలో పెదలబుడు మేజర్ పంచాయతీ సర్పంచ్ పెట్టెలి దాసు బాబు, టిడిపి మండల అధ్యక్షులు శెట్టి బాబురావు, పద్మాపురం పంచాయతీ మాజీ సర్పంచ్ లోకోయి మహదేవ్, టిడిపి నాయకులు చందు పాడి, నాగరాజు, త్రినాథ్ తదితరులు పాల్గొన్నారు.

చింతపల్లి ఏరియా ఆసుపత్రిలో కౌన్సెలింగ్ కొరకు ప్రత్యేక సెల్ ఏర్పాటుకు చర్యలు

ఆసుపత్రి అభివృద్ధి కమిటీ చైర్మన్, పాడేరు ఎమ్మెల్యే విశ్వేశ్వర రాజు

చింతపల్లి, మార్చి 11, ప్రభాతవార్త

చింతపల్లి ఏరియా ఆసుపత్రిలో రోగులకు ప్రత్యేకంగా కౌన్సిలింగ్ ఇచ్చేందుకు సెల్‌ను ఏర్పాటు చేసేందుకు చర్యలు చేపడుతున్నామని ఆసుపత్రి అభివృద్ధి చైర్మన్, పాడేరు శాసనసభ్యులు మత్స్యరాస విశ్వేశ్వర రాజు తెలిపారు. మంగళవారం ఆయన స్థానిక ఏరియా ఆసుపత్రిలో ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ ఇందిరా ప్రియాంక అధ్యక్షతన సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏజెన్సీ ప్రాంతంలో ఏ ఆసుపత్రిలోనైనా వైద్యం అందించే వైద్యాధికారులతో పాటు సిబ్బందిని కూడా దేవునితో సమానంగా కొలుస్తారని ఆయన కొనియాడారు ఆసుపత్రికి వచ్చే రోగుల పట్ల మీరు పలకరించే ఆప్యాయత అందించే సేవలే రోగులకు నయమయ్యే అవకాశం ఉంటుందన్నారు ప్రతి ఒక్కరూ తమ ఆసుపత్రికి వచ్చే రోగుల పట్ల స్నేహభావాన్ని కలిగి ఉండాలని, ఆసుపత్రిలో రోగులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా అవసరమైన అన్ని ఏర్పాట్లను చేయాలన్నారు. ప్రత్యేక కౌన్సిలింగ్ కేంద్రం ఏర్పాటుకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. మన్యంలో ఎవరికి ఏ వ్యాధితో వచ్చినప్పటికీ మైదాన ప్రాంతానికి పంపించకుండా సాధ్యమైనంత వరకు ఇక్కడే చికిత్సను అందించాలన్నారు. మైదాన ప్రాంతానికి వెళ్లడానికి అధిక సంఖ్యలో గిరిజనులు నిరకరిస్తారని ఆ దిశగా ఉన్న వారిని ప్రత్యేకంగా కౌన్సిలింగ్ కేంద్రాన్ని ఏర్పాటు చేసి కౌన్సిలింగ్ ఇవ్వవలసిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఆసుపత్రిలో త్రాగునీరు మరుగుదొడ్లు విద్యుత్తు ఫ్యాన్లు వంటి సౌకర్యాలను వెంటనే మెరుగుపరచలన్నారు. ఈ సందర్భంగా పారిశుద్ధ్య కార్మికుల సమస్యలను పరిష్కరించాలని వారు వినతి పత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ కోరారు అనూష దేవి, సర్పంచ్ దుర్యా పుష్పలత, అభివృద్ధి కమిటీ సభ్యులు సాగిన దేవుడమ్మ జల్లిహలియారా అని కవడం ఈశ్వరరావు, వైద్యులు భారతి లావణ్య రుక్మిణి ప్రభావతి రమేష్ సాయి కృష్ణ వైయస్సార్ ఎస్టీ సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జల్లి సుధాకర్ ల్యాబ్ టెక్నీషియన్ అనిల్ పాల్గొన్నారు.

ఏజెన్సీలో గిరిజనేతరులకు పక్కా గృహాలు మంజూరు చేయాలని ఎమ్మెల్యే శిరీష దేవి అసెంబ్లీలో ప్రస్తావించడం తగదు

ప్రభుత్వం 1/70 చట్టం సవరణకు కుట్ర పన్నుతుంది - ఆదివాసీ గిరిజన సంఘం

అరకులోయ, మార్చి 11, ప్రభాతవార్త

రాష్ట్ర శాసనసభలో రంపచోడవరం ఎమెల్యే మిరి యాల శిరీషాదేవి గిరిజనేతరులకు పక్కా గృహాలు మంజూరుకు రాష్ట్ర ప్రభుత్వం అనుమతి మంజూరు చేయాలని చట్టసభలో మాట్లా డడం ఆదివాసులకు ఆదివాసీ హక్కులు, చట్టాలకు ద్రోహం చేయడమేనని, ఆదివాసుల హక్కులు,చట్టాలు జొలికిస్తే సహిం చేది లేదని ఆదివాసీ గిరిజన సంఘం హెచ్చరిం చింది. ఈ మేరకు మంగళవారం ఆదివాసీ గిరిజన సంఘం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ఎస్ ధర్మన్నపడాల్ పొద్దు బాలదేవ్ మాట్లాడుతూ 1952 ముందు నుండి రంపచోడవరం ఏజెన్సీలో నివసిస్తున్న గిరిజనేతరులకు పక్కా గృహాలు నిర్మించుకోవడం కోసం ప్రభుత్వం అనుమతి ఇవ్వాలని రంపచోడవరం ఎమెల్యే అడగడం 1/70 చట్టం ఉల్లంఘించడమే అవుతుందన్నారు. 1/70 చట్టంపై ఇటీవల శాసనసభ స్పీకర్ ప్రకటనకు వ్యతిరేకంగా ఆదివాసులు తిరగబడ్డారని, దీనికి ప్రభుత్వం దిగి వచ్చిందని, రాష్ట్ర ముఖ్యమంత్రి, గిరిజన సంక్షేమశాఖ మంత్రి 1/70 చట్టం రక్షణకై కట్టుబడి ఉన్నామని ప్రకటించడం నిజమేనా లేక ఆదివాసులను నమ్మించి మోసం చేయడమా అనేవారు ప్రశ్నించారు. ఆదివాసీ ప్రజాప్రతినిధి అయివుండి ఆదివాసీ హక్కులు, చట్టాలు నిర్వీర్యం చేసేవిధంగా మాట్లాడడం తగదన్నారు. రాష్ట్ర ప్రభుత్వం 1/70 చట్టం సవరణకు కుట్రలో భాగమేనని అనుమానించాల్సి వస్తుందని, ఎమెల్యే శిరీషాదేవి మాట్లాడిన మాటలు వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఆదివాసులు రాష్ట్రంలో అనేక సమస్యలతో సతమతమవుతున్నారని జీఓ నెంబర్-3 చట్టబద్ధత కల్పించాలని ఆదివాసీ స్పెషల్ డీఎస్పీ నోటిపికేషన్ విడుదల చేయాలని ఆదివాసీ గ్రామాల్లో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని వారు డిమాండ్ చేశారు. ఆదివాసుల సమస్యలపై మాట్లాడకుండా ఏజెన్సీ షెడ్యూల్ ఏరియాలో అక్రమంగా నివసిస్తున్న గిరిజనేతరులకు పక్కా భవనాలు నిర్మించాలని ప్రభుత్వానికి కోరడం 1/70 చట్టం, పెసాచట్టాన్ని ఉల్లంఘించడమేనని తక్షణమే రంప చోడవరం ఎమెల్యే మిరియాల శిరీషాదేవి ఆదివాసీ సమాజానికి క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు.

ప్రజా చైతన్య యాత్ర ప్రారంభం...!

బొజ్జరాయి గూడెంలో ప్రారంభమైన యాత్ర -గ్రామాల్లో తిరుగుతూ కూటూరు గ్రామాలకు చేరుకున్న యాత్ర -గ్రామాల్లో పర్యటిస్తూ సమస్యలు అడిగి తెలుసుకున్న సిపిఎం పార్టీ నాయకులు

కూనవరం, మార్చి 11, ప్రభాతవార్త

రాష్ట్ర సిపిఎం పార్టీ పిలుపు మేరకు మండలం లోని బొజ్జరాయి గూడెంలో ప్రజా చైతన్య యాత్రను ప్రారంభిం చారు. బొజ్జరాయి గూడెంలో ప్రారం భమైన ఈ యాత్ర గ్రామాల మీదుగా సాగింది. గ్రామాల్లో తిరుగుతూ కూటూ రు గ్రామాలకు చేరుకుంది. గ్రామాల్లో పర్యటిస్తూ ప్రజల సమస్యల ను సిపిఎం పార్టీ నాయకులు అడిగి తెలుసుకున్నారు. పొగాకు రైతులతో మాట్లాడారు. పలువురు రైతులు పొగాకు గిట్టుబాటు ధర లేదని తమ ఆవేదన వెళ్లగక్కారు. మండల కార్యదర్శి బాబు బొర్రయ్య, జిల్లా కమిటీ సభ్యులు పాయం ఎ.సీతారామయ్యలు వారితో మాట్లాడారు. ప్రభుత్వాలకు పలు డిమాండ్లతో కూడిన సూచనలు చేశారు. జీవో నెం.3ని వెంటనే అమలు చేయాలన్నారు. 1/70 చట్టాన్ని పటిష్టంగా అమలు చేయాలంటూ డిమాండ్ చేశారు. మండలంలోని ప్రయారిటీ గ్రామాలకు తక్షణమే పరిహారం చెల్లించాలన్నారు. భీమవరం నుండి బురద గూడెం వరకు ఆర్ అండ్ బి రోడ్డు మీదుగా కొత్త విద్యుత్ లైన్ ఏర్పాటు చేయాలన్నారు. ప్రతిఏటా వరదలకు మునుగుతూ ఇబ్బంది పడుతున్న కుటుంబాలకు పరిహారం ఇచ్చి న్యాయం చేయా లన్నారు. స్థానికంగా ఉన్న పాఠశాలలు, అంగన్వాడీలు, రోడ్ల పరిస్థితి చాలా దారుణంగా ఉందన్నారు. వాటికి వెంటనే బడ్జెట్ కేటాయించాలన్నారు. పార్టీలతో సంబంధం లేకుండా ప్రతి నిర్వాసితుడు యాత్రలో భాగస్వామ్యం కావాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో కూటూరు సర్పంచ్ బొగ్గా వెంకమ్మ, ఎంపీటీసీ జయసుధ, మడెం బాబురావు, లింగపురం సర్పంచ్ శంకర్, తెల్లం తమ్మయ్య, నానుపల్లి వెంకటేశ్వరరావు, గుండం బాబురావు, తొండా లక్ష్మణ్, సుమన్, హరీష్, తదితరులు పాల్గొన్నారు.

అంగరంగ వైభవంగా..

నక్కపల్లి, మార్చి 11, ప్రభాతవార్త

శ్రీదేవి భూదేవి సమితుడైన ఉత్తరాంధ్ర కలియుగ దైవం శ్రీ ఉపమాక వెంకటేశ్వర స్వామి వార్షిక కల్యాణోత్సవం అంగరంగ వైభవంగా వేలాది మంది భక్తులు నడుమ ఏర్పాటు చేసిన కళ్యాణ వేదిక వద్ద సోమవారం అర్ధరాత్రి నుంచి మంగళవారం తెల్లవారి స్వామి వరకు ప్రధాన అర్చకులు గొట్టుముక్కల ప్రసాదాచార్యులతో పాటు వేద పండితులు అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ కళ్యాణోత్సవాలకు రాష్ట్ర హోం మంత్రి వంగలపూడి అనిత కుమార్తెతో పాటు తెల్లవారుజాము వరకు కళ్యాణ వేదిక వద్ద ఉండి కన్నులారా స్వామి కళ్యాణాన్ని వీక్షించారు. ముందుగా సోమవారం రాత్రి తీరు వీధిలో ఉత్సవమూర్తులకు ఎదురు సన్నాహా మహోత్సవ వేడుక జరిగింది. ఇందులో పెళ్లి మాటలు తెలుగు పండితురాలు డాక్టర్ గాయత్రీ దేవి నిర్వహించారు. కార్యక్రమంలో అనిత తన కుమార్తెతో కలిసి పాల్గొని ఆద్యంతం వీక్షించారు. పెళ్లి మాటలు తర్వాత స్వామివారిని గరుడ వాహనం, అమ్మవార్లను శేష వాహనంపై తీసుకువచ్చి రథంపై అలంకరించారు. తర్వాత భక్తుల వేలమంది భక్తుల గోవింద నామ స్మరణతో రథం సేవ జరిపారు. దీనిలో భాగంగా దారి పొడవునా గోవిందా అంటూ రథాన్ని తీరువీధుల్లో తిప్పి ఆలయానికి తీసుకెళ్లారు. అనంతరం ఆలయం వద్ద ఏర్పాటు చేసిన పెళ్లి మండపంపై స్వామివారికి కళ్యాణ ఘట్టాన్ని ఏర్పాటు చేశారు. దీనిలో భాగంగా ప్రధాన అర్చకులు ప్రసాదాచార్యులు అర్చకులు వేద పండితులు అర్ధరాత్రి తర్వాత కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ వేడుకలోనూ మంత్రి అనిత చివరి వరకు కార్యక్రమాన్ని తిలకించి అనంతరం విజయవాడ వెళ్లారు. కల్యాణానికి సంబంధించి ఒక్కో ఘట్టాన్ని పండితులు భక్తులకు వివరిస్తూ చేసిన వేడుక చాలా చక్కగా సాగింది. కార్యక్రమం జరుగుతున్నంత సేపు భక్తులు గోవింద నామస్మరణ చేశారు. వేడుకను వేడుకలు డి.ఎస్.పి శ్రీనివాసరావు నియోజకవర్గం ముగ్గురు సిఐలు కే. కుమార్ స్వామి, ఎల్. రామకృష్ణ ,జి. అప్పన్న, ఎస్సై సన్నీ బాబు లు భద్రతా ఏర్పాట్లు పర్యవేక్షించారు. కళ్యాణాన్ని తిలకించేందుకు భక్తులు భారీ ఎత్తున రావడంతో ఈ ప్రాంతం కిక్కిరిసిపోయింది. కోలాటాలు, తప్పెటగుళ్ళు తోడపెద్దులు అలరించాయి. ఈ కళ్యాణ ఘట్టంలో హోం మంత్రి వంగలపూడి అనిత పాటు టిడిపి మండల శాఖ అధ్యక్షులు కొప్పిశెట్టి వెంకటేష్, మాజీ చైర్మన్ కొప్పిశెట్టి బుజ్జి, కొప్పిశెట్టి కొండబాబు, ఆకేటి గోవిందరావు, సిహెచ్ అర్ ఎస్ ఎన్ రాజు (పెంకులు రాజు) ,కురం దాసు నూకరాజు తదితరులు ఉన్నారు. ఇది ఇలా ఉండగా ఉత్తరాంధ్రలోనే అతిపెద్ద కార్యక్రమం కావడంతో ఎటువంటి అవాంఛనీయమైన సంఘటనలు జరగకుండా జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు డిఎస్పి పోతిరెడ్డి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో కే. కుమారస్వామి తో పాటు సర్కిల్ సిఐలు ఎస్సైలు, ఇతర సిబ్బంది బాధ్యతగా తీసుకున్న చర్యలు తో పాటు ఎక్కడ ఎటువంటి పరిస్థితి ఎదురు కాకపోవడంతో ఊపిరి పీల్చుకున్నారు.

బుద్ధిమాంద్యం గల చిన్నారులపై ..

7వ పేజీ తరువాయి....

విజయ్ కుమార్ అసెంబ్లీలో ప్రస్తావించారు. ఈ నియామకాల ద్వారా ఆయా కుటుంబాల మీద ఆర్థిక భారం తగ్గించడంతో పాటు మానసిక ఒత్తిడి నుంచి కూడా తల్లిదండ్రులను ఆదుకోగలుగుతామని అని చెప్పారు. ఈ అంశంపై మంత్రి లోకేష్ సానుకూలంగా స్పందించారు. బుద్ధి మాంద్యం గల పిల్లల అంశాన్ని పరిగణలోకి తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ అంశం మీద అధ్యయనానికి ప్రత్యేక కమిటీ నియమించేందుకు లోకేష్ ముందుకు వచ్చారు. స్పీకర్ అయ్యన్నపాత్రుడు కూడా కమిటీ సభ్యుల ఎంపిక వ్యవహారంలో కూడా సలహాలు సూచలు చేయాలని కోరారు. కూటమి ప్రభుత్వం అన్ని వర్గాల ప్రజలకు అండగా నిలిచేందుకు వీలుగా ప్రణాళికలు రూపకల్పన చేస్తుంది. ప్రజలకు ఏం కావాలో అది చేయడమే ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ లక్ష్యమని వారిచ్చిన స్ఫూర్తిని కూటమి శాసన సభ్యులుగా మేమంతా ముందుకు తీసుకువెళ్తాం అని విజయ్ కుమార్ వివరించారు.

చెత్త నుండి సంపద దిశగా..

7వ పేజీ తరువాయి....

నిర్వహించాలన్నారు. ఈ-వేస్ట్, పేపర్, ప్లాస్టిక్ తదితర వ్యర్థాలను రీసైక్లింగ్ చేయడం ద్వారా ఆర్థిక అభివృద్ధిని పెంచుకోవచ్చన్నారు. సి అండ్ డి వేస్ట్ ప్లాంట్ ను వినియోగంలోనికి తీసుకురావాలన్నారు. ఇంటింటి నుండి విభజించిన వ్యర్థాల సేకరణ, వాహనాల ద్వారా తరలింపు, వాటి బరువు ప్రక్రియను నిరంతరం పర్యవేక్షించాలని, అలాగే మెటీరియల్ రికవరీ ఫెసిలిటీ (ఎం ఆర్ ఎఫ్) కేంద్రాలను ప్రారంభించాలని, నగరంలో పరిసరాల పరిశుభ్రతను పాటించడం ద్వారా విశాఖ నగరం మరింత సుందరంగా అభివృద్ధి చెందడమే కాకుండా ఇతర రాష్ట్రాలు, దేశాల నుండి పెట్టుబడులు వచ్చి రాష్ట్రం ఆర్థికంగా అభివృద్ధి చెందుతుందన్నారు. పారిశుద్ధ్య కార్యక్రమాలు నిరంతరం పరిశుభ్రతతో నిర్వహించాలని లేకపోతే ప్రజల ఆరోగ్యానికి ముప్పు ఏర్పడుతుందని, పారిశుధ్య నిర్వహణ పనులకు, అపరిశుభ్ర ప్రదేశాలను గుర్తించేందుకు ప్రత్యేకంగా డ్రోన్ సర్వేల ప్రక్రియకు ప్రణాళికలను చేపట్టాలని అదనపు కమిషనర్ సోమన్నారాయణకు చైర్మన్ సూచించారు. లిక్విడ్ వేస్ట్ మేనేజ్మెంట్ దిశగా 3 సీవరేజ్ ట్రీట్మెంట్ ప్లాంట్ల కొరకు, మొబైల్ టాయిలెట్లు, బాతింగ్ క్యూబికల్స్, అదనంగా పబ్లిక్ టాయిలెట్లు ఏర్పాటు కొరకు ప్రణాళికలను చేపట్టామన్నారు. నగరంలో ఉన్న ప్రజా మరుగుదొడ్లను మెరుగుపరచాలని, అదనపు మరుగుదొడ్ల కొరకు ప్రతిపాదనలను సమర్పించాలని ప్రధాన వైద్యాధికారికి చైర్మన్ ఆదేశించారు. నిత్యం జిందాల్ పవర్ ప్లాంట్ నుండి వస్తున్న ఎంత యాష్ ను ల్యాండ్ ఫిల్ చేస్తున్నారని ఆ సంస్థ ప్రతినిధి సతీష్‌ను అడిగి తెలుసుకుని, సైంటిఫిక్ ల్యాండ్ ఫిల్ పై ప్రత్యేక పర్యవేక్షణ జరపాలని ప్రధాన ఇంజనీర్ శివ ప్రసాదరాజుకు చైర్మన్ ఆదేశించారు. అనంతరం గాజువాక గార్బేజ్ ట్రాన్స్ఫర్ స్టేషన్ వలన ఆ ప్రాంత ప్రజల ఆరోగ్యాలకు ముప్పు కలుగుతున్నందున అక్కడ నుండి తరలించాలని కార్పొరేటర్ గంధం శ్రీనివాసరావు చైర్మన్ ను కోరగా, "డంప్ యార్డ్ ఫ్రీ స్టేట్" గా రాష్ట్రాన్ని అభివృద్ధి చేసేందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రణాళికలను చేపడుతున్నారని, డంప్ యార్డ్ ప్రాంతాలు అన్నిటిని కూడా గ్రీన్ స్పేస్ లు గా పచ్చదనంతో మలిచేందుకు రానున్న రోజుల్లో ప్రక్రియ జరుగనున్నదని చైర్మన్ తెలిపారు. దేశంలోనే 4వ పరిశుభ్ర నగరంగా ఉన్న విశాఖ నగరాన్ని 2024 స్వచ్ఛ సర్వేక్షన్ ర్యాంకింగ్లో ప్రథమ స్థానం సాధనకు ప్రజాప్రతినిధులు, కార్పొరేటర్లు, ముఖ్యంగా ప్రజలు సహకరించాలని, జివిఎంసి యంత్రాంగం ప్రత్యేక దృష్టి సారించాలని చైర్మన్ విజ్ఞప్తి చేశారు. అనంతరం పాత్రికేయ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశం అనంతరం టౌన్ కొత్త రోడ్డు వద్ద ఉన్న సీవరేజ్ ట్రీట్మెంట్ ప్లాంట్ ను, ల్యాబ్ ను పరిశీలించి శుద్ధి చేసిన నీటిని తనిఖీ చేసారు. అనంతరం కాపులుప్పాడ డంపింగ్ యార్డులో నున్న జిందాల్ పవర్ ప్లాంట్ ను పరిశీలించిన అనంతరం పవర్ పాయింట్ ద్వారా జిందాల్ ప్రతినిధులు వివరించిన విషయాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం బయోమైనింగ్ యార్డులో సుమారు 8 ఎకరాల్లో 4000 పండ్ల మొక్కలతో ప్రారంభించిన స్థలంలో చైర్మన్ మొక్కలను నాటి ఈ ప్రదేశం కాలుష్య నివారణకు దిక్సూచిగా, పచ్చదనాన్ని పెంపొందిస్తూ రాష్ట్రానికి ఆదర్శంగా ఈ బయోమైనింగ్ యార్డ్ గ్రీన్ స్పేస్ గా నిలిచిందని ప్రశంసించారు. ఈ కార్యక్రమాలలో స్వచ్ఛ ఆంధ్ర కార్పొరేషన్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ అర్జునరావు,టిడిపి ఫ్లోర్ లీడర్ పీల శ్రీనివాసరావు జనసేన పార్టీ ఫ్లోర్ లీడర్ బిశెట్టి వసంత లక్ష్మి, బిజెపి ఫ్లోర్ లీడర్ గంకల కవిత, పలువురు కార్పొరేటర్లు, జీవీఎంసీ అదనపు కమిషనర్లు డి.వి. రమణమూర్తి, ఎస్.ఎస్.వర్మ., పర్యవేక్షక ఇంజనీర్లు, డిడిహెచ్ ఎం.దామోదర రావు, కార్యనిర్వాహక ఇంజనీర్లు, సహాయ వైద్యాధికారులు, శానిటరీ సూపర్వైజర్లు తదితరులు పాల్గొన్నారు.

రేషన్ సరుకుల పంపిణీలో అలసత్వం వద్దు

7వ పేజీ తరువాయి....

54వ వార్డు నలంద నగర్ అంగన్వాడీ కేంద్రాన్ని సందర్శించి, గర్భిణీలు, బాలింతలు, చిన్నపిల్లలకు అందిస్తున్న పోషక ఆహారం, టేక్-హోమ్ రేషన్, రిజిస్టర్లను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. ఎమ్మెల్ఎస్ పాయింట్‌లో నాణ్యత ప్రమాణాల తనిఖీ నిర్వహించి, కఠిన నిబంధనలను పాటించాలని అధికారులను ఆదేశించారు. అనంతరం,

SBI స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

స్ట్రెస్డ్ అస్సెట్స్ రికవరీ బ్రాంచి, పరిపాలన కార్యాలయ ప్రాంగణం, బాలాజీ నగర్, సీరిపురం, విశాఖపట్నం

అమ్మకము కొరకు ముందస్తు ప్రకటన

SARFAESI చట్టం 2002 యొక్క సెక్యూరిటీ ఇంటరెస్ట్ ఎన్‌ఫోర్స్‌మెంట్ రూల్స్, 2002 లోని రూల్ 8 (6) ప్రకారం జారీ చేయడమైనది.

టు,

ఋణగ్రహీత చిరునామా: మెస్సర్స్ శ్రీ సాయి సీఫుడ్స్, ప్రాతినిధ్యం వహిస్తున్న వారు 1) శ్రీ మంగదొడ్డి సురేంద్ర, 2) శ్రీమతి మంగదొడ్డి రేవతి దేవి, ఫ్లాటు నెం. 60, ఇండస్ట్రియల్ ఎస్టేట్ భీమవరం, పశ్చిమగోదావరి జిల్లా-534203. మెస్సర్స్ శ్రీ సాయి సీఫుడ్స్, ప్రాతినిధ్యం వహిస్తున్న వారు 1) శ్రీ మంగదొడ్డి సురేంద్ర, 2) శ్రీమతి మంగదొడ్డి రేవతి దేవి, డి.నెం. 19-16-126/2, దిరుసుమర్రు రోడ్డు, మురళీకృష్ణ నగర్, విఎస్‌కె డిగ్రీ కాలేజీ, భీమవరం-534201. శ్రీ మంగదొడ్డి సురేంద్ర, తండ్రి: ఎం.మాధవరావు, డి.నెం. 19-16-126/2, దిరుసుమర్రు రోడ్డు, మురళీకృష్ణ నగర్, విఎస్‌కె డిగ్రీ కాలేజీ, భీమవరం-534201. శ్రీమతి మంగదొడ్డి రేవతి, భర్త: ఎం.సురేంద్ర, డి.నెం. 19-16-126/2, దిరుసుమర్రు రోడ్డు, మురళీకృష్ణ నగర్, విఎస్‌కె డిగ్రీ కాలేజీ, భీమవరం-534201. మెస్సర్స్ శ్రీ సాయి సీఫుడ్స్, ప్రాతినిధ్యం వహిస్తున్న వారు 1) శ్రీ మంగదొడ్డి సురేంద్ర, 2) శ్రీమతి మంగదొడ్డి రేవతిదేవి, ఫ్లాటు నెం. 63,64,65,66 & 67, ఐడిఎ నెల్లిమర్ల, విజయనగరం-535002. శ్రీ మంగదొడ్డి సురేంద్ర, తండ్రి: ఎం.మాధవరావు, 19-22-5/1ఎ, కాపు కళ్యాణ మండపం వీధి, వార్డు-26, బ్యాంక్ కాలనీ, భీమవరం, పశ్చిమగోదావరి జిల్లా-534201. శ్రీమతి మంగదొడ్డి రేవతి దేవి, భర్త: ఎం.సురేంద్ర, 19-22-5/1ఎ, కాపు కళ్యాణ మండపం వీధి, వార్డు-26, బ్యాంక్ కాలనీ, భీమవరం, పశ్చిమగోదావరి జిల్లా-534201.

సర్ / మేడమ్

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ & ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్ 2002 లోని సెక్షన్ 13(12) దీనితో చదువుకోలసిన సదరు రూల్స్‌లోని రూల్ 3 ప్రకారం ఋణగ్రహీతలకు **స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా** యొక్క అధీకృత అధికారి **తేది. 04-12-2021**న జారీచేసిన డిమాండ్ నోటీసులో తెలిపిన విధంగా **తేది. 01-12-2021** నాటికి చెల్లించవలసిన బకాయి మొత్తం **రూ. 4,19,89,753/-** (అక్షరాల నాలుగు కోట్ల పంతొమ్మిది లక్షల ఎనభై తొమ్మిది వేల ఏడు వందల యాభై మూడు రూపాయలు మాత్రమే) + **తేది. 02.12.2021** నుండి కాంట్రాక్చువల్ రేటు ప్రకారం తదుపరి వడ్డీ, వ్యయాలు, ఛార్జీలు మరియు ఇతర ఖర్చులు వసూలు నిమిత్తం పైన తెలిపినట్లు 60 రోజులలోగా చెల్లించవలసినదిగా తెలియజేయడమైనది.

మీరు మొత్తం ఋణాలను తిరిగి చెల్లించడంలో విఫలమైనందున సదరు ఆస్తులను సెక్షన్ 13(4) దీనితో సదరు రూల్స్‌లోని రూలు 8(1) ప్రకారం అధీకృత అధికారి సదరు తనఖా ఆస్తిని **తేది. 16.06.2023**న స్వాధీనం చేసుకున్నారు. సదరు స్వాధీనత నోటీసును **తేది. 18-06-2023**న (ఈనాడు : పశ్చిమగోదావరి + విజయనగరం & అమరావతి కృష్ణా జిల్లా ఎడిషన్స్ (తెలుగు) మరియు టైమ్స్ ఆఫ్ ఇండియా : విజయవాడ & విశాఖపట్నం ఎడిషన్స్ (ఇంగ్లీష్)) దినపత్రికలలో రూలు 8(2) ప్రకారము ప్రచురించడమైనది.

తనఖా ఉంచిన దిగువ తెలిపిన ఆస్తులపై గల **తేది. 04-12-2021**న డిమాండ్ నోటీసులో పేర్కొన్న బకాయి మొత్తమును ఈ నోటీసు తేది నుండి 30 రోజులలోగా చెల్లించవలెను. లేని యెడల సదరు ఆస్తులు విక్రయించుటకు బహిరంగ వేలం కొరకు బిందర్లు / కొటేషన్లు సాధారణ ప్రజానీకం వద్ద నుండి ఆహ్వానించబడును.

స్థిరాస్తి వివరములు

ఆస్తి నెం. 1: శ్రీ మంగదొడ్డి సురేంద్ర గారిచే తనఖాపెట్టబడిన ఆస్తి: **రిజిస్టర్డ్ డాక్యుమెంట్ నెం. 150/2015, తేది: 08-01-2015** ప్రకారం: పశ్చిమగోదావరి జిల్లా, భీమవరం మున్సిపల్ ఏరియా, గునుపూడి గ్రామం, (సమీప డోర్ నెం. 8-7-17), సర్వే నెం. 151, 152/2, 152/3, 153/1, 153/2 మరియు 157లోని ఫ్లాటు నెం. 60లో 260.00 చ.గజాల స్థలం అందు గల జి+3 నివాస భవనం యావత్తు ఆస్తి శ్రీ మంగదొడ్డి సురేంద్రగారికి చెందినది. **హద్దులు: తూర్పు:** గాది సాయిబాబా గారి ఫ్లాటు నెం. 72, **పడమర:** 40' వెడల్పు రోడ్డు, **ఉత్తరం:** గాది అనంత లక్ష్మి గారి ఫ్లాటు నెం. 59, **దక్షిణం :** కామినేని శ్రీకృష్ణ గారి ఫ్లాటు నెం. 61.

ఆస్తి నెం. 2: శ్రీ మంగదొడ్డి సురేంద్ర గారిచే తనఖాపెట్టబడిన ఆస్తి: **రిజిస్టర్డ్ డాక్యుమెంట్ నెం. 5062/2014, తేది: 16-07-2014** ప్రకారం: పశ్చిమగోదావరి జిల్లా, భీమవరం మండలం, (జగదీష్ మెరైన్ ఎక్స్‌పోర్ట్ కంపెనీ ఏరియా), కొమరాడ రోడ్డు దగ్గర, రాయలం గ్రామ పంచాయితీ, రాయలం గ్రామం సర్వే నెం. 224లోని ఎ. 0.17 సెంట్లు (822.80 చ.గజాలు) భూమి అందు ఏవైనా నిర్మాణాలు ఉన్నచో వాటితో సహా శ్రీ మంగదొడ్డి సురేంద్ర గారికి చెందినది. **హద్దులు: తూర్పు:** 50 లింకుల రోడ్డు, **పడమర:** అమ్మకందారుల ఆస్తి, **ఉత్తరం:** విజ్జరోతు భోగేశ్వరరావు మరియు ఇతరులు విక్రయించిన భూమి, **దక్షిణం:** గొలుగూరి నాగిరెడ్డి గారి భూమి.

ఆస్తి నెం. 3: శ్రీమతి మంగదొడ్డి రేవతిదేవి గారిచే తనఖాపెట్టబడిన ఆస్తి: **రిజిస్టర్డ్ డాక్యుమెంట్ నెం. 1768/2015, తేది: 03-03-2015** ప్రకారం: కృష్ణా జిల్లా, మచిలీపట్నం పట్టణం, మాచవరం, సమీప డోర్ నెం. 16/447, 16వ వార్డు, ఆర్‌యస్ నెం. 312, 311, 311/1లోని 373 చ.గజాలు భూమి శ్రీమతి మంగదొడ్డి రేవతి దేవి గారికి చెందినది. **హద్దులు: తూర్పు:** పచ్చాల వెంకట్రావు గారి స్థలం, **పడమర:** 20 అ.ల వెడల్పు రోడ్డు, **ఉత్తరం:** రెబ్బా సతీష్ గారి స్థలం, **దక్షిణం :** 10 అ.ల వెడల్పు రోడ్డు.

ఆస్తి నెం. 4: శ్రీమతి మంగదొడ్డి రేవతిదేవి గారిచే తనఖాపెట్టబడిన ఆస్తి: **రిజిస్టర్డ్ డాక్యుమెంట్ నెం. 1769/2015, తేది: 03-03-2015** ప్రకారం: కృష్ణా జిల్లా, మచిలీపట్నం పట్టణం, మాచవరం, సమీప డోర్ నెం. 16/447, 16వ వార్డు, ఆర్‌యస్ నెం. 312, 311, 311/1లోని 436 చ.గజాలు భూమి శ్రీమతి మంగదొడ్డి రేవతి దేవి గారికి చెందినది. **హద్దులు: తూర్పు:** పినిశెట్టి కామేశ్వరరావు గారి స్థలం, **పడమర:** కన్నా మురళి గారి స్థలం, **ఉత్తరం:** 10 అ.ల వెడల్పు రోడ్డు, **దక్షిణం :** శలపాటి లక్ష్మీపతి గారి స్థలం.

తేది: 07-03-2025
ప్రదేశం: విశాఖపట్నం

సం/- అధీకృత అధికారి,
స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

జనసేన పార్టీ ఆవిర్భావ దినోత్సవ సభను విజయవంతం చేయాలి

జనసేన నాయకుడు గురాన అయ్యలు

విజయనగరం, మార్చి 11 ప్రభాతవార్త ప్రతినిధి

ఈ నెల 14న పిఠాపురంలో జరిగే జనసేన పార్టీ ఆవిర్భావ దినోత్సవాన్ని నాయకులు, కార్యకర్తలు విజయవంతం చేయాలని జనసేన నేత గురాన అయ్యలు పిలుపునిచ్చారు. మంగళవారం గురాన అయ్యలు కార్యాలయంలో పాత్రికేయుల సమావేశం ఏర్పాటు చేశారు. ముందుగా ఆయన పార్టీ ఆవిర్భావ దినోత్సవానికి సంబంధించిన జెండాలను జన సైనికులకు పంపిణీ చేశారు...అనంతరం గురాన అయ్యలు మాట్లాడుతూ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని ప్రతి జనసైనికుడి ఇంటి పై పార్టీ జెండా ఎగురవేయాలని సూచించారు..తన కార్యాల యంలో పార్టీ జెండాలు అందుబాటులో వున్నాయని తెలియజేశారు...విజయనగరం నియోజకవర్గం నుండి 6 బస్సులు, 50 కార్లు ద్వారా జనసైనికులు, వీర మహిళలు ఆవిర్భావ సభకి బయలదేరుతు న్నారని తెలియజేశారు. పార్టీలో ఎలాంటి గ్రూప్‌లు లేవన్నారు...విజయనగరంలో జరిగిన సన్నాహక సభకి సమాచారం లేకపోవడం,అదే రోజు కాకినాడలో లాజిస్టిక్స్ కమిటీ మీటింగ్ ఉండటంతో... సన్నాహక సభకి తాను హాజరుకాలేకపోయానని వివరణ ఇచ్చారు. తనకి ఎలాంటి గ్రూప్‌తో సంబంధం లేదన్నారు...కేవలం తనది పవన్ కళ్యాణ్ గ్రూప్ మాత్రమేనన్నారు...అధినేత, పార్టీ పెద్దల సూచనల మేరకు పార్టీని బలోపేతం చేయడానికి శక్తి వంచన లేకుండా పనిచేస్తానని తెలియజేశారు.

యువత పోరు...హాస్యాస్పదం

టీఎన్ఎస్ఎఫ్ నాయకుల ఆక్షేపణ

విజయనగరం, మార్చి 11 ప్రభాతవార్త ప్రతినిధి

ఈనెల 12వ తేదీన వైసీపీ చేపట్టే యువత పోరు కార్యక్రమం హాస్యాస్పదమని టీఎన్ఎస్ఎఫ్ నాయకుడు ఆక్షేపించారు. ఫీజు రీఎంబర్స్‌మెంట్, వసతి దీవెన సకాలంలో చెల్లించని వైసీపీ తగుదునమ్మా అంటూ యువత పోరు కార్యక్రమం నిర్వహిస్తోందని ఎద్దేవా చేశారు. మంగళవారం తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో టీఎన్ఎస్ఎఫ్ నాయకులు చీమల సంతోష్, బెవర భరత్, గేదెల సతీష్ మాట్లాడుతూ తన ఐదేళ్ళ పాలనలో జగన్‌కి గుర్తుకు రాని రీఎంబర్స్‌మెంట్, వసతి దీవెన ఇప్పుడు గుర్తొంచిందా అని ప్రశ్నించారు. టీడీపీ హయాంలో విద్యార్థుల తరపున వారి ఫీజులను నేరుగా కళాశాల యాజమాన్యాలకే చెల్లించిందని గుర్తు చేశారు. కానీ జగన్ మాత్రం ప్రచారార్భాటంతో విద్యా దీవెన అంటూ విద్యార్థుల్ని, వారి తల్లిదండ్రుల్ని మోసం చేశారని ఆరోపించారు. పోనీ ఇచ్చింది కూడా సకాలంలో ఇచ్చాడా అంటే అదీ లేదని, ఫీజు సొమ్ము ఎప్పుడు వారి ఖాతాలో వేసేవాడో ఎవరికీ తెలియదని విమర్శించారు. ఈ కారణంగానే కళాశాల యాజమాన్యాలు ఫీజుల కోసం విద్యార్థుల్ని వేధించాయని, కొన్ని చోట్ల హాల్ టిక్కెట్లు కూడా ఇవ్వకుండా ఇబ్బందులకు గురి చేశాయని అన్నారు. పదవి నుంచి దిగిపోయేప్పుడు కూడ బటన్ నొక్కి డ్రామా ఆడడంతో పాటు బకాయిలు పెట్టి పోయాడని అపహాస్యం చేశారు. రైతు పోరు అట్టర్ ఫ్లాప్ అయినట్టే యువత పోరు కార్యక్రమం కూడా అదే బాటలో ఉంటుందని ఆక్షేపించారు. మైలిపిల్లి వాసు, మన్మథ, కోండ్రు సాయి, కాళ్ళ గౌరి, వడ్డి విజయ్, దిలీప్, భరత్ తదితరులు కూడా పాత్రికేయుల సమావేశంలో పాల్గొన్నారు.

ఫీజు పోరుకు తరలిరండి : వైసిపి జిల్లా ప్రచార అధ్యక్షులు వలి రెడ్డి..

చీపురుపల్లి, మార్చి 11 ప్రభాతవార్త :

ఈనెల 12న విజయనగరం జిల్లా కలెక్టరేట్ కార్యాలయం వద్ద జిల్లా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో చేపడుతున్న ఫీజు పోరు నిరసన కార్యక్రమానికి జిల్లా నలుమూలల నుండి నాయకులు కార్యకర్తలు తరలిరావాలని జిల్లా వైఎస్ఆర్ పార్టీ ప్రచార అధ్యక్షులు వలి రెడ్డి శ్రీనివాస నాయుడు పిలుపునిచ్చారు. మంగళవారం నాడు చీపురుపల్లిలో ఆయన విలేకరులతో మాట్లాడారు.ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి వైస్ జగన్‌మోహన్ రెడ్డి ఆదేశానుసారం శాసనమండలి ప్రతిపక్ష నేత బొత్స సత్యనారాయణ నేతృతంలో జిల్లా పరిషత్ చైర్మన్, జిల్లా పార్టీ అధ్యక్షులు మజ్జి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో కూటమి ప్రభుత్వం విద్యార్థులకు ఫీజు రీయాంబర్స్‌మెంటు నిధులు విడుదల చేయనందున విద్యార్థులకు మద్దతుగా నిరసన కార్యక్రమం చేపడుతున్నామన్నారు. విజయనగరం జిల్లా కలెక్టరేట్ నందు ఫీజు పోరు నిరసన కార్యక్రమం మరియు గౌరవ జిల్లా కలెక్టర్ గారికి వినతిపత్రం అందజేయు కార్యక్రమం తలపెట్టనున్న నేపథ్యంలో విజయనగరం జిల్లా నుండి ఎమ్మెల్సీలు, మాజీ ఎంపీ, ఎమ్మెల్యేలు వైస్సార్ కాంగ్రెస్ పార్టీ వివిధ హోదాలలో ఉన్న నాయకులు, సర్పంచ్ ఎంపీటీసీ లు మరియు వైసిపి శ్రేణులు పెద్దఎత్తున హాజరై ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయగలరని ఆయన కోరారు.

చెత్త నుండి తయారుచేసిన సంపద కేంద్రాలను సందర్శించిన ప్రత్యేక అధికారి

పాచిపెంట, మార్చి 11 ప్రభాతవార్త :

పాచిపెంట మండల ప్రత్యేకాధికారి వారితో కలసి పాచిపెంట మండలంలో గల పాచిపెంట గ్రామ పంచాయితీ మరియు పి.కోనవలస గ్రామ పంచాయతీ ల్లో చెత్త నుండి సంపద తయారీ కేంద్రాలను మండల ప్రత్యేక అధికారి రాధాకృష్ణ మంగళవారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సచివాలయం కార్యదర్శులకు వర్మిని అధికంగా అభివృద్ధి చేయాలని ఆయన సూచించారు. పొడి తడి చెత్తలను వేరు చేసే మరింత సంపదను తయారు చేయవచ్చని ఆయన సిబ్బంద తెలియచేశారు . ఈయన వెంట మండల అభివృద్ధి అధికారి బి వి జె పాత్ర పాల్గొన్నారు.

విజయనగరం పార్వతీపురం మన్యం
వార్త
25 Glorious years

ప్రభుత్వ సంక్షేమ పథకాల అమ్మలపై దృష్టి : రాష్ట్ర కార్యదర్శి వీరేష్ చంద్ర దేవ్

కురుపాం, మార్చి 11 ప్రభాతవార్త

ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమంలు ప్రతి ఒక్కరికి చేరువ అవ్వాలని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి వైరు చర్ల వీరేష్ చంద్ర దేవ్ అన్నారు.మంగళవారం కురుపాం నియోజకవర్గం ఏజెన్సీ ప్రాంతాలలో ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాలు అమలు అవుతున్న తీరుపై గిరిజనులకు అడిగి తెలుసుకున్నారు . మండలంలో ఏజెన్సీ ప్రాంతాల్లో ఆయన పర్యటించి అక్కడ ఉన్న గిరిజన లతో మమకమై వారి సమస్యలను తెలుసుకున్నారు. ముఖ్యంగా మహిళలతో కలిసి వారికి ప్రభుత్వం అందజేస్తున్న సంక్షేమ పథకాలను ఏ విధంగా అందుతుందో అడిగి తెలుసుకున్నారు. కురుపాం మండలం ఊరిడి పంచాయతీ కొండబారిడి గ్రామం, మొండెంఖల్లు పంచాయతీ మొండెంఖల్లు, చప్పగొత్తిలి పంచాయతీ అరికీకోరిడి గ్రామాల్లో సుడిగాలి పర్యటన చేశారు.ఈ కార్యక్రమంలో బిద్దిక పద్మావతి, మాజి జిల్లా కో అప్షన్ సభ్యులు, మాజి ఎంపీపీ రమణమూర్తి టీడీపి నాయకులు కార్యకర్తలు పాల్గున్నారు.

గరివిడిలో జాతీయస్థాయి ఆహ్వాన నాటికల పోటీలకు సన్నాహాలు

గరివిడి, మార్చి 11 ప్రభాతవార్త

గరివిడి లో జాతీయ స్థాయి ఆహ్వాన నాటికలు పోటీలు నిర్వహణ కు గరివిడి నాటక కళా పరిషత్ సన్నాహాలు చేపట్టింది. ఇప్పటికే స్థానికంగా కళాకారులు, మేధావులు, స్వచ్ఛంద సంస్థ ప్రతినిధులు, పూర్వ కళాశాల ప్రిన్సిపాల్స్,రాజకీయ ప్రముఖులు, పుర జనులు తో మూడు సమావేశాలను కళాకారుల కమిటీ నిర్వహించింది. జాతీయ స్థాయి ఆహ్వాన నాటికల పోటీలు నిర్వహణ తో గరివిడి సాంస్కృతిక ఉత్సవాలు కి వేదిక కానుంది. మే నెల లో ఈ ఉత్సవాలు నిర్వహణ కు ఏర్పాట్లు ముమ్మరం చేశారు. పోటీలు నిర్వహణ సన్నాహక సమావేశంలో ఎస్.ఎం.ఎస్. డైరెక్టర్ వాకాడ గోపి, టెలివిజన్ సీరియల్ దర్శకుడు కంబాల ఉమామహేశ్వరరావు, జాతీయ స్థాయి నాటిక పోటీల నిర్వహణ కర్త ముదునూరు జగన్నాధరాజు,జాతీయ స్థాయి నాటిక పోటీల ఉత్తమ దర్శక అవార్డు గ్రహీత,ఉత్తమ రచయిత,కె.కె.ఎల్.స్వామి, సహాయ్ స్వచ్ఛంద సంస్థ అధ్యక్షుడు ఉప్పు శ్రీనివాసరావు, జెడ్పిటిసి సభ్యుడు వాకాడ శ్రీను, శ్రీరాం నగర్ ఎస్.డి.ఎస్.స్వయం ప్రతిపత్తి కళాశాల పూర్వ ప్రిన్సిపాల్స్ జి ఏ ఎన్ రాజు,కుప్పిలి చంద్రమౌళి పట్నాయక్,సంస్థ అధ్యక్షుడు బి ఎస్.ఎన్ రాజు,సర్పంచ్ ప్రతినిధి పి.కుమార్, శివకు కాంతారావు తదితరులు పాల్గొన్నారు. పలువురు దాతలు విరాళాలు అందించి సాంస్కృతిక ఉత్సవానికి చేయూత నందించారు.కాగా మార్చి 23 న జరిగే సన్నాహక సమావేశంలో జాతీయ స్థాయి ఆహ్వాన నాటిక పోటీలు నిర్వహణ తేదీలు వెల్లడించనున్నట్లు కమిటీ సభ్యులు తెలిపారు. గతంలో జాతీయ స్థాయి నాటిక పోటీలు నిర్వహించిన గరివిడి గడ్డపై మరోసారి జాతీయ ఆహ్వాన నాటిక పోటీలు నిర్వహణకు గరివిడి నాటక కళా పరిషత్ సన్నద్ధం కావడం ముదావహం.

పోలమాంబను దర్శించుకున్న ఎమ్మెల్సీ

మక్కువ మార్చి 11 ప్రభాతవార్త:

శంబర పోలమాంబ అమ్మవారిని ఉపాధ్యాయ ఎమ్మెల్సీ గాదే శ్రీనివాసులు నాయుడు మంగళవారం దర్శించుకున్నారు. ఆలయ కార్యనిర్వాహక అధికారి వివి సూర్యనారాయణ ఎమ్మెల్సీకి అమ్మవారి ఫోటోను బహూకరించి దుశ్శాలువతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఉత్సవ కమిటీ చైర్మన్ నైదాన తిరుపతిరావు, ఎంపీటీసీ తీల్ల పోలి నాయుడు, అఖ్యాన తిరుపతిరావు గ్రామస్తులు పాల్గొన్నారు.

పాఠశాలకు రోటరీ క్లబ్ 50 కుర్చీలు అందజేత

కంచిలి, మార్చి 11 ప్రభాతవార్త

మండలం ఎస్ఆర్‌సిపురం ఎంపీపీఎస్ పాఠశాలకు సోంపేట రోటరీక్లబ్ వారు మంగళవారం 50 కుర్చీలను అందజేశారు. రోటరీక్లబ్ ప్రెసిడెంట్ చలపతిరావు, సెక్రటరీ శివాజీ, ట్రెజరర్ వెంకటరమణ, సీనియర్ సభ్యులు టంకాల బాబు కార్యక్రమానికి హాజరయ్యారు. ఇటీవల కాలంలో ఎస్ఆర్‌సిపురం పాఠశాల సాధిస్తున్న విజయాలను కూడా ప్రస్తుతించి పాఠశాల అభివృద్ధికి ఇక ముందు కూడా తోడుగా ఉంటామని హామీ ఇచ్చారు. హెచ్ఎం పొల్లాయి ముకుందరావు వినతి మేరకు స్పందించి 50 కుర్చీలను అందజేశామని, త్వరలో హ్యాండ్ వాషింగ్ పాయింట్ దగ్గర ఎండ పడకుండా షెడ్ నిర్మిస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎం ముకుందరావు, లక్ష్మణరావు, ఎస్ఎంసి చైర్‌పర్సన్ కొల్లి కుమారి, ఎస్ఎంసి సభ్యులు పాల్గొన్నారు.

సమతుల్య పోషకాహారానికి ప్రాధాన్యత ఇవ్వాలి

టెక్కలి, మార్చి 11 ప్రభాతవార్త

పోషకాహారం మధ్య పరిపూర్ణ సమతుల్యతను సాధించడానికి ప్రాధాన్యత ఇవ్వాలని పలువురు వక్తలు వ్యాఖ్యానించారు. రానున్న హోలీ సందర్భంగా పోషకాహారం ప్రాధాన్యం అనే అంశంపై జరిగిన అవగాహన కార్యక్రమంలో వారు మాట్లాడుతూ కాలిఫోర్నియా బాం యొక్క లాభాలు వివరించారు. కాలిఫోర్నియా బాదం సహజంగా ప్రోటీన్, ఆరోగ్యకరమైన కొవ్వులు మరియు ఫైబర్‌తో సహా 15 ముఖ్యమైన పోషకాలతో నిండి ఉంటుందని, ఇవి సాంప్రదాయ వంటకాలకు ఆరోగ్యకరమైన జోడింపుగా ఉంటాయన్నారు. బాదం పప్పును తండైలో కలిపినా, స్వీట్ల మీద చల్లినా లేదా కాల్చినా స్నాక్‌గా తిన్నా రుచి ఆకృతి రెండింటినీ పెంచుతాయి.

ఆయుర్వేద హెయిర్ ఆయిల్

గార, మార్చి 11 ప్రభాతవార్త

ఆయుర్వేదంలోని ప్రాచీన, శాస్త్రీయంగా సమర్థతమైన నూనె తయారీ ఒక ప్రక్రియ అని ఇది ప్రత్యేకంగా జుట్టు రాలడాన్ని తగ్గించడంలో ఆరోగ్యకరమైన జుట్టు పెరుగుదలను ప్రోత్సహించడంలో కీలక పాత్ర పోషిస్తుందని డాక్టర్ శిల్పావోరా చీఫ్ ఆర్‌అండ్‌డి ఆఫీసర్ మారికో అన్నారు. ఈ ప్రక్రియలో ఉపయోగించే మూలికలు మూడు దోషాలను వాత, పిత్త, కఫ, సమతుల్యం చేసేలా జాగ్రత్తగా ఎంపిక చేయబడతాయని, ఈ దోషాల్లో అసమతుల్యత వలన తరచుగా జుట్టు రాలడం, పలచబడటం, చిక్కులు ఏర్పడటం వంటి సమస్యలు ఉత్పన్నమవుతాయన్నారు.

నారాయణవలస సంతలో దాహం కేకలు

కోటబొమ్మాళి, మార్చి 11 ప్రభాతవార్త

జిల్లాలోనే అతి పెద్ద సంత అయిన నారాయణ వలస గురువారపు పశువుల సంతలో పశువులు త్రాగేందుకు నీరు లేకపోవడంతో దాహం కేకలు పెడుతున్నాయి. ఈ సంత నుంచి యేటా ప్రభుత్వానికి (మండల పరిషత్‌కు, నారాయణవలస పంచాయతీకి) రూ.40 నుంచి 60లక్షలు వరకు సంత వేలం పాట ద్వారా ఆదాయం వచ్చినప్పటికీ ఈ సంతలో అధికారులు ఎలాంటి మౌళిక వసతులు కల్పించడం లేదని పలువురు పాడి రైతులు, వర్తకులు వాపోతున్నారు. సంతకు విక్రయించడానికి తీసుకు వచ్చిన పశువులు త్రాగేందుకు నీరు లేక విలవిలాడుతున్నాయి. ఈ సంతలో ఉన్న బోరు, వాటర్ ట్యాంకు మరమ్మతులకు గురయ్యాయని అధికారులకు ఎన్నిసార్లు చెప్పినా ఫలితం శూన్యమని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వేలంపాట దారులు మండల అధికారులకు అడిగితే నారాయణవలస సచివాలయ అధికారులకు చెప్పండని, సచివాలయ అధికారులకు అడిగితే మా పరిధి కాదు మండల పరిషత్ అధికారులకు ఫిర్యాదు కాదు మండల పరిషత్ అధికారులకు ఫిర్యాదు చేయాలని అక్కడకు, ఇక్కడకు తిప్పుతున్నారు. కానీ ఇప్పటి వరకు ఎలాంటి మరమ్మతు పనులు నిర్వహించలేదని వాపోయారు. ప్రస్తుతం వేసవి కావడంతో సంతలో నీటి కోసం పశువులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నాయని, ఇప్పటికైనా జిల్లా కలెక్టర్ స్పందించి సంతలో ఉన్న వాటర్ ట్యాంక్‌కు, బోరుకు మరమ్మతులు నిర్వహించి తాగునీరు అందించే విధంగా చర్యలు తీసుకోవాలని పాడి రైతులు, వర్తకులు, ఆశీలదారులు కోరుతున్నారు.

పనులు చేసినా పైసలు లేవు

కోటబొమ్మాళి, మార్చి 11 ప్రభాతవార్త

గ్రామాల్లో వలస నివారణ కోసం కేంద్ర ప్రభుత్వం ఉపాధిహామీ పథకాన్ని ప్రవేశపెట్టింది. అయితే గ్రామాల్లో కూలీలకు వంద రోజులు పనులు కల్పించడంలో సంబంధిత అధికారులు విఫలం కావడం, కొన్ని పంచాయతీలలో పనులు చేసినా సకాలంలో కూలి డబ్బులు అందకపోవడంతో వేతనదారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కోటబొమ్మాళి మండలంలో గల 38 గ్రామ పంచాయతీలలో మూడు నెలల నుంచి ఇప్పటి వరకు వేతన దారులకు కూలి డబ్బులు అందకపోవడంతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఇంత జరగుతున్నా కనీసం అధికారులకు, ప్రభుత్వంకు చీమకుట్టినట్లు అనిపించడం లేదని వేతనదారులు మండిపడుతున్నారు. మండలంలో యలమంచిలి, లఖంపిడ్డి, దంత, కురుడు, హరిశ్చంద్రపురం, శ్రీజగన్నాధపురం, బొడ్డపాడు తదితర గ్రామాల వేతనదారులకు నెలల తరబడి కూలి డబ్బులు అందకపోవడంతో ఇల్లు గడవడం కష్టంగా ఉందని వేతనదారులు వాపోతున్నారు. ఈ ఏడాది వర్షాలు సరిగా లేకపోవడంతో వ్యవసాయ పనులు లేక కూలీలంతా ఉపాధిహామీ పనుల వైపు మొగ్గు చూపారని, అయితే పనులకు ఇబ్బంది లేకపోయినా డబ్బులు విషయానికి వచ్చే సరికి తిప్పలు తప్పడం లేదని సుమారు 8 వారాలుగా పని చేసిన ఇప్పటి వరకు ఒక్క వారం డబ్బులు కూడా జమ కాలేదని దీంతో ఇంటిల్లాపాది ఇబ్బందులు పడాల్సి వస్తుందని వారు వాపోయారు. మండలంలో అధికారులు నిర్లక్ష్యం వల్ల వేతనదారులకు వంద రోజులు పనులు కల్పించకపోవడం, చేసిన పనులకు బిల్లులు చెల్లింపులో కూడా తీవ్ర జాప్యం జరుగుతుందని దీనిపై ఉన్నతాధికారులు దృష్టి సారించాలని వేతనదారులు కోరుతున్నారు.

జిల్లాస్థాయి కరాటే పోటీల్లో అచ్చబకి రెండు గోల్డ్ మెడల్స్

సీతంపేట, మార్చి 10 ప్రభాతవార్త

జిల్లాస్థాయి కరాటే పోటీల్లో అచ్చబ గ్రామానికి చెందిన ఇద్దరు విద్యార్థులు కరాటే పోటీల్లో గోల్డ్ మెడల్స్ సాధించారు. ఈ నెల 9న విజయనగరం రాజీవ్ గాంధీ ఇండోర్ స్టేడియంలో జరిగిన ఇంటర్ జిల్లాస్థాయి కరాటే పోటీల్లో పెద్దగూడ పంచాయతీ పరిధిలో ఉన్న అచ్చబ గ్రామానికి చెందిన కొండింతల దీపక్, నిమ్మక హర్ష కటాస్ విభాగంలో ప్రతిభ కనబర్చి రెండు బంగారు పతకాలు సాధించారని కోచ్ కొండింతల సందీప్ తెలిపారు. విద్యార్థులు బహుమతులు సాధించడం పట్ల కరాటే చైర్మన్ ఎన్.రామారావు అభినందించారు.

ఘనంగా శ్రీలక్ష్మీ గణపతి కళ్యాణ మహోత్సవం

సీతంపేట, మార్చి 10 ప్రభాతవార్త

సీతంపేటలో వెలసిన శ్రీలక్ష్మీ గణపతి కళ్యాణ మహోత్సవం సోమవారం ఘనంగా నిర్వహించారు. 46వ వార్షికోత్సవంలో భాగంగా ఏర్పాటు చేసిన ఈ కళ్యాణ మహోత్సవానికి పెద్దఎత్తున భక్తులు తరలి వచ్చారు. దీనిలో భాగంగా అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా ఆలయ నిర్వాహకులు అన్ని ఏర్పాట్లు చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు వేమకోటి సాయిశర్మ, నిమ్మక కాంతారావు, ఉమామహేశ్వరరావు, కె.కాంతారావు, సూర్యారావు, త్రినాధరావు, కందుల రాజేష్, చుక్కల సూర్యనారాయణ, అరి నాన్న ప్రకాశరావు, సర్పంచ్ కళావతి, ఎంపీపీ బిడ్డక ఆదినారాయణ తదితరులు పాల్గొన్నారు.

కంచిలి మండలం జాడుపూడి పంచాయతీ బసవపుట్టుగ గ్రామంలో శ్రీ.శ్రీ.శ్రీ పాత కోటమ్మ మరియు పాలపోలమ్మ అమ్మవారి నూతన దేవాలయం ప్రతిష్ట కార్యక్రమంలో ఎంఎల్‌సి నర్తు రామారావు పాల్గొన్నారు. ప్రభాతవార్త-కంచిలి

విద్యార్థుల జీవితాలతో కూటమి ప్రభుత్వం చెలగాటం

వైకాపా రాష్ట్రకార్యదర్శి కెవిజి సత్యనారాయణ

ఆముదాలవలస, మార్చి 11 ప్రభాతవార్త

విద్యార్థుల జీవితాలతో కూటమి ప్రభుత్వం చెలగాటమాడుతుందని, ఇచ్చిన హామీలు నెరవేర్చకుండా నయవంచన పాలన చేస్తుందని దీన్ని ప్రతి ఒక్కరూ నిలదీయాలని వైఎస్సార్‌సీపీ రాష్ట్ర కార్యదర్శి కెవిజి సత్యనారాయణ ఆరోపించారు. మంగళవారం తన పార్టీ కార్యాలయంలో విలేకర్లతో మాట్లాడుతూ ఈ నెల 12న యువత పోరుకు అన్ని వర్గాల ప్రజలు సహకరించాలని కోరారు. ఫీజు రియంబర్స్‌మెంట్‌కు రూ.3600 కోట్లు బకాయిలు ఉంటే ఇటీవల జరిగిన బడ్జెట్‌లో రూ.2600 కోట్లు మాత్రమే కేటాయించడం దుర్మార్గమైన చర్య అని అన్నారు. అప్పట్లో 2014-19లో కూడా ఈ పథకానికి టీడీపీ ప్రభుత్వం తూట్లు పొడిచిందని అన్నారు. ఈ పథకాన్ని అమలు చేయాలని, బకాయిలను వెంటనే చెల్లించాలని కోరుతూ వైఎస్సార్‌సీపీ జిల్లా కలెక్టరేట్ వద్ద ఆందోళన చేస్తుందన్నారు. రాష్ట్ర కాళింగ కార్పోరేషన్ మాజీ అధ్యక్షులు దుంపల లక్ష్మణరావు మాట్లాడుతూ ఫీజ్ రియంబర్స్‌మెంట్ బకాయిలు ఇవ్వకుండా విద్యార్థుల ఇబ్బందులు గురి చేస్తున్న కూటమి ప్రభుత్వంపై యువత పోరు పోరాటానికి సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. యువతకు నిరుద్యోగ భృతి కూడా కల్పించడం లేదని అన్నారు. వైకాపా మండల పార్టీ నాయకుడు తమ్మినేని శ్రీరామ్మూర్తి మాట్లాడుతూ గత వైకాపా ప్రభుత్వంలో పేదలకు నేరుగా వారి ఖాతాలోకి సంక్షేమ పథకాలు అందాయని అన్నారు. ప్రతి పథకాన్ని ఓ తేదీ ప్రకటించి ఆ తేదీకే వేసిన ఘనత మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డికి సాధ్యమన్నారు. రైతులకు రైతు భరోసా పథకం నేటికి ఇవ్వడం లేదని అన్నారు. నేటికి తొమ్మిది నెలలు కావస్తున్నా సూపర్‌సిక్స్ పథకాల్లో రెండు పథకాలే ప్రవేశపెట్టారని అవి కూడా లబ్ధిదారులకు పూర్తిగా అందడం లేదన్నారు. అనంతరం ఫీజు పోరు బాట పోస్టర్లు విడుదల చేశారు. ఈ ఫీజు పోరుబాట కార్యక్రమానికి నియోజకవర్గంలో ఉన్న వైకాపా మండల నాయకులు, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, యువత తరలి రావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పప్పల రమేష్‌కుమార్, మాజీ సర్పంచ్ గురుగుబెల్లి శ్రీనివాసరావు, బెవర మల్లేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

వైసీపీ వారు వాస్తవాలు తెలుసుకుని మాట్లాడాలి

గత ఐదేళ్లు సహజ వనరులను దోచేశారు -వైసీపీ వ్యాఖ్యలను తిప్పి కొట్టిన టీడీపీ నాయకులు

ఆముదాలవలస, మార్చి 11 ప్రభాతవార్త

ఆముదాలవలసలో కూటమి ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధిని చూసి ఓర్వలేక వైసీపీ నాయకులు విమర్శలు చేస్తున్నారని గత పాలనలో వాస్తవాలు తెలుసుకుని మాట్లాడితే సమంజసంగా ఉంటుందని రాష్ట్ర కాళింగ కార్పోరేషన్ డైరెక్టర్ తమ్మినేని చంద్రశేఖర్, నీటి సంఘాల ప్రాజెక్టు డైరెక్టర్ సనపల ఢిల్లేశ్వరరావు తెలిపారు. మంగళవారం టీడీపీ కార్యాలయంలో విలేకర్లతో మాట్లాడుతూ రాష్ట్రంలో ఇసుక దోపిడీకి గురైందని వైసీపీ నాయకులు చింతాడ రవికుమార్ ఆరోపించారని ఆయన దందాకు అడ్డు తగిలారని కూటమి ప్రభుత్వ నేతలపై విమర్శలు చేయడం తగదన్నారు. గతంలో లారీ ఇసుక విశాఖపట్నం చేరే సరికి రూ.50వేలు అయ్యేదని, ప్రస్తుత కూటమి ప్రభుత్వంలో 15 నుంచి 18వేల రూపాయలకే చేరుతుందని గుర్తు చేశారు. గత పాలకులు చేసిన విధ్వంసాన్ని తెలుసుకుని విమర్శలు చేయాలని హితవు పలికారు. వైసీపీలో జరిగిన అక్రమాలను ఎత్తి చూపుతూ వారి మాటలను తిప్పికొట్టారు. స్థానిక ఎమ్మెల్యే కూన రవికుమార్ ఆధ్వర్యంలో అభివృద్ధి పథంలో ఆముదాలవలస పరుగులు పెట్టిస్తున్నారని ఇది చూసి ఓర్వలేక వైసీపీ నాయకులు విమర్శలు చేయడం తగునా అని అన్నారు. ఉపాధి ఉద్యోగ అవకాశాల కోసం రూ.32 వేల కోట్లుతో థర్మల్ పవర్‌ప్లాంట్ నిర్మాణం చేపట్టేందుకు కృషి చేస్తుంటే కాలుష్యం వెదజల్లుతుందని వైసీపీ వారు విషం కక్కుతున్నారని తెలిపారు. పవర్‌ప్లాంట్ వలన వచ్చే కాలుష్యానికి కాలుష్య రహిత ప్లాంట్ నిర్మాణం జరుగుతుందని ఈ మాత్రం చిన్న లాజిక్‌ను మర్చి విమర్శలు చేయడం తగదన్నారు. యువత పోరు పేరున ఏ ప్రయోజనాలసించి నిరసనలు చేస్తున్నారో ప్రజలకు తెలియజేయాలన్నారు. గతంలో 4500 కోట్లు రూపాయలు ఫీజు బకాయిలు ఉన్నాయని, వాటిని కూటమి ప్రభుత్వం విద్యార్థులకు అందిస్తున్న విషయాన్ని గుర్తు చేశారు. మీరు చేసే అక్రమ దందాలను కాదన్నారని ప్రజా ప్రభుత్వంపై విషం కక్కుతున్నారని దుయ్యబట్టారు. ఇప్పటికే ప్రతిపక్షం కూడా లేకుండా చేసినప్పటికీ వారిలో ఏ మాత్రం మార్పు రాలేదని తెలిపారు. ఈ సమావేశంలో బొడ్డేపల్లి విజయ్‌కుమార్, కిల్లి సిద్దార్థ, హనుమంతు బాలకృష్ణ, దుప్పల గణపతి, కె.లోకేష్, పాల్గొన్నారు.

ఘనంగా మహిళా సాధికార వారోత్సవాలు

సీతంపేట, మార్చి 11 ప్రభాతవార్త

సీతంపేట మండలం బుడ్డడుగూడ, తాలాడ గ్రామాల్లో ఆర్ట్ సంస్థ ఆధ్వర్యంలో మమిళా సాధికార వారోత్సవాలు ఘనంగా నిర్వహించారు. మహిళా సాధికారత, మహిళా హక్కుల వారి అభ్యున్నతి కోసం ఏ విధంగా పని చేయాలి, మహిళా రైతులు ఆర్థికంగా బలపడడం కోసం ఆదివాసీ మహిళ తీసుకోవల్సిన అంశాలపై ఆ సంస్థ డైరెక్టర్ నూక సన్యాసిరావు వివరించారు. అనంతరం ఉత్తమ ప్రతిభ కనబర్చిన మహిళలకు సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ ఎన్.తిరుపతి, పద్మ, ఆరిక గౌతమి, ప్రాజెక్టు కోఆర్డినేటర్ సందీప్‌కుమార్, పంచాయతీ కార్యదర్శి, తదితరులు పాల్గొన్నారు.

యువత పోరు కార్యక్రమాన్ని విజయవంతం చేయండి

ఇచ్ఛాపురం, మార్చి 11 ప్రభాతవార్త

యువత పోరు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఎమ్మెల్సీ నర్తు రామారావు కోరారు. ఈ మేరకు స్వేచ్ఛావతి అమ్మవారి ఆలయంలో జరిగిన పట్టణ పార్టీ సమావేశంలో యువత పోరు పోస్టర్‌ను ఆవిష్కరించారు. అలాగే జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ నియోజకవర్గ సమన్వయకర్త పిరియా విజయ బుధవారం ఉదయం పార్టీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా బస్టాండ్‌లో వైఎస్సార్ విగ్రహానికి నివాళులు అర్పించి అనంతరం జిల్లా కేంద్రంలో జరగనున్న యువత పోరు కార్యక్రమానికి హాజరు కావాలని కోరారు. మున్సిపల్ చైర్‌పర్సన్ పిలక రాజ్యలక్ష్మి, వైస్ చైర్‌పర్సన్ ఉలాల భారతి దివ్య, సాడి శ్యాంప్రసాద్‌రెడ్డి, పాతిర్ల రాజశేఖర్‌రెడ్డి, కాళ్ల సత్యం, తేజ, ఢిల్లీ, నారాయణ, ధర్మతేజ, ప్రేమ్‌కుమార్, అన్వేష్, చక్రి, కోటి, చల్ల దేవరాజు, కె.దేవ రాజు, త్రినాథ్, పిలక సంతు, తిరుపతి, మధుమూర్తి, రాంజీ, లోకేష్, గాంధీ, కృష్ణ, పాల్గొన్నారు.

50 నాటుసారా ప్యాకెట్లుతో వ్యక్తి అరెస్ట్

ఇచ్ఛాపురం, మార్చి 11 ప్రభాతవార్త

కవిటి మండలం ఎర్ర గోవిందపుట్టుగకు చెందిన ఎర్ర హరికృష్ణ 50 ఒరిస్సా నాటుసారా ప్యాకెట్లను తరలిస్తుండగా మొబైల్ ఎక్సైజ్ పార్టీ సీఐ జీవీరమణ అరెస్ట్ చేసినట్లు ఎక్సైజ్ సీఐ దుర్గాప్రసాద్ చెప్పారు. నాటుసారా నిర్మూలనకు నవోదయం 2 కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు చెప్పారు.

మృతుల కుటుంబాలకు పరామర్శ

కంచిలి, మార్చి 11 ప్రభాతవార్త

కంచిలి మండలం ఎంఎస్‌పల్లి పంచాయతీ రాగు పురం గ్రామానికి చెందిన వైఎస్సార్‌సీపీ వార్డు మెంబర్ గేదెల మాదాలు తండ్రి గేదెల తుంబయ్య (87) ఇటీవల మరణించారు. అలాగే నువాగడ గిరిజన పంచాయతీ నువాగడ కాలనీకి చెందిన నెమలపురి తులసీదాసు (52) ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. బాధిత కుటుంబాలకు కంచిలి మండల ఎంపీపీ పైల దేవదాసురెడ్డి, మాజీ ఏఏబి చైర్మన్ లడ్డుకేశవపాత్రో, జెసిఎస్ కన్వీనర్ కొనపల సురేష్, నువాగడ సర్పంచ్ సబితా గోమాంగో, గేదెల దాలయ్యరెడ్డి, బదకల ఢిల్లీరావు, గేదెల రామయ్య, దాలయ్యరెడ్డి, బదకల ఢిల్లీరావు, గేదెల రామయ్య, నెమలపురి ఈశ్వరరావు, పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు.

చిత్రలేఖనం పోటీలలో విజేతలకు బహుమతులు

సంతబొమ్మాళి, మార్చి 11 ప్రభాతవార్త

సంతబొమ్మాళి గ్రామంలో పంచముఖ ఆంజ నేయస్వామి 25వ వార్షికోత్సవం సందర్భంగా నిర్వహించిన చిత్రలేఖనం పోటీలలో విజేతలకు బహుమతులు అందించారు. సంతబొమ్మాళి యువజన సేవా సంఘం ఆధ్వర్యంలో నిర్వహిం చిన ఈ పోటీలలో ప్రథమ బహుమతిని టి.వర్షిణి, ద్వితీయ బహుమతిని, పి.నిహారిక తృతీయ బహుమతిని, ఆర్.చిన్నారావు గెలుచుకు న్నారు. విజేతలకు గ్రామ పెద్దలు, యువజన సంఘం ప్రతినిధులు బహుమతులు ప్రధానం చేశారు. పోటీలలో మొత్తం 29 మంది పాల్గొన్నారు. కార్యక్రమంలో పెద్దలు పప్పు రాజు, కె.కృష్ణమూర్తి, ఎం.రాము, యువజన సంఘ ప్రతినిధులు కూచెట్టి భానుప్రకాష్, అట్టాడ సాయికుమార్ తదితరులు పాల్గొన్నారు.

శ్రీకాకుళం వార్త

ఘనంగా ముగిసిన శ్రీహనుమాన్ ఉత్సవాలు

సంతబొమ్మాళి, మార్చి 11 ప్రభాతవార్త

మండల కేంద్రం సంతబొమ్మాళి గ్రామంలో వెలసిన శ్రీపంచముఖ ఆంజనేయస్వామి ఆలయ 25వ వార్షికోత్సవం సందర్భంగా నిర్వహించిన హనుమాన్ ఉత్సవాలు మంగళవారం ఘనంగా ముగిసాయి. గత మూడు రోజుల పాటు జరిగిన ఈ ఉత్సవాలు తిరువీధి తో ప్రారంభమై స్వామి వారికి పంచామృత అభిషేకాలు, సింధూరభిషేకాలు, తమలా అర్చనలు నిమార్భర్చనలు ఘనంగా నిర్వహించారు. అనంతరం గ్రామ పురోహితులు సుసరాపు గున్నుబాబు ఆధ్వర్యంలో వేదపండితులు చండీ హోమం, మృత్యుంజయ, హనుమాన్ హోమాలను నిర్వహిచి పూర్ణాహుతి సమర్పించి మహా హారతులు చేపట్టారు. కోలాటం, శ్రీమహంకాళి నృత్య ప్రదర్శనలుబాగా ఆకట్టుకున్నాయి. చివరిరోజు మంగళవారం మహా అన్నసమా రాధన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భక్తులు విశేషంగా తరలి వచ్చి స్వామిని దర్శించుకుని అన్న సమారాధనలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఏర్పాటు చేసిన జెయింట్ వీల్, పలు సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, ఆలయ కమిటీ ప్రతినిధులు, యువతీ యువకులు మహిళలు పెద్దఎత్తున పాల్గొని సహకారం అందించారు.

గ్రంథాలయ పునర్వికాస ఉద్యమ కమిటీల ఏర్పాటు

బూర్జ, మార్చి 1 ప్రభాతవార్త

రాష్ట్ర వ్యాప్తంగా గ్రంథాలయ పుర్వికాస ఉద్యమం కోసం జిల్లా, డివిజన్ కన్వీనర్లను ఉద్యమ రాష్ట్ర కన్వీనర్ వల్లూరి శివప్రసాద్ మంగళవారం ఉదయం ప్రకటించారు. జిల్లా కన్వీనర్‌గా విద్యావేత్త, బూర్జ మండల ఉపాధ్యక్షుడు బుడుమూరు సూర్యారావును నియమించారు. గ్రంథాలయ వ్యవస్థ పట్ల అభిమానం ఉన్నవారినే ఉద్యమ కమిటీలను ఏర్పాటు చేస్తున్నామని, వారి వారి రాజకీయ కార్యకలాపాలతో తమకు సంబంధం లేదని శివప్రసాద్ స్పష్టం చేశారు. శ్రీకాకుళం రెవెన్యూ డివిజన్ కన్వీనర్‌గా విద్యావేత్త డాక్టర్ జామి భీమశంకర్‌ను టెక్కలి డివిజన్ కన్వీనర్‌గా సీనియర్ జర్నలిస్ట్ బెండి నర్సింగరావును, పలాస డివిజన్ కన్వీనర్‌గా విద్యావేత్త చాపర వేణుగోపాల్‌ను నియమించారు. జిల్లా కమిటీలు డివిజన్ కన్వీనర్లుగా కూడా సభ్యులుగా ఉంటారు. వీరితో పాటు సాహితీ స్రవంతి జిల్లా కన్వీనర్ కె.శ్రీనివాస్, ఉపాధ్యాయ ఉద్యమ నాయకులు, న్యాయవాది బొడ్డేపల్లి మోహనరావు, విశ్రాంత లైబ్రేరియన్, జర్నలిస్ట్ దూరి గోపాలరావు, అరసం జిల్లా కార్యదర్శి చింతాడ కృష్ణారావు, విద్యావేత్త శాసనవురి మధుబాబు, ఇస్కఫ్ జిల్లా అధ్యక్షులు ఎం.వి.మల్లేశ్వరరావులను సభ్యులుగా ఎంపిక చేశారు. ఇది ప్రభుత్వ వ్యతిరేక ఉద్యమం కాదని, విజ్ఞాన భాండాగారాలైన గ్రంథాలయాలను మరింత పరిపుష్టం చేయడానికిరాష్ట్ర ప్రభుత్వం శ్రద్ధ తీసుకోవడానికి చేస్తున్న ప్రయత్నమని శివప్రసాద్ అన్నారు. ఏప్రిల్‌లో విజయవాడలో రాష్ట్రస్థాయి సదస్సుకు ఏర్పాట్లు చేస్తున్నామని, ఈ ఉద్యమంలో కవులు, రచయితలు, వివిధ రంగాల మేధావులు, పుస్తక ప్రచురణ సంస్థలు భాగస్వాములుగా ఉన్నాయన్నారు. ఉద్యమాన్ని విజయవంతం చేయడానికి జిల్లా, డివిజన్ కమిటీలు మంచి దృక్పథంతో పని చేయగలవన్న ఆశాభావాన్ని ప్రముఖ రచయిత అట్టాడ అప్పలనాయుడు, అరసం జిల్లా అధ్యక్షుడు నల్లి ధర్మారావు, కథా నిలయం ప్రతినిధి దాసరి రామచంద్రరావు, శ్రీకాకుళం సాహితీ ప్రతినిధులు, కవులు కంచరాన భుజంగరావు, కలమట దాసుబాబు తదితరులు వ్యక్తం చేస్తూ ఉద్యమానికి సంఘీభావం ప్రకటించారు.

యువతపోరు కరపత్రం ఆవిష్కరణ

సోంపేట, మార్చి 11 ప్రభాతవార్త

మార్చి 12న వైఎస్సార్ సీపీ ఆధ్వర్యంలో జరగబోయే యువత పోరులో భాగంగా మంగళవారం సోంపేట పట్టణంలో మండల పరిషత్ అధ్యక్షులు డాక్టర్ నిమ్మన దాసు ఆధ్వర్యంలో కరపత్రం ఆవిష్కరణ చేశారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ ప్రతినిధి తడక జోగారావు, మండల పార్టీ అధ్యక్షులు శిలగాన భాస్కరరావు, ఎంపీటీసీ సభ్యులు బొమ్మిడి ధర్మరాజు, తాళభద్ర సర్పంచ్ ఉగ్రిపల్లి కృష్ణారావు, జక్కం రమేష్, తేజ పట్నాయక్, వార్డు మెంబర్లు తోట ఢిల్లీ, భీమారావు, వివిఎన్ నెహ్రూ, బతకల సతీష్, తదితరులు పాల్గొన్నారు.

మాదక ద్రవ్యాల నిర్మూలన ప్రభుత్వ ధ్యేయం

సోంపేట, మార్చి 11 ప్రభాతవార్త

మాదకద్రవ్యాలను నిర్మూలించడమే ప్రభుత్వ ధ్యేయమని బారువ ఎస్సై హరిబాబు నాయుడు పేర్కొన్నారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా భావిస్తున్న సంకల్పం కార్యక్రమంలో భాగంగా ఎస్సై హరిబాబునాయుడు ఇసకలపాలెం పంచాయతీ పరిధిలో మత్స్యకారులతో ప్రత్యేక సమావేశాన్ని ఏర్పాటు చేశారు. మాదకద్రవ్యాలు, బెల్ట్ దుకాణాలు నిర్వహణకు సంబంధించి మత్స్యకార ప్రతినిధుల కు అవగాహన కల్పించారు. ఎట్టి పరిస్థితుల్లోనూ తమ జీవితంలోకి ఇలాంటి అంశాలను తీసుకురావద్దని విజ్ఞప్తి చేశారు. ఇసకలపాలెం తీర ప్రాంతంలో బారువ ఎస్సై హరిబాబునాయుడు పోలీసు సిబ్బందితో కలిసి మాదకద్రవ్యాలతో పాటుగా బెల్ట్‌షాపు నాటుసారా అరికట్టే కార్యక్రమంలో భాగంగా పంచాయతీ పాలకవర్గ సభ్యులతో కలిసి ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేసి పల్లినిద్ర కార్యక్రమాన్ని చేపట్టారు.

'టెన్త్' పరీక్షలకు అన్ని ఏర్పాట్లు పూర్తి

పాలకొండ డివిజన్‌లో పరీక్షలు రాయనున్న 4,748 మంది విద్యార్థులు

ఉపవిద్యాశాఖాధికారి పర్రి కృష్ణమూర్తి వెల్లడి

వీరఘట్టం, మార్చి 11 ప్రభాతవార్త

ఈ నెల 17వ తేదీ నుంచి జరగనున్న పదవ తరగతి పరీక్షలకు ఇప్పటికే అన్ని ఏర్పాట్లు పూర్తి చేయడంజరిగిందని పాలకొండ ఉప విద్యాశాఖాధికారి పర్రి కృష్ణమూర్తి మంగళవారం ప్రభాతవార్తకు తెలిపారు. ఈ ఏడాది 32 పరీక్ష కేంద్రాల్లో 4,748 మంది విద్యార్థులు పరీక్షలు రాయనున్నాని ఆయన అన్నారు. ఇందులో 4726 మంది రెగ్యులర్ 22 మంది ప్రైవేట్ విద్యార్థులు ఉన్నారని అన్నారు. ఇందుకు సంబంధించి 13 సి సెంటర్లను గుర్తించడం జరిగిందన్నారు. వీరఘట్టం మండలంలో గంగంపేట ఆశ్రమ పాఠశాల, నీలానగరం, బిటివాడ హైస్కూల్, అలాగే సీతంపేట మండలంలోని మల్లిలో రెండు కేంద్రాలు, హడ్డుబంగి, చిన్నబగ్గ భామిని మండలంలో మోడల్ స్కూల్, ఏపీ రెసిడెన్షియల్ స్కూళ్లను సీ కేంద్రాలుగా గుర్తించడం జరిగిందన్నారు. అలాగే కురుపాం మండలంలో డి.లక్ష్మీపురం, గ

12-3pg9Cheli.qxdo/p:12-3pg9Cheli.qxd 1/1/02 5:54 AM Page 1

గ్రామీణ మహిళలను జాగృతం చేస్తూ..

అయ్యో పొదు పోయి పండుకున్నమీదే.. లే రేడియోకు టైమైంది, అమ్మా అట్టి నీ పనులు ముగించుకుని రావే.. రేడియో సుద్దులు షురూ అయినవి... సాయంత్రం అయిందంటే చాలు. జహీరాబాద్ ప్రాంతంలోని చాలా ఇళ్లల్లో నెలకొనే హడావుడే ఇది. 'సంఘం రేడియో' వినడానికి ఇంట్లోనివాళ్లంతా రేడియో చుట్టూ చేరిపోతారు. జహీరాబాద్ మండల పరిధిలోని పస్తాపూర్‌లో దక్కన్ డెవలప్‌మెంట్ సొసైటీ (డీడీఎస్) ఆధ్వర్యంలో 2008లో ఇది. స్థానిక అంశాలతో, స్థానికులకు ఉపయోగపడేలా దీన్ని తీర్చిదిద్దారు. దీన్ని జనరల్ నర్సమ్మ, రేడియో నర్సమ్మ నడిపిస్తున్నారు. వాళ్ళు చదివింది పదో తరగతే! పైగా 16 ఏళ్లుగా విజయవంతంగా ఉన్నారు. 'మా ఊరి రేడియో.. మన కోసమే రేడియో' నినాదంతో సాగుతున్న 'సంఘం'... ఏడాదంతా నడుస్తుంది. రోజు రాత్రి 79 గంటల సమయాల్లో 90,4 ఫ్రీక్వెన్సీలో 50 వరకు ప్రసారాలు అంది స్తోంది. దాదాపు 200లకు పైగా గ్రామాలకు ఈ సేవలు అందుతున్నాయి. రేడియోలో ప్రసారమయ్యే కార్యక్రమాల్లో స్థానికతకే పెద్దపేట 15 మంది మహిళలు. ఆయా గ్రామాల్లో పర్యటిస్తారు. చాలాకాలంగా వ్యవసాయం చేస్తున్న రైతుల అనుభవాలు, గ్రామీణుల జీవన స్థితిగతులు, పండుగలు, పర్వదినాలు, సేంద్రీయ సాగు, చిరుధాన్యాల రక్షణ, నాటి సంప్రదాయాలు... ఇలా ఎన్నో వస్తువులను అందరికీ అర్థమయ్యేలా తెలంగాణ యాసలోనే ప్రసారం చేస్తున్నారు. అక్క మనం కలిసి పోదామే, మన పంటలకు, పెంట ఎరువు ఏద్దాం. భూమిని బతికించుకుందాం. పత్తి పంట మనకొద్దు, మన పంటలే మనకు ముద్దు లాంటి పాటలతో అవగాహన కల్పిస్తారు. ఇందుకుగానూ ప్రతిష్టాత్మక మంథాన్ అవార్డుని అందుకున్నారమహిళల కోసం, మహిళలు రేడియోగా గుర్తింపు పొందింది. గ్రామీణ మహిళలు, రైతులను జాగృతం చేస్తున్నందుకు మన్ననలూ పొందింది. కాబట్టే, కేంద్రం, వివిధ రాష్ట్ర ప్రభుత్వాలే కాదు, విదేశీ ప్రతినిధులూ దీన్ని సందడి చేస్తారు. ❐

సేంద్రియ సేద్యంతో ఎన్నో పురస్కారాలు

పల్లె వాతావరణం ఆస్వాదించాలి.. సొంత పొలం ఉండాలి.. అందులో ప్రకృతి సేద్యంతో పండిన ఆహారం తినాలి. ఈ కోరికలే వ్యవసాయం అంటే తెలియని ఆవిడతో... రాళ్లు, ముళ్లతో కూడిన నేలలో రతనాల పంట పండించేలా చేశాయి. 'విశ్వమాత ఫామ్స్' పేరుతో సేంద్రియ సేద్యంలో అవార్డులెన్నో అందుకున్న ఆమె గుళ్లపల్లి సుజాత. ఇష్టంతో పనిచేస్తే ఏది కష్టంగా అనిపించదు. అందుకే, వ్యవసాయం కొత్త అయినా, కష్టనష్టాలెన్నో ఎదురైనా... అవి పెద్దవిగా అనిపించలేదు. మాది ఒంగోలు. మా కోటేశ్వరరావు.... మెరైన్ చీఫ్ ఇంజినీర్‌గా పనిచేసి పదవీ విరమణ తీసుకున్నారు. ఆయన ఉద్యోగరీత్యా మేం కొన్నాళ్లు చెన్నైలో ఉన్నాం. నేను డిగ్రీ చేశా. మా అమ్మ హోం సైన్స్‌లో గ్రాడ్యుయేషన్ చేశారు. ఆవిడ ఎప్పుడూ పోషకాహారం గురించి మాట్లాడటం ఇంట్లో అందరికీ దానిపై అవగాహన. ఉండేది. కానీ, ఇప్పుడేమో పంటల సాగుకి రసాయనాలు విరివిగా వాడుతున్నారు. అవి జీర్ణకోశ సమస్యలు, క్యాన్సర్ వంటి వ్యాధులకు కారణం అవుతున్నాయి. వాటికి దూరంగా ఉండటానికే సొంతంగా సేంద్రియ సాగు చేయాలనుకున్నా...

ఇల్లు అమ్మి భూమి కొని !.. సొంతంగా వ్యవసాయం చేయడానికి కనీసం బడికరాల భూమైనా ఉండాలని భావించా, చేతిలో రూ.పది లక్షలు పట్టుకొని వెతుకులాట ప్రారంభించా. మా నాన్న పశువైద్యాధికారి. ఆయన స్నేహితుడి ద్వారా నీటి వనరులు తక్కువగా ఉండే పశ్చిమ ప్రకాశంలో పెద్దరికట్ల గ్రామంలో ఉన్నట్లు తెలిసింది. కానీ వాళ్లేమో ఎకరాలు అమ్ముతానన్నారు. మా వద్ద అంత డబ్బు లేదు. దీనితో ఒంగోలులోని మా అత్తమామల ఇంటిని విక్రయించాం. దాంతో ఆ పొలం కొనుగోలు చేశాం. పెద్ద పెద్ద బండరాళ్లు, ముళ్ల పొదలతో నిండిన ఆ భూమిని సాగులోకి తేవడానికి ఏడాది. పట్టింది. కరెంటు సౌకర్యం లేకపోవడంతో పౌర విద్యుత్తు తో నడిచే మోటారుని ఏర్పాటు చేసుకున్నాం. కానీ నాకేమో ప్రకృతి సేద్యం అవగాహన లేదు. ఏం చేయాలో ఆలోచిస్తున్న సమయంలోనే విజయవాడలో నోఫా (నేచురల్ ఆర్గానిక్ ఫార్మింగ్ అసోసియేషన్) సదస్సు జరుగుతున్నట్లు తెలిసి అక్కడే వెళ్లి సుభాష్ పాలేకర్ రాసిన 'వాచకం' తెలుగు అనువాద పుస్తకాలు కొన్నా అదే నన్ను ముందుకు తెచ్చింది. ఆపై చెన్నైలోని అన్నా యూనివర్సిటీ హ్యూమన్ రిసోర్స్ డెవలప్‌మెంట్ విభాగం నిర్వహించిన దేశీ సీడ్స్ ఎజిబిషన్‌లో, విత్తనాలు కొనుగోలు చేసి 2014 ఖరీఫ్ పంటల సాగు మొదలు పెట్టింది. మా ఫామ్‌లో భవిష్యత్తులో వాహనంలో తిరగడానికి వీలుగా ఉండాలని కంచె తర్వాత కొంత స్థలం పని శ్రీగళుడు, టేకు, ఎత్తడంచలనం లాంటి మొక్కలు పెంచాం. ఆపై 15 ఎకరాల్లో అరటి, నేరేడు, దానిమ్మ వంటి వాటితోపాటు చిరుధాన్యాలనూ అంతర పంటలుగా వేశా. ఇవన్నీ ద్రవ, ఘన జీవామృతం, ఆవు పేడ, బెల్లం, గోమూత్రం, వేప మందు... వాటిని ఉపయోగించి సాగు చేస్తున్న తర్వాత కాలంలో విత్తనాలనూ ప్రత్యేక శిక్షణలో భద్రపరచడం ఆరంభించా, వినియోగిస్తున్నా. ఇక మా పొలంలో మట్టి, నీళ్లు, విత్తనాలు, పంట ఉత్పత్తులన్నీ సేంద్రియమే అనే గుర్తింపూ దక్కించుకున్నాం. 2018 నుంచి మూడు

పరీక్షి ంచారు. ఆ తర్వాతే సేంద్రియ ఉత్పత్తులకు ఇచ్చే ఎన్పీపీ (నేషనల్ ప్రోగ్రాం ఫర్ ఆర్గానిక్ ప్రొడక్షన్) సర్టిఫికెట్ తీసుకున్నాం.

దేశ వ్యాప్తంగా అమ్మకాలు .. తొలి ఏడాది ఉత్పత్తులను అమ్మడానికి కొంచెం ఇబ్బందులు ఎదురయ్యాయి. మా సాగు విభజనలను పరిశీలించిన జిల్లా వ్యవసాయ శాఖ, ఆంధ్రప్రదేశ్ కమ్యూనిటీ మేనేజ్‌మెంట్ నేచురల్ ఫార్మింగ్ (ఏపీసీఎన్ఎఫ్) అధికారులు రైతు సాధికార సంస్థ (ఆర్‌వైఎస్ఎస్) తరపున వివిధ సదస్సులు, ప్రభుత్వ కార్యక్రమాల్లో స్టాల్స్ ఏర్పాటుచేసే అవకాశం కల్పించారు. విశ్వమాత ఫామ్స్ పేరుతో దేశ విదేశాల్లో మా ఉత్పత్తులను అమ్ముతున్నాం. ప్రస్తుతం చెన్నై, హైదరాబాద్, బెంగళూరు, ముంబయి, ఢిల్లీల్లో మాకు ఖాతా దారులు ఉన్నారు. ప్రస్తుతం మా ఫామ్ పక్కనే మరో 15 ఎకరాలు కౌలుకు తీసుకొని 47 ఎకరాల్లో తొమ్మిది అవులతో ప్రకృతి సేద్యం చేస్తున్నాను. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వంతోపాటు, రైతునేస్తం, ముప్పవరపు ఫౌండేషన్ల నుంచీ ఉత్తమ రైతు అవార్డు దప్పించుకున్నా. 2001లో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర జీవవైవిధ్య బోర్డు 'బయోడైవర్సిటీ కన్జర్వర్ అవార్డు'తో పాటు మరెన్నో పురస్కారాలు అందుకుంది. ❐

చిన్న వయసులో ముడతలా?

వయసు పెరిగే కొద్దీ చర్మం ముడతలు పడడం సహజమే! అయితే కొంతమందికి చిన్న వయసులో ఉండగానే ముఖంపై ముడతలు, గీతలు కనిపిస్తాయి. మరీ ముఖ్యంగా ముదుటి మీద కనిపించే గీతల కారణంగా చాలామంది ఫీలవుతుంటారు. అయితే ఇలా జరగకుండా ఉండాలంటే కొన్ని చిట్కాలు పాటించాల్సిందే. సౌందర్య నిపుణులు

కారణాలేమిటి? సాధారణంగా వయసు పెరిగే కొద్దీ చర్మం పొడిబారి మృదుత్వాన్ని కోల్పోతుంది. ఈ ప్రభావంతో నుదుటిపై సన్నని గీతలు ఏర్పడటంతో పాటు కళ్ల చుట్టూ ఉంటే చర్మం ముడుచుకుపోతుంది. అయితే కొంతమందికి చిన్న వయసులోనే నుదుటిపై గీతలు, ముడతలు కనిపిస్తాయి. వాటిని ప్రైమెజట్వార్ రింజెల్స్ అంటారు.

♦ బాగా తెల్లగా ఉన్న వారిలో, చర్మం పల్చగా ఉన్న వారిలో ఇవి చిన్న వయసులోనే మొదలవుతున్నాయని సౌందర్య నిపుణులు. ♦ ఎండలో ఎక్కువగా తిరిగే వారిలో, కొందరిలో వంశపారంపర్యంగానూ ఈ సమస్యలు ఎదురవుతాయట ఇక చాలామంది చీటికీ మాటికీ నుదురు చిట్టిస్తుండడం. అదే పనిగా కనుబొమ్మల్ని పైకి మగచేయడం కూడా జరుగుతుంది.. అలాంటివారి ఇవి పిన్నలోనే వచ్చే అవకాశాలు ఎక్కువగా కనిపిస్తున్నాయి.

♦ అలాగే పొడి చర్మతత్వం ఉన్న వారు, సౌందర్య సాధనాల్లో తరచుగా బ్లీచ్ వాడే వారిలో ఈ సమస్య ఎక్కువగా తలెత్తుతుంది.

. సహజ చిట్కాలతో.. ఈ సమస్యకు కొన్ని చికిత్సలు అందుబాటులో ఉండే చిట్కా, పలు సహజ సిద్ధ మైన వాటిని పాటించడం వల్ల ఎలాంటి దుష్ప్రభావాలు తలెత్తకుండా దీన్ని నివారించుకోవచ్చంటున్నారు.



సౌందర్య నిపుణులు,

తగినన్ని నీళ్లు తాగాలి... శరీరానికి సరిపడా నీటిని తీసుకోకపోతే చర్మం పొడిబారే ప్రమాదముంది. ఫలితంగా నుదుటి మీద పెద్ద పెద్ద గీతాలు, ముడతలు ఏర్పడతాయి. దీంతో పిన్న వయసులోనే వయసు మళ్లిన వారిలా కనిపిస్తారు. ఈ సమస్య లేకుండా ఉండాలంటే తగినన్ని నీళ్లు తాగాలి. అలాగే వర్కవుట్లు చేసేవారు త్వరగా డీహైడ్రేషన్ బారిన పడే అవకాశం ఉంది కాబట్టి అలాంటి వారు మరింత ఎక్కువగా నీళ్లు తాగాలి. అలాగే నీటి శాతం ఎక్కువగా ఉండే పండ్లు, నిమ్మరసం, ఇతర పండ్ల రసాలను కూడా తీసుకోవచ్చు.

బయటికి మళ్లే ముందు... చర్మంపై ఎండ ఎక్కువగా పడితే కొలాజెన్ ఉత్పత్తి తగ్గిపోతుంది. ఫలితంగా నుదుటి మీద చర్మం కమిలిపోయి నల్లగా మారుతుంది. దీంతో ముడతలు ఏర్పడే ప్రమాదం ఉంది. అందుకే ఎండలోకి వెళ్లే ముందు తప్పనిసరిగా సన్‌స్క్రీన్ లోషన్ అప్లై చేసుకోవాలి. ఇక కలబందలో యాంటీ ఆక్సిడెంట్లు, యాంటీ ఇన్ఫమేటరీ గుణాలు అధికంగా ఉంటాయి. ఇవి సూర్యరశ్మిలోని అతినీలలోహిత కిరణాల నుంచి చర్మాన్ని సంరక్షి స్తాయి. అంతేకాదు.. నుదుటి మీద ముడతలు కనిపించకుండా ఉన్నాయి. అందుకే కలబందతో చేసిన ప్యాక్స్ వేసుకోవడం మంచిది.

ఒత్తిడికి దూరంగా .. విపరీతమైన ఆందోళన, ఒత్తిడి వల్ల కూడా నుదుటిపై ముడతల సమస్య తలెత్తే ప్రమాదం ఉంది. అందుకే ఆరోగ్యకరమైన జీవనశైలిని అలవాటు చేసుకోవడం ద్వారా ఒత్తిడి, మానసిక ఆందోళనలను అదుపులో పెట్టుకోవచ్చు. ఈ విధంగా యోగా, మెడిటేషన్, వర్కవుట్లను రోజూ సాధన చేయాలి. సంపూర్ణ పోషకాహారం తీసుకోవడంతో పాటు రోజూ ఏడెని మిదిగంటలు ఎలాంటి అంతరాయం లేకుండా నిద్ర పోవాలి. ❐

పిల్లల్లో స్వతంత్రత..

ఉమ్మడి కుటుంబాల్లో పిల్లల పెంపకం సులభంగా ఉండేది. ఒకరు కాకపోతే ఒకరైనా పిల్లలకు మంచిచెడులు చెప్పేవారు. అమ్మమ్మ, నానమ్మ, తాతయ్యలే వాళ్లకు మొదటి గురువులు యోగక్షేమాలు చూసేవారు. కానీ డిజిటల్ యుగంలో ఈ ట్రెడ్ మారిపోయింది..

ఏఐ కృత్రిమ మేధ: పేరెంటింగ్‌లోనూ కృత్రిమ మేధ జోక్యం పెరిగింది. ఇప్పటి తల్లిదండ్రులు ఏఐని ఉపయోగించే... పిల్లల చదువులూ, రోజువారీ కార్యక్రమాలన్నీ పర్యవేక్షి స్తున్నారట. అంతేకాదు. పిల్లల శక్తిసామర్థ్యాలనూ ఇది అంచనా వేస్తోంది పిల్లల వయసును బట్టి, వాళ్లతో తల్లిదండ్రులు ఏవిదంగా ప్రవర్తించాలి లాంటి ఇంటరాక్టివ్ పాఠాలన్నీ బోదించేస్తుంది.

ఎఫ్ఎఫ్ఎస్...(సహజ పరిణామాల పద్ధతి) పిల్లలు తమ చర్యలకు తామే బాధ్యత వహించడం ఉదాహరణకు పడిపోవడానికి వీలుగా ఉన్న స్థలంలో వాళ్లు నడిచి పడిపోతే... నీదేం తప్పులేదు. ఆ స్థలానిదే తప్పంటూ దాన్ని కొట్టి పిల్లల్ని ఊరించేవాళ్లు. దాంతో పిల్లాడు ఏడుపు ఆపేవాడు. కానీ ఎస్ఏఎఫ్కా పేరెంటింగ్ విధానంలో దీనికి ఆస్కారం లేదు. పడతాను అని తెలిసి నడిచాడు కాబట్టి ఆ చిన్నారిదే బాధ్యత. దీన్ని అనుభవపూర్వకంగా వాడు తెలుసుకోవాల్సిందే. ఇది పిల్లల్లో స్వతంత్రత, బాధ్యత భావాల్ని పెంపొందించడానికి అవసరమైన నిపుణులు. ❐

పాకుతూ ఫిట్‌గా మారిపోదాం !

కండరాల దృఢత్వానికి, కొవ్వు కరిగించుకొని చక్కటి శరీరాకృతిని సొంతం చేసుకునే వివిధ రకాల వ్యాయామాలు చేస్తారు. అయితే వీటి ద్వారా శరీరానికి వ్యాయామం అందుతుందా? లేదా? అని మీరెప్పుడైనా ఆలోచించారా? ఇలాంటి ఫలితాన్ని అందించేదే

క్రాలింగ్! పసిపిల్లల్లా నేలపై పాకుతూ చేసే వ్యాయామమిది! మరి, దీనివల్ల కలిగే ప్రయోజనాలేంటో తెలుసుకుందాం..

కండరాలు దృఢంగా... పాకడం ద్వారా కాళ్లు, చేతులు, నడుము.. ఇలా శరీరంలోని ప్రధాన భాగాలన్నీ కదులుతాయి. కండరాలు మరింత దృఢంగా మారతాయంటున్నారు నిపుణులు. అలాగే వెన్నునొప్పి కూడా తగ్గుముఖం పడుతుందంటున్నారు. అంతేకాదు.. మనం తీసుకునే ఆహారంలోని పోషకాలన్నీ శరీరం గ్రహించేలా చేయడంలోనూ ఈ వ్యాయామం ముఖ్య పాత్ర పోషిస్తుంది!

ఆ సమస్యలకు దూరం... సాధారణంగా వయసు పెరిగే కొద్దీ శరీరంలోని రోగనిరోధక శక్తి తగ్గుముఖం పడుతుంది. ఫలితంగా వివిధ రకాల అనారోగ్యాలు ఎదుర్కోవాల్సి వస్తుంది. అయితే రోజువారీ వ్యాయామంలో భాగంగా కాసేపు పాకడాన్ని కూడా సాధన చేస్తే ఇమ్యూనిటీ పెరుగుతుందని నిపుణులు చెబుతున్నారు. అంతేకాదు.. ఈ వ్యాయామం వల్ల ఎముకలు, కీళ్లకు సంబంధించిన సమస్యలూ తగ్గుముఖం పడతాయట.

తీరైన ఆకృతి కూడా. .. పాకేటప్పుడు రాళ్లు, చేతులు, నడుము, తొడలు ఇలా ప్రతి భాగానికి వ్యాయామం అందుతుంది. కాబట్టి ఆయా భాగాల వద్ద కండరాల సామర్థం మెరుగుపడడంతో పాటు అవి తీరైన ఆకృతిలోకొస్తాయి. నుండి ఇటు చేసుకోవచ్చన్నమాట చక్కటి శరీరాకృతిని సొంతం చేసుకోవచ్చన్నమాట.

ప్రయోజనాలెన్నో ....

❖ క్రాలింగ్ చేయడం ద్వారా ఆటల్లో కూడా బాగా రాణించచ్చంటున్నారు నిపుణులు

❖ తరచూ ఈ వ్యాయామం చేయడం వల్ల భుజాలపై ఒత్తిడి పడుతుంది. ఫలితంగా అవి ధృడమై బరువు మోసే సామర్థం పెరుగుతుందంటున్నారు నిపుణులు

❖ క్రాబింగ్ ద్వారా శరీరంలో అదనపు క్యాలరీలను కూడా సులభంగా కరిగించుకోవచ్చంటున్నారు నిపుణులు.

❖ రోజువారీ పనుల కారణంగా మనం ఎదుర్కొనే ఒత్తిడి నుంచి ఉపశమనం పొందేందుకు ఈ వ్యాయామ చక్కటి మార్గం అంటున్నారు నిపుణులు, అలాగే మన శరీరంలోని నాడీ వ్యవస్థను. కూడా ఇది ప్రభావితం చేసి ఎప్పుడూ ఉత్సాహంగా ఉండేలా చేస్తుందని చెబుతున్నారు.సాధారణంగా పాకడం అనగానే నెలల వయసున్న పిల్లలే గుర్తిస్తారు. అయితే ఈ వ్యాయామంలో భాగంగా చిన్న పిల్లల్లాగే కాకుండా.. వివిధ రకాలుగా పాకుతూ మన ఫిటేషను పెంచుకోవచ్చంటున్నారు నిపుణులు. ఈ శరీరాన్ని పూర్తిగా నేలకు ఆనించి పాకడు, చేతులు కాళ్లను మాత్రమే నేలకు అనించి జంతువులు, నడవడం, చేతులు కాళ్లను నేలకు ఆనించి. వాటిపై బరువు మోపుతూ వెల్లకిలా పడుకున్న నడవడం.. ఇలా క్రాలింగ్ వ్యాయామాల్లో చాలా రకాలే ఉన్నాయి. ఇలా రోజుకో భంగిమ చొప్పున పది నిమిషాల పాటు చేస్తే చక్కటి ఫలితాలు సొంతం చేసుకోవచ్చంటున్నారు నిపుణులు. అయితే ఏవైనా ఆరోగ్య సమస్యలున్న వారు, గర్భిణులు ఈ తరహా వ్యాయామాలకు దూరంగా ఉండాలని సూచిస్తున్నారు. ❐

ఐదు రొట్టెలు ఒకేసారి..

టీఇష్టపడని వాళ్లు చాలా తక్కువ అంటే చలికాలంలో మళ్లీ మళ్లీ తాగుతారు. అయితే మామూలు చాయ్ కంటే గ్రీన్ టీ మరీ మంచిది. దానికి అల్లం లాంటివి జోడించారంటే. రుచికి రుచి, ఆరోగ్యానికి ఆరోగ్యం.

గ్రీన్ టీ ఇలా చేద్దాం

- టీలో కాస్త దాల్చినచెక్క వేస్తే మంచి వాసన, గ్రీన్ అదనపు రుచి వస్తుంది. రోగనిరోధక శక్తి పెరుగుతుంది. రక్తంలో చక్కెర స్థాయి క్రమబద్ధం అవుతుంది.
- తాజా అల్లం ముక్కలు లేదా శొంఠిపొడి ఛాయ్ వేయడం వల్ల మందులు పని చేస్తాయి. దీని వల్ల ఊపిరితిత్తులు ఆరోగ్యంగా ఉంటాయి. శ్వాస ఇబ్బందులు తలెత్తవు. వంతులు, వికారం లాంటివి తగ్గుతాయి.
- గ్రీన్ టీలో కాస్త పసుపు జోడిస్తే రోగనిరోధక శక్తి పెరుగుతుంది. శరీరంలో చేరిన సూక్ష్మక్రిములు నశిస్తాయి.
- లవంగాలతో ఘాటైన రుచి పరిమళాలు జతచేరతాయి. వీటిలోనియాంటీ ఆక్సిడెంట్లు, యాంటీ మైక్రోబియల్ గుణాలు దగ్గు, జలుబు లాంటి సాధారణ ఆనారోగ్యాలను దూరం చేస్తుంది.
- ఇలాచీ పొడి వేస్తే.. ఆ పరిమళం కొత్త ఉత్సాహాన్నిస్తుంది. ఇమ్యూనిటీ పెరుగుతుంది. మిరియాల పొడి కూడా కత్తిరిస్తే అంతే. ❐

దాన్ని ఎంచక్కా నిజం చేసి చూపించింది. ఎలాగంటారా.. మనమంతా పిండిని చిన్న చిన్న భాగాలుగా తీసుకుని.. ఒక్కో దాన్ని చపాతీగా ఒత్తుకుంటాం కదా! అందుకు ఐదు భాగాలను అరచేత్తో కాస్త ఒత్తి. ఒకదాని మీద ఇంకొకటి చొప్పున పేర్చిందామె. ప్రతి దాని మధ్యలో కాస్త పొడిపింది. చల్లి. రోల్ చేసింది. అంతే.. ఐదు రొట్టెలు ఒక్కసారితో పూర్తయి పోయాయి. పొడిపిండి వల్ల ఒకదానికొకటి అంటుకోలేదు. ఆహా ఏం తెలివి! అనకుండా ఉండలేం కదూ! 'హ్యాక్ " ఇట్ విల్ మేఘ' పేరుతో ఇన్‌స్టాలో పోస్టయిన ఈ వీడియో వైరలైంది. దీనికి ఇప్పటిదాకా 70 లక్షల వ్యూస్, పైగా లైక్స్ వచ్చాయి. ❐

ఇంటి తోటలో లెట్యూస్ !

లెట్యూస్.. ఈ మధ్య కాలంలో బాగా వినిపిస్తోన్న ఆకుకూర. విదేశాల్లో బాగా పాపులర్ అయిన దీన్ని మన దగ్గరా సులువుగా పెంచుకోవచ్చు. సలాడ్లు, శాండ్‌విచ్‌లు, గ్రిల్డ్ ఐటెమ్స్‌తోపాటు.. వినియోగించొచ్చు. అదెలాగో తెలుసుకుందామా !

క్యాబేజీని పోలిన ఆకులతో ఆకుపచ్చ, ముదురాకుపచ్చ, బర్గండీ వంటి పలు రంగుల్లో కనిపిస్తుంది. లెట్యూస్. ఇది ఆస్తరేసీ కుటుంబానికి చెందిన ఆకుకూర. వేగంగా పెరిగే లక్షణం ఇది సుమారు 1240 అంత ఎత్తు ఎదుగుతుంది. దీనికి తెలుపు, పసుపు వర్ణంలో చిన్న చిన్న పూలు వస్తాయి. ఈ ఆకుకూరలో పోషక ఔషధ విలువలు ఎక్కువ. మొదట్లో లెట్యూస్ని కేవలం నూనె గింజల్ని ఉత్పత్తి చేయడానికి పెంచేవారట. తర్వాత కాలంలో గ్రీకులు, రోమన్లు వంటకాల్లో వినియోగించడం ప్రాచుర్యంలోకి వచ్చింది. మనదేశ వాతావరణంలో కాస్త వేడి ఎక్కువే దాన్ని తట్టుకునే రకాలైన బటర్హెడ్, రోమైన్... వంటి రకాలను ఏంచుకుంటే మేలు.. దీన్ని చల్లటి ప్రదేశంలోనే కాదు... షేడెడ్ గార్డెన్లూ, బాల్కనీల్లోనూ పెంచుకోవచ్చు. అయితే, కాసేపైనా నేరుగా సూర్యరశ్మి తగిలేలా చూసుకోవాలి.

సారవంతమైన పొడి మట్టిని ఎంచుకోవాలి. విత్తనాలను అంగుళం దూరంలో చల్లుకోవాలి. తేమ తగ్గకుండా రోజూ ఉదయాన్నే నీళ్లు పోయాలి. ఇవి మొలకెత్తడానికి ఏడు నుంచి పదిరోజులు పడుతుంది. వీటిని కావలసినంత వరకు కత్తిరించుకుని వాడుకోవచ్చు. మళ్లీ చిగురిస్తాయి. అయితే, ఈ ఆకుకూరకు పేనుబంక, కత్తెర పురుగు పడతాయి. వీటిని అరికట్టాలంటే... ఆ ఆకుల్ని తీసి పారేయాలి. లేదా వంటసోడా కలిపిన నీళ్ళో, వేపనూనెనో పిచికారీ చేస్తే సరి. ఆరోగ్యంగా ఎదుగుతాయి. ❐

చిగురిస్తాయి. .. కుండీల్లో పెంచాలనుకునేవారు...

అసూయతో పతనం

ధృతరాష్ట్రుని అర్ధాంగి గాంధారి.. పాండురాజు సతీమణి కుంతీదేవి కన్నా ముందే గర్భం దాల్చింది. కానీ కుంతీదేవే తొలుత ధర్మరాజుకు జన్మనిచ్చింది. కురువంశ పరంపరలో పాండురాజుకు ప్రథమ సంతానంగా ధర్మస్వరూపుడైన కుమారుడు జన్మించటంతో.. ఆ శుభవార్త హస్తినాపురమంతా వ్యాపించింది. ఆ సంగతి గాంధారి అంతఃపురానికి కూడా చేరింది. ఆమె అసూయతో రగిలిపోయింది. ధర్మరాజుకే భవిష్యత్తులో సామ్రాజ్యపగ్గాలు అప్పజెబుతారని ఈర్ష్య చెందింది. తట్టుకోలేక నిండుగర్భాన్ని విచ్చినం చేసుకుంది. అది తెలిసిన వ్యాస మహర్షి తక్షణం అంతః పురానికి చేరుకున్నాడు. మాంసపు ముద్దను నూబొక్క, ముక్కలుగా చేసి, నేతి కుండల్లో పెట్టించాడు. తదనంతరం వాటి నుంచే నూరుగురు కొడుకులు, ఒక కూతురు జన్మించారు. అపురూప మైన ఆ దృశ్య ప్రపంచాన్ని దర్శించుకునే భాగ్యాన్ని త్యాగం చేసి, అంధుడైన భర్త కోసం జీవితాంతం కళ్లకు గంతలు కట్టుకుంది. గాంధారి సాక్షాత్తూ శ్రీకృష్ణ భగవానుడినే శపించగలిగిన ఆధ్యాత్మిక సాధకురాలు ఆమె కానీ అసూయతో రగిలినందువల్ల తన పారమార్థిక శక్తినంతా కోల్పోయింది. కుల నాశకులైన కుమారులకు జన్మనిచ్చింది. అందుకే.. కురుక్షేత్ర సంగ్రామానికి కౌరవులలో, కృష్ణపరమాత్ముడో కారణం కాదు, నిండు చూలాలుగా ఉన్నప్పుడు గాంధారికి కలిగిన అసూయ, మనోవికారాలే అందుకు దారితీశాయి. అంటారు పండితులు. ❐

ఆధ్యాత్మికం

12-3-25 TERA PAGE 8.qxd:12-3-25 TERA PAGE 8.qxd 1/1/02 5:52 AM Page 1

న్యూ ఏజ్ కమర్షియల్ మూవీ 'దిల్ రూబా'

క సినిమా సూపర్ హిట్ తర్వాత సక్సెస్ ఫుల్ హీరో కిరణ్ అబ్బవరం నటిస్తున్న మూవీ "దిల్ రూబా". ఈసినిమా లో రుక్సర్ థిల్లాన్ హీరోయిన్ గా నటిస్తోంది. "దిల్ రూబా" చిత్రాన్ని శివమ్ సెల్యులాయిడ్స్, ప్రముఖ మ్యూజిక్ లేబుల్ సారెగమ తమ నిర్మాణ సంస్థ అయినటువంటి ఏ యూడ్లీ ఫిలిం సంయుక్తంగా నిర్మిస్తున్నాయి. రవి, జోజో జోస్, రాకేష్ రెడ్డి, సారెగమ నిర్మాతలుగా వ్యవహరిస్తున్నారు. విశ్వ కరుణ్ దర్శకత్వం వహిస్తున్నారు.

కిరణ్ అబ్బవరం

న్యూ ఏజ్ కమర్షియల్ మూవీగా ఈ నెల 14న హోలీ పండుగ సందర్భంగా ఈ సినిమా గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్‌కు వస్తోంది. ఇప్పటికే సాంగ్స్, టీజర్, ట్రైలర్‌తో హ్యూజ్ రెస్పాన్స్ తెచ్చుకున్న "దిల్ రూబా" అన్ని వర్గాల ప్రేక్షకుల దృష్టినీ ఆకర్షిస్తోంది. ఈ నేపథ్యంలో మూవీ హైలైట్స్‌ను లేటెస్ట్ ఇంటర్వ్యూలో వెల్లడించారు హీరో కిరణ్ అబ్బవరం. "దిల్ రూబా" సినిమా ఫైనల్‌గా చూసుకున్నాం. మూవీ ఔట్ పుట్ చూశాక చాలా కాన్ఫిడెంట్‌గా ఉన్నాం. సాంగ్స్‌కు మంచి రెస్పాన్స్ వచ్చింది. టీజర్, ట్రైలర్ అందరికీ బాగా రీచ్ అయ్యింది. ఈ సినిమా వుమెన్ రెస్పెక్ట్ ఫీలయ్యేలా ఉంటుంది. మిగతా వారితో పాటు ఫీమేల్ ఆడియెన్స్ "దిల్ రూబా"ను బాగా ఇష్టపడతారు. 2గంటల 20నిమిషాల మూవీలో ఎక్కడా బోర్ ఫీల్ అవ్వరు. థియేటర్స్ నుంచి బయటకు వచ్చే ప్పుడు ఒక మంచి మూవీ చూశామనే భావిస్తారు. "క" కంటే ముందు చేసిన సినిమా కదా ఇందులో కొత్తగా ఏదీ ఉండకపోవ చ్చు అనుకుంటారు కానీ 10 టు 20 పర్సెంట్ సీన్స్ ఎక్కడైనా చూసినట్లు అనిపించినా మిగతా మూవీ మొత్తం న్యూ ఏజ్ కమర్షియల్ దారిలో వెళ్తూ ఆకట్టుకుంటుంది. "దిల్ రూబా"లో ఏదో ఉంటుందని ఎక్స్ పెక్ట్ చేయొద్దనే మేము ముందే ప్రెస్ మీట్స్ లో కథ రివీల్ చేశాం. లవ్ లోని మ్యాజిక్ మూవ్ మెంట్స్ ను ఎంజాయ్ చేస్తారు. హీరో క్యారెక్టరైజేషన్ బాగుంటుంది. మనం సారీ, థ్యాంక్స్ ఎలా పడితే అలా చెప్పేస్తుంటాం. కానీ హీరోకు అలా చెప్పడం నచ్చదు. సారీ, థ్యాంక్స్ మాటలకు ఒక విలువ ఉందనేది అతని వెర్షన్. ఎక్స్ లవర్ ప్రెజెంట్ లవర్స్‌ను కలపడం కొత్తగా ఉంటుంది. ఇప్పటిదాకా మన సినిమాల్లో ఎక్స్ లవర్ వల్ల గొడవలు జరగ డం, కామెడీగా చూపించడం జరిగింది. కానీ "దిల్ రూబా"లో ఎక్స్ లవర్ తో కూడా ఒక స్నేహాన్ని షేర్ చేసుకోవచ్చు.

వినయ్ కుమార్, శ్రావణి మజ్జిరి, అరవింద్ ముదిగొండ, నోమిన తార ప్రధాన పాత్రల్లో నటిస్తున్న సినిమా "కాలమేగా కరిగింది". ఈ సినిమా ను సింగార క్రియేటివ్ వర్క్స్ బ్యానర్‌పై మరే శివశంకర్ నిర్మిస్తు న్నారు. సింగార మోహన్ దర్శకత్వం వహిస్తున్నారు. పొయెటిక్ ఫిల్మ్ "కాలమేగా కరిగింది" ఈ నెల 21న ప్రపంచ కవితా దినోత్సవం సందర్భంగా గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్‌కు రెడీ అవుతోంది. ఇప్పటికే ఈ మూవీ నుంచి రిలీజ్ చేసిన టీజర్, ఊహలోన ఊసులాడే.. పాటకు మంచి రెస్పాన్స్ వచ్చింది. ఆర్టిస్టిక్ వ్యాల్యూస్ ఉన్న లవ్ స్టోరీగా 'కాలమేగా కరిగింది' సినిమా ప్రేక్షకుల దృష్టిని ఆకర్షిస్తోంది. ఈ సినిమా మంచి విజయాన్ని సాధిస్తుందనే నమ్మకాన్ని మూవీ మేకర్స్ వ్యక్తం

21న 'కాలమేగా కరిగింది'

చేస్తున్నారు. నటీనటులు: వినయ్ కుమార్, శ్రావణి మజ్జిరి, అరవింద్ ముదిగొండ, నోమిన తార, తదితరులు. టెక్నికల్ టీమ్: రచన దర్శకత్వం: సింగార మోహన్, ప్రొడ్యూసర్: మరే శివశంకర్ బ్యానర్: సింగార క్రియేటివ్ వర్క్స్ డీవోపీ: వినీత్ పబ్బతి, ఎడిటర్: రా యోగేష్, మ్యూజిక్ డైరెక్టర్ గుడప్పన్, పీఆర్ఓ జీఎస్ కే మీడియా (సురేష్ శ్రీనివాస్).

'వీర ధీర సూరన్ పార్ట్2' నుంచి సాంగ్

చియాన్ విక్రమ్ మోఎస్ట్ ఎవైటెడ్ యాక్షన్‌ప్యాక్డ్ మూవీ వీర ధీర సూరన్ పార్ట్ 2. సక్సెస్ ఫుల్ డైరెక్టర్ ఎస్.యు. అరుణ్ కుమార్ దర్శకత్వం వహించిన ఈ చిత్రంలో ఎస్.జె. సూర్య, సూరజ్ వెంజరాముడు, దుషార విజయన్ వంటి అద్భుతమైన నటులు ఉన్నారు. హెచ్.ఆర్. పిక్చర్స్ రియా శిబు నిర్మించిన వీర ధీర సూరన్ పార్ట్ 2 ఒక యాక్షన్ థ్రిల్లర్, ఇది ప్రేక్షకు లకు సీట్ ఎడ్జ్ సినిమాటిక్ ఎక్స్ పీరియన్స్ ఇస్తుంది. ఇప్పటికే రిలీజైన ప్రమోషనల్ కంటెంట్‌కి ట్రెమండస రెస్పాన్స్ వచ్చింది. మేకర్స్ కళ్లల్లో సాంగ్‌ని రిలీజ్ చేశారు. స్టార్ కంపోజర్ జీవి ప్రకాష్ కుమార్ ఈ పాటని బ్యూటీఫుల్ లవ్ మెలోడీగా కంపోజ్ చేశారు. శరత్ సంతోష్, రేష్మ శ్యామ్ తమ ప్లజెంట్ వోకల్స్ మెలోడీ అండ్ గ్రేస్‌ని మరింత ఎలివేట్ చేశారు. రాజేష్‌గోపిశెట్టి రాసిన లిరిక్స్ మనసుని హత్తుకున్నాయి. ఈ సాంగ్‌లో విక్రమ్, దుషార విజయన్ కెమిస్ట్రీ చాలా నేచురల్‌గా వుంది. ఈ లవ్ ట్రాక్ ఇన్స్టంట్ హిట్‌గా నిలిచింది. ఈ చిత్రానికి తేని ఈశ్వర్ సినిమా టోగ్రఫీ అందిస్తున్నారు. జి.కె. ప్రసన్న ఎడిటింగ్ వర్క్ పర్యవేక్షి స్తున్నారు. సి.ఎస్. బాలచందర్ ఆర్ట్ డైరెక్టర్. చియాన్ విక్రమ్‌దర్శకుడు యు.ఎస్. అరుణ్ కుమార్‌నిర్మాత రియా శిబుల అద్భుత మైన కొలాబరేషన్‌లో వస్తున్న వీర ధీర సూరన్ పార్ట్ 2పై ట్రేడ్ వర్గాలు, ప్రేక్షకులలో చాలా అంచనాలు వున్నాయి. తెలుగులో ఎన్వీఆర్ సినిమాస్ ద్వారా ఈ సినిమా గ్రాండ్‌గా విడుదల కానుంది. ఈ చిత్రం మార్చి 27, 2025న ప్రపంచ వ్యాప్తంగా థియేటర్లలో విడుదల కానుంది.



సాయి కుమార్‌కి కొమరం భీమ్ జాతీయ పురస్కారం

నటుడిగా స్వర్ణ ఉత్సవం జరుపుకుంటున్న డైలాగ్ కింగ్ సాయి కుమార్ అగ్ని సాయి కుమార్‌కి 2024 సంవత్సరానికి గాను ప్రతిష్టాత్మక జాతీయ పురస్కారానికీ ఎంపికచేసినట్లు సెలక్షన్ చైర్మన్ సి.పార్థ సారథి ఐఎఎస్, కోచైర్మన్ నాగబాల డి.సురేష్ కుమార్, కన్వీనర్ కొమరం సోనే రావు, శిడాం అర్జు మాస్టారు, అధికారిక ప్రకటనలో తెలియచేసారు. గత 12 సంవత్సరాలుగా భారత కల్చ రల్ అకాడమి, ఓం సాయి తేజ ఆర్ట్స్, ఆదివాసి సాంస్కృతిక పరిషత్ సంయుక్త నిర్వహణలో ఈ అవార్డ్ ను అందిస్తున్నామని, గతంలో ఈ కొమరం భీమ్ అవార్డును సుద్దాల అశోక్ తేజ, అల్లాణి శ్రీధర్, లెజెండరీ ఆర్టిస్ట్ రాజేంద్ర ప్రసాద్, గూడ అంజయ్య వంటి దిగ్గజాలకు ఈ పురస్కారంతో సన్మానించమని, అవార్డుతో పాటు జ్ఞాపికను, యాభై ఒక వెయ్యిరూపాయల నగదు అందిస్తా మని, కమిటి సభ్యులు తెలియ చేసారు. మార్చి 23 నాడు ఈ పురస్కా రోత్సవం కొమరం భీమ్ జిల్లా, ఆసిఫాబాద్ కేంద్రం లోని ప్రమీలగార్డెన్స్‌లో స్థానిక శాసన సభ్యులు శ్రీమతి కోవా లక్ష్మి, ప్రముఖ బి జే పి నాయకులు శ్రీ అరిగెల నాగేశ్వర రావు పర్యవేక్షణలో జరుపుతున్నామని, రాజకీయ, సినీ, వ్యాపార, గిరిజన ప్రము ఖులు పెద్ద సంఖ్యలో హాజరుకానున్నారని వారు తెలియ చేసారు. ఈ సంద ర్భంగా గిరిజన కళా కారులతో పలు గిరిజన సాంప్రదాయ నృత్యాల ప్రదర్శన ఆకర్షణ కాబోతుందని తెలిపారు.

రియలిస్టిక్ మూవీ 'కోర్ట్'

నేచురల్ స్టార్ నాని వాల్ పోస్టర్ సినిమా ప్రెజెంట్ చేస్తున్న మూవీ కోర్ట్ స్టేట్ వర్సెస్ ఎ నోబడీ ప్రియదర్శి ప్రధాన పాత్రలో నటిస్తున్న ఈ చిత్రాన్ని రామ్ జగదీష్ దర్శకత్వం వహించారు. ప్రశాంతి తిపిర్నేని నిర్మించారు. దీప్తి గంటా సహ నిర్మాతగా వ్యవహరించారు. ఈ చిత్రం మార్చి 14న థియేటర్లలో విడుదలకు సిద్ధమవుతోంది. ఇప్పటికే రిలీజైన ట్రైలర్ అలానే ప్రేమలో పాట కూడా ప్రేక్షకుల నుంచి అద్భుతమైన ప్రశంసలు అందుకున్నాయి. ఈ నేపథ్యంలో ఈ సినిమాలో ముఖ్య పాత్రలో కనిపించబోతున్న ప్రియదర్శి మీడియాతో కొన్ని విషయాలు పంచుకున్నారు. **"కోర్ట్" సినిమా ప్రయాణం ఎలా మొదలైంది?**

ప్రియదర్శి

2022లో నేను రామజగదీష్ వేరే సినిమా చేస్తున్న టైంలో మండుటెండలో ఒక చెట్టు కింద కూర్చుని ఇద్దరం మాట్లాడుకుంటూ ఉన్నాం. ఈసారి కచ్చితంగా ఒక మంచి సినిమా చేయాలి అనుకుంటూ ఉన్న సమయంలో రామ్ జగదీష్ ఒక ఐడియా ఉంది అని చెప్పారు. సరే కథ రాసుకొని రమ్మని చెప్పాను. ఒక ఆరు నెలలకి కథ మొత్తం రాసుకుని తీసుకోవచ్చాడు. ఇలాంటి కథలు ఇప్పుడు ఎవరు చేస్తారు అని అను కుంటూ ఉన్న సమయంలోనే ఇది గనుక హిట్ అయితే ప్రేక్షకులకు గుర్తుండిపోయి సినిమా అవుతుంది అని గట్టి నమ్మకం కలిగింది. మళ్లీ నెక్స్ట్ సమ్మర్‌కి నాని అన్నతో గోవాలో "హాయ్ నాన్న" సినిమా చేస్తున్న టైంలో ఈ కథ గురించి చెప్పిన ప్పుడు నాని అన్న ఈ కథ వింటాను అని చెప్పారు. అలా స్టార్ట్ అయింది ఈ స్టోరీ. **లాయర్ పాత్రలో మొదట మిమ్మల్ని అనుకున్నారా?** ఈ కథ చెప్పినప్పుడు అలానే రాసేటప్పుడు ఎవరైనా పెద్ద ఆర్టిస్ట్ చేస్తే బాగుంటుంది అని అనుకున్నాడు రామ జగదీష్. కానీ నేను ఈ క్యారెక్టర్ చేస్తానని బ్రతిమిలాడాను. సరే అని ఒప్పుకొని నాని దగ్గరికి వెళ్లి చెప్పినప్పుడు అన్న కూడా అదే అన్నాడు. ఈ క్యారెక్టర్ చేసేటప్పుడు లాయర్లు మీద రెస్పెక్ట్ పెరిగింది.అంబేద్కర్ రాసిన రాజ్యాంగం మనకి ఎంతగా ఉపయోగ పడుతుంది అని అర్థం అయింది. **సినిమాని లాయర్లకు చూపించరా?** ఎస్, కొంత మంది లాయర్లకు అలానే బార్ కౌన్సిల్ వారికి చూపిద్దాం అనుకుంటున్నాం. కొంత మంది బార్ కౌన్సిల్ మెంబెర్స్ నుంచి కూడా పాజిటివ్ రెస్పాన్స్ వచ్చింది. అలానే అడ్వకేట్ జనరల్ సుదర్శన్ రెడ్డి గారిని కూడా కలిసి ఇన్వైట్ చేద్దాం అనుకుంటున్నాం. **నాని ఈ సినిమా చూడండి నచ్చకపోతే నా సినిమా కూడా చూడటం మానేయండి అని అన్నారు దాని మీద మీ ఒపీనియన్?** అది ఆయనకు కథ మీద వున్న నమ్మకం. నాని ఎంచుకునే కథలు కూడా అలానే వుంటాయి. నాని అన్న ఒక క్రెడిబుల్ అండ్ రిలయబుల్ యాక్టర్ స్క్రిప్ట్ చూజ్ చేసుకునే విషయంలో. అలాంటి వ్యక్తి కథ విన్నాక "మన దగ్గర ఒక గుడ్ కథ వుంది దానిని గ్రేట్ కథగా తీయాలి"అని అన్నారు. అలానే ఆయన సినిమా చూసాక నేను ఏదో అనుకున్నా కానీ చాలా బాగా వచ్చింది" అని అన్నారు. **డ్రీమ్ రోల్?** బయోపిక్ చేయాలని వుంది. శాంతా బయోటెక్ ఫౌండర్ అండ్ చైర్మన్ కే ఐ వరప్రసాద్ బయోపిక్ చేయాలని ఎప్పటి నుంచో వుంది. కోర్టు సినిమాకి పెట్టిన డబ్బుల కంటే ఎక్కువ వస్తే నేను కమర్షియల్ హీరో అని అనుకుంటాను అన్నారు.

అషికా రంగనాథ్ నయా లుక్

డివోషనల్ థ్రిల్లర్ సినిమా 'షణ్ముఖ'

కొత్త తరహా కథలతో రూపొందే డివోషనల్ థ్రిల్లర్స్‌కు ప్రేక్షకుల్లో మంచి ఆదరణ వుంది. ఇప్పుడు అదే తరహాలో ఓ ఇంట్రెస్టింగ్ డివోషనల్ కథతో రూపొందుతున్న చిత్రం షణ్ముఖ కూడా ఆ జాబితాలో చేరడానికి రెడీ అవుతోంది. డివోషనల్ సస్పెన్స్ థ్రిల్లర్‌గా షణ్ముఖ. అనే పవర్‌ఫుల్ టైటిల్‌తో రూపొందుతున్న ఈ చిత్రంలో ఆది సాయికుమార్ కథానాయకుడు. అవికాగోర్ కథానాయికగా నటిస్తున్న ఈ చిత్రానికి షణ్ముగం సాప్పని దర్శకుడు. శాసనసభ అనే పాన్ ఇండియా చిత్రంతో అందరికి సుపరిచితమైన సంస్థ సాప్‌బ్రో ప్రొడక్షన్స్ సంస్థ తమ ద్వితీయ చిత్రంగా ఈ చిత్రాన్ని నిర్మి స్తుంది. సాప్పని బ్రదర్స్ సమర్పణలో తులసీరామ్ సాప్పని, షణ్ముగం సాప్పని, రమేష్ యాదవ్ ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. చిత్రీకరణ పూర్తిచేసుకున్న ఈ చిత్రం ప్రస్తుతం నిర్మాణానంతర పనులను శరవేగంగా జరుపు కుంటోంది. కాగా ఈచిత్రాన్ని మార్చి 21న ప్రపంచవ్యాప్తం గా విడుదల చేస్తున్నట్లు ప్రకటించారు మేకర్స్ ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో నటుడు ఆది సాయికుమార్ మాట్లాడుతూ, విడుదలకు ముందే ఈ సినిమా అన్ని డిజిటల్ హక్కులు, అన్ని భాషల శాటిలైట్ హక్కులు, థియేట్రికల్ హక్కులు ఫ్యాన్సీ రేటుకు అమ్ముడు పోవడం ఆనందంగా ఉంది. నా సినిమా విడుదలై సంవత్సరం దాటిపోయిది. పైనల్‌గా మార్చి 21తో షణ్ముఖతో వస్తున్నాను. ఈ సినిమా క్రెడిట్ అంతా దర్శక, నిర్మాత షణ్ముగం సాప్పని. ఈ సినిమా విషయంలో ఆయన చాలా కష్టపడ్డాడు. ఈ సినిమా బిజినెస్ అయిపోవడం కూడా హ్యాపీగా ఉంది. రవిబసూర్‌తో సంగీతంతో పాటు ఆయన అందించిన నేపథ్య సంగీతం సినిమాను మరో లెవల్‌కు తీసుకు వెళు తుంది. అవికాతో పనిచేయడం హ్యాపీగా పీలయ్యాను. మళ్లీ మరో సారి ఆమెతో ఓ సినిమా చేయాలని ఉంది. తప్పకుండా మంచి సినిమాకు ప్రేక్షకుల ఆదరణ ఉంటుంది. కాబట్టి ఈ సినిమా హిట్ అవుతుం దనే నమ్మకం ఉంది అన్నారు. అవికా గోర్ మాట్లాడుతూ, అందరిలాగే ఈ సినిమా కోసం నేను ఆసక్తిగా ఎదురుచూస్తు న్నాను. ఇది నా కెరీర్‌లో చాలా ప్రత్యేకమైన సినిమా నాకు సపోర్ట్ చేసినందుకు అందరికి థ్యాంక్స్. ప్రతినాయకుడు చిరాగ్ మాట్లాడుతూ, అమేజింగ్, డివోషనల్ ఫిల్మ్ ఇది. ప్రొడక్షన్ వాల్యూస్ ఉన్న సినిమా. నేను ఎదురుచూస్తున్న ఓ డిఫరెంట్ పాత్ర ఇందులో దొరికింది. తప్ప కుండా సినిమా అందరికి నచ్చుతుందనే నమ్మకం ఉంది అన్నారు.

ఏప్రిల్ 18న 'చౌర్య పాఠం'

బ్లాక్ బస్టర్ డైరెక్టర్ త్రినాథరావు నక్కిన తన అప్ కమింగ్ క్రైమ్‌కామెడీ డ్రామా చౌర్య పాఠంతో మూవీ ప్రొడక్షన్ అడుగు పెడుతున్నారు. యంగ్ ట్యాలెంటెడ్ ఇంద్రా రామ్‌ను హీరోగా పరిచయం చేస్తున్నారు. కార్తికేయ 2 మొదలైన చిత్రాలకు చందూ మొండేటి వద్ద అసోసియేట్ డైరెక్టర్‌గా పని చేసిన నిఖిల్ గొల్లమారి ఈ మూవీతో దర్శకునిగా పరిచయం అవుతున్నారు. నక్కిన నరేటివ్ బ్యానర్‌పై రూపొందు తున్న ఈ మూవీకి వి చూడామణి సహ నిర్మాత. ఈ చిత్రం టీజర్ థ్రిల్లింగ్ క్రైమ్, డార్క్ హ్యూమర్ బ్లెండ్‌తో ఇప్పటికే బజ్ క్రియేట్ చేసింది. నాగ చైతన్య లాంచ్ చేసిన ప్రమోషనల్ సాంగ్‌కు అద్భుతమైన రెస్పాన్స్ వచ్చింది. సమ్మర్‌లో పన్ అఫ్ ది బిగ్గెస్ట్ అట్రాక్షన్‌గా చౌర్య పాఠం ఏప్రిల్ 18న థియేటర్లలోకి వస్తుందని మేకర్స్ అనౌన్స్ చేశారు. పరీక్షలు ముగిసి, వేసవి సెలవులు ప్రారంభ మవుతున్నందున ఈరిలీజ్ డేట్ పాఠశాల, కళాశాల విద్యార్థులకు పర్ఫెక్ట్ టైం. వినోదాన్ని ఆస్వాదించాలనుకునే స్నేహితులకు ఈ మూవీ ఒక సరదా ప్రయాణంగా ఉంటుంది. లీడ్ యాక్టర్స్ వారి ముఖాలను రహస్యంగా కప్పి ఉంచిన రిలీజ్ పోస్టర్ ఆసక్తిని మరింత పెంచు తుంది. విడుదలకు దాదాపు ఒక నెల సమయం ఉన్నం దున, చిత్ర బృందం ప్రమో షనల్ యాక్టివిటీస్‌ని వేగవంతం చేస్తోంది. ఈ చిత్రంలో పాయల్ రాధాకృష్ణ కథా నాయికగా నటిస్తుండగా, రాజీవ్ కనకాల, మస్తీ అలీ ముఖ్య మైన కీలక పాత్రలను పోషిస్తున్నారు. ఈ చిత్రంలో మరో బిగ్గెస్ట్ ఎట్రాక్షన్ ఈ కథను సినిమాటోగ్రాఫర్ కార్తీక్ ఘట్ట మనేని రాశారు. అతను కెమెరా వర్క్ కూడా నిర్వహి స్తున్నారు. దావ్‌జాంద్ మ్యూజిక్ అందిస్తున్నారు. హనుమాన్ ఫేమ్ శ్రీ నాగేంద్ర తంగాల ప్రొడక్షన్ డిజైనర్. ఉతుర ఎడిటింగ్ విధులను నిర్వహిస్తున్నారు. తారాగణం: ఇంద్ర రామ్, పాయల్‌రాధాకృష్ణ, రాజీవ్ కనకాల, మస్తీ అలీ, మాడి మానే పల్లి, అంజి వల్గుమాన్, ఎడ్వర్డ్ పెరేజీ, సుప్రియ ఐసోలా, క్రీష్ రాజ్, సహదేవ్, సాంకేతిక సిబ్బంది: రచన, దర్శ కత్వం: నిఖిల్ గొల్లమారి, నిర్మాత:నక్కినత్రినాధరావు, బ్యానర్: నక్కిన నరేటివ్, కథ అండ్ డీవోపీ: కార్తీక్ ఘట్టమనేని, ప్రొడక్షన్ డిజైన్ శ్రీ నాగేంద్ర తంగాల సంగీతం:దావ్‌జాంద్ ఎడిటర్: ఉత్తర, సహ నిర్మాత: వి చూడామణి, సాహిత్యం: బాస్కర బట్ల, కళ్యాణ చక్రవర్తి, రోల్ రైడా, కృష్ణకాంత్, నిఖిల్ గొల్ల మారి,కొరియో గ్రఫీ: విజయ్ బిన్ని, విజయ్ పోలాకి పీఆర్వో: వంశీ శేఖర్.

'రాబిన్‌హుడ్' స్పెషల్ సాంగ్ రిలీజ్

వెంకీ కుడుముల దర్శకత్వంలో హీరో నితిన్ నటించిన రాబిన్ హుడ్ చిత్రం నుంచి అందరూ ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న మూడవ సింగిల్ "అది ధ సర్ప్రైజ్" ను విడుదల చేశారు. మొదటి రెండు పాటలు బ్లాక్ బస్టర్స్ అయిన తర్వాత ఈ పాటను ఇప్పుడు ప్రేక్షకుల ముందుకు తీసుకు వచ్చారు. మైత్రి మూవీ మేకర్స్ నిర్మించిన ఈ చిత్రంలో శ్రీలీల కథానాయికగా నటించింది. టైటిల్‌కి తగినట్లుగా, ఈ పాట కేతిక శర్మ పాత్ర చుట్టూ ఉన్న ఆశ్చర్యకరమైన, హాస్యభరితమైన సంఘటనల శ్రేణిని ప్రదర్శిస్తుంది. జివి ప్రకాష్ కుమార్ బీట్‌లతో కూడిన హైఎనర్జీ మాస్ పాటను అందించారు. వీణ, నాదస్వరం జోడించడం వలన దానికి ప్రత్యేకమైన, క్లాసీ టచ్ వచ్చింది. ఈ ప్రత్యేక పాటలో కేతికా శర్మ తన అద్భుత మైన జాస్మిన్ బ్లౌజ్, ఎనర్జిటిక్ డాన్స్ మూవ్స్‌తో తన గ్లామర్‌ని జోడించి, పాటను విజువల్ ట్రీట్‌గా మార్చింది. సోషల్ మీడియాలో ఇన్స్టంట్ హిట్‌గా నిలిచిన ఈ పాట థియేటర్స్‌లో ప్రేక్షకులను డాన్స్ చేపించడం పక్కాగా కనిపిస్తుంది. నీతి మోహన్, అనురాగ్ కులకర్ణి తమ అద్భుతమైన గాత్రాలతో ఈ పాటకు ప్రాణం పోశారు, అకాడమీ అవార్డు గ్రహీత చంద్రబోస్ రాసినసాహిత్యం పాటకు అదనపు ఆకర్షణగా నిలిచింది. శేఖర్ మాస్టర్ కొరియోగ్రఫీ పాట వైబ్‌కి తగ్గట్టు మంచి ఎనర్జిటిక్‌గా ఉంది. "అది ధ సర్ప్రైజ్" నిస్సందేహంగా ఈ సంవత్సరం అత్యంత హాటెస్ట్ పాటలలో ఒకటిగా తన స్థానాన్ని సంపాదించుకుంది. ఈ పాటలో చివరి విజువల్స్‌లో నితిన్ మరియు శ్రీలీల కలిసి చేసిన డాన్స్ నెక్స్ట్ లెవెల్‌కి తీసుకు వెళ్ళింది. నవీన్ యెర్నేని మరియు వై రవిశంకర్ నిర్మించిన రాబిన్‌హుడ్ మార్చి 28న పెద్ద తెరపైకి రానుంది. సాయిశ్రీరామ్ సినిమాటోగ్రఫీ, కోటి ఎడిటర్. రాం కుమార్ ఆర్ట్ డైరెక్టర్. విడుదల దగ్గర పడుతుండటంతో, చిత్ర యూనిట్ ప్రొమోషన్స్ లో జోరుని పెంచి ప్రేక్షకుల్లో సినిమాపై అన్ని రకాలుగా క్యూరియా సిటీ పెంచుతుంది. తారాగణం: నితిన్, శ్రీలీల, రాజేంద్రప్రసాద్, వెన్నెల కిషోర్ తదితరులు.

12-3pg10.qxd:12-3pg10.qxd 1/1/02 5:49 AM Page 1

ఛాంపియన్స్ ట్రోఫీ..

టీం ఆఫ్ ది టోర్నీ కెప్టెన్‌గా మిచెల్

టీమిండియాలో కోహ్లీతో సహా 6గురికి అవకాశం

నో ఛాన్స్ అంటూ రోహిత్‌కు ఐసిసి బిగ్ షాక్

న్యూఢిల్లీ: ఛాంపియన్స్ ట్రోఫీ-2025 ముగిసింది. టీం ఇండియా 12 సంవత్సరాల తర్వాత మరోసారి ఈ ట్రోఫీని గెలుచుకుంది. ఈసారి రోహిత్ శర్మ కెప్టెన్సీలో భారత జట్టు టైటిల్‌ను కైవసం చేసుకుంది. ఫైనల్లో కెప్టెన్ రోహిత్ అత్యుత్తమ ఇన్నింగ్స్ ఆడి జట్టు విజయానికి స్టార్‌గా నిలిచాడు. ఈ విజయంపట్ల దేశం మొత్తం రోహిత్, టీం ఇండియాను అభినందిస్తున్న తరుణంలో, ఇంటర్నేషనల్ క్రికెట్ కౌన్సిల్ (ఐసిసి) ఒక షాకింగ్ నిర్ణయం తీసుకుంది. టోర్నమెంట్ ముగిసిన తర్వాత తాజాగా ఐసిసి టోర్నమెంట్ ఉత్తమ జట్టును ప్రకటించింది. కానీ, ఛాంపియన్ కెప్టెన్ రోహిత్ అందులో చోటు దక్కించుకోలేదు. ఐసిసి మిచెల్ సాంట్నర్‌ను ఈజట్టుకు కెప్టెన్‌గా నియమించింది. న్యూజిలాండ్ కెప్టెన్ సాంట్నర్ తన జట్టును అద్భుతంగా నడిపించడమే కాకుండా టోర్నమెంట్‌లో 9 వికెట్లు పడగొట్టాడు. ఇక టీమిండియా నుంచి 6గురు ఆటగాళ్లకు ఇందులో స్థానం లభించింది. టాప్‌మిడిల్ ఆర్డర్‌లో, టీమిండియా ఆత్మలుగా పేరుగాంచిన విరాట్ కోహ్లీ, శ్రేయాస్ అయ్యర్, కేఎల్ రాహుల్ ఎంపికయ్యారు. అదే సమయంలో, బౌలింగ్‌లో అద్భుతాలుచేసిన స్పిన్నర్ వరుణ్ చక్రవర్తి, పేసర్ మహ్మద్ షమీ కూడా చోటు దక్కించుకున్నారు. కాగా, అక్షర్ పటేల్ 12వ ఆటగాడిగా ఎంపికయ్యాడు. రోహిత్‌కు ఎందుకు స్థానం దక్కలేదనేది ప్రస్తుతం చర్చనీయాంశమైంది. ఈనెల 9 ఆదివారం దుబాయ్‌లో జరిగిన ఫైనల్‌లో టీమిండియా న్యూజిలాండ్‌ను 4 వికెట్ల తేడాతో ఓడించి టైటిల్‌ను గెలుచుకుంది. ఫైనల్లో భారత కెప్టెన్ రోహిత్ శర్మ 76 పరుగుల అద్భుతమైన ఇన్నింగ్స్ ఆడాడు. దాని ఆధారంగా టీం ఇండియా 252 పరుగుల లక్ష్యాన్ని సాధించి వరుసగా రెండో టైటిల్‌ను గెలుచుకుంది. ఈ ఇన్నింగ్స్‌కు రోహిత్ ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్‌గా కూడా ఎంపికయ్యాడు. అయితే ఐసిసి టోర్నమెంట్ జట్టును ఎంపిక చేసినప్పుడు, రోహిత్‌ను కెప్టెన్‌గా చేయలేదు. కానీ, 12 మంది ఆటగాళ్లలో చేర్చలేదు.

వాస్తవానికి ఫైనల్‌కు ముందు ఈ టోర్నమెంట్‌లో భారత కెప్టెన్ బ్యాట్ ఎక్కువ పరుగులు చేయకపోవడంతో రోహిత్‌కు స్థానం లభించలేదనేది ఐసిసి వర్గాలు చెబుతున్నాయి. మొత్తం టోర్నమెంట్‌లో రోహిత్ 5 ఇన్నింగ్స్‌లో 180పరుగులు మాత్రమే చేశాడు. ఇటువంటి పరిస్థితిలో, ఓపెనర్‌గా జట్టులో అతనిస్థానాన్ని కనుగొనడం కష్టం. టోర్నమెంట్‌లో అత్యధిక పరుగులు సాధించిన రచిన్ రవీంద్ర, ఆఫ్ఘనిస్తాన్ ఓపెనర్ ఇబ్రహీం జద్రాన్‌లను ఓపెనర్లుగా ఎంపికచేశారు. ఇటువంటి పరిస్థితిలో, రోహిత్‌కు చోటు దక్కలేదు. ఐసిసి ప్రకటించిన ఛాంపియన్స్ ట్రోఫీ టీం ఆఫ్ ది టోర్నమెంట్‌లో మిచెల్ సాంట్నర్ (కెప్టెన్), రచిన్ రవీంద్ర, ఇబ్రహీం జాద్రాన్, విరాట్ కోహ్లీ, శ్రేయాస్ అయ్యర్, కేఎల్ రాహుల్ (వికెట్ కీపర్), గ్లెన్ ఫిలిప్స్, అజ్మతుల్లా ఒమర్జాయ్, మాట్ హెన్రీ, మహమ్మద్ షమీ, వరుణ్ చక్రవర్తి, అక్షర్ పటేల్ ఉన్నారు.

ఏసియన్ లెజెండ్స్ లీగ్‌లో..

ఏసియన్ స్టార్స్ గెలుపు

6 వికెట్ల తేడాతో అఫ్ఘానిస్థాన్ పఠాన్స్ చిత్తు

న్యూఢిల్లీ: ఏసియన్ లెజెండ్స్ లీగ్-2025 తొలి ఎడిషన్ ఘనంగా ప్రారంభమైంది. ఈ టోర్నీలో మొత్తం ఐదు జట్లు ఏసియన్ లయన్స్, శ్రీలంక లయన్స్, అఫ్ఘానిస్థాన్ పఠాన్స్, ఇండియన్ రాయల్స్, బంగ్లాదేశ్ టైగర్స్ పాల్గొంటున్నాయి. ఇండియన్ రాయల్స్ తరపున టీమిండియా స్టార్లు శిఖర్ ధవన్, ఇర్ఫాన్ పఠాన్, యూసఫ్ పఠాన్, అంబటి రాయుడు, మనోజ్ తివారి, మునాఫ్ పటేల్ తదితర స్టార్లు ఆడుతున్నారు. ఇక ఈ టోర్నీ తొలి మ్యాచ్‌లో ఏసియన్ స్టార్స్, అఫ్ఘానిస్థాన్ పఠాన్స్ జట్లు తలపడ్డాయి. రసవత్తరంగా సాగిన ఈ మ్యాచ్‌లో ఏసియన్ స్టార్స్ జట్టు 6 వికెట్ల తేడాతో అఫ్ఘానిస్థాన్ పఠాన్స్ జట్టును ఓడించింది. తొలుత బ్యాటింగ్ చేసిన అఫ్ఘానిస్థాన్ షోయబ్ ఖాన్ (63 బంతుల్లో 104 నాటౌట్) మెరుపు శతకంతో కదం తొక్కడంతో నిర్ణీత 20 ఓవర్లలో 3 వికెట్ల నష్టానికి 216 పరుగుల భారీస్కోర్ చేసింది. అఫ్ఘానిస్థాన్ ఇన్నింగ్స్‌లో కెప్టెన్ అస్గర్ అఫ్ఘాన్ (65) అర్ధ సెంచరీతో రాణించాడు. అనంతరం బరిలోకి దిగిన ఏషియన్ స్టార్స్ కెప్టెన్ మెహ్రాన్ ఖాన్ (52 బంతుల్లో 109 నాటౌట్) సునామీ శతకంతో విరుచుకుపడటంతో 19.5 ఓవర్లలో లక్ష్యాన్ని ఛేదించింది. మరో ఎండ్‌లో మెహ్రాన్ ఖాన్‌కు పెద్దగా సపోర్ట్ లేనప్పటికీ ఒంటిచేత్తో ఏషియన్ స్టార్స్ జట్టును గెలిపించాడు. ఏసియన్స్ స్టార్స్ ఇన్నింగ్స్‌లో అంకిత్ నర్వాల్ (39), రాఘవ్ ధావన్ (34 నాటౌట్) ఓ మోస్తరు స్కోర్లు చేశారు. ఇక మరో మ్యాచ్ జరగాల్సి ఉండగా అది రద్దైంది. ఈ రెండో మ్యాచ్‌లో బంగ్లాదేశ్ టైగర్స్, ఇండియన్ రాయల్స్ జట్లు తలపడాల్సి ఉండింది. ఇక ఏసియన్ లెజెండ్స్ లీగ్‌లో ఇండియన్ రాయల్స్ జట్టులో అంబటి రాయుడు, మనోజ్ తివారి, సుబ్రమణ్యం బద్రీనాథ్, ఫయాజ్ ఫజల్, శిఖర్ ధవన్, యూసఫ్ పఠాన్, ఇర్ఫాన్ పఠాన్, నమన్ ఓఝా, శ్రీవట్స్ గోస్వామి, అనురీత్ సింగ్, ము నాఫ్, కరణ్‌వీర్ సింగ్, బరిందర్ శ్రాన్, షాదాబ్ జకాతి, మన్ప్రీత్ గోని, సుదీప్ త్యాగి ఉన్నారు.

మహిళల ప్రీమియర్ లీగ్‌లో..

ఫైనల్ రేస్‌లో ముంబై

న్యూఢిల్లీ: మహిళల ప్రీమియర్ లీగ్ (డబ్ల్యూపీఎల్)లో అగ్రస్థానంతో నేరుగా ఫైనల్ చేరేందుకు ముంబై ఇండియన్స్ జట్టు విజయం దూరంలో నిలిచింది. గెజరాత్ జెయింట్స్‌పై జరిగిన ఉత్కంఠ పోరులో ముంబై 9 పరుగుల తేడాతో గెలుపొందింది. మొదట ముంబై నిర్ణీత 20 ఓవర్లలో 179 పరుగులు చేసింది. ప్లేయర్ ఆఫ్ ద మ్యాచ్ కెప్టెన్ హర్మన్ ప్రీత్ (33 బంతుల్లో 54; 9 ఫోర్లు) అర్ధసెంచరీ సాధించింది. తర్వాత గుజరాత్ 20 ఓవర్లలో 170 పరుగులకు ఆలౌ ఐంది. భారతి (25 బంతుల్లో 61; 8 ఫోర్లు, 4 సిక్స్‌లు) ముంబై బౌలర్లపై విరుచుకు పడింది. ఒకదశలో జెయింట్స్ 92 పరుగులకే 6 వికెట్లు కోల్పోయి ఓటమికి సిద్ధమవగా, భారతి ధనాధన్ ఆటతో ఆశలు రేపింది. 41 బంతుల్లో 88 పరుగుల సమీకరణం ఆఖరి ఓవర్‌కు వచ్చేసరికి 6 బంతుల్లో 13 పరుగులుగా మారింది. కానీ 20వ ఓవర్ వేసిన హేలీ, తనూజ (10)ను రనౌట్ చేసింది. తర్వాతి బంతికి సిమ్రాన్ (18; 1 ఫోర్,1 సిక్స్), చివరి బంతికి ప్రియా (1) వికెట్లు తీసి ఆలౌట్‌చేసింది. ప్రస్తుతం ముంబై, ఢిల్లీక్యాపిటల్స్ 10 పాయింట్లతో సయు క్తంగా అగ్రస్థానంలో ఉన్నా, మెరుగైన రన్‌రేట్ కారణంగా ఢిల్లీ టాప్‌లో ఉంది.

ఇంటర్నేషనల్ మాస్టర్స్ లీగ్‌లో..

శ్రీలంక ఘన విజయం

ఇంగ్లండ్‌పై 9 వికెట్ల తేడాతో గెలుపు

న్యూఢిల్లీ: ఇంటర్నేషనల్ మాస్టర్స్ లీగ్-2025లో శ్రీలంక జోరు కొనసాగుతుంది. ఇంగ్లండ్‌తో జరిగిన మ్యాచ్‌లో శ్రీలంక 9 వికెట్ల తేడాతో ఘన విజయం సాధించింది. తద్వారా పాయింట్ల పట్టికలో భారత్‌ను వెనక్కు నెట్టి అగ్ర స్థానానికి చేరుకోవడంతో పాటు, నాకౌట్‌కు అర్హత సాధించింది. నాలుగు మ్యాచ్‌లుఆడినా ఒక్క విజయంకూడా సాధించని ఇంగ్లండ్ టోర్నీ నుంచి నిష్క్రమించింది. ఈ మ్యాచ్‌లో టాస్ గెలిచి తొలుత బౌలింగ్ ఎంచుకున్న శ్రీలంక, ఇంగ్లండ్‌ను స్వల్ప స్కోర్‌కే కట్టడి చేసింది. శ్రీలంక బౌలర్లు కలిసికట్టుగా రాణించడంతో ఇంగ్లండ్ నిర్ణీత 20 ఓవర్లలో 5 వికెట్ల నష్టానికి 146 పరుగులు మాత్రమే చేయగలిగింది. ఉడాన, దిల్రువన్ పెరీరా, గుణరత్నే, చతురంగ, జీవన్ మెండిస్ తలో వికెట్ తీయడంతో పాటు, పొదుపుగా బౌలింగ్‌చేశారు. ఇంగ్లండ్ బ్యాటర్లలో ఫిల్ మస్టర్డ్ (39 బంతుల్లో 50, 3 ఫోర్లు, 3 సిక్సర్లు) అర్ధ సెంచరీతో రాణించగా, కెప్టెన్ ఇయాన్ మోర్గాన్ (10), టీమ్ ఆంబ్రోస్ (17), డారెన్ మ్యాడీ (15), టిమ్ బ్రేస్నన్ (18 నాటౌట్), క్రిస్ ట్రెమ్లె ట్రెమ్లెట్ (14 నాటౌట్) రెండంకెల స్కోర్లు చేయగలిగారు. ఉడాన బంతితో సత్తా చాటడంతో పాటు, ఫీల్డింగ్‌లోనూ మెరిశాడు. ఈ మ్యాచ్‌లో అతను మూడు క్యాచ్‌లు పట్టాడు. స్వల్ప లక్ష్య ఛేదనలో శ్రీలంక ఓపెనర్ కుమార సంగక్కర విధ్వంసకర శతకంతో విరుచుకుపడ్డాడు. సంగ 47బంతుల్లో 19 ఫోర్లు, సిక్సర్ సాయంతో 106 పరుగులతో అజేయంగా నిలిచి తన జట్టును విజయతీరాలకు చేర్చాడు. లంక ఇన్నింగ్స్‌లో రొమేశ్ కలువితరణ 16, అసేల గుణరత్నే 22 పరుగులతో అజేయంగా నిలిచాడు. సంగక్కర సుడిగాలి శతకంతో చెలరేగడంతో శ్రీలంక 12.5 ఓవర్లలోనే లక్ష్యాన్ని ఛేదించింది (వికెట్ కోల్పోయి). శ్రీలంక కోల్పోయిన ఏకైక వికెట్ (కలువితరణ) మాస్కరెన్హాస్‌కు దక్కింది.

ఇండియన్ ప్రొ బాక్సింగ్ లీగ్‌లో..

రఫాడించిన భారత్ బాక్సర్లు

న్యూఢిల్లీ: ఇండియన్ ప్రొబాక్సింగ్ లీగ్ (ఐపిబిఎల్)-2025లో భాగంగా వరల్డ్ ఛాంపియన్స్‌తో జరిగిన పోటీలో భారత్ బాక్సర్లు అదరగొట్టి రఫాడించారు. రానా దగ్గుబాటి బాక్సింగ్ బే-ఆంటోని పెట్టిస్ ఎపిఎఫ్‌సిల మధ్య జరుగుతున్న బాక్సింగ్ పోటీల్లో అక్షయ్ చహల్-సబరి జయశంకర్ సత్తా చాటారు. ప్రపంచ చాంపియన్లు అయిన లూయిస్ ఫెలిషియానో, సెర్గియో పెట్టిస్‌లపై అద్భుత విజయం సాధించి, ప్రొఫెషనల్ బాక్సింగ్‌కు భారత్ సిద్ధంగా ఉందనే సంకేతాలు ఇచ్చారు. అక్షయ్-సబరి వీరోచిత పోరాటం కారణంగా టీమిండియా-టీమ్ అమెరికా మధ్య సాగిన పోరు 2-2తో డ్రాగా ముగిసింది. ఈ సందర్భంగా మాజీ యూఎఫ్సీ లైట్ వెయిట్ ఛాంపియన్ ఆంటోని పెట్టిస్ మాట్లాడుతూ ఇండియన్ ప్రొ బాక్సింగ్ లీగ్ ప్రపంచంలోని అతి పెద్ద బాక్సింగ్ లీగ్‌లలో ఒకటిగా ఎదుగుతోందన్నారు. అగ్రశ్రేణి బాక్సర్లను ఇక్కడికి తీసుకువచ్చేందుకు కట్టుబడి ఉన్నట్లు తెలియచేశాడు. ఇండియాలో ఈ పోటీలను మరింత విస్తృతం చేయాలనే సంకల్పంతో ఉన్నామని వెల్లడించాడు.

వాణిజ్యం

యుపిఐ, రూపే లావాదేవీలపై ఇక ఛార్జీలు!

న్యూఢిల్లీ, మార్చి 11: ఈ మధ్య ఎక్కడచూసినా ఆన్‌లైన్ చెల్లింపులే! టీ తాగి రూ.10 చెల్లించాలన్నా యుపిఐ ఆధారిత డిజిటల్ చెల్లింపులు చేస్తున్నారు. ప్రస్తుతం ఇలాంటి యుపిఐ, రూపే డెబిట్ కార్డులతో చేసే లావాదేవీలపై వ్యాపారులపై ఎలాంటి ఛార్జీల భారం లేదు. అయితే త్వరలోనే ఈ లావాదేవీలపైనా మర్చెంట్ ఛార్జీలను విధించాలని కేంద్రం యోచిస్తున్నట్లు తెలిసింది. రానున్న రోజుల్లో పెద్ద వ్యాపారులు యుపిఐ ఆధారిత చెల్లింపులకు ఛార్జీలు చెల్లించే అంశాన్ని కేంద్రం పరిశీలిస్తోందని కొన్ని కథనాలు వెలువడ్డాయి. వార్షిక ఆదాయం రూ.40 లక్షలపైన ఉండే వ్యాపారులకు యుపిఐ చెల్లింపులపై మర్చెంట్ డిస్కౌంట్ రేట్‌ను తిరిగి తీసుకురావాలని ప్రతిపాదిస్తూ బ్యాంకింగ్ ఇండస్ట్రీ ప్రతినిధులు ఇటీవల కేంద్రానికి అధికారిక ప్రతిపాదన పంపారు. దీనిపైకేంద్రం సానుకూలంగా స్పందించిందని ఓ బ్యాంకర్ వెల్లడించినట్లు తెలిసింది. వీసా, మాస్టర్ కార్డ్ వంటి డెబిట్‌కార్డులు, ఇతర క్రెడిట్ కార్డులతో చేసే చెల్లింపులకు పెద్ద వ్యాపారులు ఎండిఆర్ ఛార్జీలు చెల్లిస్తున్నారు. అలాంటప్పుడు వారు యుపిఐ, రూపే డెబిట్‌కార్డు ఆధారిత లావాదేవీలకు ఎందుకు ఛార్జీలు కట్టకూడదు? అని సదరు బ్యాంకర్ ప్రశ్నించారు. కేంద్రం కూడా ఈ అంశాన్ని పరిగణనలోకి తీసుకుందని తెలిపారు. అయితే 'టైర్డ్ ఫ్రెజింగ్ సిస్టమ్' ఆధారంగా ఈ లావాదేవీలపై ఛార్జీలు విధించాలని కేంద్రం యోచిస్తున్నట్లు తెలిసింది. అంటే రూ.40 లక్షల్లోపు వార్షికాదాయం ఉండే వ్యాపారులు యుపిఐ చెల్లింపులను ఉచితంగానే స్వీకరించేలా ప్రభుత్వం నిర్ణయం తీసుకోనున్నట్లు తెలుస్తోంది. అయితే ఈ ఛార్జీలను తిరిగి తీసుకు రావడం వల్ల యూజర్లపై నేరుగా ఎలాంటి ప్రభావం ఉండబోదని తెలుస్తోంది. ఎందుకంటే ఈలావాదేవీల కోసం యూజర్ల నుంచి ఎలాంటి ఛార్జీలు వసూలు చేయబోరు. కాకపోతే దీనివల్ల వ్యాపారులు మళ్లీ నగదు చలామణికి మొగ్గుచూపే అవకాశాలున్నాయని ఆర్థిక నిపుణులు అభిప్రాయపడుతున్నారు. మూడేళ్ల ముందు వరకు యుపిఐ ఆధారిత చెల్లింపులకు వ్యాపారులు కొంతమొత్తం ఛార్జీలను బ్యాంకులకు కట్టాల్సి వచ్చేది. ఆయా ఆవాదేవీలను ప్రాసెస్ చేసేందుకు ఈ రుసుము చెల్లించేవారు. అది కూడా ఒక శాతం లోపే ఉండేది. అయితే యుపిఐ చెల్లింపులపై ఈ ఎండిఆర్ ఛార్జీలను 2022లో కేంద్రం తొలగించింది. అనంతరం ఈ ప్రాసెసింగ్ ఖర్చులను భర్తీ చేసేందుకు బ్యాంకులు, ఫిన్‌టెక్ కంపెనీలకు కేంద్రం సబ్సిడీలు ఇస్తూ వస్తోంది. అయితే ఈ యేడాది బడ్జెట్‌లో ఈ సబ్సిడీని రూ.3500 కోట్ల నుంచి రూ.437 కోట్లకు తగ్గించారు.

21 నెలల కనిష్టానికి డీమ్యాట్ ఖాతాలు!

ముంబై, మార్చి 11: దేశంలో కొత్త డీమ్యాట్ ఖాతాల సంఖ్య క్రమంగా తగ్గుముఖం పడుతోంది. ఒకప్పుడు డీమ్యాట్ ఖాతాలు తెరవడంలో సరికొత్త మైలురాళ్లు నమోదయ్యేవి. ప్రస్తుతం ఆ పరిస్థితి మారింది. స్టాక్ మార్కెట్లలో నెలకొన్న అనిశ్చితి పరిస్థితుల నేపథ్యంలో కొత్తగా మార్కెట్ వైపు చూసేవారి సంఖ్య తగ్గింది. దాదాపు రెండేళ్ల కనిష్టానికి చేరిందంటే మార్కెట్ పరిస్థితి అర్థం చేసుకోవచ్చు. దీంతో ఫిబ్రవరిలో కొత్తగా కేవలం 22.6లక్షల డీమ్యాట్ ఖాతాలు మాత్రమే తెరుచుకున్నాయి. 2023 మే తర్వాత ఇదే అత్యల్పం. గతేడాది సెప్టెంబరు నుంచి దేశీయ స్టాక్ మార్కెట్లు తీవ్ర ఒడుదుడుకులు ఎదుర్కొంటున్నాయి. దీంతో నెలవారీ నమోదయ్యే కొత్త డీమ్యాట్ ఖాతాల సంఖ్య క్రమంగా తగ్గుముఖం పడుతోంది. గతేడాది డిసెంబరులో 32.6లక్షల కొత్త ఖాతాలు యాడ్ అవ్వగా, జనవరి నాటికి ఆ సంఖ్య 28.3 లక్షలకు పడిపోయింది. ఫిబ్రవరిలోఅయితే 22.6 లక్షలకు పరిమితమైంది. ఫిబ్రవరి ముగిసే సరికి ఎన్ఎస్‌డిఎల్‌లో నమోదైన డీమ్యాట్ ఖాతాల సంఖ్య 19.04కోట్లు ఉంటే, సిడిఎస్ఎస్ వద్ద నమోదైన డీమ్యాట్‌ఖాతాల సంఖ్య 18.81 కోట్లుగాఉంది. గతేడాది సెప్టెంబరు చివరిలో నమోదైన గరిష్టస్థాయిల నుంచి సెన్సెక్స్, నిఫ్టీ దాదాపు 14శాతం క్షీణించాయి. బిఎస్ఇ మిడ్‌క్యాప్, స్మాల్‌క్యాప్ సూచీలు ఏకంగా 23శాతం పడిపోయాయి. ఈక్విటీ మార్కెట్లు క్రమంగా నష్టాల్లోకి జారుకోవడంతో దలాల్ స్ట్రీట్‌లో నేరుగా పెట్టుబడులు పెట్టేందుకు ఇన్వెస్టర్ల ఆసక్తితగ్గింది. ఐపిఒలరాక కూడా తగ్గింది. ఈ కారణంగా కొత్తగా ఖాతాలు తెరిచే వారి సంఖ్య తగ్గుముఖం పట్టేందుకు మరో కారణమని నిపుణులు చెబుతున్నారు. డెరివేటివ్స్ మార్కెట్లలో తగ్గిన కార్యకలాపాలు కూడా కొత్త డీమ్యాట్ ఖాతాలు తగ్గుముఖం పట్టేందుకు ఓ కారణమని మార్కెట్ల నిపుణులు పేర్కొంటున్నారు. డెరవేటివ్స్ మార్కెట్లలో తగ్గి కార్యకలాపాలు కూడా కొత్త డీమ్యాట్‌ఖాతాలు తగ్గుముఖంపట్టేందుకు ఓ కారణమని మార్కెట్ నిపుణులు పేర్కొంటున్నారు. డెరివేటివ్స్ విభాగంలో రోజు వారీ సగటు టర్నోవర్ 46శాతం క్షీణించింది. 2024 సెప్టెంబరులో రూ.537.26లక్షల కోట్లుగా ఉన్న ఈ టర్నోవర్ ఈ యేడాది ఫిబ్రవరి నాటికి రూ.287.59 లక్షల కోట్లకు పడిపోయింది.

సెన్సెక్స్, నిఫ్టీలను వీడని నష్టాలు

ముంబై, మార్చి 11: దేశీయ స్టాక్ మార్కెట్‌సూచీలు మంగళవారం ఫ్లాట్‌గా ముగిసాయి. అమెరికాలో నెలకొన్న మాంద్యం భయాలతో సోమవారం ఆ దేశ స్టాక్ మార్కెట్లు కుదేలవ్వగా, మంగళవారం ఆసియా స్టాక్ మార్కెట్లపైనా ప్రతికూల ప్రభావం పడింది. దేశీయ మార్కెట్ల పైనా ఆరంభంలో ఆ ప్రభావం కనిపించినప్పటికీ, తర్వాత సూచీలు క్రమంగా కోలుకున్నాయి. చివరికి 12.85 పాయింట్లు నష్టపోయి 74,102.32 పాయింట్ల వద్ద ఫ్లాట్‌గా ముగిశాయి. నిఫ్టీ కూడా 37.60 పాయింట్లు నష్టపోయి 22,497.90 పాయింట్ల వద్ద నిలిచింది. ఇండస్ ఇండ్ బ్యాంకు, ఇన్ఫోసిస్, బజాజ్ ఫిన్‌సర్వ్, మహీంద్రా అండ్ మహీంద్రా, జొమాటో వంటి షేర్లు నష్టాల్లో ముగిసాయి. సన్‌ఫార్మా, ఐసిఐసిఐ బ్యాంకు, భారతీ ఎయిర్‌టెల్, హెచ్‌సిఎల్ టెక్నాలజీస్, మారుతి సుజుకి వంటి షేర్లు లాభాల్లో ముగిసాయి. అంతర్జాతీయ విపణిలో బ్రెంట్ క్రూడాయిల్ బ్యారెల్ ధర 69 డాలర్ల వద్ద కొనసాగగా, బంగారం ఔన్సు 2916 డాలర్ల వద్ద ట్రేడయింది.

ఆపిల్‌కు రూ.15 లక్షల కోట్ల నష్టం

వాషింగ్టన్, మార్చి 11: అమెరికా అధ్యక్షుడు ట్రంప్ చేపడుతున్న చర్యలతో అక్కడి స్టాక్ మార్కెట్లు కుదేలవుతున్నాయి. అమెరికా ప్రధాన సూచి నాస్‌డాక్ ఏకంగా 4శాతం నష్టపోయింది. టెక్ సంస్థల షేర్లు కూడా భారీగా క్షీణించాయి. ప్రముఖ టెక్ దిగ్గజం ఆపిల్ అయితే కేవలం ఒక్క రోజులోనే ఏకంగా 174 బిలియన్ డాలర్లు అంటే రూ.15లక్షల కోట్లు నష్టాన్ని మూటగట్టుకుంది. ఆపిల్, మైక్రోసాఫ్ట్, టెస్లా, ఎన్విడియా, గూగుల్ పేరెంట్ కంపెనీ అయిన ఆల్ఫాబెట్, అమెజాన్, మెటా అమెరికాలో అతిపెద్ద టెక్ దిగ్గజ సంస్థలు. ఈ ఏడు అతిపెద్ద అమెరికా టెక్‌కంపెనీలు మార్కెట్లో ఆధిపత్యాన్ని చెలాయిస్తున్నాయి. మార్కెట్ ఒడుదుకుల నేపథ్యంలో ఈ అన్ని కంపెనీల షేర్లు ఒక్కసారిగా కుప్పకూలాయి. సోమవారం నాటి ట్రేడింగ్ సెషన్‌లో మార్కెట్ విలువలో ఏకంగా 750 బిలియన్ డాలర్లు కోల్పోయాయి. సుంకాల ఆందోళన నేపథ్యంలో నాస్‌డాక్ భారీగా క్షీణించింది. 2022 తర్వాత అత్యంత భారీ పతనాన్ని చవిచూసింది. ఆపిల్ తర్వాత అత్యధికంగా మార్కెట్ విలువను కోల్పోయిన స్థానంలో ఎఐ చిప్‌మేకర్ ఎన్విడియా ఉంది. కేవలం కంపెనీ షేర్లు 5శాతం క్షీణించి మార్కెట్ విలువలో 140 బిలియన్ డాలర్లు కోల్పోయింది. జనవరిలో కొత్త గరిష్టాన్ని నమోదు చేసిన సంస్థ కేవలం రెండు నెలల్లోనే మూడో వంతు క్షీణించింది. టెస్లా షేర్లు కూడా నష్టాల్లోకి జారుకున్నాయి. డిసెంబరు నుంచి ఇప్పటి వరకు కంపెనీ తన విలువలో సగానికిపైగా కోల్పోయింది. మైక్రోసాఫ్ట్ 98 బిలియన్ డాలర్లు, గూగుల్ 95 బిలియన్ డాలర్లు, అమెజాన్ 50 బిలియణ్ డాలర్లు, మెటా 70 బిలియన్ డాలర్లు మేర తమ మార్కెట్ విలువను కోల్పోయాయి.

రూ.349 లక్షల కోట్ల సంపద ఆవిరి

వాషింగ్టన్, మార్చి 11: అమెరికా స్టాక్ మార్కెట్లు దాదాపు 20 రోజుల వ్యవధిలోనే భారీగా పతనం అయ్యాయి. స్టాక్స్‌లోని ఇన్వెస్టర్ల సంపద 4 లక్షల కోట్ల డాలర్లు అంటే రూ.349 లక్షల కోట్ల మేరకు ఆవిరైపోయింది. ఇది యూకే, ఫ్రాన్స్ వంటి దేశాల జిడిపి కంటే ఎక్కువ కావడం విశేషం. ముఖ్యంగా అమెరికా ఫెడల్ గవర్నమెంట్ షట్‌డౌన్ భయాలు సూచీలను వెంటాడుతున్నాయి. దీనికి ట్రంప్ అస్థిర విధానాలు తోడయ్యాయి. ఎస్అండ్‌పి 500 సూచి ఫిబ్రవరి 19వ తేదీన నమోదు చేసిన ఆల్‌టైమ్ హై నుంచి ఇప్పటికి 8 శాతానికిపైగా విలువ కోల్పోయింది. నాస్‌డాక్ కాంపోజిట్ డిసెంబర్‌లో నమోదు చేసిన అత్యధిక విలువ నుంచి 10 శాతం పతనమైంది. ఇక ఒక్క సోమవారమే 1.7 లక్షల కోట్ల డాలర్ల సంపద కరిగిపోయింది. 2022 సెప్టెంబర్ తర్వాత ఈ స్థాయిలో పతనం కావడం ఇదే తొలిసారి. ఇక మస్క్ నేతృత్వంలోని టెస్లా షేర్ ధర 15శాతం పతనం కావడం విశేషం. డిసెంబరు 17 నుంచి ఈ సంస్థ షేరు విలువ 50శాతం ఆవిరైంది. నాడు అత్యధికంగా 479.86 డాలర్లు ఉండగా, సోమవారం అది 222.15 డాలర్లకు చేరింది. వివిధ కారణాలు కలిసి ఓ ప్యాకేజీలా మార్కెట్లను దెబ్బతీస్తున్నాయి. ముఖ్యంగా వాణిజ్య విధానాల్లో హఠాత్తుగా వస్తున్న మార్పులు, ఆర్థిక మాంద్యం భయాలు, స్టాక్స్ అధిక విలువలు వంటివి కారణమవుతున్నాయని లాజర్డ్ సిఇఒ పీటర్ ఒర్స్‌జాగ్ వెల్లడించారు. అమెరికాలోని భారీ సంపన్నులపై దీని ప్రభావం తీవ్రంగా ఉంటోంది. అక్కడి మార్కెట్లలో 50శాతం విలువైన సంపద ఒకశాతం మంది వద్ద ఉంటుంది. ఇక 37 శాతం విలువైన సంపద 10శాతం మంది వద్ద ఉంటుంది. 12శాతం వాటా 40 శాతం మంది వద్ద కేంద్రీకృతమైంది. మిగిలిన ఒకశాతం వాటా 50శాతం మందిప్రజల చేతిలో ఉందని ఫెడరల్ రిజర్వ్ బ్యాంకు ఆఫ్ సెయింట్ లూయిస్ డేటాపేర్కొంది.

ఇండస్ ఇండ్ బ్యాంకు షేర్లు 20% డౌన్

ముంబై, మార్చి 11: ప్రముఖ ప్రైవేట్‌రంగ బ్యాంకు ఇండస్ ఇండ్ బ్యాంకు షేర్లు భారీగా కుంగాయి. మంగళవారం ట్రేడింగ్ సెషన్‌లో ఏకంగా 20శాతం మేర క్షీణించాయి. బ్యాంకుకు చెందిన డెరివేటివ్ పోర్ట్‌ఫోలియోలో అవకతవకలు ఉన్నట్లు గుర్తించిన నేపథ్యంలో షేర్లు నష్టాల్లోకి జారుకున్నాయి. తమ డెలివేటివ్ పోర్ట్‌ఫోలియోల అవకతవకల్ని గుర్తించినట్లు ఇండస్ ఇండ్ బ్యాంకు అంతర్గత సమీక్షలో వెల్లడించింది. దీంతో బ్యాంకు నికర విలువపై దాదాపు 2.35 శాతం ప్రతికూల ప్రభావం పడనున్నట్లు బ్యాంకు అంచనా వేసింది. అంటే ఏకంగా రూ.1.530 కోట్ల నష్టానికి సమానం. ఈ ప్రకటన షేర్లపై ఒత్తిడి పెంచింది. దీంతో షేర్లు 20శాతం మేర కుంగాయి. బ్యాంకు మార్కెట్ విలువ ఏకంగా రూ.14వేల కోట్లు క్షీణించింది. గతేడాది డిసెంబరు నాటికి బ్యాంకు నికర విలువ రూ.65,102 కోట్లుగా ఉంది. ఇండస్ ఇండ్ బ్యాంకు షేర్లు సోమవారం ట్రేడింగ్ సెషన్ లోనూ కుంగాయి. ప్రస్తుత సీఇఒ సుమంత్ కత్పలియా పదవీకాలాన్ని మూడేళ్లు కాకుండా, ఒక సంవత్సరం పాటే పొడిగించేందుకు ఆర్‌బిఐ అనుమతించింది. ఈ ప్రకటనతో షేర్లు సోమవారం బిఎస్ఇలో 3.86 శాతం నష్టంతో రూ.900.70 వద్ద ముగిశాయి. గత సంవత్సరంలో బ్